THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204638
UNIVERSAL
LIBRARY

Osmania University

Call No. T811 S96R Accession No. T1532

Author సూర్యనారాయణ తీర్థులు, పురాణం

Title శ్రీరామకర్ణామృతము.

This book should be returned on or before the date last marked below.

ప్రగస్తు

శ్రీరామకర్ణామృతము

శ్రీ చేకూరి - సిద్ధకవి కృతపద్యములతోను,

[illegible]

పండిత, పురాణం-సూర్యనారాయణతీర్థులచే వ్రాయఁబడిన

[illegible]

[illegible]

శ్రీ తీర్థులవారిచే సంస్కరించు

[illegible]

[illegible]

ప్రకటితము.

280, [illegible]

1929

[illegible] [వెల 1-8-0.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీరామకర్ణామృతము.

మంగళశ్లోకములు.

శ్లో. మంగళం భగవాన్ విష్ణుర్మంగళం మధుసూదనః
మంగళం పుండరీకాక్షో మంగళం గరుడధ్వజః

శా. శ్రీరామున్ భువనాభిరాము ఘనగా♦జీవాస్తధాముం బరం
ధాము న్పావననాముఁ బాలితమునీం♦ద్రస్తోము నీలాంబుద
శ్యామున్ సన్నుతిసోము భానుకులసు♦ధాంభోధిసోమున్ మహో
ద్దామప్రాభవసత్యభీము సతతు♦శ్రీరామున్ మదిం గొల్చెదన్.

శ్లో. మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళం,
వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే,
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళం. ౧

చ. ప్రకటితకోసలేంద్రునకు ♦ భవ్యగుణాబ్ధికిఁ జక్రవర్తిపు
త్రకునకు సార్వభౌమునకు ♦ రామునకున్ నిగమాంతవేదికిన్
సకమలమేఘవర్ణునకు ♦ సర్వజగజ్జనమోహనస్వరూ
పకునకుఁ బుణ్యకీర్తికిఁ గృ♦పానిధి కెప్పుడు భద్రమయ్యెడున్.

తా. ఉత్తర కోసలదేశములకుఁ బ్రభువును, పూజింపఁదగిన గుణములకు సముద్రుఁడును, దశరథచక్రవర్తికుమారుఁడును, సర్వభూమండలమునకును ఈశ్వరుఁడును, వేదవేదాంతములచేఁ దెలియఁదగినవాఁడును, మేఘమువలె నల్లనైన శరీరము కలవాఁడును, పురుషులకుసయితము మోహమును గలిగించు రూపముగలవాఁడును, పవిత్రమయినకీర్తిగలవాఁడును అగురామునకు శుభము.

శ్లో. విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్.
పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నందితాఖిలలోకాయ రామచంద్రాయ మంగళమ్. ౨

చ. ప్రకటవిదేహభాగ్యపరి♦పాకునకున్ ముదితాంతరంగకౌ
శికునకుఁ బితృభక్తునకు ♦ శీలికి భూమిసుతాసుమిత్రపు
త్రకసహితప్రకాశునకుఁ ♦ బ్రస్తుతసాధుజనైకభవ్యమూ
ర్తికి రఘురామచంద్రునక♦రిస్ఫుటపాణికి భద్రమయ్యెడున్.

తా. విశ్వామిత్రున కంతరంగస్వరూపుఁడును, మిథిలానగరప్రభువైన జనకుని యదృష్టముల పరిపాక స్వరూపుఁడును, మంచి రూపముగలవాఁడును, పితృభక్తుఁడును, ఎప్పుడును సోదరులతోను, సీతతోను గూడియుండి యెల్లలోకములను ఆనందింపఁజేయువాఁడును అగు రామచంద్రునకు శుభము.

శ్లో. త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే,
సేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్.
సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే,
సంసేవ్యాయ సదా భక్త్యా సానుజాయాఽస్తు మంగళమ్. 3

ఉ. హారి కయోధ్యసౌఖ్యపరి♦హారికి నంచితచిత్రకూటసం
చారి కుదారికిన్ వినుత♦సంయమికిన్ శరచాపధారికిన్
క్ష్మారమణీజలక్ష్మణస♦మన్వితమూర్తికి భవ్యకీర్తికిన్
శ్రీరఘురామచంద్రునకు ♦ సేవకసేవధికిన్ శుభం బగున్.

తా. అయోధ్యావాసము విడిచినవాఁడును, చిత్రకూటమున విహరించినవాఁడును, మునులందఱకును సేవింపఁదగినవాఁడును, ధీరోదాత్తనాయకుఁడును, ధనుర్బాణములను, కత్తిని ధరించువాఁడును, ఎప్పుడును జానకీలక్ష్మణులచే భక్తిపూర్వకముగా సేవింపఁదగువాఁడును సోదరులతోఁ గూడియుండువాఁడును అగు రామునకు శుభము.

శ్లో. దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే,
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాఽస్తు మంగళమ్.

పీఠిక.

శ్రీరామకర్ణామృతము—అను పేరను బ్రసిద్ధమయిన యీసంస్కృతగ్రంథము నెవ్వ రెప్పుడు రచియించియున్నారో తెలిసికొనుట కిం దాధారము లేదు. దీనిని నాలుగాశ్వాసములుగా విభజించి ప్రతిశ్లోకమునకును తెలుఁగునఁ బద్యములు వ్రాసిన చేకూరి సిద్ధకవి ప్రతియాశ్వాసము తుదను "శివసాయుజ్యంబగు నాదిశంకరులు మున్ శ్రీరామకర్ణామృతం, బవనిన్ సంస్కృత మేర్పరించె" నని వ్రాసియున్నాఁడు. ఆ చేకూరి సిద్ధకవినిగూర్చియు నీగ్రంథమున నేవిషయమును తెలియరాకున్నది. ఇతఁడు పద్యములు వ్రాయునాఁటికే యీశ్రీరామకర్ణామృతము లోకములో వ్యాపకమయి యుండుటచే నప్పటి కున్నమాతృక ననుసరించి ప్రతిశ్లోకమునకును దనశక్తి ననుసరించి యాకవి పద్యములు వ్రాసినట్లగపడుచున్నది. ఆసిద్ధకవి యిది ఆదిశంకరులు వ్రాసినట్లుగా వ్రాసియున్నాఁడే కాని యందులకుఁ దగినయాధారము లతని వి లభించినవో సూచించియుండలేదు. దీని నాదిశంకరులు రచించియుండలే దన్నసంగతినిగూర్చి యనేకనిదర్శనము లీగ్రంథములోనే దొరకుచున్నవి—అవి యే వనఁగా.

శ్రీలీలాశుకుఁడు రచించిన శ్రీకృష్ణకర్ణామృతములోని "రామో నామ బభూవ" అను శ్లోక మిందు 3 వ యాశ్వాసములో ౧౦౭ వ శ్లోకముగాఁ జేర్పఁబడియున్నది. మఱియు ౪ వ యాశ్వాసములోని "నగ్రస్తం తమసా" అనెడి ౮౫ వ శ్లోకము శ్రీవారణాసి ధర్మసూరికృతమయిన "సాహిత్యరత్నాకరము" అనెడి యలంకారశాస్త్రగ్రంథములోనిది. ఈరెండుప్రమాణములచేతను ఇది శ్రీశంకరాచార్యులవారు వ్రాయలేదని స్పష్టమగుచున్నది. క్రీ. శ. పూర్వ మవతరించిన శ్రీశంకరాచార్యులవారు తమ తర్వాతివారి గ్రంథములలోని పైరెండుశ్లోకములను తమగ్రంథములో నెట్లు చేర్పఁగలుగుదురు? ఎవ రేమి చెప్పినను సరియే కాని శ్రీశంకరులవారి కవితాశైలి నెఱిఁగినవారుమాత్ర మిది శ్రీవారికవిత్వముగా దని యొప్పుకొనరు.

మఱియు ౧ వ యాశ్వాసములోని ౧౬-౫౯-3౫-౪౦-౭౨ శ్లోకములు సనత్కుమార సంహితలోని రామస్తవరాజములో నున్నవి. 3 వ యాశ్వాసములోని ౭3-౭౪, ౧౧౨-౧౧3-౧౧౪ శ్లోకములును, ౪ వ యాశ్వాసములోని ౧౦౧ మొదలుకొని ౧౦౫ వఱకును గల శ్లోకములును అధ్యాత్మరామాయణములో నున్నవి. 3 వ యాశ్వాసములోని ౯౫ అంకెగల ౨ శ్లో. "ఘగ్జనం" అను ౯౯ అంకె గలదియు,

౪ వ యాశ్వాసములోని ౪౬ వ శ్లోకము శ్రీబుధకౌశికవిరచితమయిన శ్రీరామరక్షాస్తోత్రములోనున్నవి. ౩ వ యాశ్వాసములోని ౧౦౬ వ శ్లోకము శ్రీమద్రామాయణము యుద్ధకాండములోనిది. ౪ వ యాశ్వాసములోని ౬౭ మొదలుకొని ౭౩ వ శ్లో. వఱకును, గల రామప్రాతస్స్మరణశ్లోకములును, ౯౭ వది మొదలు ౬౩ వఱకునుగల శ్లోకములును వేఱువేఱుకవులచే రచింపఁబడినవిగాఁ దెలిసికొనవచ్చును. ఇవిగాక యింకను పెక్కుశ్లోకము లితరులగ్రంథములలోని వని చదువఁగాఁ దెలియవచ్చుచున్నవి. ఏమయినను ఈగ్రంథమంతయు శ్రీయాదిశంకరులు రచించినది గాకున్న దూనేఁగాని మఱెవ్వరైనను ఒక్కరిచే రచింపఁబడినదిమాత్రము గాదని పైనిచూపఁబడిన ప్రమాణములవలనఁ దెలియఁదగును.

ఏమయినను, ఈగ్రంథము శ్రీకృష్ణకర్ణామృతము రచింపఁబడినపిమ్మట నే శ్రీరామభక్తుఁడయిన యొకకవి తాను కొన్నిశ్లోకములు రచించియుఁ గొన్నింటిని ఇతరులగ్రంథములనుండి గ్రహించియు నీగ్రంథమును సమకూర్చియున్నాఁడనుట కేవిధమయినసంశయమును లేదు. ఇది శ్రీరామభక్తుల కెంతేని సంతోషమును గలిగించు గ్రంథ మనకతప్పదు. దీని నిదివఱలోఁ గొందఱు ముద్రించియున్నారు. ప్రకృత మేతద్గ్రంథపరిశోధకులగు మ. రా. శ్రీ, ఏ కృష్ణశాస్త్రిగారు సంస్కృతశ్లోకములకుఁ దాత్పర్యమును వ్రాసియిమ్మని నన్నుఁగోరుటచే యథామతి వ్రాసియిచ్చితిని. వెనుకటిముద్రణములలోని తప్పుల నెన్నింటినో దిద్దియున్నాఁడను. ఇంకను గొన్ని యుండవచ్చును. శుద్ధమైనప్రత్యంతరము లభింపనికారణమున నవి దిద్దఁజాలని నాలోపమును మన్నింపవేఁడుచున్నాను. ఇదివఱలో ముద్రితములయిన పుస్తకములకన్న నిది యెన్నోరెట్లు మిన్న యని చదువరు లెఱుంగఁగల రని విన్నవించుచున్నాను.

సీ. నీలమేఘమ్ముపైని వసించుమించు నా వామాంకమున సీత వఱలుచుండ
భరతశత్రుఘ్నులు పార్శ్వమ్ములను నిల్చి వింజామరలు పూని విసరుచుండ
చరమభాగమున లక్ష్మణుఁడు తా శ్వేతాతపత్రమ్ము నిమ్ముగాఁ బట్టుచుండ
తత్త్వమ్ము వించు నుత్తముఁడు వాయుసుతుండు భక్తితోఁ బాదమ్ము లొత్తుచుండ
తే. నెదుటఁ గూర్చున్నకపినేత మొదలుగల్గు, వార లందఱు సంబరపడఁగ శాంత
రసము వర్షించుచున్న శ్రీరామచంద్ర!, ప్రీతి మాకృతు లంగీకరింపుమన్న!

1-2-29
చెన్నపట్టనము

భగవద్భాగవతవిధేయుఁడు
పురాణం సూర్యనారాయణతీర్థులు.

భోరుహామిత్రు దీర్ఘకరుఁ ♦ బుణ్యచరిత్రు జగత్పవిత్రు శృం
గారగుణాభిరాముఁ ద్విజ♦గత్ప్రభు నెంతు హృదంతరంబునన్.

తా. శ్రీమంతమయిన రఘువంశములోఁ బుట్టినవాఁడును, దశరథుని కుమారుఁడును, ఏప్రమాణమునకును విషయముగానివాఁడును, సీతకు పెనిమిటియును, రఘువంశమునకు రత్నదీపమువంటివాఁడును, మోఁకాళ్లుముట్టు చేతులుగలవాఁడును, తామరరేకులవంటి పెద్దకన్నులుగలవాఁడును, రాక్షసులను జంపినవాఁడును అగు రామునకు నమస్కరించుచున్నాను.

శ్లో. శ్రీరామం బలవైరినీలచికురం స్మేరాననం శ్యామలం
కర్ణాంతాయతలోచనం సురవరం కారుణ్యపాథోనిధిమ్,
శోణాంభోరుహపాదపల్లవయుగం క్షోణీతనూజాయుతం
రాజత్కుండలగండభాగయుగళం రామం సదాఽహం భజే. ౩

మ. హరినీలాలకు సుస్మితానను ఘన♦శ్యామాంగు దేవేశు సుం
దరకర్ణాంతవిలోచనున్ రఘువరున్ ♦ ధాత్రీతనూజాధిపున్
గరుణాంభోనిధి రత్నకుండలలస♦ద్గండస్థలున్ నవ్యభా
సురతామ్రాంబుజపల్లవాంఘ్రి యుగుసు♦శ్లోకున్ బ్రశంసించెదన్.

తా. ఇంద్రనీలములవంటి జుట్టుగలవాఁడును, వికసించిన మొగముగలవాఁడును, నల్లనివాఁడును, చెవులవఱకును వ్యాపించిన కన్నులుగలవాఁడును, దేవతలలో శ్రేష్ఠుఁడును, దయాసముద్రుఁడును, ఎఱ్ఱదామరలవంటిపాదములుగలవాఁడును, సీతతోఁ గూడినవాఁడును, కుండలములచేఁ బ్రకాశించుచెక్కులుగలవాఁడును అగు శ్రీరాముని సదా సేవించుచుందును.

శ్లో. శ్రీరామం జగదేకవీర మమలం సీతామనోరంజనం
కౌసల్యావరనందనం రఘుపతిం కాకుత్స్థవంశోద్భవమ్,
లోకానా మభిరామమంగళకరవ్యాపారపారాయణం
వందేఽహం జనఘోరపాపనికరధ్వంసం విభుం రాఘవమ్. ౪

శా. శ్రీరామున్ జగదేకవీరు నమలున్ ♦ సీతామనోరంజనున్
గారుణ్యాకరుఁ గోసలేశ్వరసుతా♦గర్భాబ్ధిచంద్రోదయున్
ఘోరాఘౌఘతమిస్రకంజసఖుఁ గా♦కుత్స్థాన్వయున్ రాఘవున్
శూరున్ లోకపవిత్రు రామవిభు సు♦శ్లోకున్ మదిన్ గొల్చెదన్.

తా. లోకములలో ఏకవీరుఁడును, నిర్మలుఁడును, సీతమనసును రంజింపఁ జేయువాఁడును, కౌసల్యకుమారుఁడును, రఘువంశప్రభువును, కాకుత్‌స్థ వంశమునఁ బుట్టినవాఁడును, లోకముల కిష్టమయిన మంగళములను గలిగించు వ్యాపారమునం దాసక్తిగలవాఁడును, భక్తులఘోరపాపములను బోఁగొట్టువాఁడును, సర్వవ్యాపకుఁడును అగు రామునికి నమస్కరించుచుందును.

శ్లో. శ్రీరామం జగదీశ్వరం జనకజాజానిం జనానందనం
జంతూనాం జనకం జనార్తిహరణం లోకేశ్వరం శాశ్వతమ్,
జాబాల్యాదిమునీశ్వరైః పరివృతం జాజ్వల్యమానం సదా
జంఘాలం జమదగ్నిసూనుహరణం జాతానుకంపం భజే. ౫

శా. శ్రీరామున్ జగదీశ్వరున్ జనకపు♦త్రీనాథు మౌనీంద్రసం
ఘారూఢావృతు సజ్జనార్తిహరు జం♦ఘాలున్ బరీభావకృ
ద్ఘోరీప్రాభవభార్గవున్ సకలజం♦తుప్రాణరక్షున్ సుప
ర్వారాధ్యున్ రఘువర్యు శాశ్వతు జనా♦హ్లాదున్ భజింతున్ మదిన్.

తా. జగదీశ్వరుఁడును, సీతాపతియు, జనుల నానందపఱచువాఁడును, సర్వభూతములకును తండ్రియును, జనులబాధలను తొలఁగించువాఁడును, లోకనాయకుఁడును, శాశ్వతుఁడును, జాబాలి మొదలైన మునులచేఁ జుట్టువాఱుకొనఁబడువాఁడును, మిగులఁ బ్రకాశించువాఁడును, అతివేగముగలవాఁడును, పరశురాముని తేజమును హరించినవాఁడును, దయాళుఁడును అగు శ్రీరాముని సేవింతును.

శ్లో. శ్రీరామో రఘునాయకో రఘువరో రాజీవనేత్రాంచితో
రాజేంద్రో రఘుపుంగవో రఘుకులోత్తంసో రఘూణాం పతిః,
రామో రాక్షసనాశకోఽమితబలో రాకేందుబిమ్బాననో
రాజత్కింకిణికంకణాంకితకరో రామ స్సదా పాతు నః. ౬

శా. రాజీవాయతపత్రనేత్రు విలస♦ద్రాకేందుబింబాననున్
రాజేంద్రున్ రఘుపుంగవున్ రఘుకులున్♦రాత్రించరారిన్ మహా
తేజున్ రాఘవు నప్రమేయబలసం♦దీప్తున్ రఘూత్తంసునిన్
రాజత్కింకిణికంకణాంకితకరున్ ♦ రామప్రభున్ గొల్చెదన్.

తా. రఘువంశనాయకుఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, తామరఱేకులవంటి కన్నులుగలవాఁడును, రాజేంద్రుఁడును, రఘుపుంగవుఁడును, రఘుకులమునకు శిరోభూషణమువంటివాఁడును, రఘువంశమువారికిఁ బ్రభువును, రాక్షసులను నశింపఁజేసిన

సాదరం శబరీదత్తఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్. ౪

మ. అరివిధ్వంసికి దండకావనవిహా♦రామోదికిన్ గృధ్రశే
ఖరనిశ్శ్రేయసదాయికిన్ శబరిసా♦కాంతార్పితారణ్యమా
ధురికోద్యత్ఫలభోక్తకుం బ్రవిలస♦ద్దోస్సారికిన్ శౌరికి
న్వరసౌలభ్యగుణప్రపూర్ణునకు నా♦నాభద్రముల్ చేకుఱున్.

తా. దండకారణ్యములో నివసించినవాఁడును, దేవవిరోధులగు రాక్షసులను చంపినవాఁడును, భక్తుఁడగు జటాయువునకు మోక్షమిచ్చినవాఁడును, ఆదరపూర్వకముగ శబరియిచ్చిన ఫలమూలాదులం దభిలాషగలవాఁడును, భక్తిసులభుఁడును, అంతటను నిండినవాఁడును, సత్త్వగుణప్రధానుఁడును అగు రామునకు శుభము.

శ్లో. హనూమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాఽస్తు మహాధీరాయ మంగళమ్.
శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్. ౫

ఉ. పాలితవాయుసూనునకు ♦ భక్తకపిప్రవరేష్టదాయికిన్
వాలివిదారికిన్ ధృతికి ♦ వారిధిసేతునిబంధనక్రియా
శాలికి వీరరామునకుఁ ♦ జండపరాక్రమపంక్తికంఠని
ర్మూలనకేళికిన్ నృపతి♦ముఖ్యలలామునకున్ శుభం బగున్.

తా. ఆంజనేయునితోఁ గలిసికొన్నవాఁడును, క్రోఁతులరాజయిన సుగ్రీవుని యిష్టమును సమకూర్చినవాఁడును, వాలిని మథించినవాఁడును, మహాధీరుఁడును, శ్రీమంతుఁడును, సేతుమార్గమున సముద్రమును దాఁటినవాఁడును, రావణుని చంపినవాఁడును, రణరంగమునందు ధైర్యముగలవాఁడును, శ్రీమంతుఁడును అగు రామునకు శుభము.

శ్లో. ఆసాద్య నగరీం దివ్యా మభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్.
విభీషణకృతే ప్రీత్యా విశ్వాభీష్టప్రదాయినే,
జానకీప్రాణనాథాయ సదా రామాయ మంగళమ్. ౬

మ. ప్రకటాయోధ్యపురిన్ ధరాతనయతోఁ ♦ బ్రాపించి రాజాధినా
యకసంస్తుత్యధరాభిషేకము నిజం ♦ బై యున్నలోకాధినా

యకరత్నంబునకున్ విభీషణప్రపం♦చాభీష్టసంధాయికిన్
స్మితకూటాకల్పవిభూషితాంగునకు నా♦రాభద్రముల్ చేకుఱున్.

తా. దివ్యమయిన అయోధ్యలోఁ బ్రవేశించి సీతతోఁ బట్టాభిషిక్తుఁ డయిన వాఁడును, రాజాధిరాజులకు రాజును, ప్రీతిపూర్వకముగా విభీషణుని కెల్లయిష్టముల నిచ్చినవాఁడును, జానకీప్రాణనాథుఁడును అగు రామునకు శుభము.

ప్రథమాశ్వాసము.

శ్లో. శ్రీరామం త్రిజగద్గురుం సురవరం సీతామనోనాయకం
శ్యామాంగం శశికోటికాన్తివదనం చంచత్కలాకౌస్తుభమ్,
సౌమ్యం సత్త్వగుణోత్తరం చ సరయూతీరే వసంతం ప్రభుం
త్రాతారం సకలార్థసిద్ధిసహితం వందే రఘూణాం పతిమ్ ౧

శా. శ్రీరాముఁ శశికోటికాంతివదనుఁ ♦ సీతామనోనాయకుఁ
ధీరుఁ విశ్వగురుఁ బరేశు సరయూ♦తీరప్రచారిఁ హరిఁ
ధారాభృత్సమనీలుఁ గౌస్తుభధరుఁ ♦ త్రాతఁ సుపర్వేశ్వరుఁ
శౌరిఁ సర్వఫలప్రదుఁ గొలిచెదఁ ♦ సత్త్వాత్ము సౌమ్యాకృతిన్.

తా. ముల్లోకములకును బూజ్యుఁడును, దేవశ్రేష్ఠుఁడును, సీతామనోనాయకుఁడును, నల్లనిదేహముగలవాఁడును, కోట్లకొలఁదియున్నచందమామలతో సమానమయిన కాంతిగల మొగముగలవాఁడును, కాంతుల వెదఁజల్లుచుండు కౌస్తుభమును ధరించువాఁడును, సౌమ్యుఁడును, సత్త్వగుణప్రధానుఁడును, సరయూనదీ తీరమున వసించువాఁడును, నిగ్రహానుగ్రహసమర్థుఁడును, భక్తసంరక్షకుఁడును, సకలార్థసిద్ధిసహితుఁడును, రఘువంశప్రభువును అగు శ్రీరామునికి నమస్కరించుచున్నాను.

శ్లో. శ్రీరాఘవం దశరథాత్మజమప్రమేయం
సీతాపతిం రఘువరాన్వయరత్నదీపమ్,
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచరవినాశకరం నమామి. ౨

ఉ. శ్రీరఘువీరు దాశరథిఁ ♦ జిన్మయు సూర్యకులప్రదీపకున్
సారసపత్రనేత్రు దితి♦సంభవజైత్రు మహీసుతానాం

వామాంకోపరిసంస్థితాం జనకజా మాలింగ్య తాం బాహునా
తత్త్వం చాపరపాణినా మునిగణా నాజ్ఞాపయంతం భజే. ౧౨

శా. వామాంకస్థసతిన్ ప్రవేష్టమున భా♦వం బొప్ప సంశ్లేషుఁడై
తా మాసీంద్రుల కొక్కహస్తమునఁ ద♦త్త్వం బేర్పడన్ దెల్పుశ్రీ
రాముడ్ సారసపత్రనేత్రు ఘను వీ♦రాఖ్యాసనాధ్యాసితున్
శ్యామాంగున్ దపనీయచేలుని రఘు♦స్వామిన్ బ్రశంసించెదన్.

తా. తామరలవంటికన్నులు గలవాఁడును, నిర్మలుఁడును, దూర్వాంకురముల వలె నల్లనివాఁడును, కోట్లకొలఁది మెఱపులతో సరిగాఁ బ్రకాశించు వస్త్రములను ధరించువాఁడును, వీరాసనమునఁ గూర్చున్నవాఁడును, ఎడమతొడపైని గూర్చున్న ఆసీత నెడమబాహువుచేఁ గౌఁగిలించుకొని కుడిచేతితో మునీశ్వరులకుఁ దత్త్వము నుపదేశించువాఁడును అగు శ్రీరాముని సేవించుచుండెదను.

శ్లో. శ్రీరామ స్సకలేశ్వరో మమ పితా మాతా చ సీతా మమ
భ్రాతా బ్రహ్మసఖః ప్రభంజనసుతః పత్నీ విరక్తిః ప్రియా,
విశ్వామిత్రవిభీషణాదివశినో మిత్రాణి బోధ స్సుతో
భక్తిశ్శ్రీహరిసంగతా రతిసుఖం వైకుంఠ మస్మత్పదమ్. ౧౩

శా. రామస్వామియె తండ్రి తల్లి యలగో♦త్రాజాత సుగ్రీవ వి
శ్వామిత్రాఖ్యవిభీషణాదులు హితుల్ ♦ సద్బోధ పుత్రుండు స
ద్భామారత్నము శాంతి మిత్రుఁడు జగ♦త్త్రాణాగ్రజుం డచ్యుత
ప్రేమాసక్తి సుఖంబు మత్పదనమై ♦ పెంపొందు వైకుంఠమున్.

తా. అంతటికిని ప్రభువయిన శ్రీరాముఁడు నాకుఁ దండ్రి, సీత నాకుఁ దల్లి. బ్రహ్మసఖుండగు ఆంజనేయుఁడు నాకు సోదరుఁడు. విరక్తి నాకుఁ బ్రియురాలు. విశ్వామిత్రుఁడు విభీషణుఁడు మొదలయిన జితేంద్రియులు నాకు మిత్రులు. బ్రహ్మజ్ఞానము నా కొడుకు. శ్రీహరియగు రామునియందు సక్తమయిన భక్తియే నాకు రతిసుఖము. వైకుంఠమే నా పొందఁదగిన స్థానము.

శ్లో. శ్రీరామాఽమలపుణ్డరీకనయన శ్రీరామ సీతాపతే
గోవిందాఽచ్యుత నందనందన ముకుందాఽనంద దామోదర,
విష్ణో రాఘవ వాసుదేవ నృహరే దేవౌఘచూడామణే
సంసారార్ణవకర్ణధారక హరే కృష్ణాయ తుభ్యం నమః. ౧౪

శా. ధీరాగ్రేసర నందనందన హరీ ♦ దేవౌఘచూడామణీ
ఘోరాఘౌఘహరా ముకుంద నృహరీ ♦ గోవింద శ్రీకృష్ణ సం

సారాంభోనిధికర్ణధార కమలా♦ధీశా శౌరి దామోదరా
శ్రీరామాచ్యుత జానకీరమణ నిన్ ♦ సేవింతు నిష్టాప్తికిన్.

తా. శ్రీరామా! నిర్మలా! పుండరీకాక్షా! శ్రీరామా! సీతాపతీ! గోవిందా! అచ్యుతా! నందనందనా! ముకుందా! ఆనందస్వరూపా! దామోదరా! విష్ణూ! రాఘవా! వాసుదేవా! నృసింహా! దేవశిఖామణీ! సంసారసముద్రనావికా! హరీ! భక్తుల పాపములఁ బొలఁగించునీకు నమస్కారము.

శ్లో. రామం లక్ష్మణపూర్వజం రఘువరం సీతాపతిం సుందరం
కాకుత్స్థం కరుణాకరం గుణనిధిం విప్రప్రియం ధార్మికమ్,
రాజత్కుండలమండితాననరుచిం రాత్రించరధ్వంసినం
శంపాకోటిసమానకాంతివిలసన్మాయామృగఘ్నం భజే. ౧౫

మ. ధరణీజాధిపతిన్ లసద్గుణుఁ బరం♦ధాముఁన్ బ్రసూనాస్త్రసుం
దరుఁ గాకుత్స్థుని ధార్మికున్ రఘువరున్ ♦ దైత్యారి విప్రప్రియున్
గురుచంచత్కమనీయశంబరహర♦ ద్ఘోరాస్త్ర సత్కుండలా
భరణున్ రాముని లక్ష్మణాగ్రజుఁ గృపా ♦ భ్రాజిష్ణుఁ గీర్తించెదన్.

తా. లక్ష్మణుని కన్నయు, రఘువరుఁడును, సీతాపతియు, సుందరుఁడును, కకుత్స్థుని వంశమునఁ బుట్టినవాఁడును, దయాఖనియు, గుణనిధియు, బ్రాహ్మణప్రియుఁడును, ధర్మాత్ముఁడును, ప్రకాశించుకుండలములచే నలంకరింపఁబడినముఖకాంతి గలవాఁడును, రాక్షసనాశకుఁడును, కోట్లకొలఁది మెఱపులతో సమానమయిన కాంతిచేఁ బ్రకాశించుమాయలేడిని చంపినవాఁడును అయినరాముని సేవించుచుందును.

శ్లో. రామం రత్నకిరీటకుండలధరం కేయూరహారాన్వితం
సీతాలంకృతవామభాగ మతులం సింహాసనస్థం ప్రభుమ్,
సుగ్రీవాదిసమస్తవానరవరై స్సంసేవ్యమానం సదా
విశ్వామిత్రపరాశరాదిమునిభి స్సంస్తూయమానం భజే. ౧౬

చ. క్షితిసుత వామభాగమునఁ ♦ జేరి వసింప వసిష్ఠకౌశికా
ద్యతతులు ప్రస్తుతింప రవి♦జాదివలీముఖు లెల్లఁ గొల్వఁగాఁ
బ్రతనకిరీటకుండలవి♦భాసితసుందరధన్యమూర్తి యై
వితతమృగేంద్రపీఠమున ♦ వేడుక నొప్పెడురాము నెన్నెదన్.

తా. రత్నములతోడి కిరీటమును కుండలములను ధరించినవాఁడును, బాహుపురులతోను ముత్యాలహారములతోను గూడినవాఁడును, సీతచేత నలంకరింపఁబడిన యెడమభాగముగలవాఁడును, సాటిలేనివాఁడును, సింహాసనమునం దున్నవాఁడును,

వాఁడును, అపరిమితమయిన బలముగలవాఁడును, పున్నమచందమామవంటి మొగ ముగలవాఁడును, ప్రకాశించుచుండు చిఱుగంటలుగల కంకణములచే నంకితములయిన చేతులుగలవాఁడును అగురాముఁడు మమ్మును పాలించుచుండునుగాత!

శ్లో. శ్రీరామచంద్ర కరుణాకర రాఘవేంద్ర
రాజేంద్రచంద్ర రఘువంశసముద్రచంద్ర,
సుగ్రీవనేత్రయుగళోత్పలపూర్ణచంద్ర
సీతామనఃకుముదచంద్ర నమో నమస్తే. ౧

చ. మనుకులవార్ధిప్రాగుదిత♦మానితపూర్ణిమచంద్రు సర్వస
జ్జనమతకీర్తిసాంద్రు మహి♦జానయనోత్పలపూర్ణచంద్రు శో
భనగుణు రామచంద్రుని వి♦భాకరజాక్షియుగాబ్జచంద్రు స
న్మునినుతు రాఘవేంద్రు భవ♦మోచనుఁ గారుణికుఁ భజించెదన్.

తా. కరుణాకరా! రాఘవేంద్రా! రాజేంద్రచంద్రా! రఘువంశసముద్రచంద్రా! సుగ్రీవుని కన్నులనెడి కలువలకుఁ బున్నమచందురుఁడా! సీతమనస్సనెడి కలువపూవునకుఁ జంద్రునివంటివాఁడవగు శ్రీరామచంద్రా! నీకు నమస్కారము.

శ్లో. శ్రీరామం కరుణాకరం గుణనిధిం సీతాపతిం శాశ్వతం
పారావారగభీర మబ్జనయనం ప్రావృడ్ఘనశ్యామలమ్,
వీరశ్రేష్ఠ మనామయం విజయినం విశ్వప్రకాశాత్మకం
ఘోరారిప్రకరాధిదప్రహరణం కోదండరామం భజే. ౨

శా. వీరశ్రేష్ఠు ననామయుఁ జయకరుఁ ♦ విశ్వప్రకాశాత్మకుఁ
బారావారగభీరుఁ గంజనయనుఁ ♦ బ్రావృడ్ఘనశ్యామలుఁ
ఘోరారిందము శాశ్వతుఁ రఘువరుఁ ♦ గోదండదీక్షాగురుఁ
శ్రీరాముఁ గరుణాకరుఁ గుణనిధిఁ ♦ సీతేశుఁ బ్రార్థించెదన్.

తా. దయకు గనియు, గుణములకు నిధియు, సీతాపతియు, శాశ్వతుఁడును, సముద్రమువలె గంభీరుఁడును, తామరరేకులవంటి కన్నులుగలవాఁడును, వర్షాకాల మేఘమువలె నల్లనివాఁడును, వీరులలో శ్రేష్ఠుఁడును, జన్మాదిరోగములేనివాఁడును, జయశాలియు, ప్రపంచమును బ్రకాశింపఁజేయు స్వరూపముగలవాఁడును, భయంకరులయిన శత్రువులసమూహమునకు మనోవ్యాధిని గలిగించు నాయుధములుగల వాఁడును, కోదండరాముఁడును అగుశ్రీరాముని సేవించుచుందును.

శ్లో. శ్రీరామచంద్రేతి సలక్ష్మణేతి నీలోత్పలశ్యామలకోమలేతి,
ఆక్రోశయుక్తాఽస్త్వఘునైవ జిహ్వాసీతాపతేరాఘవ రాఘవేతి. ౩

ఉ. శ్రీరఘురామ రాఘవ విశిష్టపవిత్రచరిత్ర సత్య బృం
దారకనాథనీలసమధామ సుమిత్రసుతానుయుక్త ధా
త్రీరమణీసుతాధిప సుధీజనవందితపాదపద్మ శ్రృం
గారనిధీ యటంచుఁ గలకాల మొహో రసనా! స్మరింపుమా.

తా. శ్రీరామచంద్రా అనియు, లక్ష్మణసహితా అనియు, నల్లఁగలువవలె న ల్లఁగ మెత్తనైన శరీరముగలవాఁడా అనియు, సీతాపతీ, రాఘవారాఘవా అనియు, నాజిహ్వేంద్రియము ఇప్పుడే మొఱవెట్టుచుండునది యగుఁగాక!

శ్లో. శ్రీరామచంద్రే రమతాంమనో మే రమాంగవామే విపదాంవిరామే,
జితారిరామే ప్రణతారిరామే గుణాభిరామే భువనైకరామే. ౧౧

చ. వరసుగుణాభిరాముఁడు ప్రపంచమనోహరుఁ డాపనాటవీ
స్ఫురదనలుండు వైరిజనపుణ్యసతీప్రణతుండు శత్రుబం
ధురవిభవాపహుండు ఘనదోర్బలుఁ డబ్ధిసుతాభిరాముఁ డో
హరి రఘురామదైవతమునం దనిశంబు రమింపు చిత్తమా.

తా. నామనస్సెప్పుడును, లక్ష్మీస్వరూపయగుసీత యెడమభాగమునఁ గలవాఁ డును, లోకముల ఆపదలను తొలఁగించువాఁడును, శత్రువగు తాటకను జయించిన వాఁడును, శత్రుస్త్రీలచే నమస్కరిపఁబడినవాఁడును, గుణాభిరాముఁడును, లోక మును రమింపఁజేయువాఁడును అగు శ్రీరామునియందే రమించుచుండునుగాక.

శ్లో. శ్రీరామచంద్ర రఘుపుంగవ రాజవర్య
రాజేంద్ర రాజ సురనాయక రాఘవేశ,
రాజాధిరాజ రఘునన్దన రామభద్ర
దాసోఽస్మ్యహం చ భవత శ్శరణాగతోఽస్మి. ౧౨

మ. ధరణీనాథశిరస్స్ఫురన్మకుటరత్నద్యోతనీరాజితా
కరపాదాంబురుహద్వయుఁ డ్సకలలోకస్వామి రామప్రభుఁ డ్
సరసుఁ డ్ రాఘవు దేవదేవు విబుధస్తవ్యప్రచారుఁ డ్ బరా
త్పరు రాజేంద్రు రఘూద్వహుఁ డ్ దలఁచితద్దాసుండనై యుండెదన్.

తా. శ్రీరామచంద్రా! రఘుపుంగవా! రాజవర్యా! రాజేంద్రా! రాజా! సుర నాయకా! రాఘవా! ఈశ్వరా! రాజాధిరాజా! రఘునందనా! రామభద్రా! నేను నీకు దాసుఁడ నయితిని. నిన్నును శరణు పొందితిని.

శ్లో. శ్రీరామం సరసీరుహాక్షమమలం దూర్వాంకురశ్యామలం
విద్యుత్కోటినిభప్రభాంబరధరం వీరాసనాధిష్ఠితమ్,

ప్రథమాశ్వాసము.

రాజానం కరుణాసమేతనయనం సీతామనస్స్యందనం
సీతాదర్పణచారుగండలలితం వందే సదా రాఘవమ్

మ. వరశ్రీచందనశీతలుల్ శుభకరుల్ వైదేహీహృన్మోహకున్
ధరణీజాననకంజకంజహితు సీతామానసస్యందనుల్
కరుణాసంయుతలోచనుల్ మిథిలరాట్కన్యామణీదర్పణ
స్ఫురదత్యున్నతగండభాగు రఘువంశుల్ రాము సేవించెదన్.

తా. మంచిగంధమువలెఁ జల్లనివాఁడును, సీతామనోమోహకుఁడును, భక్తుల కైశ్వర్య మిచ్చువాఁడును, సీతకనుదమ్ములకు సూర్యునివంటివాఁడును, పున్నమచంద్రునివంటి మొగముగలవాఁడును, ప్రజారంజకుఁడును, దయాసూచకములయిన కన్నులు గలవాఁడును, సీత మనోరథస్వరూపుఁడును, అద్దమువలె నిగనిగలాడుసీతచెక్కుల యందుఁ బ్రతిఫలించువాఁడును, అగురాఘవుని నెప్పుడును నమస్కరింతును.

శ్లో. రామం శ్యామాభిరామం రవిశశినయనం కోటిసూర్యప్రకాశం
దివ్యం దివ్యాస్త్రపాణిం శరముఖశరధిం చారుకోదండహస్తమ్,
కాలం కాలాగ్నిరుద్రం రిపుకులదహనం విఘ్నవిచ్ఛేదదక్షం
భీమం భీమాట్టహాసం సకలభయహరం రామచంద్రం భజేఽహమ్.

మ. శరచాపోజ్జ్వలహస్తు శత్రుకులనిస్తారుల్ సహస్రాంశుకో
టిరమాభ్రాజితు వారిరాశిమదభిత్ గోత్రేశరాడ్భుజంగప్రకా
స్వరదక్షుండయు విఘ్నసంహరు ఘనశ్యామాంగు భీమాట్టహా
సరసాస్త్రపితు సాధ్వసాపహు రఘుస్వామిన్ భజింతున్ మదిన్.

తా. నల్లనివాఁడును, మనోహరుఁడును, సూర్యచంద్రులు నేత్రములుగా గలవాఁడును, కోట్లకొలఁది సూర్యుల వెలుఁగువంటి వెలుఁగుగల వాఁడును, దివ్యమూర్తియు, దివ్యాస్త్రములు హస్తమునఁ గలవాఁడును, సముద్రుని బాణాగ్రమునకుఁ దెచ్చినవాఁడును, చక్కని విల్లు పట్టినవాఁడును, కాలస్వరూపుఁడును, కాలాగ్నిరుద్రస్వరూపుఁడును, శత్రువంశములను వంశముల (వెదుళ్ళను) దహించువాఁడును, భక్తులవిఘ్నములను ఛేదింప నెఱిఁగిన వాఁడును, శత్రుభయంకరుఁడును, భయమును గలిగెంచు నట్టహాసము చేయువాఁడును, ఎల్లభయములను హరించువాఁడును అగు శ్రీరామచంద్రుని సేవించుచుందును.

శ్లో. రామచంద్ర చరితాకథామృతం, లక్ష్మణాగ్రజ గుణానుకీర్తనమ్,
రాఘవేశ తవ పాదసేవనం, సంభవంతు మమ జన్మజన్మని. ౼౩

ఉ. రామ భవత్కథామృతము రమ్యతఁ గ్రోలఁగ నామకీర్తనల్
ప్రేమ నొనర్ప నీదుగుణలీలలు సంస్మరణంబు సేయ మే

ధామతి నీదుపావనప♦దద్వయసేవ యొనర్చునట్లుగా
మామకజన్మజన్మముల ♦ మానక సత్కృప నిమ్ము వేఁడెదన్.

తా. రామచంద్రా! నాకుఁ బ్రతిజన్మమునందును నీచరిత్రకు సంబంధించిన-అమృతమువంటినీకథ వినుచుండుటయు, లక్ష్మణాగ్రజా! నీగుణములను గొనియాడు చుంటయు, రాఘవేశా! నీపాదములను సేవించుచుంటయు సంభవించుచుండుఁగాక!

శ్లో. రామో మత్కులదైవతం సకరుణం రామం భజే సాదరం
రామేణాఽఖిలఘోరపాపనిహతీ రామాయ తస్మై నమః,
రామాన్నాస్తి జగత్త్రయైకసులభో రామస్య దాసోఽస్మ్యహం
రామే ప్రీతి రతీవ మే కులగురో! శ్రీరామ! రక్షస్వ మామ్. ౧౮

ఉ. రాముఁ డభీష్టదైవతము ♦ రాముని భావనఁ జేయుచుందు శ్రీ
రామునిచేత మద్దురిత♦రాసు లడంగును రామభక్తకై
ప్రేమ నమస్కరింతు రఘు♦వీరునికంటెఁ బరుండు లేఁడు శ్రీ
రామున కేను దాసుఁడను ♦ రామునియందున భక్తి నా కగున్.

తా. రాముఁడు మావంశమునకు దేవుఁడు. దయాళుఁడయినరాముని సాదరముగ సేవించెదను. రామునిచే భయంకరములయిన నాయెల్లపాపములును తొలఁగింపఁబడును. పరబ్రహ్మస్వరూపుఁడయినరామునికొఱకు నమస్కరింతును. ముల్లోకములను రాముని కంటె సులభుఁడు లేఁడు. నేను రామునకు దాసుఁడను. రామునియందు నా కెంతయుఁ బ్రీతి గలదు. మాకులగురువ వగురామా! నన్ను రక్షింపుము.

శ్లో. శ్రీరామచంద్ర తవ కీర్తిసురద్రుమస్య
తారాగణ స్సుమనస శ్ఫల మిందుబింబమ్,
మూలం ఫణాఫణిగతం గగనంచ మధ్యం
శాఖా దిశో భువనమండల మాలవాలమ్. ౧౯

ఉ. రామునికీర్తి కల్పకము ♦ రమ్యసుమంబులు తారకల్ సుధా
ధాముఁడు తత్ఫలంబు విది♦తం బగుశాఖలు దిగ్వితానముల్
భూమియుపోది భోగిపతి♦మూలము మధ్యము పుష్కరం బగున్
రాము నుతింప నేరికిఁ ద♦రంబు కరం బతిభక్తిఁ గొల్చెదన్.

తా. శ్రీరామచంద్రా! నీకీర్తి యనెడి కల్పవృక్షమునకుఁ జుక్కలే పూవులు. చంద్రబింబము ఫలము. అనంతుఁడు కూఁకటివేరు. ఆకాశము మధ్యభాగము. దిక్కులు కొమ్మలు. భూలోకము పాదు.

శ్లో. వైదేహీం ముదితోఽభిజాతపులకాం గాఢం సమాలింగయన్
వామేన స్తనచూచుకం పులకితం వామం కరేణ స్పృశన్,

ప్రభువును, సుగ్రీవుఁడు మొదలయినయెల్ల వానరశ్రేష్ఠులచేతను ఎల్లప్పుడును చక్కఁగా సేవింపఁబడుచుండువాఁడును, విశ్వామిత్రుఁడు పరాశరుఁడు మొదలైన మునులచే లెస్సగా స్తోత్రము చేయఁబడుచుండువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రామ స్సీతాసమేతో నివసతు హృదయే సానుజం రామ మీళే
రామేణ క్షీణపాప స్త్రివిధమపి కృతం కర్మ రామాయ దద్యామ్,
రామా దన్యం నజానే నహి కిమపి మహ ద్రామనామ్న స్సమానం
రామే పశ్యామి విశ్వం భువనమనుదినం పాహి మాం రామచంద్ర.

ఉ. రాముఁడు ప్రోచు సంతతము ♦ రాము నుతింతును రాముచేత మ
త్కామితముల్ ఫలించు నిర ♦ తంబును రాముని కేను మ్రొక్కెదన్
రాముని కెక్కు డెవ్వఁడిఁక ♦ రామునిపాదము నెంతు రాముపైఁ
బ్రేమ చెలంగు మద్ధృదయ ♦ పీఠి వసింపుము రామ వేఁడెదన్. ౧౭

తా. రాముఁడు సీతాసహితుఁడై నాహృదయమున వసించుఁగాక! సోదరసహితుఁడయినరాముని స్తుతించెదను. రామునిచే క్షీణింపఁజేయఁబడినపాపములుగలవాఁడనయితిని. మనస్సు వాక్కు శరీరములచేతను చేయఁబడిన మూఁడువిధములయిన కర్మములను రామునికొఱకు అర్పించెదను. రామునికంటె నితరుని నే నెఱుఁగను. గొప్పదగు రామనామమునకు సమమయిన దింకేదియు లేదు. సమస్తప్రపంచమును రామునియందుఁ జూచుచున్నాను. రామచంద్రా! నన్నెల్లప్పుడును రక్షింపుము.

శ్లో. రామం రాజశిఖామణిం రఘుపతిం దేవారిదర్పాపహం
లోకానాం హితకారిణం గుణనిధిం కారుణ్యపుణ్యోదయమ్,
ముక్తావిద్రుమరత్నశోభితతనుం సౌందర్యహస్తాంబుజం
కౌసల్యాతనయం భజామి సతతం శ్రీజానకీనాయకమ్. ౧౮

చ. మరకతముఖ్యరత్నసుమ ♦ మాన్వితవిగ్రహుఁ గౌసలేయు దు
ర్భరదనుజప్రహారు రఘు ♦ రాజశిఖామణి జానకీమనో
హరుఁ ద్రిజగద్ధితున్ శమద ♦ మాద్యసమానగుణాకరున్ సురే
శ్వరనుతు రామచంద్రు బుధ ♦ వత్సలు ధార్మికు నాశ్రయించెదన్.

తా. రాజశిఖామణియు, రఘుపతియు, రాక్షసులగర్వ మడఁచినవాఁడును, లోకములకు మేలుచేయువాఁడును, గుణనిధియును, దయాపుణ్యములయొక్క వృద్ధిగలవాఁడును, ముత్యములు, పగడములు, రత్నములు అనువీనిచేఁ బ్రకాశింపఁజేయఁబడిన శరీరము గలవాఁడును, చక్కనిహస్తపద్మములు గలవాఁడును, కౌసల్య కుమారుఁడును, లక్ష్మీస్వరూపయగుసీతకు నాయకుఁడును అగురాముని నే నెపుడును సేవింతును.

శ్లో. రామం వీరాసనస్థం హృదయగతకరోదంచితజ్ఞానముద్రం
జాను న్యాస్తక్తహస్తం క్షితివరతనయాభూషితం వామభాగే,

షట్కోణే వ్యాహరంతం పవనసుతయుతం మానసే మానయంతం
సుగ్రీవే సేవమానే ధృతశరధనుషా దక్షిణే లక్ష్మణేన. ౧౯

మ. శరచాపాన్వితుఁ డైనలక్ష్మణుఁడు నాత్మాపుత్రి పార్శ్వస్థు లై
కర మొప్పన్ రవిజుడు గొల్వఁగను వ్యాఖ్యానంబు సామీరికిన్
వరషట్కోణనివాసి యై తెలుపుసర్వజ్ఞున్ సువీరాసన
స్థితు హృత్సుస్థితబోధముద్రకరు సంస్నిగ్ధోరుపర్యోజ్జ్వల
త్కరపద్మున్ రఘురామచంద్రు మనసా కాంతు న్విలోకింపుమా.

తా. వీరాసనమునఁ గూర్చున్నవాఁడును, హృదయమునం దుంపఁబడిన చేత నొప్పుచున్న జ్ఞానముద్రగలవాఁడును, ఎడమమోఁకాలిపై నెడమచేతి నుంచినవాఁడును, ఎడమవైపున సీతచే నలంకరింపఁబడినవాఁడును, షట్కోణపీఠముపై నుండి, ఆంజనేయునుద్దేశించి తత్త్వము నుపదేశించువాఁడును, తన్ను సేవించు సుగ్రీవునివిషయమున మనసులో గౌరవించుచున్నవాఁడును, ధనుర్బాణధరుఁడయిన లక్ష్మణునిచేఁ గుడివైపున సేవింపఁబడువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రామం సౌమిత్రిమిత్రం రఘుపతి మమలం రామచంద్రం రమేశం
రమ్యం శ్రీరాఘవేశం శుభలలితముఖం శుద్ధసత్త్వం సువీరమ్,
సీతాసౌందర్యపాత్రం సురమునివినుతం నీరదేందీవరాభం
వందే వందారుపాలం రజనిచరహరం రమ్యకోదండపాణిమ్ ౨౦

శా. రామున్ సత్యపరాక్రమున్ వరసుమిత్రాపుత్రమిత్రున్ రఘు
స్వామిన్ భూమిసుతాధినాథుని బుధస్తవ్యున్ బరేశున్ బరం
ధామున్ రాఘవు రామచంద్రుని సుధాధామాననున్ వారిద
శ్యామున్ దైత్యవిరాముఁ గార్ముకధరున్ సద్భక్తిఁ గీర్తించెదన్.

తా. లక్ష్మణునికి స్నేహితుఁడును, రఘువంశపాలకుఁడును, నిర్మలుండును, లక్ష్మీస్వరూపురాలగు సీతకుఁ బెనిమిటియు, చక్కనివాఁడును, శ్రీమంతులగు రఘువంశపురాజులకుఁ బ్రభువును, శుభప్రదమయి సుందరమయిన ముఖముగలవాఁడును, శుద్ధసత్త్వప్రధానుఁడును, మంచివీరుఁడును, సీతచక్కఁదనమునకుఁ బాత్రుఁడును, సురలచే మునులచే స్తుతింపఁబడువాఁడును, మేఘమువంటికలువలవంటి కాంతిగలవాఁడును, నమస్కరించువారిని రక్షించువాఁడును, రాక్షససంహారుఁడును, చక్కనివింటిచేఁ గ్రీడించువాఁడును, అగు శ్రీరామచంద్రునికి వందనములు చేయుచుందును.

శ్లో. రామం చందనశీతలం క్షితిసుతాహృన్మోహకం శ్రీకరం
వైదేహీనయనారవిందమిహిరం సంపూర్ణచంద్రాననమ్,

త త్త్వం దక్షిణపాణినా కలితయా చిన్ముద్రయా బోధయన్
రామో మారుతిసేవిత స్స్మరతు మాం సామ్రాజ్యసింహాసనే. ౨౬

శా. సీతన్ మోదము నొంద వామకరసంశ్లేషంబు గావింపుచున్
బ్రీతిన్ దత్కుచ మంటి దక్షిణపుఁబాణిన్ దత్త్వముం దెల్పుచున్
వాతోత్పన్నునిసేవ గైకొనుచు సానందంబునన్ లోకవి
ఖ్యాతిన్ బంచముఖాసనస్థుఁ డగురామాధీశుఁ బ్రార్థించెదన్.

తా. సామ్రాజ్యసింహాసనమందుఁ గూర్చుండి యెడమతొడపయిని ఒడలు పులకరించుచుండఁగాఁ గూర్చుండియున్న సీతను సంతోషించుచు నెడమబాహువుచే గాఢముగఁ గౌఁగిలించుకొనుచు, ఎడమచేతితోఁ బులకరించినయామెవామ స్తనాగ్రమును స్పృశించుచు, కుడిచేతితోఁ గూర్పఁబడిన జ్ఞానముద్రచేఁ దత్త్వమును బోధించుచు, ఆంజనేయునిచే సేవింపఁబడుచున్న రాముఁడు నన్ను స్మరించుచుండుఁగాక!

శ్లో. వామాంకస్థితజానకీం పరిలసత్కోదండదండం కరే
చక్రం చోర్ధ్వకరేణ బాహుయుగళే శంఖం శరం దక్షిణే,
బిభ్రాణం జలజాతపత్రనయనం భద్రాద్రిమూర్ధ్ని స్థితం
కేయూరాదివిభూషితం రఘుపతిం రామం భజే శ్యామలమ్. ౨౭

మ. శరచాపాబ్జరథాంగముల్ కరచతుష్కప్రాప్తమై యుండ సు
స్థిరవామాంకమునందు సీత నియతిన్ సేవింప భద్రాద్రిపై
నిరవైనట్టిసరోజనేత్రుఁ బసి యోగీంద్రేంద్రసంస్తుత్యు భా
సురకేయూరవిభూషణున్ దలఁచెదన్ శుద్ధాంతరంగంబునన్.

తా. ఎడమతొడపయిఁ గూర్చున్నసీతను, ప్రకాశించు ధనుర్దండమును, ఎడమవైపుననుండు క్రిందిచేతను, మీఁదిచేతను చక్రమును, కుడివైపుననుండు మీఁదిచేతను శంఖమును, క్రిందిచేతను బాణమును పట్టుకొని, భద్రగిరిశిఖరముపై నున్నవాఁడును, తామరలవంటికన్నులుగలవాఁడును, భుజకీర్తులు మొదలగు నగలచే నలంకరింపఁబడినవాఁడును, రఘువంశపాలకుఁడును, నల్లనివాఁడునునగు రాముని సేవించెదను.

శ్లో. వామే భూమిసుతా పురస్తు హనుమా న్పశ్చా త్సుమిత్రాసుత
శ్శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేష్వపి,
సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవాన్
మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్. ౨౮

మ. తనవామాంకమునందు సీత చెలువొందన్ వెన్క సౌమిత్రి పా
వనియున్ ముంగల శత్రుఘాతిభరతుల్ పార్శ్వంబులన్ భానునం

దననీలాంగదముఖ్యు లస్య మగుదిక్స్థానంబులం దుండఁగా
ఘననీలాంగుఁ డదంతరస్థితు మదిఁ గాంక్షింతు రామప్రభున్.

తా. ఎడమవయిపున సీతయు, ఎదుట నాంజనేయుఁడును, వెనుక లక్ష్మణుఁడును, భరతశత్రుఘ్నులు పార్శ్వదళములయందును, వాయుమూల మొదలగు నాలుగు మూలలదళములయందు, సుగ్రీవుఁడు, విభీషణుఁడు, యువరాజు తారకొడుకు అగు నంగదుఁడును, జాంబవంతుఁడును సేవించుచుండఁగా అష్టదళపద్మమధ్యమునఁ గూర్చుండియున్నవాఁడును, నల్లఁగలువవలె మృదువయిన శరీరకాంతిగలిగి నల్లనివాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సంస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్ ౨౯

ఉ. భాసురకల్పమూలమున భగ్గృహంబునఁ బుష్పకాంతరో
పాసితనూత్నరత్నమయపంచముఖాసనమందు ముఖ్యవీ
రాసనుఁడై సతీసహితుఁడై పరతత్త్వము సోదరాన్వితుం
డై సరసన్మరుత్సుతసమర్చితుఁడైనవిభున్ భజించెదన్.

తా. కల్పవృక్షమునీడను గొప్పబంగరుమంటపమున, పుష్పకముమధ్యను, మణిమయమయినపీటపయిని వీరాసనము వేసికొని కూర్చున్నవాఁడును, ఎదుటను గూర్చుండి, ఆంజనేయుఁడు చగువుచుండఁ బరతత్త్వమును మునులకుఁ బ్రకటించుచున్నవాఁడును, భరతాదులచేఁ జుట్టువాఱుకొనఁబడినవాఁడును నల్లనివాఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. వైదేహీం పరిరభ్య జాతపులకాం లజ్జావతీం సుస్మితాం
కాంచీనూపురహారకంకణలసత్కర్ణావతంసోజ్జ్వలామ్,
కస్తూరీఘనసారచర్చితకుచాం చంద్రాననాం శ్యామలం
కందర్పాధికసుందరం రఘుపతిం శ్రీరామచంద్రం భజే. 30

చ. దరహసితాననన్ పులకితన్ ఘనసారమృగీమదాగరు
స్ఫురదనులేపనన్ గనకభూషణభూషితఁ బూర్ణచంద్రసుం
దరవదనన్ విదేహునిసుతన్ మది రంజిలఁ జేయునట్టికం
ధరసమవర్ణు నంగజశతప్రతిమానుని రాము నెన్నెదన్.

తా. ఒడలుపులకరించినదియు, సిగ్గుగలదియు, చిఱునగవుగలదియు, మొలనూలు, అందెలు, హారములు, కంకణములు, ప్రకాశించుకర్ణభూషణములు మొదలగు

నగలచేఁ బ్రకాశించుచున్నదియు, స్తనములయందుఁ గస్తూరీకర్పూరమిశ్రిత మధుర చందనపుఁబూఁత గలదియు, చంద్రునివంటి మొగముగలదియు అగుసీతను కౌఁగి లించుకొనియున్నవాఁడును, మన్మథునికంటెను ఎక్కువచక్కనివాఁడును, రఘు వంశపాలకుఁడును, చామనచాయవాఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. వైదేహీరమణం విభీషణవిభుం విష్ణుస్వరూపం హరిం
విశ్వోత్పత్తివిపత్తిపోషణకరం విద్యాధరై రర్చితమ్,
వైరిధ్వంసకరం విరించిజనకం విశ్వాత్మకం వ్యాపకం
వ్యాసాంగీరసనారదాదివినుతం వందామహే రాఘవమ్. ౩౧

చ. జనకసుతాధినాథు రిపు♦జైత్రు సురార్చితు సర్వలోకసం
జననవినాశకారణుఁ బ్ర♦శస్తచరిత్రు విభీషణావనున్
సనకసనందనాద్యఖిల♦సన్మునిసన్నుతు విష్ణురూపునిన్
వనరుహసూతితండ్రి రఘు♦వర్యు హరిన్ శరణంబు వేఁడెదన్.

తా. సీతను సంతోషింపఁజేయువాఁడును, విభీషణునికి రాజ్య మిచ్చినవాఁడును, విష్ణుస్వరూపుఁడును, భక్తులతాపత్రయమును హరించువాఁడును, ప్రపంచముసుత్పత్తి స్థితిసంహారములు చేయువాఁడును, విద్యాధరులచేఁ బూజింపఁబడువాఁడును, శత్రువులను ధ్వంసముచేయువాఁడును, బ్రహ్మను గన్నవాఁడును, ప్రపంచస్వరూపుఁడును, వ్యాపకుఁడును, వ్యాసులు, అంగిరసుఁడు, నారదుఁడు మొదలగువారిచే స్తుతింపఁబడువాఁడును అగు రాఘవరాముని/సూర్చి నమస్కరించుచుందుము.

శ్లో. వైదేహస్య పురే వివాహసమయే కల్యాణవేద్యంతరే
సామోదే విమలేందురత్నఖచితే పీఠే వసంతౌ శుభే,
శృణ్వంతౌ నిగమాన్తతత్త్వవిదుషా మాశీర్గిర స్సాదరం
పాయాస్తాం సువధూవరౌ రఘుపతి శ్శ్రీజానకీ చానిశమ్. ౩౨

చ. పరిణయవేళ మైథిలన్పృ♦పాలగృహాంతరరత్నవేదికన్
సురుచిరవేదవిద్బుధ♦సూక్తులు వించు సమంచితంబుగాఁ
బరఁగు వధూవరత్వమున ♦ భాసిలి భూవరసేవ్యులైనయా
ధరణిసుతారఘూద్వహులు♦దారమతిన్ మముఁబ్రోతు రెప్పుడున్.

తా. మిథిలానగరమున, పెండ్లివేళను, పరిమళించుచున్న పెండ్లి చవికమీఁదను నిర్మలచంద్రకాంతమణిఖచితమయిన పెండ్లిపీటపైని గూర్చుండి, ఉపనిషత్తులతత్త్వము నెఱిఁగిన పండితుల-ఆశీర్వాదవాక్యములను సాదరముగ వినుచున్నవారును, ఆదర్శ దంపతులును అగుశ్రీసీతాదేవియు, శ్రీరాముఁడును సదా రక్షింతురుగాక!

శ్లో. అసితకమలభాసా భాసయంతం త్రిలోకీం
దశరథకులదీపం దైవతాంభోజభానుమ్,
దినకరకులబాలం దివ్యకోదండపాణిం
కనకఖచితరత్నాలంకృతం రామ మీళే. 33

మ. ఘననీలాంబుదకాంతిదేహు భువనై♦కభ్రాజితుఁ దేవతా
వనజాతాంబుజమిత్రు భానుకులభా♦స్వత్కీర్తిసాంద్రుఁ శరా
సనబాణోజ్జ్వలహస్తు రత్నవిలస♦త్సౌవర్ణసద్భూషణుఁ
మునిసంస్తుత్యచరిత్రు దాశరథి రా♦ముఁ గొల్తు నెల్లప్పుడున్.

తా. నల్లఁగలువవంటియొడలికాంతిచే ముల్లోకములను ప్రకాశింపఁజేయుచున్నవాఁడును, దశరథునివంశమునకు దీపమువంటివాఁడును, దేవతలనెడి పద్మములకు సూర్యుఁడును, సూర్యవంశపుబాలుఁడును, దివ్యధనువును ధరించినవాఁడును, రత్నఖచితములయిన బంగారునగలచే నలంకృతుఁడును అగురాముని స్తుతింతును.

శ్లో. సుస్నిగ్ధం నీలకేశం స్ఫుటమధురముఖం సుందరభ్రూలలాటం
దీర్ఘాక్షం చారునాసాపుట మమలమణిశ్రేణికాదంతపఙ్క్తిమ్,
బింబోష్ఠం కంబుకంఠం కఠినతరమహోరస్క మాజానుబాహుం
ముష్టిగ్రాహ్యావలగ్నం పృథుజఘన ముదారోరుజంఘాంఘ్రిమీళే.

ఉ. చారువిశాలనేత్రు విల♦సన్మధురాననుఁ నీలకేశు శృం
గారలలాటు దీర్ఘకరుఁ ♦ గంబుగళుఁ రమణీయనాసికుఁ
క్రూరభుజాంతరుఁ సరస♦కుందరదుఁ దనుమధ్యసుందరుఁ
సారససైకతాంఘ్రివిల♦సజ్జఘనుఁ రఘురాముఁ గొల్చెదన్. 34

తా. ఇంద్రనీలమణివలె నిగనిగలాడుమేనుగలవాఁడును, నల్లనిజుట్టుగలవాఁడును, స్ఫుటముగ మధురముగ నుండుమొగముగలవాఁడును, చక్కనిబొమలు నుదురు గలవాఁడును, పెద్దకన్నులు గలవాఁడును, సొగసయిన ముక్కుపుటములు గలవాఁడును, వజ్రాలవరుసవంటి దంతములపంక్తిగలవాఁడును, దొండపండువంటిపెదవి గలవాఁడును, శంఖమువంటి కంఠముగలవాఁడును, మిగులఁ గఠినమై విశాలమయిన ఱొమ్ముగలవాఁడును, మోఁకాళ్ళను ముట్టు చేతులుగలవాఁడును, పిడికింటఁ బట్టఁదగిన నడుముగలవాఁడును, విస్తరించిన పిఱుఁదులు గలవాఁడును, ఉదారములయిన తొడలు, పిక్కలు, పాదములు గలవాఁడును అగురాముని స్తోత్రముచేయుచుందును.

శ్లో. వందామహే మహేశానచండకోదండఖండనమ్,
జానకీహృదయానందచందనం రఘునందనమ్. 3

చ. జలనిధివేష్టితాఖిలర♦సాభృదహీంద్రవిభూషణాదికో
జ్జ్వలహరచాపఖండనవి♦శాలభుజాబలశాలికిన్ దయా
జలధికి భూమిజాహృదయ♦సారసహేళికి శీలికిన్ మహా
బలతనయార్చితాంఘ్రినవ♦పద్మునకున్ శరణం బొనర్చెదన్.

తా. ఎవ్వరును ఎత్తఁజాలనియీశ్వరునివిల్లు విరిచినవాఁడును, సీత మనసున కానందము గలిగింపఁ జందనమువంటివాఁడును, రఘువంశము నానందింపఁ జేయువాఁడును అగురామునకు వందనములు చేయుచుందుము.

శ్లో. జానాతి రామ! తవ నామరుచిం మహేశో
జానాతి గౌతమసతీ చరణప్రభావమ్,
జానాతి దోర్బలపరాక్రమ మీశచాపో
జానా త్యమోఘపటుబాణగతిం పయోధిః. ౩౬

ఉ. తారకనామమంత్రరుచి ♦ దక్షసుతారమణుం డెఱుంగు నీ
పావనపాదపంకజప్ర♦భావ మహల్య యెఱుంగు మిక్కిలిన్
దేవరదోర్బలంబు శివ♦దేవునిచాప మెఱుంగు నీదుమే
ధావిభవంబు గల్గుశర♦ధాటి సముద్రుఁ డెఱుంగు రాఘవా.

తా. రామా! నీనామమురుచి యీశ్వరుఁడును, నీపాదప్రభావమును అహల్యయు, నీబాహుబలపరాక్రమముల నీశ్వరధనుస్సును, అమోఘమును సమర్థము నయిన నీబాణగతిని సముద్రుఁడును ఎఱుఁగుదురు.

శ్లో. దివ్యస్యందనమధ్యగం రణరణచ్చాపాన్వితం భీషణం
కాలాగ్నిప్రతిమానబాణకలితం ఘోరాస్త్రతూణీద్వయమ్,
సుగ్రీవాంగదరావణానుజమరుత్పుత్రాదిసంసేవితం
రామం రాక్షసవీరకోటిహరణం రక్తాంబుజాక్షం భజే. ౩౭

శా. సారస్యందనమధ్యగున్ రణరణ♦చ్చాపాన్వితున్ రాఘవున్
ఘోరాగ్నిప్రతిమానబాణకలితున్ ♦ క్రూరాస్త్రతూణీద్వయున్
సూరాత్మోద్భవరావణానుజమరు♦త్సూన్వాదిసంసేవితున్
వీరున్ రక్తసరోజనేత్రు హతవి♦ద్వేషుం బ్రశంసించెదన్.

తా. దివ్యరథముమధ్యను గూర్చున్నవాఁడును, మిగుల ధ్వనిచేయుచున్న ధనువుగలవాఁడును, శత్రుభయంకరుఁడును, ప్రళయాగ్నివంటి బాణములుఁగలవాఁడును, భయంకరములయిన అస్త్రములతోఁడియమ్ములపొదులు గలవాఁడును, సుగ్రీ

వుఁడు, అంగదుఁడు, విభీషణుఁడు, ఆంజనేయుఁడు మొదలగువారిచే సేవింపఁబడువాఁడును, కోట్లకొలఁదిరాక్షసవీరులను సంహరించినవాఁడును, ఎఱ్ఱదామర రేకుల వంటికన్నులుగలవాఁడును అగు రాముని సేవించుచుందును.

శ్లో. బ్రహ్మాద్యామరసిద్ధజన్మభువనం యన్నాభిపంకేరుహం
శ్రీనిర్వాణనికేతనం యదుదరం లోకైకశయ్యాగృహమ్,
యద్వక్షః కమలావిలాసభవనం యన్నామమంత్రం సతాం
వాసాగార మఖండమంగళనిధిః పాయాత్స నో రాఘవః. ౩౮

ఉ. ఎవ్వనినాభిపద్మము రహిం విధిముఖ్యులజన్మకారణం
బెవ్వనివక్ష మిందిరకు నింపగునట్టివిలాసమందిరం
బెవ్వఁడు ముక్తికిం సదన మెవ్వఁ డశేషజగద్విధాయకుం
డెవ్వనినామ మెంతురు మునీశ్వరు లారఘురాముఁ గొల్చెదన్.

తా. ఎవని నాభీపద్మము బ్రహ్మాదిదేవతలకును సిద్ధులకును పుట్టినిల్లో, లక్ష్మికిసుఖమందిరమయిన యెవనియుదరము ప్రళయవేళ నెల్లలోకములకును శయనగృహమో, ఎవ్వనివక్షస్థలము లక్ష్మికి విలాసగృహమో, ఎవని నామమంత్రము సత్పురుషులవాసస్థానమో, అనంతములైన మంగళములకు నిధానమయిన ఆరాముఁడు మమ్మును పాలించుచుండును గాక.

శ్లో. శృంగారం క్షితినందినీవిహరణే వీరం ధనుర్భంజనే
కారుణ్యం బలిభోజనేఽద్భుతరసం సింధౌ గిరిస్థాపనే,
హాస్యం శూర్పణఖాముఖే భయవహం బీభత్స మన్యాముఖే
రౌద్రం రావణమర్దనే మునిజనే శాంతం వపుః పాతు నః. ౩౯

మ. ధరణీపుత్త్రి మునీంద్ర శంకరధనుర్దైత్యారి లంకాపురీ
శ్వర వైరోచన రావణానుజులకున్ సాధారణప్రౌఢిచే
వరశృంగారము శాంత వీర భయ బీభత్సాద్భుతోగ్రంబులున్
గరుణా హాస్యరసంబు లుప్పతిలు రాజ్గాత్రంబు భావించెదన్.

తా. సీతతో విహరించునపుడు శృంగారరసప్రధానమును, శివునివిల్లు విఱుచునపుడు వీరరసప్రధానమును, కాకాసురునివిషయమునఁ గరుణరసప్రధానమును, సముద్రములోఁ గొండలు వేయించి సేతువు గట్టునపు డద్భుతరసప్రధానమును, ఛుప్పనాక మొగమున హాస్యరసప్రధానమును, భయంకరమయిన యితరస్త్రీలముఖమున బీభత్సరసప్రధానమును, రావణసంహారమున రౌద్రరసప్రధానమును, మునిసంఘమువిషయమున శాంతరసప్రధానమును అగు రామునిశరీరము మమ్ముఁ బాలించెడిని.

శ్లో. మాతా రామో మత్పితా రామచంద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః,
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే. ౮౦

ఉ. రాముఁడె తండ్రి మజ్జనని ♦ రాముఁడె భ్రాతయు రామచంద్రుఁడే
రాముఁడె మిత్రుఁడు న్గురుఁడు ♦ రాముఁడె సర్వధనంబు రాముఁడే
రాముఁడె సత్కృపాకరుఁడు ♦ రామునితో సరి యన్యదైవముల్
వేమఱు లేదు లే దనుచు ♦ వేడ్క భజించెద నిష్టసిద్ధికిన్.

తా. రాముఁడు నాతల్లి, రామచంద్రుఁడు నాతండ్రి, రాముఁడు నాసోదరుఁడు, రాముఁడు నామిత్రుఁడు, దయాళువగురామచంద్రుఁడే నాసర్వస్వము. ఆయనకంటె నితరదైవమును నే నెఱుఁగ నేనెఱుఁగను.

శ్లో. మూలే కల్పద్రుమస్యాఽఖిలమణివిలసద్రత్నసింహాసనస్థం
కోదండేనాఽఽశుగేనోల్లసితకరయుగేనాఽర్చితం లక్ష్మణేన,
వామాంకన్యస్తసీతం భరతధృతమహామౌక్తికచ్ఛత్రకాంతం
శత్రుఘ్నే చామరాభ్యాం సువిలసితకరే రామచంద్రం భజేఽహమ్.

చ. సురతరుమూలమందు మణి♦శోభితపీఠిని సీతతో వసిం
ప రహిఁ సుమిత్రపుత్త్రకుఁడు ♦ మార్గణచాపము లంది యూడిగా
భరతుఁడు పుండరీకము శు♦భస్థితిఁ దాల్పఁగ శత్రుఘాతి చా
మరములు వీవఁ జెన్నగుస♦మస్తజగత్ప్రభు రాము నెన్నెదన్.

తా. కల్పవృక్షముక్రింద రత్నములచేతఁ బ్రకాశించుచున్న రత్నసింహాసనమునఁ గూర్చున్నవాఁడును, ధనుర్బాణములచేఁ బ్రకాశించుచేతులుగల లక్ష్మణునిచేతను పూజితుఁడును, ఎడమతొడపైని సీతను గూర్చుండఁబెట్టుకొన్నవాఁడును, భరతుఁడు పట్టిన గొప్పముత్యాలగొడుగుచే మనోహరుఁడును, శత్రుఘ్నుఁడు రెండుచేతుల వింజామరలు పూని కొల్చుచుండఁ నొప్పువాఁడునునగు రాముని భజించెదను.

శ్లో. వామే కోదండదండం నిజకరకమలే దక్షిణే బాణ మేకం
పశ్చాద్భాగే చ నిత్యం దధత మభిమతం చాపతూణీరభారమ్,
వామేఽవామే లసద్భ్యాం సహమిళితతనుం జానకీలక్ష్మణాభ్యాం
రామం శ్యామం భజేఽహం ప్రణతజనమనఃఖేదవిచ్ఛేదదక్షమ్.

చ. ఇరుగడలందు లక్ష్మణమ♦హీసుతలుం జెలువొందఁ దూణముల్
శరము శరాసనంబు వరు♦సన్ జరమాంగకరంబులందు వి

స్ఫురతం దనర్ప భక్తజన♦పుంజవిపద్ధరుఁ డైన రామభూ
వరుఁడు జగద్గురుండు భగ♦వంతుఁ డనంతుఁడు నన్నుఁ బ్రోవుతన్.

తా. ఎడమదయిన తనహస్తపద్మమున ధనుర్దండమును, కుడిచేత నొకశరము ను, వెనుకను నిత్యమును ఇష్టమయిన ధనుస్సును, అమ్ములపొదులను ధరించుచున్న వాఁడును, ఎడమకుడివయిపులను ప్రకాశించుచున్న సీతాలక్ష్మణులతోఁ గూడియుండు శరీరముగలవాఁడును, నల్లనివాఁడును, నమస్కరించువారిమనస్సులకుఁ గలుగుకష్ట ములను దొలఁగింప నేర్పుగలవాఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. అంభోధరశ్యామల మంబుజాక్షం
ధనుర్ధరం బద్ధజటాకలాపమ్,
పార్శ్వద్వయే లక్ష్మణమైథిలీభ్యాం
నిషేవ్యమాణం ప్రణమామి రామమ్. ౪౩

మ. శరదశ్యామలగాత్రుఁ బార్శ్వయుగళ♦స్థానావనీజానుజన్
గురుతామ్రాంశుజటాకలాపు విలస♦త్కోదండహస్తున్ బరా
త్పరుఁ బంకేరుహపత్రనేత్రుఁ గరుణా♦పాత్రున్ బుధస్తోత్రు నా
చరసన్మిత్రు సురారిజైత్రు రఘువం♦శస్వామిఁ గీర్తించెదన్.

తా. మేఘమువలె నల్లనివాఁడును, తామరలవంటికన్నులుగలవాఁడును, ధను ర్ధరుఁడును, కూర్పఁబడినజటాజూటముగలవాఁడును, ఇరుప్రక్కలను సీతాలక్ష్మణుల చే సేవింపఁబడువాఁడును అగురామునిగూర్చి నమస్కరించుచున్నాను.

శ్లో. కోదండదీక్షాగురు మప్రమేయం సలక్ష్మణం దాశరథం దయాళుమ్,
ఆజానుబాహుం జగదేకవీర మనాథనాథం రఘునాథ మీడే.

మ. గురుకారుణ్యపయోనిధాను విలస♦త్కోదండదీక్షాగురున్
వరకల్యాణగుణాకరున్ శుభకరున్ ♦ వైదేహిసంయుక్తు దా
శరథిన్ లక్ష్మణసేవ్యు నార్తజనర♦క్షాదక్షుదీక్షాకరున్
బరు నాజానుకరున్ జగద్గురు హరిన్ ♦ భక్తిన్ బ్రశంసించెదన్.

తా. కోదండదీక్షాగురుఁడును, అప్రమేయుఁడును, లక్ష్మణసహితుఁడును, దశ రథునికుమారుఁడును, దయాళుఁడును, ఆజానుబాహుఁడును, జగత్తులలో నేకవీరుఁ డును, దిక్కులేనివారికి నాథుఁడును అగురఘువంశనాథుని రాముని నుతించెదను.

శ్లో. కర్పూరాంగవిలేపనం రఘువరం రాజీవనేత్రం ప్రభుం
కస్తూరీనికరాకృతిం ఖరధృతిప్రధ్వంసినం శ్రీహరిమ్,

కందర్పాయుతకోటిసుందరతనుం కామారిసేవ్యం గురుం
కాంతాకామద మప్రమేయ మమలం సీతాసమేతం భజే.   ౪౫

మ. ఘనకర్పూరవిలేపనుఁ రఘువరుఁ ♦ గామారిసేవ్యుఁ ఘనా
ఘనగాత్రుఁ సరసీజనేత్రు ఖరర♦క్షశ్శికాలు రాముఁ సనా
తనుఁ గందర్పశతోత్తమాకృతిని గాం♦తాకామదుఁ శ్రీహరిఁ
జనకక్ష్మారమణాత్మజాననసరో♦జాతార్కు భావించెదఁ.

తా. కర్పూరముతోడిచందనమును మేనఁ బూసికొన్నవాఁడును, తామరల వంటి కన్నులుగలవాఁడును, నిగ్రహానుగ్రహసమర్థుఁడును, కస్తూరికుప్పవంటి యాకారముగలవాఁడును, ఖరాసురధైర్యమును ధ్వంసముచేసినవాఁడును, శ్రీహరియు,కోట్లకొలఁదిమన్మథులకంటెను చక్కనిశరీరముగలవాఁడును, శివునిచే సేవింపఁబడువాఁడును, లోకగురుండును, స్త్రీలకుఁ గామమును గలిగించువాఁడును, అప్రమేయుఁడును, నిర్మలుఁడును, సీతతోఁ గూడినవాఁడును అగురఘురాముని సేవింతును.

శ్లో. నీలాబ్దబృందసదృశం పరిపూర్ణదేహం
దిక్పాలకాదిసురసేవితపాదపద్మమ్,
పీతాంబరం కనకకుండలశోభితాంగం
సీతాపతిం రఘుపతిం సతతం భజామి.   ౪౬

మ. మృగనాభీనిభసుందరాంగు భవస♦న్మిత్రుఁ బవిత్రుఁ లస
న్నిగమాంతార్థవిచారచర్యు నుతవా♦ణీనాథుఁ బీతాంబరుఁ
దిగధీశానముఖామరావనుని ధా♦త్రీపుత్రికాధీశ్వరుఁ
భగవంతు స్వర్ణకుండలాభరణు సం♦భావింతు నశ్రాంతమున్.

తా. నల్లనిమేఘములతో సమానుఁడును, పరిపూర్ణమయిన దేహముగలవాఁడును, దిక్పాలురు మొదలయినదేవతలచే సేవింపఁబడు పాదపద్మములు గలవాఁడును, పచ్చనివస్త్రము గలవాఁడును, బంగారుకుండలములచే శోభిల్లునంగములుగలవాఁడును, సీతాపతియు నగురఘుపతిని రాముని సదా భజించుచుందును.

శ్లో. భర్గబ్రహ్మసురేంద్రముఖ్యదివిజప్రాంచత్కిరీటాగ్రసం
సర్గానేకమణిప్రభాకరసహస్రాభం పదాంభోరుహే,
దుర్గాసంతతసంస్తుతాంఘ్రికమలం దుర్వారకోదండినం
గంగావిస్ఫుటమౌళిమానసహరం కల్యాణరామం భజే.   ౪౭

శా. భర్గాంభోజభవేంద్రముఖ్యదివిజ♦ప్రాంచత్కిరీటాగ్రసం
సర్గానేకమణిప్రభాకరసమం♦చత్పాదపంకేరుహుఁ

దుర్గాసంతతసన్నుతాంఘ్రియుగళుఁ ♦ దోషాపహుఁ మౌనిరా
డ్వర్గప్రస్తుతు శంభుమానసహరుఁ ♦ వైకుంఠుఁ బ్రార్థించెదన్.

తా. తన పాదపద్మములయందు, శివుఁడు బ్రహ్మ యింద్రుఁడు మొదలయిన దేవతలయొప్పయినకిరీటములకొసలసంబంధముగల మణులచేతను వేలకొలఁదిసూర్యుల ప్రకాశమువంటిప్రకాశము గలవాఁడును, దుర్గాదేవిచే సదా కొనియాడఁబడుపాద పద్మములు గలవాఁడును, శత్రులకు దుర్వారమయిన ధనువుగలవాఁడును, గంగా ధరునిమనసును హరించినవాఁడును అగు కల్యాణరాముని సేవించెదను.

శ్లో. అగ్రే ప్రాంజలి మాంజనేయ మనిశం వీరం చ తారాసుతం
పార్శ్వే పఙ్క్తిముఖానుజం పరిసరే సుగ్రీవ మగ్రాసనే,
పశ్చా ల్లక్ష్మణ మంతికే జనకజాం మధ్యే స్థితం రాఘవం
చింతాతూలికయా లిఖంతి సుధియ శ్చిత్తేషు పీతాంబరమ్. ౨౭

చ. పవనజుఁ డంగదుం డెదుటఁ ♦ బ్రాంజలులై వినుతింపఁ జెంగటఁ
రవిసుతరావణానుజులు ♦ రంజిల వెన్క సుమిత్రసూనుఁ డా
యవనితనూజ చేరువను ♦ హర్ష మెసంగఁగ సింహపీఠి రు
క్మవనజకర్ణికఁ వెలయు ♦ మాధవుఁ జిత్తములోఁ దలంచెదన్.

తా. ఎదుటను చేతులు జోడించియున్న యాంజనేయుని, ప్రక్కను వీరుఁ డైనయంగదుని, సమీపమున విభీషణుని, అగ్రాసనమున సుగ్రీవుని, వెనుకను లక్ష్మణుని, సమీపమున సీతను, మధ్యను పీతాంబరుఁడైయున్న రాముని పండితులు తమ చిత్తఫలకములయందు ధ్యానమనుకుంచెతో వ్రాయుచుందురు.

శ్లో. క్షీరాంభోనిధిమధ్యవర్తిని సితే ద్వీపే సువర్ణాచలే
రత్నోల్లాసితకల్పభూరుహతలే జాంబూనదే మంటపే,
తేజోభ్రాజితవేదికే సురుచిరే మాణిక్యసింహాసనే
హేమాంభోరుహకర్ణికోపరితలే వీరాసనస్థం భజే. ౨౮

మ. తెలిదీవిన్ గనకాద్రి దుగ్ధనిధి ను♦ద్దీప్తామరానోకహ
స్థలజాంబూనదమంటపంబున విభా♦స్వద్వేదికారంజితో
జ్జ్వలసింహాసనజాతరూపమయకం♦జాతస్ఫురత్కర్ణికా
స్థలి వీరాసనయుక్తుఁ డైన రఘువం♦శస్వామిఁ గీర్తించెదన్.

తా. పాలసముద్రముమధ్యనున్న శ్వేతద్వీపమున బంగారుకొండపైని రత్నముల చేఁ బ్రకాశించు కల్పవృక్షముక్రిందను, బంగారుమండపమున, తేజముచే వెలుఁగు చుండు వేదికపైని చక్కనిరత్నసింహాసనమునందు బంగారుపద్మమునందలి కర్ణికపైని వీరాసనము వేసికొని కూర్చుండురాముని సేవించుచుండెదను.

శ్లో. దోర్దండేన చ కుండలీకృతమహాకోదండచండాశుగై
ర్దుర్వారై రవికోటితుల్యనిశితై ర్బ్రహ్మాదిదేవస్తుతైః,
సుగ్రీవాదిసమస్తవానరవరా నాజ్ఞాపయంతం గిరా
దైత్యాన్ తాడయ తాడయేత్యనుపదం శ్రీరామచంద్రం భజే.

మ. కరదండంబునఁ గుండలీకృతమహాకాండాసనోన్ముక్తభా
స్వరకోటిప్రకటప్రభానిశితదుర్వారంబులై పద్మజా
మరసంస్తుత్యములైనబాణములచే మర్దింపుచున్ వేగ వా
నరసంఘంబులతోడ దైత్యవరులన్ మర్దింపు మర్దింపుఁ డం
చు రయంబు బొప్పఁగఁ దెల్పురామవసుధేశుం డిచ్చువిష్టార్థముల్.

తా. కోట్లకొలఁదిసూర్యులవలెఁ దీక్ష్ణములును, బ్రహ్మమొదలగుదేవతలచే స్తుతింపఁబడునవియు, తనబాహుదండముచేతను కుండలాకారముగాఁ జేయఁబడినగొప్ప ధనుస్సునుండి వెలువడునవియు, వారింపరానివియునగు తీవ్రబాణములచేతను రాక్షసులను జంపుచున్నవాఁడును, మాటిమాటికిని కొట్టుఁడు కొట్టుఁ డని సుగ్రీవాదివానరుల నాజ్ఞాపించుచున్నవాఁడును అగుశ్రీరామచంద్రుని సేవించుచుండెదను.

శ్లో. భూకంపం జనయ న్నభో విదళయ న్నంభోనిధిం క్షోభయన్
దైతేయాంశ్చ విమర్దయన్ గిరివరాన్ భిందన్ దిశః పూరయన్,
వైదేహీం మతిమోదయన్ సకలగీర్వాణాన్ శిరఃకంపయన్
కల్యాణో రఘురామహస్తవిలసత్కోదండచండధ్వనిః. ౫౧

ఉ. రాముని చాపమౌర్వీశుభరావమునన్ దల లూఁపు దేవతా
స్తోమము దైత్యులార్తిఁ గని సోలుదురబ్ధులు మోఁగియు మైథిలీ
భామిని సంతసించు వడి బ్రద్దలగున్ వసుధాధరంబులున్
భూమి చలించు నంబరము బూరటిలున్ దిశలెల్ల ఘూర్ణిలున్.

తా. భూమిని గంపింపఁజేయుచు, ఆకాశమును బ్రద్దలుచేయుచు, సముద్రమును కలఁగించుచు, రాక్షసులను మర్దించుచు, కొండలను భేదింపుచు, దిక్కులను పూరించుచు, సీతను సంతోషింపఁజేయుచు, దేవతల నందఱను తలలూఁపించుచు రామునిచేతను బ్రకాశించుధనుస్సుయొక్కతీవ్రధ్వని కల్యాణప్రదమై యుండెను.

శ్లో. విమలకమలనేత్రం విస్ఫురన్నీలగాత్రం
తపనకులపవిత్రం దానవధ్వాంతమిత్రమ్,
భువనశుభచరిత్రం భూమిపుత్రీకళత్రం
దశరథవరపుత్రం నౌమి రామాఖ్యమిత్రమ్. ౫౨

చ. సరసిజపత్ర నేత్రు సుర♦శాత్రవజైత్రుఁ బతత్రిపత్రునిర్
ధరణిసుతాకళత్రు జన♦తానుతిపాత్రుని రాజపుత్రు భా
సురసుచరిత్రు నీలమణి♦శోభితగాత్రు మహేశమిత్రు భా
స్కరకులసత్పవిత్రు గుణ♦సాంద్రు రఘూద్వహునాశ్రయించెదన్.

తా. నిర్మలములయినపద్మములవంటి నేత్రములుగలవాఁడును, ప్రకాశించునల్లని శరీరముగలవాఁడును, సూర్యకులపవిత్రుఁడును, రాక్షసులనెడిచీఁకటికి సూర్యుఁడును, లోకములకు శుభమును గలిగించుచరిత్రగలవాఁడును, సీత భార్యగాఁగలవాఁడును, దశరథునిముఖ్యపుత్రుఁడును అగురాముఁడనుపేరుగలమిత్రుని నమస్కరించెదను.

శ్లో. జననీ జానకీ సాక్షా జ్జనకో రఘునందనః,
లక్ష్మణో మిత్ర మస్మాకం కో విచారః కుతో భయమ్,
జనకో రామచంద్రో మే జననీ జనకాత్మజా,
హనూమత్ప్రముఖా స్సర్వే హరయో మమ బాంధవాః. ౫౩

చ. జనకుఁడు రామచంద్రుఁ డగు ♦ జానకి తల్లి సుమిత్రసూతి మా
కనయము మిత్రుఁ డంగదమ♦హాబలపుత్ర విభీషణార్కనం
దనముఖు లాత్మబాంధవజ♦నంబులు గాన విచారముల్ భయం
బును గలుషంబు దీనతయుఁ ♦బొందునె మామకమానసంబునన్.

తా. సీత సాక్షాత్తు తల్లి. రాముఁడు తండ్రి. లక్ష్మణుఁడు స్నేహితుఁడు. మా కింక విచార మేల? భయ మెందులకు? రామచంద్రుఁడు నాకు జనకుఁడు, సీత నాకుఁ దల్లి, హనుమదాదులగువానరు లందఱును నాకు బంధువులు.

శ్లో. జగతి విశదమంత్రం జానకీప్రాణమంత్రం
విబుధవినుతమంత్రం విశ్వవిఖ్యాతమంత్రమ్,
దశరథసుతమంత్రం దైత్యసంహారమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రమ్. ౫౪

చ. సకలజగత్పవిత్రము ని♦శాచరజైత్రము ధారుణీసుతా
ధికప్రమదప్రదం బఖిల♦దిక్పరిపాలనపాలనంబు సే
వకజనకల్పకంబు భయ♦వారణవారణసింహసన్నిభం
బకలుష మద్వితీయ మఖి♦లార్తివిరామము రామమంత్రమున్.

తా. రఘుపతినిజమంత్రమయిన రామరామ యనుమంత్రము లోకులను బవిత్రముచేయునది. సీతప్రాణమయినది, దేవతలచేఁ గొనియాడఁబడునది. ప్రపంచమునఁ బ్రసిద్ధమైనది. దశరథసుతునిమంత్రము దైత్యులను సంహరించుమంత్రము.

శ్లో. సీతాయా దక్షిణే పార్శ్వే లక్ష్మణస్య చ పార్శ్వతః,
తన్మధ్యే రాఘవం వందే ధనుర్బాణధరం హరిమ్.

శ్లో. చంద్రోపమం మలయచందనచర్చితాంగం
మందారపుష్పపరిపూజితపాదపద్మమ్,
బ్రహ్మేంద్ర వంద్య మనిశం మునిబృందసేవ్యం
వందేఽరవిందనయనం రఘురామచంద్రమ్. ౫౫

చ. సరస విదేహరాజతను♦సంభవలక్ష్మణయుక్తు దేవతా
తరుసుమపూజితాంఘ్రినవ♦తామరసద్వితయుఁ సరస్వతీ
శ్వరసురవర్యమానిజన♦వందితుఁ జందనచర్చితుఁ లస
ద్గురుశరచాపధారుని ర♦ఘూద్వహు రాముని నెంతు నెంతయున్.

తా. సీతకుఁ గుడిప్రక్కను, లక్ష్మణుని కెడమప్రక్కను వారిమధ్యను ధను ర్బాణములను ధరించువాఁడై విష్ణుస్వరూపుఁ డయినరాముని నమస్కరించెదను. చంద్రునివంటివాఁడును, మలయచందనముచేఁ బూయఁబడిన దేహముగలవాఁడును, కల్ప వృక్షపుష్పములచేఁ బూజింపఁబడు పాదపద్మములు గలవాఁడును, బ్రహ్మ, ఇంద్రులచే నమస్కరింపఁదగువాఁడును, ఎల్లప్పుడును మునిసంఘముచే సేవింపఁదగువాఁడును, పద్మములవంటికన్నులు గలవాఁడును, అగు రఘురామచంద్రుని నమస్కరింతును.

శ్లో. ఇక్ష్వాకునందనం సుగ్రీవపూజితం
త్రైలోక్యరక్షకం సత్యసంధం సదా,
రాఘవం రఘుపతిం రాజీవలోచనం
రామచంద్రం భజే రాఘవేశం భజే. ౫౬

మ. మనువంశాంబుధిపూర్ణచంద్రు రఘురా♦మస్వామిఁ త్రైలోక్యపా
లను సుగ్రీవసమర్చితాంఘ్రికమలుఁ ♦ లక్ష్మీధరుఁ సత్యసం
ధునిఁ గంజాయతనేత్రు వీరు రఘునా♦థుఁ రాఘవుఁ రామచం
ద్రుని భక్తాంగణకల్పకంబు మది సం♦తోషంబునం గొల్చెదన్.

తా. ఇక్ష్వాకునందనుఁడును, సుగ్రీవపూజితుఁడును, ముల్లోకములను రక్షించు వాఁడును, సత్యసంధుఁడును, రాఘవుఁడును, రఘుపతియును, తామరలవంటి కన్నులు గలవాఁడును, అగురామచంద్రు నెప్పుడును సేవించెదను. రఘువంశపతిని సేవింతును.

శ్లో. బ్రహ్మామృతానందఫలప్రదాయినం
వేదాంతవిజ్ఞానసుగంధపుష్పితమ్,

సీతాశుభాంగాంచితబాహుశాఖినం
శ్రీరామకల్పద్రుమ మాశ్రయామః. ౫౭

మ. అలసీతాంగలసత్కరోరువిటపం ♦ బై భవ్యవేదాంతని
ర్మలసుజ్ఞానసుగంధపుష్పయుతమై ♦ బ్రహ్మామృతానందస
త్ఫలదంబై వరతత్త్వవిద్వాంసులకున్ ♦ భావింపఁ బ్రాధాన్యమై
యలరున్ శ్రీరఘురామకల్పకము నే ♦ నశ్రాంతమున్ గొల్చెదన్.

తా. బ్రహ్మము, అమృతము, ఆనందము-అనెడిఫలము నిచ్చునదియు, వేదాంత జ్ఞానమనెడి వాసనగలపూలు పూచునదియు, సీతయొక్క మంగళకరములయిన యవయవములలో ఒప్పుచుండెడి బాహువులనెడి కొమ్మలు గలదియు, నగు శ్రీరాముఁడను కల్పవృక్షము నాశ్రయించుచుందుము.

శ్లో. కనకనికషభాసా సీతయాఽఽలింగితాంగో
నవకువలయదామశ్యామవర్ణాభిరామః,
అభినవయుతవిద్యున్మండితో మేఘఖండ
శ్శమయతు మమ తాపం సర్వదా రామచంద్రః. ౫౮

చ. ఉరుతరతప్తభర్మనిక ♦ షోజ్జ్వలమైన ధరాతనూభవన్
సరసతఁ గూడి నీలమణి ♦ జాలవిరాజితుఁడై తటిల్లతా
స్ఫురదసితాభ్రమో యనఁగఁ ♦ బొల్పు వహించిన రాఘవుండు మ
ద్దురితసముద్భవం బయిన ♦ దుస్తరతాపముఁ బాపి ప్రోవుతన్.

తా. ఒరగల్లుపైని గీయఁబడినబంగరుగీఁతవంటి కాంతిగల సీతచేతను కౌఁగిలించుకోఁబడిన యవయవములుగలవాఁడును, అపుడు వికసించిన కలువలదండవలెనే నల్లనైనదేహకాంతిచే నొప్పువాఁడు గనుక నే క్రొత్తయై విడువని మెఱపుతోనిండిన మేఘఖండమున ట్లొప్పు రామచంద్రుఁడు నాతాపము నెల్లప్పుడును చల్లార్చును గాక.

శ్లో. అలం శాస్త్రాభ్యాసై రలమసకృదామ్నాయపఠనై
రలం తీర్థస్నానై రల మఖిలయాగవ్రతజపైః,
అలం యోగాభ్యాసై రలమపి మహాపాతకభియా
య దస్మాకం రామస్మరణమహిమాఽయం విజయతే. ౫౯

ఉ. చాలును శాస్త్రపాఠములు ♦ చాలును వేదము లభ్యసించుటల్
చాలు జపంబులుం దపముఁ ♦ జాలు వ్రతంబులుఁ దీర్థయాత్రలున్
జాలు సదోపవాసములు ♦ సత్క్రతువుల్ ఘనయోగనిష్ఠలున్
జాలఁగ భీతి మాన్ప రఘు ♦ సత్తముసంస్మరణంబు గల్గుటన్.

తా. మాకు శాస్త్రాభ్యాసములచేఁ బనిలేదు. పలుమాఱు వేదములపఠనముచేఁ బనిలేదు. తీర్థస్నానము లక్కఱలేదు. ఎల్లయజ్ఞములు వ్రతములు మంత్రజపములు అక్కఱలేదు. యోగాభ్యాస మక్కఱలేదు. మహాపాపములభయము మాకు లేదు. ఏమనఁ? మాకు రామస్మరణవలనఁ గలిగిన మహిమ సర్వోత్కృష్టమై యున్నది.

శ్లో. సీతామనోమానసరాజహంస సంసారసంతాపహర క్షమావన్,
శ్రీరామ దైత్యాంతక శాంతరూప శ్రీతారకబ్రహ్మ నమోనమస్తే.

మ. కమనీయావనిజాతమానసమనః కాసారహంసున్ హిత
క్షము దైత్యాంతకు శాంతరూపుని బృహత్సంసారసంతాపఘో
రమహాంభోనిధితారణున్ రఘువరున్ రాజీవపత్రేక్షణున్
విమలున్ దారకబ్రహ్మమున్ దలఁచి సేవింతున్ గృపాకాంక్షినై.

తా. సీతమనస్సనెడి మానససరోవరమునకు హంసవంటివాఁడవును, సంసారసంతాపమును హరించువాఁడవును, ఓర్పుగలవాఁడవును, రాక్షసులపాలిట యముఁడవును, శాంతస్వరూపుఁడవును, తారకబ్రహ్మమువును నగు శ్రీరామా! నమస్కారము.

శ్లో. కదా వా సాకేతే విమలసరయూతీరపులినే
సమాసీన శ్శ్రీమద్రఘుపతిపదాబ్జే హృది భజన్,
అయే రామ స్వామిన్ జనకతనయావల్లభ విభో
ప్రసీదేతి క్రోశ న్నిమిషమివ నేష్యామి దివసాన్. ౬౧

మ. గురుసాకేతపురీమనోజ్ఞసరయూకూలంబునన్ సైకతో
పరిభాగంబునఁ గూరుచుండి రఘురాట్పాదాంబుజాతంబులన్
స్థిరవృత్తిన్ భజియింపుచున్ వరద యోసీతేశ ప్రత్యక్షమై
కరుణింపం దగు దన్నఘస్రములు నిక్కంబున్ నిమేషం బగున్.

తా. అయోధ్యలో నిర్మలమయిన సరయూనది యొడ్డునందలి యిసుకలోఁ గూర్చున్నవాఁడనై శ్రీమంతములయిన రాముని పాదపద్మములను హృదయములో సేవింపుచు "ఓరామా! స్వామీ! సీతావల్లభా! విభూ! ప్రసన్నుఁడ వగుము" అని మొఱవెట్టుచు దివసములను నిముసములుగా నే నెప్పుడు గడపెదనో కదా!

శ్లో. కదా వా సాకేతే తరుణతులసీకాననతలే
నివిష్ట స్త్వం పశ్యన్నవిహతవిశాలోర్ధ్వతిలకమ్,
అయే సీతానాథ స్మృతజనపతే దానవజయిన్
ప్రసీదేతి క్రోశన్నిమిషమివ నేష్యామి దివసాన్. ౬౨

శా. సాకేతంబున నొక్కవేళఁ దులసీసంతానమధ్యస్థుఁడై
శ్రీకల్యాణముఖంబునన్ దిలకమున్ జెల్వొందునారాము హే

కాకుత్స్థేశ! విదేహజాధిపతి! యో ♦ కౌసల్యపుత్రా! హరీ
నీకై మ్రొక్కుదినంబులు న్నిమిష మౌ ♦ నీరేజపత్రేక్షణా.

తా. అయోధ్యలో నవనవలాడుతులసిమొక్కలయడవిలోఁ గూర్చున్నవాఁడనై చెదరక విశాలమయిన-ఊర్ధ్వపుండ్రముగల యారామునిచూచుచు ''ఓసీతానాథా! స్మరించువారిని పాలించువాఁడా! రాక్షసులను జయించువాఁడా! ప్రసన్నుఁడ వగుము'' అని మొఱలిడుచు దినములను నిముసములుగ నెప్పుడు గడపెదనో కదా!

శ్లో. కదా వా సాకేతే మణిఖచితసింహాసనతలే
సమాసీనం రామం జనకతనయాఽఽలింగితతనుమ్,
అయే సీతారామ త్రుటితహరధన్వన్ రఘుపతే
ప్రసీదేతి క్రోశ న్నిమిషమివ నేష్యామి దివసాన్. ౬౩

మ. తనసాకేతసభాంతరస్థలి లస ♦ ద్రత్నోజ్జ్వలత్పీఠి భూ
తనయాలింగితుఁ డౌచు నెప్పుడును మో ♦ దం బొప్ప నున్నట్టి రా
ముని నోహో శివచాపఖండన! ధరా ♦ పుత్రీపతీ! ముంగలన్
గనుపట్టన్ దగు దన్నఘుస్రములు ని ♦ క్కంబున్ నిమేషం బగున్.

తా. అయోధ్యలో రత్నఖచితమయిన సింహాసమునఁ గూర్చున్నవాఁడును, సీతచేఁ గౌఁగిలింపఁబడిన దేహముగలవాఁడును అగు రాముని గూర్చి 'ఓసీతారామా! శివునివిల్లు విఱిచినవాఁడా! రఘుపతీ! ప్రసన్నుఁడ వగుము'' అని మొఱలిడుచు నెన్నఁడు దినములను నిముసములుగాఁ గడపెదనో కదా!

శ్లో. మార్గే మార్గే శాఖినాం రత్నవేదీ
వేద్యాం వేద్యాం కిన్నరీబృందగీతమ్,
గీతేగీతే మంజులాలాపగోష్ఠీ
గోష్ఠ్యాం గోష్ఠ్యాం త్వత్కథా రామచంద్ర! ౬౪

చ. పొలుపగుమార్గమార్గముల ♦ భూజములందలిరత్నవేదికా
స్థలములఁ గిన్నరీతతులు ♦ తానలయాన్వితగానవైఖరిన్
సలలితమైనగోష్ఠియెడ ♦ సన్నుతిఁ జేతురు రామచంద్ర నీ
విలసితసత్కథామృతము ♦ వేడ్కను గ్రోలెదుచిత్తవృత్తులై.

తా. రామచంద్రా! ప్రతిమార్గమందును చెట్లక్రిందను రత్నాలవేదికలును, ప్రతివేదికయందును కిన్నరస్త్రీల పాటలును, ప్రతిపాటయందును మృదువైనయాలాపములతోడి గోష్ఠియును, ప్రతిగోష్ఠియందును నీకథయును వినఁబడుచుండును.

శ్లో. వృక్షేవృక్షే వీక్షితాః పక్షిసంఘా
స్సంఘేసంఘే మంజులామోదవాక్యమ్,
వాక్యేవాక్యే మంజులాలాపగోష్ఠీ
గోష్ఠ్యాంగోష్ఠ్యాం త్వత్కథా రామచంద్ర! ౬౫

ఉ. భూరుహాభూరుహంబులను బొల్పుగ నున్నఖగవ్రజంబు లిం
పారఁగ మంజులోక్తరము లైనసుభాషలయందు వేడ్కఁ బెం
పారినరమ్యగోష్ఠియెడ సంచిత మైనభవత్కథాసుధా
సారమె కర్ణపర్వముగ సన్నుతిఁ జేయును రాఘవేశ్వరా.

తా. రామచంద్రా! ప్రతిచెట్టునఁ బక్షులగుంపు కనఁబడుచున్నది. ప్రతిగుంపునందును మృదువైన సంతోషమును గలిగించు వాక్యమును, ప్రతివాక్యమునందును మృదువైన యాలాపములతోడి గోష్ఠియును, ప్రతిగోష్ఠియందును నీకథయు వినఁబడును.

శ్లో. శ్వేతపుష్పక మారుహ్య సీతయా సహ రాఘవ!
సుగ్రీవాదిభవద్భక్తై ర్మనోమధ్యే రమస్వ మే. ౬౬

మ. సితవిభ్రాజితపుష్పకంబున ధరాసీమంతినీపుత్రికా
శ్రితవామాంకుఁడ వై రఘూద్వహ రమాచిత్తేశ దైత్యేశమా
రుతపుత్రాదిసమస్తభక్తజను లాఢ్యుల్ బ్రవేష్టింప న
ద్భుతరమ్యాకృతి వై మదీయ మగుచేతోవీథిఁ గ్రీడింపవే.

తా. రామా! సీతతోను, సుగ్రీవాదులయిన నీభక్తులతోను గూడఁ దెల్లని పుష్పకమను విమానమెక్కి నామనస్సనెడి యంతరాళమునఁ గ్రీడింపుము.

శ్లో. దోర్భిః ఖడ్గం త్రిశూలం డమరుమసిధనుశ్చారుబాణం కుఠారం
శంఖం చక్రంచ ఖేటం హలముసలగదాభిండివాలంచ పాశమ్,
విద్యుద్వహ్న్యాంశ్చ ముష్టిం త్వభయవరకరం బిభ్రతం శుభ్రవర్ణం
వందే రామం త్రినేత్రం సకలరిపుకులం మర్దయంతం ప్రతాపైః.

మ. శరచాపాసికుఠారముద్గరగదాచక్రాంబు భూభిండివా
లరుచిస్ఫారకృశానుముష్టిహలశూలప్రాసఖేటాదులన్
గరసంఘంబులఁ దాల్చి నిర్భయకరాఖ్యంబుల్ బ్రకాశింపఁ జాం
దురవర్ణంబుఁ ద్రినేత్రముం గలిగి తోడ్తో శత్రులం ద్రుంచు శ్రీ
కరుఁడౌ రాముని కెల్లకాలము నమస్కారంబు లర్పించెదన్.

తా. ఖడ్గమును, త్రిశూలమును, డమరుకమును, కత్తిని, ధనుర్బాణములను, గండ్రగొడ్డటిని, శంఖమును, చక్రమును, పలకను, నాఁగటిని, రోఁకటిని, గదను, భిండివాలమును, పాశమును, వైద్యుతాగ్నులను, పిడికిలిని, అభయముద్రను బాహులచే ధరించువాఁడును, తెల్లనికాంతిగలవాఁడును, మూఁడుకన్నులుకలవాఁడును, తనప్రతాపములచేతను సకలశత్రువులమూఁకను మర్దించువాఁడును అగురాముని సేవించెదను. (ఖరదూషణాదులయుద్ధసమయమున రాముఁడు రుద్రరూపమును ధరించినప్పటివర్ణన)

శ్లో. దురితతిమిరచంద్రో దుష్టకంజాతచంద్ర
స్సురకువలయచంద్ర స్సూర్యవంశాబ్ధిచంద్రః,
స్వజననివహచంద్ర శ్శత్రురాజీవచంద్రః
ప్రణతకుముదచంద్రః పాతు మాం రామచంద్రః. ౭౮

చ. కలుషతమిస్రచంద్రుఁ డరి♦కంజసుధాంశుఁడు దేవకైరవో
జ్జ్వలశశి సారసాప్తకుల♦వార్ధిమృగాంకుఁడు సంశ్రితోత్కరో
త్పలవిధుఁ డగ్రికంజసిత♦భానుఁడు నైజజనైకసేవ్యుఁడుం
విలసితవీరుఁ డైనరఘు♦వీరుఁడు సత్కృప నన్నుఁ బ్రోవుతన్.

తా. పాపములనుచీఁకటికిఁ జంద్రుఁడును, దుష్టులను పద్మములకుఁ జంద్రుఁడును, దేవతలనుకలువలకుఁ జంద్రుఁడును, సూర్యవంశమను సముద్రమునకుఁ జంద్రుఁడును, తనభక్తసంఘమునకుఁ జంద్రుఁడును, శత్రువులను తామరలకుఁ జంద్రుఁడును నమ్రులను కలువలకుఁ జంద్రుఁడును, అగురామచంద్రుఁడు నన్నురక్షించుఁగాక.

శ్లో. కల్యాణదం కౌశికయజ్ఞపాలం కళానిధిం కాంచనశైలధీరమ్,
కంజాతనేత్రం కరుణాసముద్రం కాకుత్స్థరామం కలయామిచిత్తే.

ఉ. చారుకళానిధిం విమల♦సారసపత్రవిశాలనేత్రు బృం
దారకశత్రుజైత్రు శుభ♦దాయకుఁ గౌశికయజ్ఞరక్షకుం
గారుణికాగ్రగణ్యుఁ బరుఁ♦ గాంచనభూధరధీరు శూరునిం
శ్రీరఘురాముని హృదయ♦సీమఁగనుంగొనుచుందుఁబొందుగన్.

తా. మంగళప్రదుఁడును, విశ్వామిత్రునియాగమును కాపాడినవాఁడును, విద్యలకు నిధియు, బంగరుకొండవలె ధీరుఁడును, తామరలవంటికన్నులుగలవాఁడును, దయాసముద్రుఁడును, అగుకకుత్స్థవంశీయుఁడయినరాముని మనసున సేవించెదను.

శ్లో. వాల్మీకిస్మృతిమందరేణ మథిత స్సీతారమాసంభవ
స్సుగ్రీవాంగదజాంబవాదిపదప స్సౌమిత్రిచంద్రోదయః,

జాతోత్పన్నమణి ర్విభీషణసుధః పౌలస్త్యహాలహల
శ్శ్రీరామాయణదుగ్ధవార్ధి రమలో భూయాత్ సుఖశ్రేయసే. ౭౦

శా. ఆవాల్మీకిమనోగిరిప్రమథితం ♦ బై సీతయే లక్ష్మి సు
గ్రీవాదుల్ సురభూరుహాదులు దశ ♦ గ్రీవుండు హాలాహలం
బావాతాత్మభవుండు రత్నము సుమి ♦ త్రాపత్యముం జంద్రుఁ డా
దేవారాతిసహోద్భవుండు సుధ యై ♦ దీపించు రామాయణం
బే విఖ్యాతసుధాబ్ధి యై యొసఁగు స ♦ త్ప్రేమాభిలాషార్థముల్.

తా. వాల్మీకిస్మృతియను మందరపర్వతముచే మథింపఁబడినదియు, సీతయనెడి లక్ష్మియొక్క సంభవముగలదియు, సుగ్రీవుఁడు, అంగదుఁడు, జాంబవంతుఁడు మొదలయిన వానరులనెడి కల్పవృక్షాదులు గలదియు, లక్ష్మణుఁడనెడి చంద్రుని యుదయము గలదియు, ఆంజనేయుఁడను కౌస్తుభముగలదియు, విభీషణుఁడను అమృతము గలదియు, రావణుఁడను హాలాహలముగలదియు, నిర్మలమయినదియు నగురామాయణమను పాలసముద్రము మాకు సుఖము, శ్రేయము నిచ్చునదియగుత.

శ్లో. రఘునందన ఏవ దైవతం నో రఘువంశోద్భవ ఏవ దైవతం నః,
భరతాగ్రజ ఏవ దైవతం నో భగవాన్ రాఘవ ఏవ దైవతం నః.

చ. నరవరశేఖరుండు రఘు ♦ నందనుఁడే పరదైవతంబు శ్రీ
వరుఁడు పరేశుఁ డైనరఘు ♦ వంశ్యుఁడె మాపరదైవతంబు శ్రీ
హరి భగవంతుఁ డైనభర ♦ తాగ్రజుఁడే పరదైవతంబు మా
కరయఁగ రామభూవరుఁ డ ♦ హర్నిశముం బరదైవతం బగున్.

తా. రఘువంశము నానందింపఁజేయురాముఁడే మాకు దైవము. రఘువంశమునఁ బుట్టినవాఁడగు రాముఁడే మాకు దైవము. భరతునియన్నయె మాకు దైవము. భగవంతుఁడగు రాఘవుఁడే మాకు దైవము.

శ్లో. ఉత్ఫుల్లామలకోమలోత్పలదళశ్యామాయ రామామనః
కామాయ ప్రథమాయ నిర్మలగుణారామాయ రామాత్మనే,
ధ్యానారూఢమునీంద్రమానససరోహంసాయ సంసారవి
ధ్వంసాయాద్భుతతేజసే రఘుకులోత్తంసాయ పుంసే నమః. ౭౧

మ. తతనీలోత్పలకోమలాంగునకుఁ గాం ♦ తాసన్మనోహారి కం
చితమౌనీంద్రమనస్సరోవరలస ♦ చ్ఛ్వేతచ్ఛదస్ఫూర్తిస
న్నుతికిన్ సద్గుణశాలికిన్ దురితసం ♦ దోహాటవీవహ్ని క
ద్భుతతేజస్కున కాజిసూనునకు సం ♦ తోషంబునన్ మ్రొక్కెదన్.

తా. వికసించి నిర్మలమై మృదువయినకలువ రేకువలె నల్లనివాఁడును, స్త్రీలమనస్సులకు మన్మథుఁడును, శాంతుఁడును, నిర్మలములయినగుణపుష్పముల కుద్యానవనమును, రామస్వరూపుఁడును, ధ్యానముచే నిశ్చలులయిన మునీంద్రులమనస్సులను సరస్సులయందు హంసయు, సంసారవిధ్వంసకుఁడును, ఆశ్చర్యకరమైన తేజస్సు గలవాఁడును, రఘుకుల శిరోభూషణము అగుపురుషునకు నమస్కారము.

శ్లో. రాజీవాయతలోచనం రఘువరం నీలోత్పలశ్యామలం
మందారాంచితమంటపే సులలితే సౌవర్ణకే పుష్పకే,
ఆస్థానే నవరత్నరాజిఖచితే సింహాసనే సంస్థితం
సీతాలక్ష్మణలోకపాలసహితం వందే మునీంద్రాస్పదమ్. 23

శా. మందారస్థలహేమరత్నమయసద్వద్యోతసత్పుష్పకం
బందుర్ నైజసభాసుభాసనమునం దాసీనుఁడై మానిస
ద్బృందాశాధిపలక్ష్మణాస్పదుఁడునై పృథ్వీసుతాయుక్తుఁడై
కందేందీవరవర్ణుఁడౌ రఘువరున్ కంజాక్షు సేవించెదన్.

తా. తామర రేకులవలె విశాలములయినకన్నులు గలవాఁడును, నల్లఁగలువవలె నల్లనివాఁడును, కల్పవృక్షముక్రింద నొప్పుచుండెడిమండపముపైని మిక్కిలి మనోహరమయిన సువర్ణపుష్పకమండలియాస్థానమున నవరత్నఖచితమయిన సింహాసనమునందుఁ గూర్చున్నవాఁడును, సీతతోను, లక్ష్మణునితోను, ఇంద్రాదులగులోకపాలురతోను గూడియుండువాఁడును, మునీంద్రులకు స్థానమయినవాఁడునునగు రఘుశ్రేష్ఠుని రాముని నమస్కరింతును.

శ్లో. వల్లీప్రవాళనవపల్లవపాదపద్మం
కంజేక్షణం జలదనీలసరోరుహాభమ్,
సీమంతినీనయనమోహనమూలమంత్రం
రామం నమామి మునిమానసరాజహంసమ్. 24

చ. కిసలయవిద్రుమారుణతఁ గేరుపదాంబుజయుగ్మ మానిమా
నసనరసీమరాళము ఘనప్రతిమానశరీరు మానినీ
విసరవిలోచనాంబురుహవిశ్రుతమోహనమంత్రమున్ మహా
త్ము సరసిజాక్షు భక్తజనతోషకరున్ రఘురాముఁ గొల్చెదన్.

తా. పగడపుఁదీఁగలవలెను క్రొంజిగుళ్ళవలెను ఎఱ్ఱనైన పాదపద్మములుగల వాఁడును, తామరలవంటికన్నులు గలవాఁడును, మేఘముల, నల్లఁగలువలవంటికాంతి

గలవాఁడును, స్త్రీలకన్నులను మోహింపఁజేయుటకు మూలమంత్రమును, మునులమనస్సను మానససరస్సునకు రాజహంసయు నగు శ్రీరాముని నమస్కరించుచుందును.

శ్లో. అలం వివాదేన న మానుషోఽయం
రామాత్మనా రాక్షసమర్దనాయ,
భుజంగశయ్యాం పరిముచ్య సాక్షా
న్నారాయణో భూతల మాజగామ. ౭౫

చ. కలహ మిఁకేల మానవుఁడు ♦ గాఁడు సుమీ రఘురామచంద్రుఁ డీ
యిల జనియించె రాక్షసుల ♦ నేపడఁగింప భుజంగతల్పముఁ
గోలఁగి జగన్నియంత యగు ♦ తోయజనాభుఁడు దృష్టిపాత్రుఁడై
సలలిత వామమహామహిమ ♦ సర్వజగంబులు సన్నుతింపఁగన్.

తా. వివాద మక్కఱలేదు. ఈరాముఁడు మనుష్యుఁడు గాఁడు. రాక్షసులను సంహరించుటకై నారాయణుఁడు తన శేషశయ్యను విడిచిపెట్టి సాక్షాత్తుగా రామస్వరూపముచేతను భూలోకమునకు వచ్చినాఁడు.

శ్లో. లోకత్రాణానుకారీ దశవదనశిరఃపఙ్క్తివిచ్ఛేదకారీ
లంకాలంకారహారీ భృగుతనయమనస్సర్వగర్వాపహారీ,
సీతాసీమంతకారీ మణిమయమకుటో దివ్యకోదండధారీ
శ్రీరామః పాపహారీ శమయతు దురితం భూమిభారాపహారీ. ౭౬

మ. భువనత్రాణు దశాస్యకంఠవిలుఠ ♦ ద్వ్యాభిప్రభావాస్యదా
నవరాట్పట్టణవైభవాపహరు స ♦ న్మౌళిక్యకోటీరు భా
ర్గవగర్వాపహరుఁ ధనుర్ధరు ధరా ♦ కన్యానుసారిఁ హరిఁ
భువిభారాపహు రాముఁ గొల్తు దురితం ♦ బుల్ పాపి రక్షింపఁగన్.

తా. లోకములను రక్షించుటకై మనుష్యత్వము ననుకరించినవాఁడును, రావణునిపదితలలను గోసినవాఁడును, లంకయొక్కయలంకారములను హరించినవాఁడును, పరశురామునిమనస్సునందలి గర్వమునంతను తొలఁగించినవాఁడును, సీతకుఁబాపటసవరించువాఁడును, మణిమయమయిన కిరీటముగలవాఁడును, దివ్యమయిన ధనుస్సును ధరించువాఁడును, భక్తులపాపములను హరించువాఁడును, భూదేవిభారమును తొలఁగించినవాఁడును అగు శ్రీరాముఁడు నాపాపమును శమింపఁజేయునుగాక.

శ్లో. బ్రహ్మాదియోగిమునిపూజితసిద్ధమంత్రం
దారిద్ర్యదుఃఖభవరోగవినాశమంత్రమ్,
సంసారసాగరసముత్తరణైకమంత్రం
వందే మహాభయహరం రఘురామమంత్రమ్. ౭౭

ఉ. సారసగర్భయోగిముని♦సంస్మరణీయము దుఃఖరోగసం
హారకముఁ దరిద్రకలు♦షాపహముఁ భయవారకంబు సం
సారపయోధితారకము ♦ సర్వసుపర్వమనోవిహారముఁ
శ్రీరఘురామమంత్రముగు♦ణించి నమస్కృతు లాచరించెదన్.

తా. బ్రహ్మాదులచేతను యోగులచేతను మునులచేతను పూజింపఁబడు సిద్ధమంత్రమును, దారిద్ర్యమువలనిదుఃఖమును జన్మమనెడిరోగమును నశింపఁజేయుమంత్రమును, సంసారసముద్రమునుండి దాఁటించుటకు ముఖ్యమంత్రమును గొప్పభయములను హరించునదియు నగు రఘురామమంత్రమును నమస్కరించెదను.

శ్లో. శత్రుచ్ఛేదైకమంత్రం సరసముపనిషద్వాక్యసంపూజ్యమంత్రం
సంసారోత్తారమంత్రం సముచితసమయే సంగనిర్యాణమంత్రమ్,
సర్వైశ్వర్యైకమంత్రం వ్యసనభుజగసందష్టసంత్రాణమంత్రం
జిహ్వే! శ్రీరామమంత్రం జపజప సఫలం జన్మసాఫల్యమంత్రమ్.

మ. ఉరుసంసారసముత్తరంబు నిగమాం♦తోక్త్యర్చితంబుఁ సమ
స్తరిపుధ్వంసము జన్మపావనముగా ♦ సత్సంగవేళాసము
చ్చరితంబుఁ వ్యసనాహిదష్టజనర♦క్షాదక్షమై శర్వదం
బరుదా శ్రీరఘురామమంత్రమును జి♦హ్వా! భక్తిఁ గీర్తింపుమా.

తా. ఓనాలుకా! మనజన్మము సఫలమగునట్లు శ్రీరామమంత్రమును ఉచితసమయమున సదా జపించుచుండుము. అదెట్టిదా? అరిషడ్వర్గమును ఛేదించుటకుముఖ్యమంత్రము. సరసమయినది. ఉపనిషద్వాక్యములచేఁ బూజింపఁదగినమంత్రము. సంసారమునుండి తరింపఁజేయుమంత్రము. దేహసంగమును తొలఁగించుమంత్రము. సకలైశ్వర్యములను గలిగింప ముఖ్యమంత్రము. వ్యసనములను పాములచేఁ గఱువఁబడినవారిని రక్షించుమంత్రము. వేయేలా? జన్మమును సఫలముగాఁ జేయుమంత్రము.

శ్లో. ఆకర్ణ మాకృష్ఠధనుర్గుణాఢ్యం
బ్రహ్మాస్త్రఖండీకృతరాక్షసేంద్రమ్,
రథాధిరూఢం రణరంగధీరం
రామం భజే రక్తసరోరుహాక్షమ్. ౭౯

శా. పాకారాతిరథంబు నెక్కి రణభూ♦భాగంబు గంపింపఁగా
నాకర్ణాంతధనుర్విముక్తదృఢబ్ర♦హ్మాస్త్రంబునన్ రావణుఁ
లోకశ్రేణి నుతింపఁ ద్రుంచినబుధ♦శ్లోకుఁ సరోపాంబకుఁ
గాకుత్స్థాన్వయదుగ్ధవారినిధిరా♦కాచంద్రుఁ గీర్తించెదన్.

తా. చెవిదాఁక లాగఁబడిన నారిచేతను ఒప్పువాఁడును, ఇంద్రరథ మెక్కిన వాఁడును, యుద్ధరంగమునఁ బండితుఁడును, ఎఱ్ఱదామరలవంటి కన్నులుగలవాఁడును, బ్రహ్మాస్త్రముచే రావణుని ఖండించినవాఁడును అగురాముని సేవింతును.

శ్లో. ఏతౌ తౌ దశకంఠకంఠకదళీకాంతారకాంతిచ్ఛిదౌ
వైదేహీకుచకుంభకుంకుమలసత్పంకారుణాలంకృతౌ,
విశ్వత్రాణనిదానసాధుసవనప్రారంభయూపౌ భుజౌ
దేయాస్తాం మురువిక్రమౌ రఘుపతే! శ్రేయాంసి భూయాంసి నః.

చ. కలుషనిశాచరేంద్రదశ♦కంధరకంధరకాననచ్ఛిదో
జ్జ్వలితము లుర్విజోరుకుచ♦చర్చితకుంకుమపంకిలారుణం
బులు భువనావనప్రకట♦భూరిమహాధ్వరయూపముల్ దినే
ట్కుల! భవదీయబాహువులు ♦ కోరినకోర్కుల నిచ్చు నిచ్చలున్.

తా. రఘుపతీ! రామా! దశకంఠునికంఠములనెడి యరఁటితోఁటకాంతిని ఛేదించినవియు, సీతకుచకుంభములయందలి కుంకుమచే నొప్పుపంకముచే నెఱ్ఱగా నలంకరింపఁబడునవియు, ప్రపంచరక్షణమునకుఁ గారణములయిన మంచికార్యములనెడు యజ్ఞమును ప్రారంభించుటకు యూపస్తంభములును, గొప్పపరాక్రమము గలవియు నగు నీయీచేతులు రెండును మాకు నెక్కువశ్రేయస్సుల నిచ్చుచుండుఁగాక.

శ్లో. వామాంకోపరిసంస్థితావనిసుతా మాముక్తభూషోజ్జ్వలాం
పశ్యంతం పరిపూర్ణచంద్రవదనం భ్రాజత్కిరీటోజ్జ్వలమ్,
ఆసీనం నవరత్నరాజిఖచితే సింహాసనే రాఘవం
సుగ్రీవాంగదలక్ష్మణానిలసుతై రాసేవ్యమానం భజే. ౮౧

మ. తనవామాంకమునం దలంకరణపీ♦ఠాదర్శనాసక్తుఁ డై
ఘనరత్నోజ్జ్వలసత్కిరీటధరు రా♦కాచంద్రబింబాస్యుఁ గాం
చనసింహాసనసంస్థితుర్ రవిజప♦ర్జన్యాత్మసత్పౌత్రపా
వనిసౌమిత్రిసుసేవితుం డగురఘు♦స్వామిర్ భజింతుర్ మదిన్.

తా. అలంకరింపఁబడిననగలచేఁ బ్రకాశించునదియు, ఎడమతొడపైని గూర్చున్నదియు నగుసీతను చూచుచున్నవాఁడును, పున్నమచంద్రునివంటి మొగముగలవాఁడును, ప్రకాశించుచున్నకిరీటముచేఁ బ్రకాశించువాఁడును, నవరత్నములు తాఁపించిన సింహాసనముపైని కూర్చున్నవాఁడును, సుగ్రీవ-అంగద-లక్ష్మణ-ఆంజనేయులచే సేవింపఁబడువాఁడును అగు రాముని సేవించుచుందును.

శ్లో. జానక్యాః కమలామలాంజలిపుటే యాః పద్మరాగాయితా
న్యస్తా రాఘవమస్తకే తు విలసత్కుందప్రసూనాయితాః,

స్రస్తా శ్శ్యామలకాయకాంతికలితా యా ఇంద్రనీలాయితా
ముక్తా స్తా శ్శుభదా భవంతు భవతాం శ్రీరామవైవాహికాః.

చ. పరిణయవేళ సీతకర♦పద్మయుగస్థితమౌక్తికాళి క
య్యరుణమణిప్రభల్ వెలసె ♦ నాజితనూజుశిరంబునందుఁ గుం
దగుచులు గల్గె రాముతను♦ధామముచేత వినీలరత్నవి
స్ఫురణత గల్గెఁ దన్మణులు ♦ సుస్థిరసంపద లిచ్చు నిచ్చలున్.

తా. సీతయొక్క కమలమువలె నిర్మలమయినదోసిట నేముత్యములు పద్మరాగములవలె నున్నవో, రాముని శిరస్సున నుంచఁబడినవై యేముత్యములు ప్రకాశించుచున్న మల్లెపూలవలె నున్నవో, అటనుండి జాఱినవై నల్లనిశరీరకాంతితోఁ గూడినవై యేముత్తెము లింద్రనీలమణులవలె నయినవో అట్టి శ్రీరామవివాహకాలమందలి తలంబ్రాలముత్తెములు మీకు శుభముల నిచ్చున వగుఁగాక.

శ్లో. నిత్యం శ్రీరామమంత్రం నిరుపమ మధికం నీతిసుజ్ఞానమంత్రం
సత్యం శ్రీరామమంత్రం సదమలహృదయే సర్వదారోగ్యమంత్రమ్,
స్తుత్యం శ్రీరామమంత్రం సులలితసుమనస్సౌఖ్యసౌభాగ్యమంత్రం
పఠ్యం శ్రీరామమంత్రం పవనజవరదం పాతు మాం రామమంత్రమ్.

ఉ. నిత్యము నిస్సమానమును ♦ నీతి వివేకము నిర్మలంబు నా
దిత్యశుభప్రదాయకము ♦ దీనజనార్తిహారంబు యోగిసం
స్తుత్యము సజ్జనప్రకర♦తోషకరంబు కరంబు నంజనా
పత్యవరప్రదంబు రఘు♦వర్యునిమంత్రము నన్నుఁ బ్రోచుతన్. ౪౩

తా. నిత్యమైనదియు, సాటిలేనిదియు, అన్నింటికంటె గొప్పదియు, నీతిని మంచిజ్ఞానమును గలిగించునదియు, సత్యమైనదియు, యోగ్యులనిర్మల హృదయములయం దుండి సదా ఆరోగ్యమును గలిగించునదియు, స్తుతింపఁదగినదియు, మంచిమనస్సులుగలవారికి సౌఖ్యమును, సౌభాగ్యమును గలిగించునదియు, పఠింపఁదగినదియు, ఆంజనేయునికి వరమునిచ్చునదియు నగు శ్రీరామమంత్రము నన్ను రక్షించుఁగాక.

శ్లో. వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తిప్రవృత్త్యౌషధం
దైత్యోన్మూలకరౌషధం భవభయప్రధ్వంసనైకౌషధమ్,
భక్తానందకరౌషధం త్రిభువనీసంజీవనైకౌషధం
శ్రేయఃప్రాప్తికరౌషధం పిబ మనః! శ్రీరామనామౌషధమ్. ౪౪

చ. భవభయభేషజంబు రిపు♦భంజన మాశ్రితతోషణంబు దా
నవవరసర్వగర్వహర♦ణంబు మునీశ్వరసేవితంబు మో

హావిదళనంబు లోకనివ♦హప్రకటోజ్జ్వలజీవనంబు నా
నవితథరామనామకమ♦హౌషధముల్ రహిఁ ద్రాగు చిత్తమా!

తా. సంసారమోహమును శమింపఁజేయునదియు, మునులమనోవృత్తులను బ్రవర్తింపఁజేయునదియు, రాక్షసులను నిర్మూలించునదియు, జన్మక్షయమును తప్పక ధ్వంసముచేయునదియు, భక్తుల కానందమును గలిగించునదియు, ముల్లోకములనుముఖ్యముగా సంజీవింపఁజేయునదియు, శ్రేయస్సులను లభింపఁ జేయునదియునగు శ్రీరామనామమనెడి యౌషధమును ఓనామనసా! త్రాగుము.

శ్లో. ధ్యాయే ప్రాతస్సురేశం రవికులతిలకం రంజితానంతలోకం
బాలం బాలారుణాక్షం భవముఖవినుతం భావగమ్యం భవఘ్నమ్,
దీవ్యంతం స్వర్ణక్లృప్తై ర్మణిగణనికరై ర్భూషణై రుజ్జ్వలాంగం
కౌసల్యాదేహజాతంమమహృదయగతంరామమీషత్ స్మితాస్యమ్.

మ. స్మితవక్త్రుల్ గలుషాపహుల్ సురముని♦శ్రేష్ఠస్తుతుల్ శంకరా
ర్చితపాదుల్ బరుఁ గౌసలేయు సుజన♦ప్రీతిప్రదుల్ భూషణాం
చితు బాలారుణనేత్రు భాస్కరకులుల్ ♦ శ్రీరాఘవుల్ లోకరం
జితునిల్ హృత్సరసీరుహాంతరగతుల్♦సేవింతుఁ బ్రాతంబునన్. ౪౬

తా. దేవతలకుఁ బ్రభువును, సూర్యకులమునకుఁ దిలకప్రాయుండును, ఎల్లలోకములను రంజింపఁజేయువాఁడును, బాలుఁడును, బాలసూర్యునివంటికన్నులుగలవాఁడును, శివాదులచే నుతింపఁబడువాఁడును, మనస్సుచేఁ బొందఁదగినవాఁడును, జన్మమును లేకుండఁజేయువాఁడును, ఆడుకొనుచుండువాఁడును, బంగారుచేఁ బొదుగఁబడినమణులసమూహములుగలనగలచేఁ బ్రకాశించునంగములు గలవాఁడును, కౌసల్యకుమారుండును, చిఱునగవుతోడి మొగముగలవాఁడును అగురాముని నాహృదయమునందున్నవానినిగాఁ బ్రొద్దున ధ్యానించెదను.

శ్లో. మధ్యాహ్నే రామచంద్రం మణిగణలలితం మందహాసావలోకం
మార్తండానేకభాసం మరకతనికరాకార మానందమూర్తిమ్,
సీతావామాంకసంస్థం సరసిజనయనం పీతవాసో వసానం
వందేఽహం వాసుదేవంవరశరధనుషం మానసేమేవిభాంతమ్ ౪౭

మ. దరహాసేక్షణుఁ దప్తకాంచనలస♦ద్రత్నోజ్జ్వలాకల్పునిన్
శరకోదండకరాంబుజున్ మరకత♦చ్ఛాయాభిరాముల్ విభా
స్వరకోటిద్యుతి జానకీసహితు రా♦జశ్రేష్ఠు జాంబూనదాం
బరు శ్రీరాముని మధ్యమాహ్నమున సం♦భావించి నేమ్రొక్కెదన్.

తా. మణులచేసొప్పువాఁడును, చిఱునగవుతోఁ జూచువాఁడును, పెక్కుసూర్యుల ప్రకాశముగలవాఁడును, మరకతమణులవంటియాకారముగలవాఁడును,ఆనందస్వరూపుఁడును, ఎడమతొడపైని సీతగలవాఁడును, తామరలవంటికన్నులు గలవాఁడును, పచ్చనివస్త్రమును గట్టుకొనువాఁడును, వాసుదేవశబ్దవాచ్యుఁడును, మంచిబాణములతోడిధనుస్సుగలవాఁడును అగుశ్రీరామచంద్రుని మధ్యాహ్నమువేళ నాహృదయమునఁ బ్రకాశించువానినిగా నేను నమస్కరించెదను.

శ్లో. ధ్యాయే రామం సుధాంశుం నతసకలభవారణ్యతాపప్రహారం
శ్యామం శాంతంసురేంద్రంసురమునివినుతం కోటిసూర్యప్రకాశమ్
సీతాసౌమిత్రిసేవ్యం సురనరసుగమం దివ్యసింహాసనస్థం
సాయాహ్నేరామచంద్రం స్మితరుచిరముఖం సర్వదామే ప్రసన్నమ్.

మ. శ్రితపాపాటవివహ్ని లక్ష్మణధరి♦త్రీపుత్రికాయుక్తు నం
చితచంద్రాననుశాంతు దేవమునిసం♦సేవ్యుఁ విసీలాకృతిఁ
స్మితవక్త్రుఁ రవికోటిసన్నిభుమహా♦సింహాసనాస్థానసం
స్థితు శ్రీరాము దినాంతమందు మది నేఁ♦ జింతింతు నిష్ఠాప్తికిన్.

తా. నమ్రులయినవారికెల్లను సంసారమనెడియరణ్యమందుఁ గలుగుతాపమును తొలఁగించువాఁడును, చామనచాయవాఁడును, శాంతుఁడును,దేవతలకుఁ బ్రభువును, దేవతలచేతను మునులచేతను కొనియాడఁబడువాఁడును, కోటిసూర్యులతో సమానమయినప్రకాశముగలవాఁడును, సీతాలక్ష్మణులచే సేవింపఁదగువాఁడును, దేవతలకును మనుజులకును సులభుఁడును, దివ్యమయినసింహాసనమునం దుండువాఁడును, చిఱునగవుచే సొగసయిన మొగముగలవాఁడును, ఎల్లప్పుడును నాకుఁ బ్రసన్నుఁడును అగు రాముఁ డనెడిచంద్రుని సాయంకాలమున ధ్యానించుచుందును.

శ్లో. కేయూరాంగదకంకణై ర్మణిగణై ర్వైరోచమానం సదా
రాకాపార్వణచంద్రకోటిసదృశం ఛత్రేణ వై రాజితమ్,
హేమస్తంభసహస్రషోడశయుతే మధ్యే మహామంటపే
దేవేశం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్. ౮౮

మ. పదియాఱ్వేలపసిండికంబములచే ♦ భాసిల్లుగేహంబునం
దుదయాంచత్పరిపూర్ణచంద్రసదృశుఁ♦ యోగీంద్రసంసేవ్యు నం
గదకోటీరవిభూషణుఁ భరతము♦ఖ్యభ్రాతృసంసేవితుఁ
సదయాత్ముఁ రఘురాము నీరదఘన♦శ్యాముఁ దలంతుఁ మదిన్.

తా. ఎల్లప్పుడును భుజకీర్తులచేతను, ఉంగరములచేతను, కడియములచేతను,మణిమాలలచేతను ప్రకాశించువాఁడును, కోట్లకొలఁదిపున్నమచందురులతోసమానుఁడును, శ్వేతచ్ఛత్రముచేఁ బ్రకాశించువాఁడును, పదునాఱువేలబంగరు కంబములుగల గొప్ప

మండపమున నడుమను భరతుఁడు మొదలగువారిచేఁ జుట్టువాఱుకొనఁబడినవాఁడును, దేవతలకుఁ బ్రభువును, నల్లనివాఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. విహాయ కోదండ మిమం ముహూర్తం
గృహాణ పాణౌ మణిచారువేణుమ్,
మయూరబర్హం చ నిజోత్తమాంగే
సీతాపతే రాఘవ రామచంద్ర! ౨౯

మ. శరచాపంబులు మాని బర్హమణివం♦శంబుల్ శిరంబందు స
త్కరయుగ్మంబునఁబూనఁగాఁదగుముహూ♦ర్తంబు న్రఘూత్తంసభా
స్కరవంశాంబుధిపూర్ణచంద్ర నగర♦శ్రీదక్ష కంజాక్ష భూ
వరమౌళిస్థకిరీటరత్నవిలస♦త్పాదాబ్జ రామప్రభూ!

తా. సీతాపతీ! రాఘవా! రామచంద్రా! నీ వీముహూర్తమునఁ జేలివింటినివిడిచి మణులచే సొగసయిన పిల్లనఁగ్రోవిని, శిరమునందు నెమలిపించెమును ధరింపుము.

శ్లో. శుద్ధాంతే మాతృమధ్యే దశరథపురత స్సంచరంతం పరం తం
కాంచీదామానువిద్ధప్రతిమణివిలసత్కింకిణీనిక్వణాంగమ్,
ఫాలే ముక్తాలలామం పదయుగనినదన్నూపురం చారుహాసం
బాలం రామం భజేఽహం ప్రణతజనమనఃఖేదవిచ్ఛేదదక్షమ్ ౩౦

ఉ. అంతిపురంబునన్ దశర♦థాధిపుముంగల మాతృమధ్యమం
దెంతయు నాట లాడుతఱి ♦ హేమమణీయుతనూపురంబు లా
క్రాంతనితంబఘంటికలు ♦ రంజిల ముత్యపురావిరేకచే
వింతగఁ జెన్నుమీఱు రఘు♦వీరుఁగుమారు నుదారు నెన్నెదన్.

తా. అంతిపురిలో తల్లులమధ్యను దశరథునియెదుటను, మొలత్రాటికిఁగూర్పఁ బడినప్రతిమణిమధ్యను ప్రకాశించుచున్న చిఱుగంటల ధ్వనిగల యవయవములు గలవాఁడును, నుదుటను ముత్యాలచేర్చుక్క గలవాఁడును, పాదములయందు ధ్వనిచేయుచున్న యందెలుగలవాఁడును, చక్కనినవ్వుగలవాఁడునునై తిరుగుచున్నవాఁడును, అందఱకంటెను పయివాఁడును, నమ్రులయినవారి మనస్సులయందలి కష్టములను దొలఁగించు నేర్పుగలవాఁడును, బాలుఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. సంపూర్ణచంద్రవదనం సరసీరుహాక్షం
మాణిక్యకుండలధరం మకుటాభిరామమ్,
చాంపేయగౌరవసనం శరచాపహస్తం
శ్రీరామచంద్ర మనిశం మనసా స్మరామి.

శ్లో. ఇంద్రనీలమణిసన్నిభదేహం వందనీయమసకృన్మునిబృందైః,
లంబమానతులసీవనమాలం చింతయామి సతతం రఘువీరమ్. ౯౧

చ. సురుచిరపూర్ణచంద్రముఖు ♦ శోభితరత్నకిరీటకుండలా
భరణు సువర్ణచేలుని శు♦భవ్రతు సారసపత్రనేత్రు భా
సురశరచాపహస్తు నత♦సూరివిమాను వినీలగాత్రు సు
స్థిరవనమాలికుఁ రఘుప♦తి న్నియతి న్మనసా! స్మరింపుమా.

తా. పూర్ణచంద్రునివంటి ముఖముగలవాఁడును, తామరలవంటి కన్నులుగల వాఁడును, మాణిక్యములతోఁడి కుండలములను ధరించువాఁడును, కిరీటముచే మనోహరుఁడును, సంపెఁగపూవువలెఁబచ్చనై నవస్త్రముగలవాఁడును, ధనుర్బాణములు చేతులయందుఁ గలవాఁడును అగుశ్రీరామచంద్రుని మనసుచే స్మరించుచుందును. మఱియు, ఇంద్రనీలమణులతో సమానమయిన దేహముగలవాఁడును, మాటిమాటికిని మునిసంఘములచేతను నమస్కరింపఁదగువాఁడును, వ్రేలుచున్నతులసిమాల గలవాఁడును అగు రఘువీరుని సదా చింతన చేయుచుందును.

శ్లో. రామచంద్ర దయాసాంద్ర రఘువీర నృపోత్తమ!
లోచనాభ్యాం కృపాపూరపూర్ణాభ్యాం మాం విలోకయ. ౯౨

ఉ. శ్రీరఘురామచంద్ర సుచ♦రిత్ర కృపాకర రాజశేఖరా
సూరిజనస్తుతాంఘ్రియుగ ♦ సుందరగాత్ర ధరాసుతాధిపా
చారువిలోచనంబులను ♦ సత్కరుణాపరిపూర్ణదృష్టిచే
నారయుమయ్య నన్ను నిర♦తాశ్రయుఁ డంచుఁ దలంచిమక్కువన్.

తా. దయతోనిండినవాఁడా! రఘువీరా! రాజోత్తమా! రామచంద్రా! దయారస ప్రవాహముతో నిండారిననీకన్నులతో నన్నుఁ జూడుము.

శ్లో. రామేతివర్ణద్వయ మాదరేణ సదా స్మరన్ ముక్తిముపైతిజంతుః,
కలౌ యుగే కల్మషమానసానా మన్యత్రధర్మే ఖలు నాధికారః.
భక్తప్రియంభక్తసమాధిగమ్యంచింతాహరంచింతితకామధేనుమ్,
రవీందుకోటిద్యుతిభాస్వరంతంరామంభజేరాఘవరామచంద్రమ్.

చ. సలలితరామనామజప♦సంస్మరణంబుల ముక్తి చేకుఱుం
గలియుగమందు నన్య మగు♦కర్మములం దతికాంక్ష లేటికిం
నలినసఖాబ్జకోటిరుచి ♦ నమ్రజనప్రియు భక్తకల్పకం
బిల సుజనవ్యథాపహరు ♦ నిష్టఫలప్రదు రాము నెన్నెదన్. ౯౩

తా. 'రామ' అనురెండక్షరములను సాదరముగ సదా స్మరించుప్రతిజంతువు మోక్షమును పొందును. ఈకలియుగమునఁ గలుషితహృదయులగువారి కితరధర్మముల

నాచరించుట కధికారములేదు. భక్తప్రియుఁడును, చింతలను హరించువాఁడును, కోరికల నిచ్చుటకుఁ గామధేనువువంటివాఁడును, కోట్లకొలఁది సూర్యచంద్రులకాంతి వంటి కాంతితోఁ బ్రకాశించువాఁడును, మునుల నానందింపఁజేయువాఁడును, అగు రఘువంశీయుని రామచంద్రుని సేవించెదను.

శ్లో. సకలభువనరత్నం సర్వశాస్త్రార్థరత్నం
సమరవిజయరత్నం సచ్చిదానందరత్నమ్,
దశముఖహరరత్నం దానవారాతిరత్నం
రఘుకులనృపరత్నం పాతు మాం రామరత్నమ్. ౯౪

చ. ఇనకులరాజరత్న మసు♦రేశ్వరమర్దనరత్నముం గణా
వనిజయరత్నము న్నిగమ♦వర్ణితరత్న మమేయరత్నముం
దనుజవినాశరత్నము వి♦ధాతృసమర్చితరత్నముం జగ
జ్జనుతరామరత్న మని♦శంబు కృపామతి నన్నుఁ బ్రోవుతన్.

తా. సర్వలోకములలో రత్నమును, సకలశాస్త్రార్థములలో సారమును; యుద్ధములలో జయముగలరత్నమును, సత్తు-చిత్తు-ఆనందము అనురత్నమును, రావణుని సంహరించినరత్నమును, రాక్షసులకు శత్రువైన రత్నమును, రఘువంశపురాజుల రత్నమును, అగురామరూపమయినరత్నము నన్ను రక్షించునుగాక.

శ్లో. మాతుఃపార్శ్వేచరంతంమణిమయశయనేమంజుభూషాంచితాంగం
మందంమందం పిబంతం ముకుళితనయనం స్తన్యమన్యస్తనాగ్రమ్,
అంగుళ్యాగ్రైః స్పృశంతం సుఖపరవశయా సస్మితాలింగితాంగం
గాఢంగాఢం జనన్యా కలయతుహృదయంమామకంరామబాలమ్.

చ. సరసత రత్నతల్పమున ♦ సన్మణిభూషణభూషితాంగుఁడై
దరహసితంబునం జనని♦ స్తన్యముఁ గ్రోలుచు నొక్క కేల నా
దరణఁ గుచాగ్ర మంటి ప్రమ♦దంబునఁ గన్నులుమూసి కౌఁగిటం
బరవశసౌఖ్య మొందుపసి♦బాలుని రామునిఁ గాంతు నెమ్మదిన్.

తా. మణివికారమయినమంచముమీఁదను తల్లిప్రక్కను ఉన్నవాఁడును, మనోహరమయిననగలచే నొప్పుచుండెడియవయవములుగలవాఁడును, మూఁతలువడిన కన్నులుగలవాఁడును, మెలమెల్లఁగా పాలుత్రాగుచున్నవాఁడును, రెండవ స్తనాగ్రమును మునివ్రేళ్ళచేఁ బుణుకుచున్నవాఁడును. సుఖముచే ఒడలుమఱచినతల్లిచేఁ జిఱునగవుతో మిగుల గాఢముగఁ గౌఁగిలింపఁబడినయవయవములుగలవాఁడును, అగు బాలుఁడయిన రాముని నామనస్సు తలంచుఁగాక.

శ్లో. రామాభిరామంనయనాభిరామం వాచాభిరామంవదనాభిరామమ్,
సర్వాభిరామం చ సదాభిరామం వందే సదాదాశరథించ రామమ్.

ఉ. రాము సదాభిరాము దిన♦రాజకులాంబుధిసోము జానకీ
రాము సురారిభీము వర♦రాజలలాము వినీలనీరద
శ్యాముఁ బవిత్రనాము విల♦సహ్యణిదాము సమర్చితామర
స్తోము గుణాభిరాము నుత♦సోముఁ దలంచి నమస్కరించెదన్.

తా. స్త్రీల కిష్టుఁడును, కన్నుల కింపైనవాఁడును, పలుకులచే మనోహరుఁడును, మొగముచే మనోహరుఁడును, అందఱకును ఇష్టుఁడును, ఎల్లప్పుడును మనోహరుఁడును, దశరథునికుమారుఁడును అగురాముని సదా నమస్కరించెదను.

శ్లో. జయజయ రఘురామ శ్రీముఖాంభోజభానో
జయజయ రఘువీర శ్రీమదంభోజనేత్ర,
జయజయ రఘునాథ శ్రీకరాభ్యర్చితాంఘ్రే
జయజయ రఘువర్య శ్రీశ కారుణ్యసింధో. ౯౨

చ. జయజయ రామచంద్ర విల♦సత్కమలాననకంజభాస్కరా
జయజయ రాఘవేంద్ర ముని♦చంద్రసమర్చితపాదపంకజా
జయజయ జానకీరమణ ♦ సారసపత్రవిశాలలోచనా
జయ రఘువీర దాసనుత ♦ సత్కరుణావరుణాలయాచ్యుతా.

తా. లక్ష్మీరూపయగుసీతముఖపద్మమునకు సూర్యునివంటివాఁడవగు రఘురామా! జయమును పొందుము. శ్రీమంతములయినతామరలేకువంటికన్నులుగల రఘువీరా! జయమును పొందుము. లక్ష్మియంశమగు సీతచేతితోఁ బూజింపఁబడు పాదములుగల రఘునాథా! జయమును పొందుము. లక్ష్మీరూపయగుసీతకుఁ బతివి, దయాసముద్రుఁడవును అగురఘువర్యా! జయమును పొందుము జయమును పొందుము.

శ్లో. జయజయ వరశంఖశ్రీగదాచక్రధారిన్
జయజయ నిజదాసప్రార్థితార్థప్రదాయిన్,
త్రిభువనగతసర్వప్రాణిభావజ్ఞ విష్ణో!
శరణ ముపగతోఽహం త్వాం శరణ్యం వరేణ్యమ్. ౯౩

చ. జయజయ శంఖచక్రవర♦శార్ఙ్గగదావిలసత్కరాంబుజా
జయ నిజసేవకేప్సితప్ర♦శస్తదురాసదకార్యదాయకా
జయ భువనత్రయప్రచుర♦జంతుమనోజ్ఞ రమేశ రాఘవా
జయ రఘురామచంద్ర గుణ♦సాంద్ర నినున్ శరణంబు వేఁడెదన్.

తా. శ్రేష్ఠములయిన శంఖమును, గదను, చక్రమును ధరించురామా! జయమును పొందుము. నీభక్తులచేఁ గోరఁబడునర్థముల నిచ్చురామా! జయమును పొందుము. ముల్లోకములయందలి యెల్లప్రాణులహృదయముల నెఱిఁగినవిష్ణూ! శరణ్యుఁడవును, శ్రేష్ఠుఁడవును అగునిన్నును నేను శరణు పొందితిని.

శ్లో. వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా. ౯౯

ఉ. ఆగమవేద్యుఁ డైనహరి ♦ యాజితనూభవుఁ డై జనించుచో
నాగమసంచయం బుదిత ♦ మయ్యెను రామకథాస్వరూప మై
బాగుగ వామలూరుభవ ♦ భవ్యకవిత్వమునన్ బ్రసన్న మై
భాగవతాగ్రగణ్యులకుఁ ♦ బఠ్యము నై శ్రవణార్హ మై తగన్.

తా. వేదములచేతను తెలిసికోఁదగినపరమపురుషుఁడు దశరథునికొడుకయి పుట్టఁగానే, ఆవేదము వాల్మీకిచేతను రామాయణస్వరూపమునఁ బ్రత్యక్షమయినది. (అనఁగా, పరమాత్మయే రాముఁడు, వేదమే రామాయణ మనుట.)

శ్లో. శ్రీరామేత్యేకదా వక్తుం మనో యస్య ప్రవర్తతే,
వైకుంఠవాసిన స్తస్య కుల మేకోత్తరం శతమ్. ౧౦౦

ఉ. శ్రీరఘువీరుపేరు తన ♦ చిత్తమునం దొకవేళ భక్తినిం
పార భజింప నెంచినమ ♦ హాత్మునియేకశతాన్వయంబు లా
కారుణికాగ్రగణ్యుకృపఁ ♦ గాంచి వసింతు రనంతసంతతా
ధారసముల్లసద్విభవ ♦ తానవికుంఠపురీవరంబునన్.

తా. ఎవ్వనిమన స్సొక్కసారి శ్రీరామా! అని పలుకుటకుఁ బ్రవర్తించునో, వానినూఁటొక్కకులమువారును వైకుంఠవాసు లగుదురు.

శ్లో. రాశబ్దోచ్చారమాత్రేణ ముఖా న్నిర్యాంతి పాతకాః,
పునః ప్రవేశభీత్యా చ మకార స్తు కవాటవత్. ౧౦౧

చ. గరిమ రవర్ణ మెన్నఁగ ము ♦ ఖంబుననుండి తొలంగుఁ బాపముల్
దిఱిగి ప్రవేశభీతిని న ♦ తిత్వరితంబు మవర్ణ మెన్నఁగాఁ
బరఁగఁ గవాట మౌ టెఱిఁగి ♦ ప్రాజ్ఞజనుల్ కలివేళ రామసం
స్మరణముఁ జేసి పొందుదురు ♦ శాశ్వత మై తగుముక్తిమార్గమున్.

తా. రా అను అక్షరము నుచ్చరించినంతనే పాపములు నోటనుండి వెడలిపోవును. అవి మరల లోపలఁ బ్రవేశించునేమో యనెడిభయముచేతను మ అను అక్షరము తలుపువలె నుండును.

శ్లో. శ్రీరామాయణ మాదికావ్య మృషిణా వాల్మీకినా నిర్మితం
వేదాంతార్థవిశారదై రనుదినం స్తుత్యం సురై రర్చితమ్,
శ్రోతౄణా మఘనాశనం సురతరో స్తుల్యం తు ముక్తిప్రదం
యే శృణ్వంతి పఠంతి రామచరితం తే యాంతి విష్ణోః పదమ్.

శా. శ్రీరామాయణ మాదికావ్య మగజా♦సేవ్యంబు వాల్మీకిచే
నారూఢంబుగ నిర్మితంబు నిగమాం♦తార్థప్రబోధంబు మం
దారప్రాయము ముక్తిదంబు విబుధ♦స్తవ్యంబు దీనిన్ విసన్
ఘోరాఘౌఘహరం బగున్ జదువ వై♦కుంఠంబు ప్రాప్తం బగున్.

తా. శ్రీరామాయణము మొట్టమొదటి కావ్యము. వాల్మీకియనుఋషిచేత నిర్మింపఁబడినది. ఉపనిషత్తులయందలియర్థము నెఱింగినవారిచేతను ప్రతిదినము స్తోత్రము చేయఁదగినది. దేవతలచేఁ బూజింపఁబడునది. వినువారిపాపములను నశింపఁజేయునది. కల్పవృక్షముతో సరియైనది. అది యీయలేని మోక్షము నిచ్చునది. అట్టిరామచరిత్రను ఎవరు విందురో చదువుదురో వారు వైకుంఠమునుగూర్చి పోవుదురు.

మ. శివతుల్యుం డగునాదిశంకరులు మున్ ♦ శ్రీరామకర్ణామృతం
బవనిన్ సంస్కృత మేర్పరించె నది మో♦క్షాపేక్షఁ జేకూరివం
శవరాబ్ధీందుప్రసిద్ధసిద్ధకవి నే ♦ శ్రద్ధన్ దెనింగించి రా
ఘవ! పూదండగ నిచ్చినాఁడఁ గొను మా♦కల్పంబుగా సత్కృపన్.

మాలిని. విమలకమలమూర్తీ ♦ విస్ఫురన్నీలమూర్తీ
శమదమగుణవర్తీ ♦ సాధుసంతాపహర్తీ
సుమశరసమగాత్రా ♦ సూరిసంస్తోత్రపాత్రా
సమదదనుజజైత్రా ♦ క్ష్మాతనూజాకళత్రా.

మ. ఇది శ్రీరామపదారవిందమకరం♦దేచ్ఛాత్మ సన్మత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటల♦ప్రాప్తోత్తమాంగోల్లస
న్ముదితాంతఃకరణుండు సిద్ధకవి మా♦న్యుం డైనరామావనీ
శదయాలోకనచేతఁ జెప్పెఁ బ్రథమా♦శ్వాసం బభీష్టాప్తి

ద్వితీయాశ్వాసము.

శ్లో. శ్రీరామం జనకక్షితీశ్వరసుతావక్త్రాంబుజాతారుణం
శ్రీమద్భానుకులాబ్ధికౌస్తుభమణిం శ్రీరత్నవక్షఃస్థలమ్,
శ్రీకంఠాద్యమరౌఘరత్నమకుటాలంకారపాదాంబుజం
శ్రీవత్సోజ్జ్వల మింద్రనీలసదృశం శ్రీరామచంద్రం భజే. ౧

శా. శ్రీమద్భానుకులాబ్ధికౌస్తుభమణిన్ ♦ శ్రీవత్సబాహాంతరున్
సోమాదిక్రతుభుజ్మణీమకుటస♦చ్ఛోభాంఘ్రిపద్మున్ ధరా
భామాజాస్యసరోజమిత్రు విలస♦త్ప్రాకారరత్నాంగు శ్రీ
రామున్ దారకనాము నామదిని నా♦రాధింతు నశ్రాంతమున్.

తా. జానకిముఖమనెడి పద్మమునకు సూర్యుఁడును, శ్రీమంతమయిన సూర్యవంశమనెడి సముద్రమునకుఁ గౌస్తుభమణియును, శ్రీ యనెడిరత్నము వక్షమునందుఁ గలవాఁడును, ఈశ్వరుఁడు మొదలయిన దేవతలరత్నకిరీటముల కలంకారమయిన పాదపద్మములు గలవాఁడును, శ్రీవత్సమనెడి పుట్టుమచ్చచేఁ బ్రకాశించువాఁడును, ఇంద్రనీలమణితో సమానుఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. శ్రీరంగేశపదాబ్జలగ్నహృదయం శ్రీశంఖచక్రాన్వితం
శ్రీమన్నిర్జరపాదపస్ఫుటపదం శ్రీసింహపీఠస్థితమ్,
శ్రీవైకుంఠసహస్రమస్తకలసద్భోగాసనే శాయినం
శ్రీభూమీసుతయా యుతం శ్రితనిధిం శ్రీరామమూర్తిం భజే. ౨

శా. శ్రీరంగేశపదాబ్జలగ్నహృదయున్ ♦ శ్రీదేవవృక్షస్థితున్
హారోదారుని శంఖచక్రధరుఁ బం♦చాస్యాసనాసీను శృం
గారాకారు వికుంఠధాము సహిరా♦ట్ఖట్వాంతశాయిన్ హరిన్
శ్రీరామున్ ధరణీసుతాయుతు శ్రితా♦ర్తిఘ్నుం భజింతు న్మదిన్.

తా. శ్రీరంగనాథుని పాదపద్మములయందుఁ దగిలినహృదయము గలవాఁడును, శ్రీకరములయిన శంఖచక్రములచేఁ గూడినవాఁడును, శ్రీమంతములయిన కల్పవృక్షములవలెఁ గోరికలనిచ్చు స్ఫుటమయిన పాదములు గలవాఁడును, శోభగల సింహాసనమునందుఁ గూర్చుండువాఁడును, శ్రీవైకుంఠమునందు వేయితలలుగలయనంతుని ప్రకాశించుశరీరపీఠముపైని శయనించువాఁడును, సీతతోఁ గూడియుండువాఁడును, ఆశ్రితులకుఁ బెన్నిధియు నగుశ్రీరామమూర్తిని సేవించెదను.

శ్లో. ఆనందకంద మరుణాధర మంబుజాక్ష
మాపీతవస్త్ర మతసీకుసుమోజ్జ్వలాంగమ్,
అత్యంతవర్ణ మకలంక మమేయ మాద్యం
మర్త్యాకృతిం రఘుపతిం శరణం గతోఽస్మి. 3

మ. అకలంకాత్ము నమేయు నాద్యు హరి నిత్యానందు సర్వామరా
ధిపుఁ గంజాక్షు సువర్ణచేలధరు నాదిత్యాంతివర్ణాత్ముఁ దా
రకనామున్ నవపల్లవాధరు నరున్ రాముం ఘనశ్యాము సే
వకమందారు నుదారు ధీరజనతావంద్యున్ మదిం గొల్చెదన్.

తా. ఆనందమునకు మూలమును, ఎఱ్ఱని పెదవిగలవాఁడును, తామరలవంటి కన్నులు గలవాఁడును, పచ్చనివస్త్రము గలవాఁడును, అవిసెపూవువలెఁ బ్రకాశించు దేహము గలవాఁడును, అకారాదిక్షకారాంత వర్ణస్వరూపుఁడును, ఏకలంకములేని వాఁడును, ఇట్టివాఁడని, ఇంతటివాఁడని నిర్ణయింపరానివాఁడును, మొదటివాఁడును, మనుష్యాకారముగలవాఁడును, అగురఘుపతిరాముని శరణుపొందితిని.

శ్లో. సాకేతే నవరత్నపంక్తిఖచితే చిత్రధ్వజాలంకృతే
వాసే స్వర్ణమయేఽష్టపత్రలలితే పద్మే విమానోత్తమే,
ఆసీనం భరతాదిసోదరజనైః శాఖామృగైః కిన్నరై
ర్దిక్పాలై ర్మునిపుంగవై ర్నృపగణైః సంసేవ్యమానం భజే. ౪

మ. తనసాకేతమునన్ సువర్ణమణిసౌధాగ్రంబునన్ బుష్పకం
బున హేమాష్టదళాబ్జమధ్యమమునన్ భూపుత్రియున్ సోదరుల్
మునులున్ దిక్పతులున్ గపుల్ నృపులు నాకస్థుల్ కిన్నరుల్ సంతసం
బునఁ గొల్వం జెలువొందు రాముఁ గలితున్ భూపుత్రికాధీశ్వరున్.

తా. అయోధ్యలో నవరత్నపంక్తులచే నలంకృతమును, చిత్రములైన ధ్వజములచే నలంకృతమును అగు మేడలో ఉన్నతమగువిమానమున ఎనిమిదిదళములతో నొప్పెడిపద్మమందుఁ గూర్చున్నవాఁడై, భరతుఁడు మొదలయిన తమ్ములచేతను, వానరులచేతను, కిన్నరులచేతను, ఇంద్రాదులగు దిక్పాలురచేతను, మునివరులచేతను, రాజులచేతను, సేవింపఁబడుచుండు రాముని సేవించెదను.

శ్లో. కందర్పాయుతకోటికోటితులితం కాలాంబుదశ్యామలం
కంబుగ్రీవ ముదారకౌస్తుభధరం కర్ణావతంసోత్పలమ్,
కస్తూరీతిలకోజ్జ్వలం స్మితముఖం చిన్ముద్రయాలంకృతం
సీతాలక్ష్మణవాయుపుత్రసహితం సింహాసనస్థం భజే. ౫

మ. సుమబాణాయుతసుందరుఁ లలితక♦స్తూరీలలామోజ్జ్వలుఁ
గమలాక్షుఁ ధరణీసుతాయుతుఁ జగ♦త్కాంతుఁ హారిఁ గౌస్తుభా
ఖ్యమణీయుక్తు శుభాస్యుఁ గంబుగళునిఁ ♦ గర్ణావతంసప్రభా
సి ముకుందు న్మణిపీఠగుఁ గొలిచెదఁ ♦ జిన్ముద్రికాలంకృతున్.

తా. పదివేలకోట్లకోట్లమన్మథులతో సమానుఁడును, వర్షాకాలమేఘమువలె నల్లనివాఁడును, శంఖమువంటి కంఠముగలవాఁడును, కౌస్తుభధారియు, నల్లఁగలువ చెవిపూందుఁ గలవాఁడును, కస్తూరిబొట్టుచేఁ బ్రకాశించువాఁడును, చిఱునగవుతోడి మొగముగలవాఁడును, చిన్ముద్రాలంకృతుఁడును, సీతాలక్ష్మణాంజనేయ సహితుఁడును, సింహాసనమందున్నవాఁడును అగు రాముని సేవించెదను.

శ్లో. వరాభయం దివ్యగదాబ్జశంఖం సకౌస్తుభం వేష్టితపీతవస్త్రమ్,
కిరీటహారాంగదకుండలాంగం శ్రీవత్సచిహ్నం శిరసా నమామి. ౬

మ. అరిభీకార్యరిశంఖసద్గదగదా♦బ్జాస్యుఁ మహాకౌస్తుభా
భరణుఁ రత్నకిరీటకుండలధరుఁ ♦ స్వర్ణాంబరాడంబరుఁ
వరదుఁ శ్రీరఘురామభూరమణు శ్రీ♦వత్సాంకు సీతామనో
హరుఁ గారుణ్యపయఃపయోధి హృదయా♦బ్జాంతమునంగొల్చెదన్.

తా. వరాభయములను, దివ్యములయిన శంఖచక్రములను ధరించినవాఁడును, కౌస్తుభసహితుఁడును, పచ్చనివస్త్రము కట్టుకొన్నవాఁడును, కిరీటము, హారములు, భుజకీర్తులు, కుండలములు శరీరమునఁ గలవాఁడును, శ్రీవత్సము చిహ్నముగాఁ గల వాఁడును అగు రాముని శిరసుచే నమస్కరింతును.

శ్లో. దిగంబరం కింకిణిమేఖలోజ్జ్వలం లలాటపర్యాప్తవిలంబితాలకమ్,
స్థలద్వ్యదస్కం కమనీయనూపురద్వయం శిశుం రామమహం నమామి.

చ. ఘనమణినూపురద్వయు ది♦గంబరుఁ గింకిణిమేఖలోజ్జ్వలుఁ
ఘనునిఁ గలాభిభాషణునిఁ ♦ గన్నులలాటవిలంబితాలకుఁ
జనులకుఁ దల్లిదండ్రులకు ♦ సంతస మొప్పఁ జెలంగుబాలరా
మునివినుతించిసంతతము♦ మ్రొక్కుచునుండుమహృదంతరంబునన్. ౭

తా. దిగంబరుఁడును, చిఱుగంటలుగల మొలత్రాటిచేఁ బ్రకాశించువాఁడును, నుదుట వ్రేలుచున్నముంగురులు గలవాఁడును, ముద్దుగాఁ బలుకువాఁడును, చక్కని యందెలుగలవాఁడును, శిశువును అగురామునిగూర్చి మ్రొక్కుచున్నాను.

శ్లో. మందారమూలే మణిపీఠసంస్థం
సుధాప్లుతం దివ్యవిరాట్స్వరూపమ్,

సబిందునాదాంతకళాంతతుర్య
మూర్తిం భజేఽహం రఘువంశరత్నమ్. ౮

మ. అకలంకామరభూజసంస్థమణిపీ♦ఠాసీనునిన్ నాదబిం
దుకళాతీతు విరాట్స్వరూపు భగవం♦తున్ సర్వలోకాధినా
యకు సీతేశు సుధాభిషిక్తు మనువం♦శాంభోధిచింతామణిన్
సకలాత్మున్ రఘురామరత్న మగునా♦స్వామిన్ మదిన్ గొల్చెదన్

తా. కల్పవృక్షముక్రిందను రత్నపీఠమున నున్నవాఁడును, అమృతముచేఁ దడిసినవాఁడును, దివ్యవిరాట్స్వరూపుఁడును, బిందునాదకళాతీతమైన నాల్గవమూర్తిగలవాఁడును, రఘువంశమునకు రత్నమువంటివాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. అనర్ఘ్యమాణిక్యవిరాజమానశ్రీపాదుకాలంకృతశోభనాభ్యామ్,
అశేషబృన్దారకవన్దితాభ్యాంనమోనమోరామపదాంబుజాభ్యామ్,
ధ్వజాఽబుజచ్ఛత్రరథాఙ్గశంఖ దంభోళిపాశాంకుశమత్స్యచిహ్నామ్,
బ్రహ్మేంద్రదేవాదికిరీటకోటిసంఘృష్టపాదాంబుజయుగ్మమీళే. ౯

చ. అనుపమనూత్నరత్నిచ♦యప్రచయోజ్జ్వలనవ్యపాదుకా
వనములు వారిజప్రభవ♦వాసవచంద్రదినేంద్రముఖ్యపా
వనమకుటాగ్రశోభితసు♦వర్ణమణీసమలంకృతంబులున్
వనజరథధ్వజాంబుచర♦పాశహలాంకుశపుండరీకలాం
ఛనములు రామచంద్రపద♦సారసముల్ మది నిల్పి కొల్చెదన్.

తా. వెలలేనిరత్నములచే వెలుంగుశ్రీపాదుకలచే నలంకరింపఁడి శుభకరములును, ఎల్లదేవతలచే నమస్కరింపఁబడునవియు నగురాముని పాదారవిందములకు నమస్కరించెదను. ధ్వజము, పద్మము, గొడుగు, చక్రము, శంఖము, వజ్రము, పాశము, అంకుశము, మత్స్యము అనురేఖలచే నంకితములై బ్రహ్మ, యింద్రుఁడు, దేవతలు మొదలైనవారి కిరీటముల అంచులరాపిడిగల రాముని పాదారవిందములను స్తుతించెదను.

శ్లో. లలాటదేశోజ్జ్వలబాలభూషణం
సతాండవం వ్యాఘ్రనఖాంకకంధరమ్,
దిగంబరం శోభితబర్బరాలకం
శ్రీబాలరామం శిరసా నమామి. ౧౦

ఉ. ఫాలమునన్ లలామమును ♦ భాసిలఁ దాండవ మాచరింపుచున్
లీల దిగంబరత్వమును ♦ లేనగవున్ గళలంబమానశా

ర్దూలనఖంబు ముంగురుల♦రోచులుఁ బర్వ నఖర్వవైఖరిన్
బాలకుఁడై నటించుముని♦పాలనశీలుని రాముఁ గొల్చెదన్.

తా. నుదుటఁ బ్రకాశించు బాలభూషణముగలవాఁడును, ఆడుచుండువాఁడును, మెడను పులిగోళ్ళపదకముగలవాఁడును, దిగంబరుఁడును, ఉంగరములవలెఁ జుట్టుకొనివెలుంగు ముంగురులుగలవాఁడును అగుబాలరాముని శిరస్సుచే నమస్కరించెదను.

శ్లో. శతాష్టదివ్యస్థలమూర్తివందితం శతక్రతుబ్రహ్మమరుద్గణార్చితమ్,
శశాంకవైశ్వానరభానుమండలస్థితంభజేఽహంరఘువంశవర్ధనమ్.

చ. అమలశతాష్టదివ్యనిల♦యస్థితు వారిజసంభవాంబుభృ
ద్గమనముఖామరార్చితు సు♦ధాకరవహ్నిపతంగమండల
స్థిమితు రఘూద్వహు న్ఘనక♦చేలుఁ గృపాలుని నీలుదైత్యసం
తమసదినేశు రామజన♦నాథు భజించెద నిష్టసిద్ధికిన్. ౧౧

తా. నూఁటయెనిమిదిదివ్యస్థలములలో అర్చారూపమున నుండి మ్రొక్కఁబడుచున్నవాఁడును, బ్రహ్మ యింద్రుఁడు మొదలగుదేవతలచేఁ బూజితుఁడును చంద్రాగ్నిసూర్యులయందుండువాఁడును, రఘువంశవర్ధనుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. కర్ణాంతవిశ్రాంతధనుర్గుణాంకకలంబలక్ష్మీకృతరాక్షసేశ్వరమ్,
వృద్ధశ్రవస్స్యందనమధ్యసంస్థం రూక్షేక్షణం రామమహం నమామి.

శా. పాకారాతిశతాంగ మెక్కి రణభూ♦భాగంబు గంపింపఁగా
నాకర్ణాంతధనుర్విముక్తదృఢబ్ర♦హ్మాస్త్రంబునన్ రావణున్
లోకంబుల్ వినుతింపఁ ద్రుంచినబుధ♦శ్లోకున్ సరోషాంబకున్
గాకుత్స్థాన్వయదుగ్ధవారినిధిరా♦కాచంద్రుఁ గీర్తించెదన్. ౧౨

తా. చెవివఱకును లాగఁబడినయల్లెత్రాటను సంధింపఁబడిన బాణమునను రావణుని గుఱిగాఁ జేసినవాఁడును, ఇంద్రునిరథముమధ్య నున్నవాఁడును, కోపసూచకములయిన చూపులుగలవాఁడును అగు రామునిగూర్చి నమస్కరించెదను.

శ్లో. సుత్రామనీలోత్పలనీలమేఘ
శ్రీజిత్వరాంగం సుతయా ధరణ్యాః,
యుక్తం సురేంద్రావనమానసం తం
రామం భజే రాక్షసవంశనాశమ్. ౧౩

మ. హరినీలోత్పలమేఘసంపదపహా♦రాంగున్ ధరాభామినీ
వరపుత్రీసహితున్ సమస్తమఖభు♦గ్వర్యావనాంతర్మనిన్

ధరణీనాథు సురారివంశవనని♦ర్దాహాగ్నిహోత్రుఁ బరా
త్పరు దీనార్తిహరుఁ రఘూద్వహు మదిఁ♦భావించి సేవించెదన్.

తా. ఇంద్రనీలమణులయు, నల్లగలువలయు, కారుమబ్బులయును శోభను బయించు నవయవములు గలవాఁడును, సీతతోఁ గూడినవాఁడును, ఇంద్రుని రక్షింప మనసుగలవాఁడును, రాక్షసవంశనాశకుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రాకాచంద్రనిభాననం రతిపతిద్వేషిప్రియం రాక్షసా
ధీశగ్రీవవిభేదనస్ఫుటపటుప్రఖ్యాతబాణోజ్జ్వలమ్,
రత్నాలంకృతపాదుకాంచితపదాంభోజం రమావల్లభం
రాగద్వేషవిహీనచిత్తసులభం రామం భజే తారకమ్ ౧౪

శా. రాగద్వేషవిహీనచిత్తసులభుఁ ♦ రాకేందుబింబాననుఁ
భోగీంద్రాభరణప్రియుఁ దనుజరా♦ ట్గర్వఘ్నశస్త్రోజ్జ్వలుఁ
వాగీంద్రార్చితపాదుకాంచితలస♦త్పాదాంబుజాతద్వయుఁ
శ్రీగోవిందు రమాధినాథు వరదుఁ ♦ శ్రీరాము సేవించెదన్.

తా. పున్నమచంద్రునివంటి మొగముగలవాఁడును, ఈశ్వరుని కిష్టుఁడును, రావణునికంఠములను ఛేదించుటలో స్ఫుటమై, శక్తిగలిగి ప్రసిద్ధికెక్కిన బాణములచేఁ బ్రకాశించువాఁడును, రత్నములచే నలంకరింపఁబడిన పాదుకలపై నొప్పెడి పాదపద్మములుగలవాఁడును, లక్ష్మీరూప యగుసీతకుఁ బ్రియుఁడును, రాగద్వేషములు లేనివారిమనస్సులకు సులభుఁడైనను, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. ఆలోలస్ఫుటరత్నకుండలధరం ఆవిస్మితాలంకృతం
ఆధారాదికచక్రమండలగతం ఆనందకందాంకురమ్,
ఆవిర్భూతకృపాతరంగజలధిం అక్షాంతవర్ణాశ్రయం
ఆపన్నార్తినిదాఘమేఘసమయం రామం భజే తారకమ్. ౧౫

మ. అకలంకోజ్జ్వలరత్నకుండలు సమ♦స్తానందకందుఁ మహా
ధికు షట్చక్రనివాసు రామవిభు నా♦దిక్షాంతవర్ణాత్ముఁ దా
రకు సంభూతకృపాతరంగజలధిన్ ♦ భ్రాజత్స్మితాస్యేందు సే
వకవర్గార్తినిదాఘమేఘు నుతగీ♦ర్వాణుఁ భజింతుఁ మదిన్.

తా. ఊఁగులాడు చక్కని రత్నకుండలములను ధరించినవాఁడును, చిఱునగవుచే నలంకరింపఁబడిన మొగముగలవాఁడును, ఆధారాదులయిన-ఆఱుచక్రములయం దుండువాఁడును, ఆనందమనెడి కందమునకు మొలకయును, ప్రకటమైన దయయనెడి

తరంగములకు సముద్రమువంటివాఁడును, అకారము మొదలు క్షకారమువఱకునుగల అక్షరముల యందుండువాఁడును, ఆపన్నుల బాధలనెడివేసవికి వర్షకాలమువంటి వాఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. సాకేతాంతరరత్నమంటపమహామాణిక్యసింహాసనే
తన్మధ్యేఽష్టదళాంబుజే స్ఫుటతగే చిత్కర్ణికే సంస్థితమ్,
సౌమిత్ర్యాంబుజమిత్రసూనుభరతశ్రీవాయుపుత్రైర్వృతం
ముద్రాలంకృతపాణిపారస మజం రామం భజే తారకమ్ ౧౬

శా. సాకేతాంతరరత్నమంటపవిరాజత్సింహపీఠంబునం
దేకాష్టచ్ఛదపద్మకర్ణికను దానింపొంది శాఖామృగా
నీకంబుల్ నిజసోదరుల్ గొలువఁ బాణిన్ బోధముద్రాంకుఁ డౌ
కాకుత్స్థున్ రఘురాముఁ దారకు మదిన్ గాంక్షించి సేవించెదన్.

తా. అయోధ్యమధ్యను రత్నమంటపముపైని గొప్పరత్నసింహాసనమున, మధ్యనున్నట్టిదియు, చిత్తనెడికర్ణికగలదియు, వికసించినదియునగు అష్టదళపద్మమునఁ గూర్చున్నవాఁడును, లక్ష్మణ సుగ్రీవ భరతాంజనేయులచేఁ జుట్టువాఱుకోఁబడినవాఁడును, జ్ఞానముద్రచే నలంకరింపఁబడిన హస్తపద్మముగలవాఁడును, పుట్టుకలేనివాఁడును, తరింపఁజేయువా డును అసురాముని సేవించెదను.

శ్లో. విరాజమానోజ్జ్వలపీతవాససం విశాలవక్షస్థ్సలకౌస్తుభశ్రియమ్,
భజే కిరీటాంగదరత్నకుండలం హరింతులస్యావనమాలయాంకితమ్.

ఉ. చారుసువర్ణచేలుని విశాలభుజాంతరకౌస్తుభోజ్జ్వలున్
శ్రీరమణీయకుండలకిరీటశుభాంగదతారహారమం
జీరవిభూషితాంగుఁ దులసీదళదాము గుణాభిరాము సీ
తారమణీహృదుత్పలసుధానిధి రాముని సన్నుతించెదన్. ౧౭

తా. ప్రకాశించు పచ్చనివస్త్రముగలవాఁడును, విశాలమయినవక్షస్థలమునఁ గౌస్తుభమణిశోభగలవాఁడును, కిరీటము, భుజకీర్తులు, రత్నకుండలములు గలవాఁడును, తులసిచేఁ గూర్పఁబడిన వనమాలగలవాఁడును, హరియు నగురాముని సేవించెదను.

శ్లో. మూలాదిషట్సరసిజాంతసహస్రపద్మ
పత్రాంతరాళనిలయం భవబంధనాశమ్,
నాదాంతిచంద్రగళితామృతసిక్తదేహం
నాదాంతనాదమహిమాస్పదరామమీళే. ౧౮

మ. అరయన్ షట్కములోపరిస్థితసహ♦స్రారాంతరాళస్థితున్
వరనాదాంతశశాంకనిర్గళితదే♦వాహారధారాప్రతి
స్తరసంసిక్తశరీరుఁ బాపహరు స♦చ్చారిత్రు నాదాంతనా
దురమేశున్ బరమేశు రాముభజియిం♦తున్ స్వాంతమం దెంతయున్.

తా. మూలాధారాదులయిన-ఆఱుపద్మములకొసను ఉన్నసహస్రార పద్మము కేసులమధ్య నుండువాఁడును, జన్మబంధమును పోఁగొట్టువాఁడును, నాదాంతము నందలిచంద్రునినుండి స్రవించునమృతముచేఁ దడుపఁబడిన శరీరముగలవాఁడును, నాదాంతమునందలి నాదముయొక్క మహిమకు స్థానమును అగురాముని స్తుతించెదను.

శ్లో. వందే పితామహమహావరదానగర్వ
లంకాధినాథకులపర్వతనాశవజ్రమ్,
తం రావణానుజమరుత్సుతభానుసూను
దిక్పాలసోదరగణైః పరిసేవ్యమానమ్. ౧౯

చ. కమలభవప్రదత్తవర♦గర్వితపూర్వసుపర్వనాయకో
త్తముని వధించి ముఖ్యులగు♦తారవిభీషణనీలజాంబవ
త్కుముదమరుత్సుతార్కజులు♦గొల్వ దిగీశులు సోదరుల్ ప్రతో
షమున భజింప నింపలరు♦సద్గుణధాముని రాము నెన్నెదన్.

తా. బ్రహ్మయిచ్చిన గొప్పవరములచే గర్వించినరావణుని వంశమనెడి పర్వతమును నశింపఁజేయుటకు వజ్రమయినవాఁడును, విభీషణుఁడు, ఆంజనేయుఁడు, సుగ్రీవుఁడు, ఇంద్రాదిదిక్పతులు, భరతాదిసోదరులు మొదలగువారిచేఁ జుట్టును సేవింపఁబడుచుండువాఁడును అగురామునిగూర్చి నమస్కరించెదను.

శ్లో. అజ్ఞానగాఢతిమిరాపహభానుమూర్తి
మారక్తచారునయనాంబుజమాదిబీజమ్,
అంభోధిమధ్యవటపత్రశయాన మాది
మధ్యాంతశూన్య మఖిలాస్పదరామచంద్రమ్. ౨౦

మ. అరుణాబ్జాక్షు సముద్రమధ్యవటప♦త్రాభ్యంతరస్థాయకున్
స్ఫురదజ్ఞానతమిస్రభాస్కరు జగ♦త్పూర్ణాత్ము నాద్యంతశూ
న్యు రమాధీశ్వరు నాదిబీజు నసమా♦నున్ మానితోదారు సుం
దరమందస్మితు రామచంద్రుని మదిన్ ♦ ధ్యానింతు నశ్రాంతమున్.

తా. అజ్ఞానమనెడి చిమ్మచీఁకటిని తొలఁగించుటకు సూర్యస్వరూపుఁడును, ఇంచుక యెఱ్ఱనై చక్కనయిన కనుదమ్ములుగలవాఁడును, అంతకును మొదటికారణమును, సముద్రముమధ్యను మఱ్ఱియాకుపైని పరుండువాఁడును, ఆదిమధ్యాంతములు లేనివాఁడును, అంతకును ఆధారమును అగురామచంద్రుని సేవించెదను.

శ్లో. సుధాసముద్రాంతవిరాజమానే ద్వీపే సితే చందనపారిజాతే,
మహాసనే పన్నగతల్పమధ్యే నిషణ్ణమీళే రఘువంశరత్నమ్. ౨౧

శా. క్షీరాబ్ధ్యంతసితాంతరీపవిలస ♦ చ్ఛ్రీచందనాగాంతిక
స్ఫారానర్ఘ్యవినూత్నరత్ననిచయ ♦ ప్రద్యోతపీఠంబునం
దారూఢం బగుకాద్రవేయవరప ♦ ర్యంకాంతరాసీనుఁ డౌ
శ్రీరాముం డ్రఘువంశరత్నము మదిం ♦ జింతింతు నశ్రాంతమున్.

తా. అమృతసముద్రమధ్యను వెలుఁగుచున్న శ్వేతద్వీపమునందుఁ గల్పవృక్షములనడుమనున్న సింహాసనముపైని శేషశయ్యమధ్యను కూర్చున్నరఘువంశరత్నమును రాముని స్తుతి చేయుచుందును.

శ్లో. స్మితాననం పద్మదళాయతేక్షణం
వినీలమాణిక్యజిదంగశోభితమ్,
జటాకిరీటం శరచాపలాంఛనం
నమామ్యహం భానుకులాబ్ధికౌస్తుభమ్. ౨౨

ఉ. సుందరమందహాసుఁ బరి ♦ శుద్ధసరోరుహపత్రనేత్రుఁ బౌ
రందరనీలగాత్రుని వి ♦ రాజితభవ్యజటాకిరీటు సా
నందు సకార్ముకాస్త్రు జన ♦ నాయకు భానుకులాబ్ధికౌస్తుభుం
జందనచర్చితాంగు రఘు ♦ సత్తమునిం మదిలో భజించెదన్.

తా. చిఱునగవుతోడి మొగిముగలవాఁడును, తామర ఱేకులవలె విశాలములయిన కన్నులుగలవాఁడును, నీలమణుల జయించుదేహముచే శోభిల్లువాఁడును, జడలే కిరీటముగఁ గలవాఁడును, బాణములు, ధనుస్సు చిహ్నములుగఁగలవాఁడును, సూర్యవంశమనెడి సముద్రమునకుఁ గౌస్తుభమణియునగు రామునిగూర్చి నమస్కరించెదను.

శ్లో. ప్రసూనబాణాంచిత మిక్షుచాపం
చక్రాబ్జపాశాంకుశవంశనాళమ్,
కరైర్దధానం ఘననీలవర్ణం
శ్రీకృష్ణరూపం ప్రణమామి రామమ్. ౨౩

చ. కరముల నెన్మిదింట సుమ♦కాండము వేణువు నిక్షుచాపముం
దరము కశాంకుశంబులు సు♦దర్శనపాశములుం ధరించి భా
స్కరనిభవర్ణుఁడై మహిత♦సత్కరుణాకరకృష్ణమూర్తియై
పరఁగినరామచంద్రునకుఁ ♦ బావనకీర్తికి భక్తి మ్రొక్కెదన్.

తా. పూబాణములచే నంచితమైన యిక్షుధనుస్సు, చక్రము, శంఖము, పాశము, అంకుశము, పిల్లనఁగ్రోవి, చేతులతోఁ బట్టుకొనువాఁడును, మేఘమువలె నల్లనికాంతిగలవాఁడును, శ్రీకృష్ణరూపుఁడును అగురాముని నమస్కరించెదను.

శ్లో. బహూరుపాదోదరవక్త్రలోచనం దీప్తప్రచండానలదుర్నిరీక్ష్యమ్,
అశేషబృందారకనాగగోచరం భజామి తే రాఘవ విశ్వరూపమ్.

మ. కరపాదోదరలోచనోరుముఖసం♦క్రాంతోద్భవాగ్నిచ్ఛటా
స్ఫురితంబై కడు దుర్నిరీక్ష్య మయి ది♦క్పుంజంబుల న్నిండి ని
ర్జరవాఙ్మానసదుర్లభం బయినరా♦జన్యేభ్య రామావనీ
శ్వరువిశ్వాకృతి కే నొనర్చెద నమ♦స్కారంబు లశ్రాంతమున్.

తా. పెక్కుతొడలు, పాదములు, కడుపులు, మొగములు, కన్నులుగలదియు, మండుచుఁ దీవ్రమయిన యగ్నివలెనే చూడరానిదియు, ఎల్లదేవతలను నాగులను చూపునదియునగు నీవిశ్వరూపమును రామా! సేవించెదను.

శ్లో. సహస్రనేత్రాననపాదబాహు మనంతవీర్యం రవికోటితుల్యమ్,
స్రక్చందనాలంకృతదివ్యదేహం భజామ్యహం తేహరివిశ్వరూపమ్.

మ. కరనేత్రాననశీర్షపాదములు వి♦ఖ్యాతిన్ సహస్రాంకమై
సరసీజాప్తసహస్రకోటినిభమై ♦ స్రక్చందనాలంకృత
స్ఫురితం బయ్యు ననంతవీర్య మయి సం♦పూర్ణప్రభావాఢ్యమై
పరఁగున్ రాఘవువిశ్వరూపము మదిన్ ♦ భావించి సేవించెదన్.

తా. వేలకొలఁదిగఁ గన్నులు, ముఖములు, పాదములు, బాహువులు గలదియు, అంతములేనిశక్తి గలదియు, కోట్లకొలఁదిసూర్యులతో సరిపోనదియు, పూదండలచేతను గంధముచేతను అలంకరింపఁబడిన దివ్యదేహముగలదియునగు నీశ్రీహరి విశ్వరూపమును సేవించెదను.

శ్లో. కలంబకోదండగదాబ్జసంయుతం దంష్ట్రాకరాళాంకధనంజయాననమ్,
పీతాంశుకస్వర్ణకిరీటకుండలం భజామి తే రాఘవ విశ్వరూపమ్.

మ. దరకోదండగదాకలంబయుతమున్ ♦ దంష్ట్రాకరాళాగ్నివి
స్ఫురదాస్యంబు సువర్ణచేలధృతమున్ ♦ భూరిప్రభారత్నక

ర్భృగసంజీవకకిరీటకుండలమహా♦భూషోజ్జ్వలంబుగ శుభం
కరమా రాఘవవిశ్వమూర్తికి నమ♦స్కారంబు లర్పించెదన్.

తా. శరశరాసనగదాశంఖములతోఁ గూడినదియు, కోఱలచే భయంకర మయినచిహ్నముగల యగ్నితోడి మొగముగలదియు, పచ్చనివస్త్రము, బంగారుకిరీటము కుండలములు గలదియు నగునీవిశ్వరూపమును రామా! సేవించెదను.

శ్లో. కోదండ మిక్షుజనితం స్మరపంచబాణం
శంఖం రథావయవ మంకుశపాశవేణుమ్,
హస్తై ర్దధాన మమలద్యుతి ముద్వహంతం
ప్రద్యుమ్న కృష్ణ మనిశం భజ రామచంద్రమ్. ౨౭

చ. చెఱకువి ల్లైదుబాణములు ♦ చేఁ ధరియించి రథాంగవేణుపా
శరుచిరశార్ఙ్గముఖ్యఘన♦సాధనయుక్తమహాష్టబాహు సుం
దరు హరినీలగాత్రుఁ బరు ♦ దర్పకుఁ గృష్ణు సువర్ణచేలు దా
శరథి బలాధికుఁ శరధి♦సన్నుతు నచ్యుతు రాముఁ గొల్చెదన్.

తా. చెఱకువిల్లు, మన్మథునియైదుబాణములు, శంఖము, చక్రము, అంకుశము, పాశము, పిల్లఁగ్రోవి, చేతులతోఁ బట్టుకొనువాఁడును, నిర్మలమైనకాంతిని వహించినవాఁడును, ప్రద్యుమ్నకృష్ణరూపుఁడును అగురాముని సదా భజింపుము.

శ్లో. సీతాలోకనతత్పరం మణినిభం వ్యాఖ్యానముద్రాంచితం
వామే జానుని లంబహస్త మనిశం వీరాసనే సంస్థితమ్,
మూలే కల్పతరో రనాదిమునిభి ర్బ్రహ్మాదిభి స్సేవితం
ముక్తాహారకిరీటకుండలధరం మూర్ధాభిషిక్తం భజే. ౨౮

మ. విమలుఁ గల్పకమూలసంస్థితు మహా♦వీరాసనుఁ జానకీ
రమణీదర్శనతత్పరుఁ మణినిభుఁ ♦ రత్నోజ్జ్వలద్భూషణుఁ
బ్రమదుఁ జానువిలంబిహస్తు వరదుఁ♦ వ్యాఖ్యానముద్రాంచితుఁ
సుమనఃపూర్వభవాదినిర్జరముని♦స్తోత్రుఁ విభుఁ గొల్చెదన్.

తా. సీతను చూచుటయందాసక్తిగలవాఁడును, ఇంద్రనీలమణివంటివాఁడును, ఉపన్యసించునప్పటి జ్ఞానముద్రచే నొప్పువాఁడును, ఎడమమోఁకాలిపయిని వ్రేలు హస్తముగలవాఁడును, వీరాసనమునఁ గూర్చున్నవాఁడును, కల్పవృక్షముక్రిందను అనాదిమునులయిన బ్రహ్మాదులచే సేవింపఁబడువాఁడును, ముత్యాలహారములను, కిరీటమును, కుండలములను ధరించినవాఁడును, పట్టాభిషిక్తుఁడును అగురాముని సదా సేవించెదను

శ్లో. యద్రూప మానందకరం మునీనాం
యద్బాణ ఆఖండలశత్రునాశనమ్,
యద్దైవతం సర్వజనాంతరస్థం
తత్సర్వరూపం రఘునాథ మీళే. ౨౯

ఉ. ఎవ్వనిమూర్తి యోగితతి ♦ నెప్పుడు సంతస మొందఁజేయుఁ దా
నెవ్వనికాండకాండము మ♦హేంద్రవిరోధివినాశకారణం
బెవ్వఁడు విశ్వవిశ్వగతుఁ ♦ డెవ్వఁడు భక్తజనావనప్రియుం
డవ్విభుఁ డైనరాముని క♦హర్నిశము న్నతు లాచరించెదన్.

తా. ఎవనిరూపము మునుల నానందింపఁజేసినదో, ఎవనిబాణము రాక్షసులను నశింపఁజేసినదో, ఏదైవ మందఱిలో నున్నదో, ఆసర్వరూపుని రాముని నుతించెదను.

శ్లో. నాదం నాదవిలీనచిత్తపవనం నాదాంతతత్త్వప్రియం
నామాకారవివర్జితం నవఘనశ్యామాంగనాదప్రియమ్,
నాదాంభోజమరందమత్తవిలసద్భృంగం మదంతస్స్థితం
నాదాంతధ్రువమండలాబ్జరుచిరం రామం భజే తారకమ్. ౩౦

శా. నాదున్ నాదవిలీనచిత్తపవనున్ ♦ నాదాంతతత్త్వప్రియున్
నాదాంతధ్రువమండలాబ్జరుచిరున్ ♦ నామక్రియావర్జితున్
నాదాంభోజమరందమత్తమధుపున్ ♦ నాదప్రియున్ సన్నవాం
భోదశ్యాము మదంతరస్థితుని రా♦మున్ దారకున్ గొల్చెదన్.

తా. నాదస్వరూపుఁడును, నాదమున లయించినమనోవాయువులుగలవాఁడును, నాదాంతతత్త్వప్రియుఁడును, నామరూపములులేనివాఁడును, నీలమేఘమువలె నల్లనైనయవయవములుగలవాఁడును, నాదప్రియుఁడును, నాదమను పద్మమునందలి మకరందముచే మదించి ప్రకాశించుచు మ్మెదవంటివాఁడును, నాలో నున్నవాఁడును, నాదాంతమందలిధ్రువమండలమునఁ బద్మమువలె వెలుగువాఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. నానాభూతహృదబ్జపద్మనిలయం నామోజ్జ్వలాభూషణం
నామస్తోత్రపవిత్రితత్రిభువనం నారాయణాష్టాక్షరమ్,
నాదాంతేందుగళత్సుధాప్లుతతనుం నానాత్మచిన్మాత్రకం
నానాకోటియుగాంతభానుసదృశం రామం భజే తారకమ్. ౩౧

శా. నాదాంతేందుగళత్సుధాప్లుతతనున్ ♦ నానాత్మచిన్మాత్రకున్
వేదోదారు సమస్తభూతహృదయా♦విష్టున్ విభున్ గల్పకా

లాదిత్యాయుతకోటితుల్యుఁ బరమా♦త్మాష్టాక్షరీమంత్రగుణ్
శ్రీదుణ్ విశ్వపవిత్రనాము వరదుణ్ ♦ శ్రీరాము సేవించెదన్.

తా. ఎల్లభూతములహృదయపద్మములను నిండ్లలో వసించువాఁడును, నామమే ప్రకాశించుభూషణమైనవాఁడును, నామస్తోత్రముచే మూఁడులోకములను బావనములుగఁ జేసినవాఁడును, నారాయణాష్టాక్షరమంత్రస్వరూపుఁడును, నాదాంతమందలి చంద్రునినుండి జాఱుచుండునమృతముచేఁ దడిసియుశరీరముగలవాఁడును, అందఱశరీరములలోను చిత్స్వరూపుఁడై యుండువాఁడును, పలుకోట్లప్రళయకాలసూర్యులతో సమానుఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. ఖశ్యామం ఖగవాహనం ఖరరిపుం ఖాద్యాదిభూతాత్మకం
ఖాతీతం ఖగమంత్రతత్పరపదం ఖద్యోతకోట్యుజ్జ్వలమ్,
ఖావాచ్యం ఖగకేతనం ఖగమనం ఖర్వాటశృంగాలయం
ఖారాధ్యంచ ఖరంధ్రపీఠనిలయం రామం భజే తారకమ్. ౩౨

మ. ఖరవైరిన్ ఖగవాహనున్ రవివిభున్ ♦ ఖర్వాటశృంగాలయున్
పరమార్థాంచితమంత్రతత్పరు వియ♦ద్భావిష్ణు ఖారాధ్యు సు
స్థిరు వేదాంతమయున్ విచిత్రగమనున్ ♦ శ్రీపంచభూతాత్మకున్
వరసత్స్యోక్తు సుషుమ్నమధ్యగతు శ్రీ♦వాసున్ బ్రశంసించెదన్.

తా. ఆకాశమువలె నల్లనివాఁడును, గరుడవాహనుఁడును, ఖరాసురుని చంపినవాఁడును, ఆకాశాదిపంచభూతస్వరూపుఁడును, ఆకాశమును మించినవాఁడును, హంసమంత్రాసక్తులకు స్థానమును, కోట్లకొలఁదిసూర్యులవలెఁ బ్రకాశించువాఁడును, ఆకసమువలెనే చెప్పఁదగనివాఁడును, గరుడధ్వజుఁడును, ఆకాశగమనముగలవాఁడును, ఖర్వాటశిఖరమునం దుండువాఁడును, ఆకాశాధిదేవతచేఁ బూజింపఁదగువాఁడును, ఖరంధ్రపీఠమం దుండువాఁడును అగుతారకరాముని సేవించెదను.

శ్లో. వేద్యం వేదగురుం విరించిజనకం వేదాంతమూర్తిం స్ఫుర
ద్వేదం వేదకలాపమూలమహిమాధారాంతకందాంకురమ్,
వేదశృంగసమానశేషశయనం వేదాంతవేద్యాత్మకం
వేదారాధితపాదపంకజ మహం రామం భజే తారకమ్. ౩౩

శా. వేదాధారు సమస్తవేదగురునిన్ ♦ వేదాంతవేద్యున్ లస
ద్వేదారాధితపాదపంకజయుగున్ ♦ వేదాంతమూర్తిన్ మహా
వేదభ్రాజితవేద్యు బ్రహ్మజనకున్ ♦ వేదాంతభావోల్లస
ద్వాదాగ్రేసరతల్పు రాము మహిమా♦ధారున్ బ్రశంసించెదన్.

తా. తెలియఁదగువాఁడును, వేదముల నుపదేశించినవాఁడును, బ్రహ్మను కన్న వాఁడును, ఉపనిషదర్థస్వరూపుఁడును, ఎప్పుడును స్ఫురించు వేదములుగలవాఁడును, వేదకలాపమునకు మూలమయిన మహిమ కాధారమయిన చక్రనికందమున కంకురము, ఉపనిషత్తులతో సమానమయిన శేషతల్పమునఁ బరుండువాఁడును, ఉపనిషత్తులచేఁ దెలియఁదగు స్వరూపము గలవాఁడును, వేదములచే నారాధింపఁబడిన పాదపద్మములుగలవాఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. మూలాధారధనంజయస్ఫుటపటుజ్వాలాసమాలింగితం
మూర్ధన్యాంతశశాంకమండలగళత్ క్షీరాభిషేకప్రియమ్,
ముక్తాశోభితమౌళిభి ర్మునివరై రారాధితం భావయే
ప్రఖ్యాతై స్త్రిగణై ర్జనాధిపగణై శ్శాఖామృగై ర్దైవతైః. ౩౮

మ. ప్రకటాధారమునన్ ధనంజయశిఖా♦భాసప్రభాయుక్తు మ
స్తకపూర్ణద్విజరాజమండలసుధా♦ధారాభిషేకప్రియున్
సుకళాశోభితమౌనివానరమహా♦క్షోణీశ్వరప్రావృతున్
సకలాత్మున్ ద్రిగణార్చితున్ గొలుతుభూ♦జాతావిభున్ రాఘవున్.

తా. మూలాధారచక్రమునందలియగ్ని యొక్క స్పష్టములైన తనుజ్వాలలచే నాలింగితుఁడును, సహస్రారచక్రమందలిచంద్రమండలమునుండి జాఱునమృతమునభిషేకమునం దిష్టముగలవాఁడును, ముత్తెములచేఁ బ్రకాశించుకిరీటములుగలవారును, ప్రసిద్ధులును అగురాజులు, వానరులు, దేవతలు అనుత్రివిధములయిన సంఘములచేతను, మునీశ్వరులచేతను ఆరాధింపఁబడువాఁడును అగు రాముని భావింతును.

శ్లో. తారాకారవిమానమధ్యనిలయం తత్త్వత్రయారాధితం
తారాద్రీశ్వరయోగినిర్గుణమహాసిద్ధైస్సమారాధితమ్,
తత్సంజ్ఞం తరుణేందుశేఖరసఖం తారాత్రయాంతర్గతం
తత్తప్తస్వర్ణకిరీటకుండలయుగం రామం భజే తారకమ్. ౩౯

శా. తారాకారవిమానమధ్యనిలయున్ ♦ దత్త్వత్రయారాధితున్
సారాచారవిశిష్టసిద్ధమునిసం♦ స్తవ్యాంఘ్రిఁ దత్సంజ్ఞికున్
దారాద్రీశ్వరసంతతాప్తుఁ బరమున్ ♦ దారాత్రయాంతర్గతున్
శ్రీరామున్ మకుటాంగదాభరణు సం♦సేవింతు నిష్టార్థికిన్.

తా. తారాకారమయినవిమానముమధ్య నుండువాఁడును, జీవేశ్వరులు ప్రకృతి యనుమూఁడుతత్త్వములచే నారాధింపఁబడువాఁడును, ఈశ్వరుఁడు, యోగులు, నిర్గుణులగుమహాసిద్ధులు అనువారిచే నారాధింపఁబడువాఁడును, తత్పదవాచ్యుఁడును,

శివుని చెలికాఁడును, మూఁడుకనుపాపలమధ్య నుండువాఁడును, పుటము వేసినబంగారు కిరీటము కుండలములు గలవాఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. తారం తారకమండలోపరిలసజ్జ్యోతిఃస్ఫురత్తారకా
తీతం తత్త్వమసీతివాక్యమహిమాధారం తటిత్సన్నిభమ్,
తత్త్వజ్ఞానపవిత్రితత్రిభువనం తారాసనాంతర్గతం
తారాంతధ్రువమండలాబ్జరుచిరం రామం భజే తారకమ్.. 3౬

శా. తారుఁ దారకమండలోపరి ప్రసిద్ధజ్యోతివిద్యున్నిభుఁ
దారాంతధ్రువమండలాబ్జరుచిరుం దారాసనాంతర్గతుఁ
దారాతీతు సుధీపవిత్రితుని సీతానాథు సత్కీర్తివి
స్తారుం దత్త్వమసీతివాక్యమహిమాధారుఁ భజింతుఁ మదిన్.

తా. ఓంకారవాచ్యుఁడును, నక్షత్రమండలముపయిని ప్రకాశించుజ్యోతిచే స్ఫురించుచున్న తారకము నతిక్రమించినవాఁడును, తత్త్వమసి--అనువాక్యముమహిమకాధారమయినవాఁడును, మెఱపుతో సమానుఁడును, వేదాంతజ్ఞానముచే ముల్లోకములను పావనములుగఁ జేసినవాఁడును, తారాసనాంతర్గతుఁడును, తారాంతమందలి ధ్రువమండలమునఁ బద్మమువలె వెలుఁగువాఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. కస్తూరీఘనసారకుంకుమలసచ్ఛ్రీచందనాలంకృతం
కందర్పాధికసుందరం ఘననిభం కాకుత్స్థవంశధ్వజమ్,
కల్యాణాంబరవేష్టితం కమలయా యుక్తం కళావల్లభం
కల్యాణాచలకార్ముకప్రియసఖం కల్యాణరామం భజే. 3౭

మ. శితికంఠాప్తు మృగీమదానుమిళితశ్రీచందనాలంకృతుఁ
క్షితిపుత్రీసహితుఁ ఘనాఘననిభుఁ శ్రీరాముఁ బీతాంబరుఁ
దతసౌందర్యజితస్మరుఁ బ్రవిలసత్కాకుత్స్థవంశధ్వజుఁ
హితవిద్యాధికు రామభద్రు మది నేనెంతుఁ గృపాకాంక్షినై.

తా. కస్తూరికర్పూరకుంకుమములచేఁ బ్రకాశించుశ్రీచందనముచే నలంకరింపఁబడినవాఁడును, మన్మథునికంటెను ఎక్కువచక్కనివాఁడును, మేఘాకారుఁడును, కాకుత్స్థవంశమునకు ధ్వజప్రాయుఁడును, బంగారువంటివస్త్రము గట్టుకొనువాఁడును, లక్ష్మితోఁ గూడియుండువాఁడును, కళలకు వల్లభుఁడును, మేరువువింటివాఁడయిన శివునిప్రియస్నేహితుఁడును అగుకల్యాణరాముని సేవించెదను.

శ్లో. మజ్జీవం మదనుగ్రహం మదధిపం మద్భావనం మత్సుఖం
మత్తాతం మమ సద్గురుం మమ వరం మోహాంధ్యవిచ్ఛేదనమ్,
మత్పుణ్యం మదనేకబాంధవజనం మజ్జీవనం మన్నిధిం
మత్సిద్ధిం మమ సర్వకర్మ సుకృతం రామం భజే తారకమ్. ౩౮

ఉ. మాకు గురుం డనుగ్రహము ♦ మజ్జనకుండు విభుండు జీవముల్
మాకు విమోహనాశకుఁడు ♦ మత్సుకృతంబు సుఖంబు భావముల్
మాకు సమస్తబాంధవజ♦నంబు ధనంబు సుకర్మసిద్ధియుల్
మాకు సమస్తతారకము ♦ మారఘురాముఁ డటంచు నెంచెదన్.

తా. నాజీవము, నాయనుగ్రహము, నాప్రభువు, నాభావనము, నాసుఖము, నాతండ్రి, నాసద్గురువు, నావరము, నామోహమను గ్రుడ్డితనమును పోఁగొట్టువాఁడును, నాపుణ్యము, నాయందఱుబంధుగులు, నాజీవనము, నాపెన్నిధి, నాసిద్ధి, నాయెల్లకర్మములు, నాసుకృతమును, అగుతారకరాముని భజించెదను.

శ్లో. నిత్యం నీరజలోచనం నిరుపమం నీవారశూకోపమం
నిర్భేదానుభవం నిరంతరగుణం నీలాంగరాగోజ్జ్వలమ్,
నిష్పాపం నిగమాగమార్చితపదం నిత్యాత్మకం నిర్మలం
నిష్పుణ్యం నిఖిలం నిరంజనపదం రామం భజే తారకమ్. ౩౯

శా. నిత్యు న్నిర్గుణితుల్ సరోజనయనుల్ ♦ నీలాంగరాగోజ్జ్వలుల్
నిత్యాత్ముల్ విమలుల్ నిరంతరగుణుల్ ♦ నిర్భేగు నిష్పుణ్యునిల్
సత్యుల్ సూక్ష్ము నిరంజనుల్ నిరుపముల్♦సర్వాత్ము యోగీంద్రసం
స్తుత్యుల్ నిర్గుణు రాముఁ దారకు భజిం♦తుల్ సత్కృపాకాంక్షినై.

తా. నిత్యుఁడును, పద్మములవంటికన్నులుగలవాఁడును, సాటిలేనివాఁడును, నివ్వరిధాన్యపుముల్లువంటివాఁడును, అద్వైతానుభవముగలవాఁడును, దట్టమయిన గుణములుగలవాఁడును, నల్లనియంగరాగముచేఁ బ్రకాశించువాఁడును, ఏపాపము లేనివాఁడును, వేదశాస్త్రములచేఁ బూజింపఁబడు పాదములుగలవాఁడును, నిత్యస్వరూపుఁడును, నిర్మలుఁడును, పుణ్యములేనివాఁడును, సర్వస్వరూపుఁడును, నిరావరణమయినపదముగలవాఁడును అగు తారకరాముని భజించెదను.

శ్లో. ధ్యాయే త్వాం హృదయాంబుజే రఘుపతిం విజ్ఞానదీపాంకురం
హంసోహంసపరంపరాదిమహిమాధారం జగన్మోహనమ్,
హస్తాంభోజగదాబ్జచక్రమతులం పీతాంబరం కౌస్తుభం
శ్రీవత్సం పురుషోత్తమం మణినిభం రామం భజే తారకమ్. ౪౦

మ. హృదయాబ్జంబునఁ గొల్చెదన్ రఘుపతిన్ ♦ హేమాంబరున్నిన్నమా
నుదయార్కున్ ధృతకౌస్తుభున్ హరిజగ♦న్మోహున్ గదాద్యాయుధున్
ద్రిదశేంద్రాంశనిభున్ మహామహిమునిన్ ♦ శ్రీవత్సవక్షస్స్థలున్
విదితాత్మున్ వరహంసరూపుఁ బురుషున్ ♦ విజ్ఞానదీపాంకురున్.

తా. జ్ఞానమను దీపమునంకురమవును, రఘుపతివియు నగునిన్ను రామా! నా హృదయపద్మమున ధ్యానించుచుందును. "హంసోఽహంసో" అను పరంపరతాలూకు మొదటిమహిమ కాధారమును, జగముల మోహింపఁజేయువాఁడును, పద్మములవంటి చేతులయందు గద, శంఖము, చక్రముగలవాఁడును, సాటిలేనివాఁడును, పచ్చని వస్త్రము గలవాఁడును, కౌస్తుభము, శ్రీవత్సము గలవాఁడును, పురుషోత్తముఁడును, ఇంద్రనీలమణివంటివాఁడును, అగు తారకరాముని సేవించెదను.

శ్లో. సత్యజ్ఞాన మనంత మచ్యుత మజం చావ్యాకృతం తత్పరం
కూటస్థాదిసమస్తసాక్షి మనఘం సాక్షాద్విరాట్తత్త్వదమ్,
వేద్యం విశ్వమయం స్వలీనభువనం స్వారాజ్యసౌఖ్యప్రదం
పూర్ణం పూర్ణతరం పురాణపురుషం రామం భజే తారకమ్. ౨౧

మ. అనఘున్ బూర్ణు ననంతు నచ్యుతుని స♦త్యజ్ఞానమూర్తిన్ విరా
ట్తను విశ్వాత్ము జగన్మయున్ వరమఁ గూ♦టస్థాయిసాక్షిన్ సనా
తను నవ్యాకృతు జీవతత్త్వపరు సు♦త్రామాదిభోగప్రదున్
ఘనునిన్ వేద్యుఁ బురాణపూరుషు నజున్ ♦ గాకుత్స్థు సేవించెదన్.

తా. సత్యము, జ్ఞానము స్వరూపముగాఁగలవాఁడును, అంతములేనివాఁడును, నాశములేనివాఁడును, పుట్టుకలేనివాఁడును, అవ్యాకృతుఁడును, తత్పదవాచ్యుఁడును, ప్రధానుఁడును, కూటస్థుఁడు మొదలగు నెల్లరికి సాక్షియును, నిర్దోషుఁడును, ప్రత్యక్షముగ విరాట్తత్త్వము నిచ్చువాఁడును, తెలియఁదగువాఁడును, విశ్వస్వరూపుఁడును, తనయందు లయించినలోకములుగలవాఁడును, స్వారాజ్యసౌఖ్య ప్రదుఁడును, పూర్ణుఁడును, పూర్ణతరుఁడును, పురాణపురుషుఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. రామం రాక్షసవంశనాశనకరం రాకేందుబింబాననం
రక్షోరిం రఘువంశవర్ధనకరం రక్తాధరం రాఘవమ్,
రాధాస్వాత్మనివాసినం రవినిభం రమ్యం రమానాయకం
రంధ్రాంతర్గతశేషశాయిన మహం రామం భజే తారకమ్. ౨౨

మ. అమరద్వేషికులాటవీదహను రం♦ధ్రాంతర్గతాహీంద్రత
ల్పు మహాత్ము న్నరిపూర్ణచంద్రముఖు రా♦ముస్ శ్రీరమానాయకున్

గమలాప్తోజ్జ్వలుఁ బల్లవాధరు జగత్కల్యాణు శ్రీరాఘవున్
రమణీయున్ రఘువంశదీప్తుఁ గొలుతున్ రాధాత్మసంస్థాయినిన్.

తా. రాక్షసకులమును నశింపఁజేసినవాఁడును, పూర్ణచంద్రబింబము వంటి మొగము గలవాఁడును, రాక్షసవైరియు, రఘువంశమును వృద్ధినిపొందించినవాఁడును, ఎఱ్ఱని పెదవిగలవాఁడును, రాఘవుఁడును, రాధయొక్క మనసులో నుండువాఁడును, సూర్యునితో సమానుఁడును, చక్కనివాఁడును, లక్ష్మీనాయకుఁడును, రంధ్రాంతర్గతుఁడైన శేషునియందుఁ బరుండువాఁడును, అగు తారకరాముని సేవించెదను.

శ్లో. తారాకారం నిఖిలనిలయం తత్త్వమస్యాదిలక్ష్యం
శబ్దావాచ్యం త్రిగుణరహితం వ్యోమ మంగుష్ఠమాత్రమ్,
నిర్వాణాఖ్యం సగుణ మగుణం వ్యోమరంధ్రాంతరస్థం
సౌషుమ్నాంతః ప్రణవసహితం రామచంద్రం భజేఽహమ్. ౪౩

మ. ప్రకటవ్యోమబిలాంతరస్థు సగుణున్ రామాధిపున్ లోకనా
యకుఁ దారాకృతి ముక్తిసంజ్ఞకు సుషుమ్నాంతస్థితోంకారవ
ర్ణకరాహిత్యు నశబ్దు నిత్యు బుధు లెన్నన్ దత్త్వమస్యాదిల
క్ష్యు కళాస్థాను భజింతు నిర్గుణుని నంగుష్ఠప్రమాణు న్హరిన్.

తా. తారాకారుఁడును, సర్వాశ్రయుఁడును, తత్త్వమస్యాదివాక్యములకు లక్ష్యమయినవాఁడును, శబ్దములచేఁ జెప్పఁదగనివాఁడును, గుణత్రయశూన్యుఁడును, ఆకాశస్వరూపుఁడును, అంగుష్ఠప్రమాణుఁడును, అమృతనాముఁడును, సగుణుఁడును, నిర్గుణుఁడును, ఆకాశరంధ్రమధ్య నుండువాఁడును, సుషుమ్నయను నాడియందలి ప్రణవముతోఁ గూడినవాఁడును, అగు రామచంద్రుని సేవించెదను.

శ్లో. ముక్తేర్మూలం మునివరహృదానందకందం ముకుందం
కూటస్థాఖ్యం సకలవరదం సర్వచైతన్యరూపమ్,
నాదాతీతం కమలనిలయం నాదనాదాంతతత్త్వం
నాదాతీతం ప్రకృతిరహితం రామచంద్రం భజేఽహమ్. ౪౪

మ. మునిహృత్తోషకరున్ బ్రధానరహితున్ మోక్షాధినాథున్ సనా
తనుఁ గూటస్థుని సర్వవిశ్వమయుఁ జైతన్యాకృతిన్ గృత్స్నసం
దను సర్వాత్ము ముకుందు లోకవరదున్ నాదాంతతత్త్వాత్ము న
త్యసఘున్ రాము ధరాసుతాధిపతి నాదాతీతు భావించెదన్,

తా. ముక్తి నిచ్చువాఁడును, మునీశ్వరులహృదయములందలి యానందమునకుఁ గందమయినవాఁడును, ముకుందుఁడును, కూటస్థుఁ డను పేరుగలవాఁడును, ఎల్లరకును వరముల నిచ్చువాఁడును, సర్వచైతన్యస్వరూపుఁడును, నాదము నతిక్రమించినవాఁ

డును, పద్మములయం దుండువాఁడును, నాదనాదాంతముల యథార్థస్వరూపుఁడును, ప్రకృతిరహితుఁడును, అగురామచంద్రుని సేవించెదను.

శ్లో. నిజానందాకారం నిగమతురగారాధితపదం
పరబ్రహ్మానందం పరమపదగం పాపహరణమ్,
కృపాపారావారం పరమపురుషం పద్మనిలయం
భజే రామం శ్యామం ప్రకృతిరహితం నిర్గుణ మహమ్. ౭౫

మ. పరమామ్నాయతురంగసేవితలస♦త్పాదాంబుజద్వంద్వుఁ బం
కరుహాస్థానుఁ గృపాబ్ధి నిర్గుణు నఘౌ♦ఘధ్వంసు రమ్యుం బరా
త్పరమంబుం బురుషోత్తముం బరుఁ బర♦బ్రహ్ము న్నిజానందు శ్రీ
హరి శ్రీరాముఁ బ్రధానవర్జితు ఘన♦శ్యామాంగు భావించెదన్.

తా. తనయానందమే స్వరూపముగాఁగలవాఁడును, ఈశ్వరునిచేఁ బూజింపఁబడు పాదములుగలవాఁడును, పరబ్రహ్మానందస్వరూపుఁడును, పరమపదమును పొందినవాఁడును, పాపములను హరించువాఁడును, దయాసముద్రుఁడును, పురుషోత్తముఁడును, పద్మములయం దుండువాఁడును, ప్రకృతిరహితుఁడును, నిర్గుణుఁడును, నల్లనివాఁడును, అగురాముని సేవించెదను.

శ్లో. శ్రీమద్వైకుంఠనాథం సురమునిమకుటద్యోతితస్వర్ణపీఠం
నీలాంగం చంద్రవక్త్రం మణిమయమకుటం బాణకోదండహస్తమ్,
పద్మాక్షం పాపనాశం ప్రణవమయమహారత్నసింహాసనస్థం
శ్రీసీతావామభాగం శ్రితజనవరదం రామచంద్రం భజేఽహమ్.

మ. తతవైకుంఠవిభుం మణీమకుటుఁ గో♦దండాస్త్రహస్తుం సమా
గతగీర్వాణకిరీటరత్నరుచిసం♦క్రాంతాంఘ్రియుగ్మున్ శత
క్రతునీలాంగు శశాంకవక్త్రు లసదోం♦కారాసనున్ జానకీ
యుతుఁ గంజేక్షణు రాముఁ బాపహరునా♦ద్బృందారకుం గొల్చెదన్.

తా. శ్రీమంతమయిన వైకుంఠమునకుఁ బ్రభువును, దేవతలయు మునులయుఁ గిరీటములచేఁ బ్రకాశింపఁజేయఁబడు బంగరుపీఠముగలవాఁడును, నీలశరీరుఁడును, చంద్రునివంటి మొగముగలవాఁడును, మణివికారమయిన కిరీటముగలవాఁడును, ధనుర్బాణహస్తుఁడును, తామరలవంటి కన్నులుగలవాఁడును, పాపనాశకుఁడును, ఓంకారరూపమయిన గొప్పరత్నసింహాసనమునఁ గూర్చుండువాఁడును, సీత యెడమవైపునఁ గలవాఁడును, ఆశ్రితులకు వరదుఁడును, అగురామచంద్రుని సేవించెదను.

శ్లో. సాకేతే మణిమంటపే సురతరుప్రాంతే విమానాంతరే
పద్మే చాష్టదళోజ్జ్వలే నుతమహాసౌధే సుధామాన్వితే,

సత్యం సూర్యజరావణానుజమరుత్పుత్రానుజైః సేవితం
మధ్యే వాసవనీలకోమలతనుం రామం భజే తారకమ్. ౪౭

మ. ప్రకటాయోధ్యను గల్పమూలమున హార్మ్యంబందు విభ్రాజిపు
ష్పకమధ్యాష్టదళాబ్జమధ్యమున భాస్వద్దేహమందుఁ సుర
ప్రకరంబుల్ రవిపుత్రముఖ్యు లనుజుల్ భావింపఁ దన్మధ్యమం
దకలంకుం డగునీలరత్ననిభు రామాధీశుఁ బ్రార్థించెదన్.

తా. అయోధ్యలో మంచికాంతితోఁ గూడి కొనియాడఁబడు గొప్పసౌధమున, కల్పవృక్షములమధ్యను, మణిమంటపమున, విమానముమధ్యను, ఎన్మిది రేకులచేఁ బ్రకాశించుపద్మమున నుండువాఁడును, సత్యస్వరూపుఁడును, సుగ్రీవ-విభీషణ-ఆంజనేయ-సోదరులచే సేవింపఁబడువాఁడును, వారిమధ్యను, ఇంద్రనీలములవలె నల్లనై మృదువైన దేహముగలవాఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. హృదయకుహరమధ్యద్యోతితం మంత్రసారం
నిగమనియమగమ్యం వేదశాస్త్రైరచింత్యమ్,
హరిహరవిధివంద్యం హంసమంత్రాంతరస్థం
దశరథసుతమీడే దైవతం దేవతానామ్. ౪౮

మ. హరిభర్గాబ్జభవాదివంద్యు హృదయాకాశాభ్యంతరజ్యోతిసు
స్థిరు మంత్రప్రకటార్థసారతరు రాజీవాక్షు శాస్త్రాగమ
స్ఫురదాకారు నచింత్యు వేదమయు సంపూర్ణుఁ వచోఽగమ్యు వే
మఱు రామప్రభు దేవదేవుఁ గొలుతున్ మంత్రాంతరాంతర్గతున్.

తా. హృదయాకాశమధ్యను ప్రకాశించు తత్త్వమంత్రముయొక్క సారమును, వేదములయందుఁ జెప్పఁబడిననియమములచేఁ బొందఁదగినవాఁడును, విష్ణు-శివ-బ్రహ్మలచే నమస్కరింపఁదగిన వాఁడును, హంసమంత్రముమధ్య నుండువాఁడును, దేవతలకును దేవతయునగు దశరథరాముని స్తుతించెదను.

శ్లో. దేవేంద్రనీలనవమేఘవిజిత్వరాంగం
పూర్ణేందుబింబవదనం శరచాపహస్తమ్,
సీతాసమేత మనిశం శరణం శరణ్యం
చేతో మదీయ మభివాంఛతి రామచంద్రమ్. ౪౯

మ. హరినీలోత్పలమేఘసంపదపహారాంగుఁ ధరాపుత్రికా
వరుఁ గోదండశరోత్కరోజ్జ్వలకరున్ భద్రాసనాసీను దా

శరధిన్ బూర్ణశశాంకబింబవదనున్ ♦ సర్వాత్ము శ్రీరాము శ్రీ
కరు భక్తాంగణకల్పకంబు మనమా! ♦ కాంక్షించి సేవింపుమా.

తా. ఇంద్రనీలమణులను, వర్షకాలమేఘమును జయించు శరీరముగలవాఁడును, పూర్ణచంద్రబింబమువంటి మొగముగలవాఁడును, ధనుర్బాణహస్తుఁడును, సీతతోఁ గూడినవాఁడును, శరణు పొందఁదగువాఁడును, అగు రామచంద్రుని నెల్లపుడును నాచిత్తము శరణు కోరుచున్నది.

శ్లో. ఓతప్రోతసమస్తవస్తునిచయం చోంకారబీజాక్షరం
ఓంకారప్రకృతిం షడక్షరహితం చోంకారకందాంకురమ్,
ఓంకారస్ఫుటభూర్భువస్సువరితం త్వోఘత్రయారాధితం
ఓంకారోజ్జ్వలసింహపీఠనిలయం రామం భజే తారకమ్. ౫౦

శా. ఓంకారప్రకృతిన్ షడక్షరహితున్ ♦ ఓంకారకందాంకురున్
ఓంకారస్ఫుటభూర్భువస్సువరితున్ ♦ ఓఘత్రయారాధితున్
ఓంకారోజ్జ్వలసింహపీఠనిలయున్ ♦ ఓంకారబీజాంకురున్
లంకేశాంతకు సర్వగున్ రఘువరున్ ♦ లక్ష్మీశు భావించెదన్.

తా. సకలవస్తుసముదాయమునంగును నిండారియున్నవాఁడును, ఓంకారబీజాక్షరస్వరూపుఁడును, ఓంకారప్రకృతియు, షడక్షరమంత్రముచేతను హితమగువాఁడును, ఓంకారకందమున కంకురమును, ఓంకారముచేతను స్ఫుటమయిన భూః, భువః, సువః అనువ్యాహృతులతోఁ గూడినవాఁడును, దివ్యౌఘ-సిద్ధౌఘ-మానవౌఘములచే నారాధింపఁబడువాఁడును, ఓంకారముచేఁ బ్రకాశించుసింహాసనమున నుండువాఁడును, తరింపఁజేయువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. సాకేతే ధవళే సురద్రుమతలే సౌధే విమానాంతరే
చాదిక్షాంతసమస్తవర్ణకమలే దివ్యే మృగేంద్రాసనే,
ఓంకారోజ్జ్వలకర్ణికే సురసరిన్మధ్యే సదేవాంతరే
వ్యాసాద్యాదిమునీశ్వరైరభినుతం రామం భజే తారకమ్. ౫౧

మ. స్థిరమై నిర్మల మామనస్సరసి నా♦దిక్షాంతవర్ణాబ్జవి
స్ఫురితోంకారవిశుద్ధకర్ణిక సురే♦శుల్ గొల్వ సాకేత మ
న్పురమధ్యంబునఁ గల్పమూలమున భా♦నుస్ఫూర్తిసౌధంబునన్
జిర మాపుష్పకమధ్యపీఠలసితున్ ♦ శ్రీరాముఁ గీర్తించెదన్.

తా. అయోధ్యలో, కల్పవృక్షములక్రిందను, తెల్లనిసౌధమందలి విమానమధ్యను, దివ్యసింహాసనముపైని, ఓంకారమనెడి ప్రకాశించుకర్ణికగల్గి, అకారము మొదలుకొని క్షకారమువఱకునుగల సర్వవర్ణములస్వరూపమయినపద్మమందు, మందాకిని

మధ్యను, దేవతలతోఁగూడిన మధ్యభాగమునందు, వ్యాసాదులయిన ఆదిమునీశ్వరుల చేతను కొనియాడఁబడుచుండెడి తారకరాముని భజించెదను.

శ్లో. కోదండదీక్షాగురు మాదిమూలం
గుణాశ్రయం చందనకుంకుమాంకితమ్,
సలక్ష్మణం సర్వజనాంతరస్థం
పరాత్పరం రామ మహం నమామి. ॥౨

మ. ధరణీజాకుచచర్చచందనలసత్కాశ్మీరజన్మాంకిత
స్ఫురదత్యున్నతవక్షు సర్వగు జగత్సమ్మూలానుకూలుఁ బరా
త్పరు సౌమిత్రియుతుఁ గుణాశ్రయు హరిన్ భక్తార్తిసంహారకుఁ
గురుకారుణ్యపయోధి రాముఁ గొలుతుం గోదండదీక్షాగురున్.

తా. ధనుర్విద్యాదీక్షకు గురువును, మూలకారణమును, మంచిగుణముల కాశ్రయమును, చందనకుంకుమములచే నంకితుఁడును, లక్ష్మణసహితుఁడును, అందఱిహృదయములలో నుండువాఁడును, పరాత్పరుఁడును అగురాముని మ్రొక్కెదను.

శ్లో. మూలాధారసరోరుహే హుతవహస్థానే త్రికోణాంతరే
కందే కుండలికాసుషుప్తిపటలే వాసాంతవర్ణాశ్రయే,
బాలార్కప్రతిమం వరాభయకరం పాశాంకుశాలంకృతం
భూతస్వాశ్రయ మాదిపూరుష మజం రామం భజే తారకమ్. ॥౩

మ. అరయఁ గందసుషుప్తికాలహితవాసాంతాక్షరవ్యాప్తభా
సుర మాకందత్రికోణమధ్యమమునన్ శుక్రస్థలిన్ బాలభా
స్కరసందీపితు భూతసంశ్రయు విరాజత్పాశముఖ్యాస్త్రసు
స్థిరు విద్వేషిహరుఁ బరాత్పరు నజుఁ శ్రీరాము సేవించెదన్.

తా. మూలాధారపద్మమునందలియగ్నిస్థానమున, త్రికోణమధ్యను, వ మొదలు సవఱకునుగల యక్షరముల కాశ్రయమయిన కుండలికాసుషుప్తిపటలమందు, బాలసూర్యసమానుఁడును, వరాభయముద్రలు కరములఁ గలవాఁడును, పాశాంకుశములచే నలంకృతుఁడును, భూతముల కాధారమును, ఆదిపురుషుఁడును, పుట్టుకలేనివాఁడును అగు తారకరాముని సేవించెదను.

శ్లో. స్వాధిష్ఠానసరోరుహే ప్రవిలసద్బాలాంతవర్ణాశ్రయే
బ్రహ్మగ్రంథిమహోన్నతే కరతలే శ్రీకుండికామాలికామ్,
పీఠే రత్ననిభే వరాభయకరం వాణీయుతం బిభ్రతం
సాక్షాద్బోధ మనన్యమంగళకరం రామం భజే తారకమ్. ॥౪

మ. స్థిరమైనట్టిబలాంతవర్ణదళస్వా♦ధిష్ఠానక గ్రంధికా
కరు సత్కుండికమాలికుఁ సుజనతా♦కల్యాణముద్రోజ్జ్వలుఁ
వరతామ్రాకృతి వైరిసాధ్వసకరుఁ ♦ వాణీయుతుఁ దారకుఁ
బరు శ్రీరాము గుణాభిరాము మది సం♦భావించి సేవించెదన్.

తా. బ్రహ్మగ్రంథమునకున్నతమై, ప్రకాశించు బ మొదలు లవలకునుగలయక్షరముల కాశ్రయమయినస్వాధిష్ఠానపద్మమునందు రత్నసింహాసనమునఁ గూర్చుండువాఁడును, హస్తమునందు, సొగసయిన కుండికను, జపమాలను ధరించినవాఁడును, వరాభయకరుఁడును, వాణీయుతుఁడును, సాక్షాత్తుగా బోధస్వరూపుఁడును, ఇతరులు చేయలేని మంగళములను కలిగించువాఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. డాఫాంతాక్షరపంకజే దశదళే మాణిక్యసంపూరితే
విష్ణుగ్రంధిమయే వరాభయకరం శ్రీశంఖచక్రాన్వితమ్,
మార్తాండద్యుతిమంజులాభ మతులం పీతాంబరం కౌస్తుభం
సర్వాంసర్వగ మిందిరాసహచరం రామం భజే తారకమ్. ౫౫

మ. ఘనమైనట్టిడఫాంతవర్ణదళయు♦క్తం బై హరిగ్రంధితం
బనఁ జెల్వౌ మణిపూరచక్రమున న♦భ్రాజోజ్జ్వలుఁ రాముఁ గాం
చనచేలుఁ రిపుజైత్రుఁ దారకుఁ బరుఁ ♦ సర్వాత్ముఁ జక్రాబ్జహ
స్తుని లక్ష్మీయుతుఁ బద్మనాభు భజియిం♦తుఁ గౌస్తుభోద్భాసితున్.

తా. పదిరేకులుగలదియు, విష్ణుగ్రంథమయమును అయి, డ మొదలు ఫవలకుగల అక్షరములరూపమయిన పద్మమునందుండువాఁడును, వరాభయహస్తుఁడును, శంఖచక్రములతోఁ గూడినవాఁడును, సూర్యకాంతివలె మృదువయిన కాంతిగలవాఁడును, నిరుపమానుఁడును, పీతాంబరుఁడును, కౌస్తుభముగలవాఁడును, సర్వస్వరూపుఁడును, అంతట నున్నవాఁడును, లక్ష్మీసహితుఁడును అగుతారకరాముని సేవించెదను.

శ్లో. హృత్పద్మే విలయార్కకోటిసదృశం కాఠాంతవర్ణోజ్జ్వలే
ప్రాణాంతప్రణవాంతరే ప్రవిలసద్ద్వోర్బాణపీఠాంతరే,
సూర్యం హంసమయం సదాశివపదం కోదండదీక్షాగురుం
వాసం మోక్షరమాసమేత మనిశం రామం భజే తారకమ్. ౫౬

మ. పరఁగఁ భవ్యకఠాంతవర్ణసహితుఁ ♦ బ్రాణానిలోంకారసు
స్థిరు ఛాయాధిపహంసరూపు విలయా♦దిత్యాయుతోద్భాసి వి
స్ఫురితోద్బాణనసత్సదాశివసురూ♦పుఁ మోక్షలక్ష్మీయుతుఁ
గురుభక్తిఁ భజియింతుఁ దారకు మహా♦కోదండదీక్షాగురున్.

తా. కకారము మొదలు ఠకారము వఱకుఁగల యక్షరములచేఁ బ్రకాశించుహృత్పద్మమునందు, ప్రాణాంతమయిన ప్రణవముమధ్యను, ప్రకాశించుచున్నదోర్వాణ పీఠముమధ్యను ఉండువాఁడును, ప్రళయకాలసూర్యసముఁడును, సూర్యస్వరూపుఁడును, హంసమయుఁడును, ఎప్పుడును మంగళములకుస్థానమును, ధనుర్విద్యాదీక్షకు గురుఁడును, మోక్షలక్ష్మీసహితుఁడును అగుతారకరాము నెల్లపుడును సేవించెదను.

శ్లో. సాక్షాత్ షోడశదివ్యపత్రకమలే జీవాత్మసంస్థాపితే
రుద్రగ్రంథిమయే మనోన్మనిపథే జాలంధ్రపీఠాంతరే,
శుభ్రజ్యోతిమయం శరీరసహితం సుస్థం సుధాశీతలం
శబ్దబ్రహ్మనివాసభూతవదనం రామం భజే తారకమ్. ౫౮

మ. తనరన్ షోడశపద్మపత్రమున రు♦ద్రగ్రంథితం బై మనో
న్మనిమార్గంబున జీవసంస్థలిని మా♦న్యం బైనజాలంధ్రపీ
ఠిని శబ్దాహ్వయబ్రహ్మకూటమునఁ దా♦టిజ్జ్యోతిరూపంబునన్
ఘనతం జెన్నగురాముఁ దారకు సమ♦గ్రానుగ్రహున్ గొల్చెదన్.

తా. జీవాత్మసంస్థాపితమును, రుద్రగ్రంథిమయమును, మనోన్మనిమార్గమును అగు జాలంధరపీఠముమధ్యను పదియాఱుదివ్యదళములుగల పద్మమునం దుండువాఁడును, శుభ్రమయినజ్యోతియే స్వరూపముగాఁగలవాఁడును, శరీరసహితుఁడును, అమృతమువలెఁ జల్లనివాఁడును, శబ్దబ్రహ్మమునకు నివాసమయిన ముఖముగలవాఁడును అగు తారకరాముని సేవించెదను.

శ్లో. భ్రూమధ్యే నిగమాగమోజ్జ్వలపదే చంద్రే త్రిమార్గాంతగే
నిర్ద్వంద్వే నిఖిలార్థతత్త్వవిలసత్సూక్ష్మే సుషుమ్నాముఖే,
ఆసీనం ప్రళయార్కభాసురపరంజ్యోతిస్స్వరూపాత్మకం
వర్ణాభ్యంచితమోక్షలక్ష్మీసహితం రామం భజే తారకమ్. ౫౯

మ. శ్రుతిమార్గంబునఁ దైపదాంతరమునన్ ♦ భ్రూమధ్యమందున్సము
న్నతభాస్వత్సకలార్థతత్త్వగసుషు♦మ్నాస్థానసంస్థాను శో
భితకల్హారుణతేజు మోక్షకమలా♦ప్రేమాన్వితున్ దారకున్
ద్యుతిమంతున్భయవర్జితున్ హరిఁ బరం♦జ్యోతిన్ భజింతున్ మదిన్.

తా. వేదశాస్త్రములచేఁ బ్రకాశింపఁజేయఁబడినపదమును, చంద్రస్వరూపమును, మూఁడుమార్గములకును నడుమదియు, సాటిలేనిదియు, నిఖిలార్థములయు యాథార్థ్యముచేతను ప్రకాశించుచున్నదియు, సూక్ష్మమును, సుషుమ్నకెదురయినదియును అగుభ్రూమధ్యమునఁ గూర్చున్నవాఁడును, ప్రళయకాలసూర్యునివలెఁ బ్రకాశించు పరంజ్యోతిఃస్వరూపుఁడును, వర్ణములచే నొప్పారుమోక్షలక్ష్మితోఁ గూడియుండువాఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. శీర్షాంభోరుహకర్ణికే నిరుపమే శ్రీషోడశారే శశి
ప్రఖ్యాతామృతవార్ధివీచిలహరీనిర్వాణపీఠాంతరే,
శబ్దబ్రహ్మపరం చరాచరగురుం తేజఃపరం శాశ్వతం
సత్యాసత్యమగోచరం హృది సదా సీతాసమేతం భజే. ౫౯

మ. అలశీర్షాంబుజకర్ణికాస్థుఁ బరిపూర్ణాబ్జామృతాంభోధివీ
చిలసన్మోక్షమహాసనాంతరమునన్ జెల్వొందుసీతాసము
జ్జ్వలుఁ దేజఃపరునిం జరాచరగురున్ సత్యానృతున్ శాశ్వతున్
బలభిన్నీలు నగోచరుం దలఁతు శబ్దబ్రహ్మవాచ్యాధికున్.

తా. పదాఱుదళములుగలదియు, సాటిలేనిదియునగు శిరఃపద్మముకర్ణికయందు, చంద్రునియందలిప్రసిద్ధమైనయమృతసముద్రపుటలలప్రవాహముతోఁగూడిన నిర్వాణ పీఠమధ్యనున్నవాఁడును, శబ్దబ్రహ్మపరుఁడును, చరాచరగురుండును, తేజఃప్రధానుఁడును, శాశ్వతుఁడును, సత్యానృతస్వరూపుఁడును, ఇంద్రియాగోచరుఁడును, సీతాసమేతుఁడును అగురాముని సదా హృదయమున సేవింతును.

శ్లో. సాకేతే రవికోటిసన్నిభమహాహర్మ్యే సుసింహాసనే
నానారత్నవినిర్మితే మునిజనాకీర్ణే సదానందనే,
దేవాధీశ్వరసంయుతే నివసితం వామాంకసీతోజ్జ్వలం
దేవేంద్రోపలనీలకోమలతనుం రామం భజే తారకమ్. ౬౦

మ. తనప్రోలం గమలాప్తకోటివిలసత్సౌధాంతరానందధా
మనవీనోజ్జ్వలరత్నపీఠమున నామ్నాయేశ్వరాభ్యంతరం
బునఁ జెల్వొందెడుశక్రనీలనిభు రామున్ జానకీయుక్తుఁ గాం
చనమంజీరకిరీటకుండలవిరాజద్భూషణుం గొల్చెదన్.

తా. అయోధ్యలో, కోటిసూర్యసమానకాంతిగల గొప్పమేడలో, నవరత్ననిర్మితమును, మునీశ్వరులచేఁ జుట్టువాఱుకోఁబడినదియు, ఎల్లప్పుడును ఆనందమును గలిగించునదియు, ఇంద్రాదులతోఁ గూడినదియునగు సింహాసనమునఁ గూర్చున్నవాఁడును, ఎడమతొడపైనున్న సీతచేఁ బ్రకాశించువాఁడును, ఇంద్రనీలమణివలె నల్లనై మృదువైనశరీరముగలవాఁడును అగుతారకరాముని సేవించెదను.

శ్లో. సాకేతే నగరే సమస్తసుఖదే హర్మ్యేఽబ్జకోటిద్యుతౌ
నక్షత్రగ్రహపఙ్క్తిలగ్నశిఖరే చాంతర్యపంకేరుహే,

వాల్మీక్యత్రిపరాశరాదిమునిభి స్సంసేవ్యమానం స్థితం
సీతాలంకృతవామభాగ మనిశం రామం భజే తారకమ్ ౬౧

మ. తనయూర్కుల్ శరదిందుకోటినిభ మై తారాగ్రహాక్రాంతశృం
గనితాంతోన్నత మైనసౌధమున సౌఖ్యం బౌ తదంతఃస్థస
ద్వనజంబందుఁ బరాశరాత్రిభృగుదుర్వాసోముఖుల్ గొల్వ భూ
తనయాసంయుతుఁ డైనరామవిభునిన్ దాసుండనై కొల్చెదన్.

తా. సకలసుఖదాయియగు అయోధ్యాపురమున, కోటిచంద్రుల కాంతిగలదియు, నక్షత్రములకును గ్రహములకును దగులుశిఖరములుగలదియు నగు మేడలో, లోపలిపద్మమున, వాల్మీకి-అత్రి-పరాశరాదులగు మునులచే సేవింపఁబడుచుఁ గూర్చున్నవాఁడును, సీతచే నలంకృత మైనయెడమతొడగలవాఁడును అగు రాముని సేవించెదను.

శ్లో. వందే రామ మనాదిపూరుష మజం వందే రమానాయకం
వందే హారకిరీటకుండలధరం వందే సునీలద్యుతిమ్,
వందే చాపకలంబకోజ్జ్వలకరం వందే జగన్మంగళం
వందే పఙ్క్తిరథాత్మజం మమ గురుం వందే సదా రాఘవమ్.

మ. కమలానాథు ననాదిపూరుషు జగత్కల్యాణుఁ గోదండది
వ్యమహాస్త్రోజ్జ్వలు హారకుండలకిరీటాలంకృతున్ నిర్జరేం
ద్రమణీశోభితగాత్రు మద్గురు నజున్ రామున్ దశస్యందనో
త్తమపుత్రున్ సుచరిత్రు మద్హృదయమధ్యంబందు భావించెదన్.

తా. ఆదిలేనిపురుషుఁడగు రామునికి మ్రొక్కెదను. పుట్టుకలేనివాఁడును, లక్ష్మీనాయకుఁడును, హారములను, కిరీటమును, కుండలములను ధరించినవాఁడును, మంచినీలమువంటి కాంతిగలవాఁడును, ధనుర్బాణములచేఁ బ్రకాశించుచేతులుగలవాఁడును, జగన్మంగళుఁడును, దశరథునికొమారుఁడును, నాగురువును అగు రాఘవరామునిగూర్చి మ్రొక్కుచున్నాను.

శ్లో. వందే శౌనకగౌతమాద్యభినుతం వందే ఘనశ్యామలం
వందే తారకపీఠమధ్యనిలయం వందే జగన్నాయకమ్,
వందే భక్తజనాఘదైవతతరుం వందే ధనుర్వల్లభం
వందే తత్త్వమసీతివాక్యజనకం వందే సదా రాఘవమ్. ౬౩

మ. పరునిం దత్త్వమసీతివాక్యజనకుఁ ♦ భక్తామరానోకహుఁ
సురుచిం దారకపీఠనిమధ్యనిలయుఁ ♦ సుత్రామనీలోజ్జ్వలుఁ
సరసుఁ గౌతమశౌనకాద్యభినుతుఁ ♦ సర్వేశ్వరుఁ జానకీ
వరుఁ గోదండగురుఁ సురారిహరు భా♦వంబందు సేవించెదన్.

తా. శౌనకుఁడు, గౌతముఁడు మొదలగువారిచేఁ గొనియాడఁబడినవాఁడును, మేఘమువలె నల్లనివాఁడును, తారకపీఠముమధ్య నుండువాఁడును, లోకనాయకుఁడును, భక్తులసమూహమునకుఁ గల్పవృక్షమును, ధనువే యిష్టమయినవాఁడును, తత్త్వమసి-అనెడివాక్యమును గన్నవాఁడును అగురాముని నెప్పుడును మ్రొక్కెదను.

శ్లో. వందే సూర్యశశాంకలోచనయుగం వందే జగత్పావనం
వందే పత్రసహస్రపద్మనిలయం వందే పురారిప్రియమ్,
వందే రాక్షసవంశనాశనకరం వందే సుధాశీతలం
వందే దేవకపీంద్రకోటివినుతం వందే సదా రాఘవమ్. ౬౪

మ. హరమిత్రుఁ రవిచంద్రనేత్రు దితిపు♦త్రారణ్యదావాగ్ని ని
ర్జరశాఖామృగసేవితాంఘ్రియుగు శ్రీ♦రాముఁ సుధాశీతలుఁ
ధరణీనాథు సహస్రపత్రకమల♦స్థానుఁ జగత్పావనుం
బరమాత్ముఁ రఘురామచంద్రు మది సం♦భావించి సేవించెదన్.

తా. సూర్యచంద్రులు కన్నులుగాఁగలవాఁడును, లోకములను పవిత్రనుగఁ జేయువాఁడును, వేయిరేకులసహస్రారపద్మమునం గుండువాఁడును, ఈశ్వరునకు స్నేహితుఁడును, రాక్షసవంశమును నశింపఁజేసినవాఁడును, అమృతమువలెనే చల్లనివాఁడును, కోట్లకొలఁదిదేవతలచే, వానరులచేఁ గొనియాడఁబడువాఁడును అగురాఘవరాము నెపుడును నమస్కరించెదను

శ్లో. వందే సాగరగర్వభంజకశరం వందే జగజ్జీవనం
వందే కౌశికయాగరక్షణకరం వందే గురూణాం గురుమ్,
వందే బాణశరాసనోజ్జ్వలకరం వందే జటావల్కలం
వందే లక్ష్మణభూమిజాన్విత మహం వందే సదా రాఘవమ్. ౬౫

మ. శరచాపోజ్జ్వలహస్తు లక్ష్మణధరా♦సత్పుత్రికాయుక్తు సా
గరగర్వాపహశౌర్యధుర్యు ననఘుఁ ♦ గాధేయయజ్ఞావనుఁ
వరదుఁ దేశికదేశికుఁ ధృతజటా♦వల్కుఁ జగజ్జీవనుం
గరుణాంభోనిధి రామచంద్రు నియతిం ♦ గాంక్షించి సేవించెదన్.

తా. సముద్రునిగర్వము నణఁచినబాణముగలవాఁడును, లోకములను జీవింపఁజేయువాఁడును, విశ్వామిత్రునియజ్ఞమును కాపాడినవాఁడును, గురువులకును గురువును, శరచాపములచేఁ బ్రకాశించుచేతులుగలవాఁడును, జడలు నారవస్త్రములు గలవాఁడును, సీతాలక్ష్మణసహితుఁడును అగురాముని కెప్పుడును మ్రొక్కెదను.

శ్లో. వందే పాండరపుండరీకనయనం వందేఽబ్జబింబాననం
వందే కంబుగళం కరాబ్జయుగళం వందే లలామోజ్జ్వలమ్,
వందే పీతదుకూల మంబుదనిభం వందే జగన్మోహనం
వందే కారణమానుషోజ్జ్వలతనుం వందే సదా రాఘవమ్. ౬౬

మ. సితకంజేక్షణు హస్తిహస్తకరు రాజీవారిబింబాస్యు భా
సితప్రావృడ్ఘనవర్ణుఁ గాంచనలసచ్చేలున్ సుశీలున్ బుధా
శ్రితునిం గారణదేహుఁ గంబుగళు ధాత్రీపున్ జగన్మోహనున్
ధృతమాణిక్యలలాము రామవిభు నే నెంతుం గృపాకాంక్షినై.

తా. తెల్లఁదామరవంటికన్నులుగలవాఁడును, చంద్రబింబముతో సమానమైన మొగముగలవాఁడును, శంఖమువంటికంఠముగలవాఁడును, పద్మములవంటిచేతులుగలవాఁడును, బొట్టుచేఁ బ్రకాశించువాఁడును, పచ్చనివస్త్రముగలవాఁడును, మేఘమువంటి శరీరకాంతిగలవాఁడును, లోకములను మోహింపఁజేయువాఁడును, కారణముచేనయిన మనుష్యభావముచేఁ బ్రకాశించుశరీరముగలవాఁడును, అగు రాముని నెప్పుడును మ్రొక్కెదను.

శ్లో. వందే నీలసరోజకోమలరుచిం వందే జగద్వందితం
వందే సూర్యకులాబ్ధికౌస్తుభమణిం వందే సురారాధితమ్,
వందే పాతకపంచకప్రహరణం వందే జగత్కారణం
వందే వింశతిపంచతత్త్వరహితం వందే సదా రాఘవమ్. ౬౭

మ. వరనీలోత్పలకోమలాంగుఁ ద్రిజగద్వంద్యున్ జగత్కారణున్
సరసీజాప్తకులాబ్ధికౌస్తుభమణిన్ సర్వాత్ము దేవార్చితున్
వరదుం బంచమహాఘనాశకుఁ గృపావార్ధిన్ బరున్ దైత్యసం
హరు షడ్వింశతితత్త్వభాసితుని రామాధీశు సేవించెదన్.

తా. నల్లఁగలువవలె కోమలమయినకాంతిగలవాఁడును, లోకములచే నమస్కృతుఁడును, సూర్యవంశ మనుసముద్రమునకుఁ గౌస్తుభమణియు, దేవతలచేఁబూజింపఁబడువాఁడును, పంచమహాపాతకములను హరించువాఁడును, లోకములకుఁ గారణ

మును, ఇరువదిరైయెదుతత్త్వములతో శూన్యుఁడును, అగురాముని మ్రొక్కెదను.

శ్లో. వందే సాధకవర్గకల్పకతరుం వందే త్రిమూర్త్యాత్మకం
వందే నాదలయాంతరస్థలగతం వందే త్రివర్గాత్మకమ్,
వందే రాగవిహీనచిత్తసులభం వందే సభానాయకం
వందే పూర్ణదయామృతార్ణవ మహం వందే సదా రాఘవమ్.

మ. వరదుఁ సాధకవర్గకల్పకతరుఁ ♦ భవ్యుఁ ద్రిమూర్త్యాత్మకుఁ
సరసుఁ నాదలయాంతరస్థలగతుఁ ♦ శాంతుం ద్రివర్గాత్మకుఁ
గురుసంపూర్ణదయామృతాబ్ధి జలదాం♦గుఁ సత్సభానాథు సు
స్థిరునిఁ రాగవిహీనచిత్తసులభుఁ ♦ శ్రీరాము సేవించెదన్.

తా. సాధకులపాలింటఁ గల్పవృక్షమును, త్రిమూర్తిస్వరూపుఁడును, నాదలయల మధ్యస్థలమునం దుండువాఁడును, ధర్మార్థకామస్వరూపుఁడును, రాగములేని మనస్సులుగలవారికి సులభుఁడును, సభానాయకుఁడును, పూర్ణమయిన దయయనెడి యమృతమునకు సముద్రుఁడును అగురాముని నమస్కరించెదను.

శ్లో. వందే సాత్త్వికతత్త్వముద్రితతనుం వందే సుఖాధాయకం
వందే చారుచతుర్భుజం మణినిభం వందే షడబ్జస్థితమ్,
వందే బ్రహ్మపిపీలికాదినిలయం వందే విరాడ్విగ్రహం
వందే పన్నగతల్పశాయిన మహం వందే సదా రాఘవమ్. ౬౯

మ. వరు నీలాంగు షడంబుజస్థితుఁ జతు♦ర్బాహుఁ సుఖాధాయకుఁ
సరసుఁ సాత్త్వికతత్త్వముద్రితతనుఁ ♦ సర్వ న్విరాడ్విగ్రహుఁ
బరమేష్ఠ్యాదిపిపీలికాంతనిలయుఁ ♦ నాగేంద్రపర్యంకు ని
ర్జరబృందావనశీలు రాఘవుఁ బర♦బ్రహ్మంబు సేవించెదన్.

తా. సాత్త్వికతత్త్వముచే ముద్రితమయిన శరీరముగలవాఁడును, మోక్షసుఖము నిచ్చువాఁడును, చక్కని నాల్గుచేతులుగలవాఁడును, ఇంద్రనీలమణివంటివాఁడును, ఆధారాదులయిన ఆఱుపద్మములయందును ఉండువాఁడును, బ్రహ్మ మొదలు పిపీలికవఱకునుగల అండములో నుండువాఁడును, విరాట్స్వరూపుఁడును, శేషశయ్యపైని పరుండువాఁడును, అగురాముని సదా నమస్కరించెదను.

శ్లో. అయోధ్యపురమంటపే స్ఫురితసింహపీఠే స్థితం
వసిష్ఠశుకగౌతమై ర్భృగుసుతాదిభి స్సేవితమ్,
దినేశసుతరావణానుజసహోదరాద్యావృతం
భజామి రఘునందనం ప్రణవబీజసారాత్మకమ్. ౭౦

మ. ప్రకటాయోధ్యను రత్నమంటపమునన్ ♦ భద్రాసనాసీనుఁ డై
యకలంకుల్ శుకగౌతమభృగువసి♦ష్ఠాదుల్ దినేశానపు
త్రకముఖ్యుల్ దశకంఠసోదరుఁడు భా♦్రితల్ గొల్వ నోంకారబీ
జకసారాత్మకుఁ డైన శ్రీజనకజా♦జానిం బ్రశంసించెదన్.

తా. అయోధ్యలోని మండపముపైని ప్రకాశించుసింహాసనముమీఁద నుండు వాఁడును, వసిష్ఠ-శుకుఁడు-గౌతముఁడు-భృగుపుత్రుఁడు మొదలగువారిచే సేవింపఁ బడువాఁడును, సుగ్రీవ-విభీషణ-సోదరాదులచే నావరింపఁబడినవాఁడును, ప్రణవబీజ సారమే స్వరూపముగాఁగలవాఁడును అగురఘునందనుని సేవించుచుందును.

శ్లో. విలోలమణికుండలం విమలచంద్రబింబాననం
విఖండితదశాననం వితతచాపబాణోజ్జ్వలమ్,
విమోహితజగత్త్రయం వికచపద్మపత్రేక్షణం
విభీషణసురక్షకం విజయరామ మీళే హరిమ్. ౭౧

చ. అనుపమరత్నకుండలు ద♦శాననకంఠవిలుంఠనున్ శరా
సనశరధారణున్ వికచ♦సారసపత్రవిశాలనేత్రు స
న్మునినుతుఁ బూర్ణచంద్రముఖు♦మోహితసద్భువనత్రయున్ జనా
ర్దనుని విభీషణావనుని ♦ రాఘవు నెంతు హృదంతరంబునన్.

తా. చలింమరత్నకుండలములుగలవాఁడును, నిష్కళంకచంద్రబింబమువంటి మొగముగలవాఁడును, రావణుని చంపినవాఁడును, ధనుర్బాణములచేఁ బ్రకాశించు వాఁడును, ముల్లోకములను మోహింపఁజేయువాఁడును, వికసించినతామరరేకుల వంటి కన్నులుగలవాఁడును, విభీషణుని రక్షించినవాఁడును, అగువిజయరామస్వరూ పుఁడయిన విష్ణుని స్తుతించెదను.

శ్లో. చలత్కనకకుండలోల్లసితదివ్యగండస్థలం
చరాచరజగన్మయం చరణపద్మగంగాశ్రయమ్,
చతుర్విధఫలప్రదం చరమపీఠమధ్యస్థితం
చిదంశ మఖిలాస్పదం దశరథాత్మజం చింతయే. ౭౨

చ. ఘనతరకుండలోల్లసిత♦గండయుగుఁ డ్ నిజపాదపద్మసం
జనితసురాపగుఁ డ్ జరమ♦సంజ్ఞకపీఠనివాసితుఁ డ్ బరా
త్ముని సచరాచరాత్మకుఁ జ♦తుర్విధసత్ఫలదుఁ డ్ జిదంశు రా
ముని నఖిలాస్పదుఁ డ్ భువన♦మోహను దాశరథిం భజించెదన్.

తా. కదలుచుండు బంగరుకుండలములచేఁ బ్రకాశించు చక్కని చెక్కులు గలవాఁడును, చరాచరజగత్స్వరూపుఁడును, పాదపద్మము గంగకాశ్రయముగాఁ గలవాఁడును, నాలుగువిధము లయినఫలముల నిచ్చువాఁడును, తుదిసీఠ (సహస్రారపద్మ)మ ముమధ్య నుండువాఁడును, చిత్స్వరూపుఁడును, అంతకును ఆధారమును, దశరథునికొడుకును అగురాముని చింతనచేయుచుందును.

శ్లో. సనందనమునిప్రియం సకలవర్ణవేదాత్మకం
సమస్తనిగమాగమస్ఫురితతత్త్వసింహాసనమ్,
సహస్రనయనాబ్జజాద్యమరబృందసంసేవితం
సముష్టిపురవల్లభం దశరథాత్మజం చింతయే. ౨౩

చ. సనకసనందనాదిముని♦సత్తమసత్ప్రియు రాఘవుఁ డ్ సనా
తను నిగమాగమస్ఫురిత♦తత్త్వ మృగేంద్రమహాసనస్థు స
స్తుతిమఘవాదినిర్జరస♦మూహసమర్చితు నాగమాత్ముఁ శా
వనచరితుఁ డ్ సముష్టిపుర♦వల్లభు దాశరథిఁ డ్ భజించెదన్.

తా. సనందనముని కిష్టుఁడును, సకలవర్ణ-వేదస్వరూపుఁడును, ఎల్లవేదశాస్త్రములయందును స్ఫురించుతత్త్వమే సింహాసనముగాఁగలవాఁడును, ఇంద్రుఁడు-బ్రహ్మ మొదలయిన దేవతలచే సేవింపఁబడువాఁడును, సముష్టిపురాధీశ్వరుఁడును అగుదశరథకుమారుఁ డయినరాముని చింతనచేయుచుందును.

శ్లో. అనర్ఘమణిపూరకోల్లసితదివ్యతేజఃపరం
అనాహతసరోరుహస్ఫురితహంసనాదాన్వితమ్,
అనంతదళపంకజస్ఫుటమృగాంకబింబామృత
ప్లుతాంగ మఖిలాస్పదం దశరథాత్మజం చింతయే. ౨౪

చ. అనుపమనూత్నరత్నలస♦దద్భుతతేజు ననాహతాబ్జసం
జనితసుహంసనాదయుతు ♦ శౌరి ననంతదళాబ్జచంద్రబిం
బనవసుధాప్లుతాంగుఁ బర♦మం బఖిలాస్పదు నాజియగ్రసం
దను రఘురామచంద్రు శుభ♦తారకనాము మదిఁ డ్ భజించెదన్.

తా. విలువలేని మణిపూరకచక్రమునందుఁ బ్రకాశించు దివ్యమయిన తేజమే ప్రధానముగాఁగలవాఁడును, అనాహతపద్మమునందు స్ఫురించుహంసనాదముతోఁ గూడినవాఁడును, సహస్రారపద్మమందు స్ఫుటమయినచంద్రమండలమండలి యమృతముచేఁ దడిసినశరీరముగలవాఁడును, సర్వాధారమును అగుదాశరథిని చింతించెదను.

శ్లో. జాగ్రత్స్వప్నసుషుప్తికాలవిలసత్తత్త్వాత్మచిన్మాత్రకం
చైతన్యాత్మక మాధిపాపరహితం భూమ్యాదితన్మాత్రకమ్,
శాంభవ్యాదిసమస్తయోగకుశలం సాంఖ్యాదితత్త్వాత్పరం
శబ్దావాచ్య మహం నమామి సతతం చోత్పత్తినాశాత్పరమ్. ౭౫

మ. గరిమన్ శాంభవిముఖ్యయోగయుతు జాగ్రత్స్వప్నసుప్తంబులం
దురుతత్త్వాత్ముఁ జిదాత్ముఁ బాపహరు నాద్యున్ బంచభూతాత్మకున్
బరు నుత్పత్తివినాశవర్జితుని శబ్దావాచ్యు నాత్మున్ బరా
త్పరు సాంఖ్యాదిసమస్తతత్త్వపరునిన్ ధ్యానింతు శ్రీరామునిన్.

తా. జాగ్రత్తు-స్వప్నము-సుషుప్తి అనువీనివేళలఁ బ్రకాశించుతత్త్వమే స్వరూపముగాఁగలవాఁడును, చిత్స్వరూపుఁడును, చైతన్యస్వరూపుఁడును, మనోవ్యాధి-పాపము లేనివాఁడును, భూమ్యాదిభూతములగుణములగు గంధాదులు స్వరూపముగాఁగలవాఁడును, శాంభవి మొదలగు ముద్రలయు నెల్లయోగసాధనములయు కూటమిగలవాఁడును, సాంఖ్యాదుల తత్త్వములకంటెఁ బైవాఁడును, శబ్దముచేఁ జెప్పరానివాఁడును, ఉత్పత్తివినాశములకుఁ బరుఁడు నగురాముని నమస్కరించుచుందును.

శ్లో. ధ్యాయే త్వాం నవవిద్రుమస్ఫుటతనుం బర్హోల్లసన్మేచకం
నాసారంజితమౌక్తికం పరిలసత్పీతాంబరం కౌస్తుభమ్,
వేణూకంబురథాంగపాశపరిఘప్రాసేక్షుచాపాశుగం
శ్రీరామం నవమన్మథాధికమహం షట్కోణచక్రస్థితమ్. ౭౬

మ. ప్రణుతింతున్ నవవిద్రుమస్ఫుటతనున్ బర్హోల్లసన్మేచకున్
గుణపాశేక్షుధనుర్గదాబ్జశరవేణుప్రాసముఖ్యాస్త్రు ని
ర్గుణు షట్కోణసరోజవాసుఁ బరిపూర్ణున్ నాసికామౌక్తికున్
మణిభూషున్ నవమన్మథాధికుని రామస్వామిఁ బీతాంబరున్.

తా. క్రొత్తపగడమువలె స్ఫుటమయిన శరీరముగలవాఁడవును, నెమిలికన్నులచేఁ బ్రకాశించువాఁడవును, ముక్కున వెలుఁగుచున్న ముత్తెముగలవాఁడవును, ప్రకాశించుపచ్చవస్త్రము, కౌస్తుభము, వేణువు, శంఖము, చక్రము, పాశము, పరిఘము, ప్రాసము, ఇక్షుధనుస్సు, బాణములు గలవాఁడవును, క్రొత్తమన్మథునికంటె

నెక్కవచక్కనివాఁడవును, షట్కోణచక్రమునం గుండువాఁడవును, శ్రీరాముఁడవును అగునిన్ను నేను ధ్యానింతును.

శ్లో. సాకేతే నగరే సమస్తమహిమాధారే జగన్మోహనే
రత్నస్తంభసహస్రమంటపమహాసింహాసనే సాంబుజే,
విశ్వామిత్రవసిష్ఠగౌతమశుకవ్యాసాదిభిర్ధ్యానిభి
ర్ధ్యేయం లక్ష్మణలోకపాలసహితం సీతాసమేతం భజే. ౭౭

మ. తతసాకేతపురీవరంబునను ర♦త్నస్తంభసాహస్రభా
సితసౌధంబున భద్రపీఠమున రా♦జీవాసనాసీను సు
వ్రతగాధేయవసిష్ఠగౌతమశుక♦వ్యాసాదిభావ్యున్ సతీ
యుతు దిక్పాలకలక్ష్మణాన్వితు సము♦ద్యోగున్ జగన్మోహనున్
వితతోద్యన్మహిమున్ రఘూద్వహుని సే♦వింతున్ గృపాకాంక్షినై.

తా. అయోధ్యాపురమున, ఎల్లమహిమలకును ఆధారమైన- జగన్మోహనమును, పద్మముతోఁ గూడినదియు నగు వేయిరత్నస్తంభములుగల మండపముమీఁది గొప్పసింహాసనముపైని, విశ్వామిత్రుఁడు-వసిష్ఠు-గౌతముఁడు- శుకుఁడు-వ్యాసులు మొదలగుమునులచే ధ్యానింపఁదగినవాఁడును, లక్ష్మణునితోను, దిక్పాలురతోను గూడియుండువాఁడును, సీతాసహితుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. ఏకాంతే కమలే జలే వికసితే చంద్రాకృతిస్థాపితే
స్థానే తారకమంటపే తనుబిలవ్యాప్తే సుధామండితే,
అబ్జార్కానలమండలోపరిమహాశ్రీషోడశారే సదా
నాదాంతే జనకాత్మజాన్విత మహం రామం భజే తారకమ్. ౭౮

ఉ. తారకమంటపంబున సు♦ధాగృహమందు రహస్యలీల నిం
పారఁ గృశానుభాస్కరని♦శాధిపమండలిపైని సత్కళా
పూరశశాంకనిర్గళిత♦భూరిసుధాపుతనాదపీఠి సీ
తారమణీసమేతుఁ డగు♦దాశరథిన్ రఘువీరు నెన్నెదన్.

తా. ఏకాంతమున, నీటియందు వికసించినపద్మమున, చంద్రాకారముగా ఉంపఁబడినదియు, సూక్ష్మబిలములతో వ్యాప్తమయినదియు, సుధచే నలంకరింపఁబడినదియునగు తారకమంటప మనుస్థానమున, చంద్రసూర్యాగ్నిమండలములపైని పదియాఱు రేకులుగల పెద్దపద్మమున నాదాంతమందు సీతతోఁ గూడియుండు తారకరాముని సదా సేవింతును.

శ్లో. సాకేతే మణిమంటపే సురతరుప్రాంతేఽష్టవర్ణోల్లస
త్పత్రే తారకకర్ణికే ప్రవిలసత్కల్పప్రసూనాంచితే,
పద్మే వేదచతుష్కమండలసితే నాదాంతశయ్యాతలే
తం సేవే ధ్రువమండలాబ్జవిగళత్పీయూషధారాప్లుతమ్. ౭౯

మ. తనప్రోలన్ మణికుట్టిమస్థలలస♦త్సంతానభూజాంతికం
బున నష్టాక్షరపత్ర వేదలలితాం♦భోజంబునన్ దారకం
బనుతత్కర్ణికఁ గల్పపుష్పయుతు నా♦దాంతోరుపర్యంకు మే
ధను గొల్తున్ ధ్రువమండలోద్భవసుధా♦ధారాప్లుతున్ దారకున్.

తా. అయోధ్యలో, కల్పవృక్షముక్రిందిరత్నమండపమున, ఎనిమిదివర్ణములచేఁ బ్రకాశించు రేకులుగలదియు, తారకమను కర్ణికగలదియు, ప్రకాశించు కల్పవృక్ష పుష్పములతో నొప్పునదియు నగుపద్మమున, నాలుగువేదములమండలములచేఁ దెల్లనైననాదాంతశయ్యాతలమున, ధ్రువమండలమందలిచంద్రునినుండి జాలుచున్న-అమృతధారచేఁ దడుపఁబడువాఁడగు నారాముని సేవించెదను.

శ్లో. ధ్యాయే త్వాం రవిమండలేందుధవళే పద్మే నిషణ్ణం హరిం
స్వర్ణాభం కరశంఖచక్రలలితం పీతాంబరం కౌస్తుభమ్,
స్వర్ణశ్మశ్రునఖాలకం లలనయా యుక్తం కిరీటాంగదం
హారాలంకృతవక్షసం పదయుగశ్రీపాదుకాలంకృతమ్. ౮౦

మ. రవిబింబాంతరచంద్రపాండురలస♦ద్రాజీవసంస్థాను మా
ధవు సౌవర్ణనిభాలకాంఘ్రినఖరున్ ♦ దాంతున్ మణీభూషణున్
గవివంద్యున్ దరచక్రకౌస్తుభధరున్ ♦ గాశేయవస్త్రోజ్జ్వలున్
భవబంధాపహు రాముఁ గొల్తు మణిశుం♦భత్పాదుకాలంకృతున్.

తా. సూర్యచంద్రమండలములవలెఁ దెల్లనైనపద్మమునందుఁ గూర్చున్నవాఁడవును, హరివియు, స్వర్ణకాంతిగలవాఁడవును, చేతుల శంఖచక్రములచే నొప్పువాఁడవును, పీతాంబరకౌస్తుభములుగలవాఁడవును, బంగరువంటి గడ్డము, గోళ్ళు, ముంగురులు గలవాఁడవును, భార్యాసహితుఁడవును, కిరీటము, భుజకీర్తులు గలవాఁడవును, హారములచే నలంకరింపఁబడిన వక్షస్థలముగలవాఁడవును, పాదములయందు శ్రీమంతములయిన పాదుకలచే నలంకరింపఁబడినవాఁడవును అగునిన్ను ధ్యానించెదను.

శ్లో. వసాంతాక్షరాఢ్యే చతుఃపత్రపద్మే
త్రికోణాంతకంఠే ధరాతత్త్వయుక్తే,

వరాభీతిపాశాంకుశం విద్రుమాభం
గజాశ్వే నిషణ్ణం భజే రామచంద్రమ్. ౮౧

మ. అరయన్ భవ్యవసాంతవర్ణయుతపత్త్రాబ్జత్రికోణోపరి
స్థిరభూతత్త్వసమేతుఁ డై రిపుభయోత్సేకప్రపాశాంకుశ
స్ఫురితుం డై వరవిద్రుమప్రతిభుఁ డై భూతేశపుత్త్రాకృతిన్
పరఁగన్ జెన్నగురామచంద్రవిభు సద్భక్తిన్ బ్రశంసించెదన్.

తా. వ-శ-ష-స అనునక్షరములతోఁ గలదియు, త్రికోణాంతము కంఠముగాఁ గలదియు, భూతత్త్వముతోఁ గూడినదియునగు నాలుగుదళములపద్మమునందు, ఏనుఁగుగుఱ్ఱములపైనివలెనే కూర్చున్నవాఁడును, పగడమువంటివాఁడును, వరాభయపాశాంకుశములుగలవాఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. బలాంతాక్షరప్రాంతషట్పత్త్రపద్మే
లసత్తోయతత్త్వే వరాభీతిహస్తమ్,
మహాకుండికాం చాక్షమాలాం వహంతం
చతుర్వక్త్రరూపం భజే రామచంద్రమ్. ౮౨

మ. పరఁగన్ భవ్యబలాంతిమాక్షరయుతషట్పత్త్రాంబుజంబున్ బలా
వరణం బై చెలువొందు నందు రిపుగర్వధ్వంసహస్తుండు శ్రీ
కరసత్కుండికయక్షమాలధరుఁ డై కంజాసనాకారుఁ డై
స్థిరతన్ నిల్చినరామచంద్రు నతిభక్తిన్ శ్రద్ధఁ గీర్తించెదన్.

తా. ప్రకాశించుజలతత్త్వమందు, బ-భ-మ-య-ర-ల అనునక్షరములు కొనలయందుఁగల-ఆఱుదళములపద్మమందుఁ గూర్చుండువాఁడును, వరాభయహస్తుఁడును, గొప్పకమండలువును, జపమాలను వహించువాఁడును బ్రహ్మరూపుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. డఫాంతాక్షరాఢ్యే మణివారిజపూరే
రథాంగాబ్జహస్తం మహేంద్రోపలాంగమ్,
లసద్వహ్నితత్త్వే నిషణ్ణం గదాంకం
మహావిష్ణురూపం భజే రామచంద్రమ్. ౮౩

మ. జ్వలనస్థానము నై డఫాంతవిలసద్వర్ణంబు నై యొప్పి యు
జ్జ్వలితం బౌ మణిపూరకంబున గదాచక్రాదిధారుండు నై

లలితేందీవరగాత్రుఁ డై యనఘుఁ డై ♦ లక్ష్మీశరూపంబునన్
జెలు వై నట్టిరఘూద్వహున్ వరదునిన్ ♦ శ్రీరాముఁ బ్రార్థించెదన్.

తా. డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప అనునక్షరములశోభగల మణిపూరకపద్మము నందలి ప్రకాశించునగ్నితత్త్వమందుఁ గూర్చున్నవాఁడును, చక్రము శంఖము హస్తములయందుఁ గలవాఁడును, ఇంద్రనీలమణివంటిశరీరముగలవాఁడును, గద చిహ్నముగాఁగలవాఁడును, మహావిష్ణుస్వరూపుఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. కఠాంతాక్షరాఢ్యే జగత్ప్రాణతత్త్వే
వరాభీతిహస్తం త్రిశూలం దధానమ్,
ఉమానాథ మబ్జారిఖండోజ్జ్వలాంకం
సదర్పాంగరూపం భజే రామచంద్రమ్. ౮౪

మ. పవనస్థానకఠాంతవర్ణదళదీ ♦ ప్తం బై హరిద్రాభ మై
ధ్రువ మై యొప్పననాహతాంబుజమునం ♦ దుర్ శత్రుహృద్భీతిసం
భవహస్తోజ్జ్వలశూలుఁ డై గిరిసుతా ♦ భ ర్తై మృగాంకాంకుఁ డై
శివరూపంబునఁ దేజరిల్లువరదుర్ ♦ శ్రీరాము సేవించెదన్.

తా. క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ అనునక్షరములచే నొప్పువాయుతత్త్వమునం గుండువాఁడును, వరాభయహస్తుఁడును, త్రిశూలమును ధరించినవాఁడును, ఈశ్వరస్వరూపుఁడును, చంద్రఖండముచేఁ బ్రకాశించుచిహ్నముగలవాఁడును, గర్వముతోడిశరీర రూపములు గలవాఁడును అగుశ్రీరాముని సేవించెదను.

శ్లో. విశుద్ధాఖ్యపద్మే నభస్తత్త్వరమ్యే
అరూపం సురూపం సమస్తస్వరూపమ్,
విశిష్టం మనోఽగమ్య మేకం అనాదిం
భజే జీవజీవాత్మరామం చ రామమ్. ౮౫

మ. సకలాత్మం డయి రూపవర్జితుఁడు నై ♦ సద్రూపుఁ డై జీవరూ
పకవాచ్యుండు ననాది యై సుజనసం ♦ భావ్యుండు నై పుష్కల
ప్రకటస్థానవిశుద్ధపంకజమునన్ ♦ భాసిల్లుచున్నట్టియ
య్యకలంకాత్మున కాజిపుత్రునకు నే ♦ నశ్రాంతముర్ మ్రొక్కెదన్.

తా. ఆకాశతత్త్వముచే రమ్యమైన విశుద్ధమనుపద్మమునం గుండువాఁడును, రూపములేనివాఁడును, మంచిరూపముగలవాఁడును, సమస్తస్వరూపుఁడును, అధికుఁ

డును, మనసునకుఁగూడఁ బొందఁదగనివాఁడును, ఒక్కఁడును, ఆదిలేనివాఁడును, జీవుఁడును, జీవాత్మలయందు రమించువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. ద్విపత్రాబ్జమధ్యే మనస్తత్త్వగమ్యే
జగత్కారణం జ్యోతిరానందరూపమ్,
లసద్భావవిష్ణుం మనోభావదీపం
పరాత్మస్వరూపం భజే రామచంద్రమ్. ౮౬

మ. తతహృత్పద్మమునన్ ద్విపత్రకమలస్థానంబునందున్ మనో
గతదీపంబుఁ బరాత్మరూపము జగత్కల్యాణబీజంబు నై
యతులజ్యోతియు నై పరాత్పరము నై సానంద మై కేశవ
ప్రతిభం జెందినరామచంద్రవిభు సంభావించి సేవించెదన్.

తా. మనస్తత్త్వముచేఁ బొందఁదగిన ద్విదళపద్మమధ్య నుండువాఁడును, జగత్కారణమును, జ్యోతిస్స్వరూపుఁడును, ఆనందమే స్వరూపముగాఁగలవాఁడును, ప్రకాశించుభావములయందు వ్యాపకుఁడును, మనోభావమునకు దీపమువంటివాఁడును, పరమాత్మస్వరూపుఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. సదానందదేవే సహస్రారపద్మే
గళచ్చంద్రపీయూషధారాప్లుతాంతే,
స్థితం రామమూర్తిం నిషేవే నిషేవే
న సేవేఽన్యదైవం న సేవే న సేవే. ౮౭

మ. తతసాహస్రదళాబ్జనిర్గళసుధాధారాభిషేకంబునన్
సతతానందమునన్ జెలంగెడిరఘుస్వామిన్ బరంధాము నా
శ్రితచింతామణి రామచంద్రు మది నే సేవింతు నిష్ఠాప్తికై
యితరాదిత్యుల నెంతకాలమునకు న్నే నెంచఁ జిత్తమ్మునన్.

తా. సదా ఆనందముచేఁ బ్రకాశించునదియు, జాఱుచున్నచంద్రామృతధారచేఁ దడియుచుండుమధ్యభాగముగలదియునగు సహస్రారపద్మమునం దుండువాఁడగు శ్రీరామమూర్తిని సేవించుచుందును. ఇతరదైవములను సేవింపనే సేవింపను.

శ్లో. సుధాభాసితద్వీపమధ్యేవిమానే సుపల్యాళివృక్షోజ్జ్వలే శేషతల్పే,
నిషణ్ణాం రమాంకం నిషేవే నిషేవే న సేవేఽన్యదైవం న సేవే న సేవే.

మ. తతదుగ్ధాబ్ధిసితాంతరీపమున మందారోపకంఠోర్వి సం
స్థితసత్పుష్పకమధ్య సోమవిలసచ్ఛేషాహితల్పంబునన్

సతతంబుం గమలాయుతుం డగురఘు♦స్వామిం బరంధాము నా
శ్రితమందారము రాముఁ దప్ప నొరులం ♦ జింతింప భావంబునన్.

తా. అమృతముచేఁ బ్రకాశించుద్వీపము మధ్యను, కల్పవృక్షములచేఁ బ్రకాశించువిమానమునందు, శేషతల్పమునఁ గూర్చుండు లక్ష్మితోడఁ బైనిగలదేవుని సేవించుచుందును. ఇతరదైవములను సేవింప నేసేవింపను.

శ్లో. చిదంశం సమానంద మానందకందం
సుషుమ్నాఖ్యరంధ్రాంతరాళే చ హంసమ్,
సచక్రం సశంఖం సపీతాంబరాంకం
పరం చాన్యదైవం న జానే న జానే. ౮౯

మ. సరసానందు సుషుమ్నమధ్యగతహం♦సస్థుం జిదంశుం గర
స్ఫురదబ్జారిగదాదిసాధను జగ♦త్పూర్ణాత్ముఁ బీతాంబరు
న్వరయోగీశ్వరభావభావితుఁ జిదా♦నందుం ముకుందుం బరా
త్పరు శ్రీరాము భజింతు నన్యులను సం♦భావింప భావంబునన్.

తా. చిదంశుఁడును, సమానమయిన-ఆనందముగలవాఁడును, ఆనందమునకు మూలమును, సుషుమ్నయనెడిరంధ్రముయొక్క మధ్యను హంసస్వరూపుఁడును, చక్రముతోఁ గూడినవాఁడును, శంఖముతోఁ గూడినవాఁడును, పచ్చనివస్త్రముతోఁ గూడినతొడలుగలవాఁడును, అగురాము నే పరదైవముగా నెఱుఁగుదును. ఇతరదైవముల నెఱుఁగను.

శ్లో. సుపర్వాళివృక్షోజ్జ్వలస్వర్ణపీఠే
వనౌకోముఖై ర్మౌనిభి స్సేవ్యమానమ్,
స్థితం పుష్పవృష్ట్యావృతం రామమూర్తిం
సదా భూమిజాయుక్త మీళే హృదంతే. ౯౦

ఉ. చందనవృక్షమూలవిల♦సత్తపనీయమృగేంద్రపీఠ నా
నందము మీఱఁ జెన్నలరి ♦ నవ్యసుమోత్కరవర్షితాంగుఁడై
సుందరవామభాగపరి♦శోభితజానకి యై మునీంద్ర స
ద్బృందమువానరుల్ గొలువఁ ♦ బెంపువహించినరాముఁ గొల్చెదన్.

తా. కల్పవృక్షములక్రిందను ప్రకాశించుబంగరుగద్దెపైని వానరులు మొదలగువారిచేతను, మునులచేతను సేవింపఁబడుచు ఉన్నవాఁడును, పుష్పవర్షముచే నావరింపఁబడినవాఁడును, సీతతోఁ గూడినవాఁడును అగుశ్రీరామమూర్తిని సదా హృదయములో స్తుతించెదను

శ్లో. కరే దివ్యచక్రం పరే చారుశంఖం
గళే తారహారం లలాటే లలామమ్,
భుజంగే నిషణ్ణం పరానందరూపం
సదా భూమిజాయుక్తమీడే హృదంతే. ౯౧

చ. కరముల శంఖచక్రములు ♦ కంధరమందునఁ దారహారముల్
బరఁగ లలాటభాగమున ♦ భవ్యలలామము తేజరిల్ల వి
స్ఫురితచిదాత్మరూపకుని ♦ భూరిభుజంగమతల్పకస్థితున్
ధరణితనూభవాసహితు ♦ దాశరథిన్ శరణంబు వేఁడెదన్.

తా. ఒకచేత దివ్యమయినచక్రమును, రెండవచేతను చక్కనిశంఖమును, కంఠమున ముత్యాలహారమును, నుదుట బొట్టును ధరించినవాఁడును, అనంతునియందు శయనించువాఁడును, సీతతోఁ గూడినవాఁడును, పరమానందస్వరూపుఁడును అగు రాముని సదా హృదయములో స్తుతించెదను.

శ్లో. చతుర్వేదకూటోల్లసత్కారణాఖ్యం
స్ఫురద్దివ్యవైమానికే భోగితల్పే,
పరంధామమూర్తిం నిషణ్ణం నిషేవే
నిషేవేఽన్యదైవం న సేవే న సేవే. ౯౨

చ. సతతము వేదకూటవిల♦సద్ఘనకారణనామధేయుఁడై
యతులితదివ్యపుష్పకము♦నం దహితల్పశయానుఁడై జగ
ద్ధితపరధామమూర్తి యగు♦దీప్తివహించినరాము నెంతుఁ గా
కితరము లైనదైవముల ♦ నేను భజింప భజింప నెమ్మదిన్.

తా. నాల్గువేదములశిఖరములయందుఁ బ్రకాశించుచున్న కారణమనుపేరుగల వాఁడును, వెలుఁగుచున్న శ్రేష్ఠవిమానమందలి శేషశయ్యపైని ఉన్నవాఁడును అగు పరంధామమూర్తిని రామమూర్తిని సేవించెదను. ఇతరదేవతలను సేవింపను.

శ్లో. లసద్దివ్యశేషాచలే యోగపీఠే
సదానందవైమానికే మానసాహ్వయమ్,
మునీనాం హృదానంద మోంకారగమ్యం
సదా భూమిజాయుక్తమీడే హృదంతే. ౯౩

మ. వరశేషాద్రిలసద్విమానమున భా♦స్వద్యోగపీఠంబునం
దు రమాయుక్తముగా వసించి మునిసం♦తోషాకృతిన్ గల్గి వి

స్ఫురదోంకారమునన్ భజింపఁదగురామున్ మేఘసుశ్యామసుం
దరకామున్ రవిధాము నిచ్చలు పరంధామున్ భజింతు న్మదిన్.

తా. ప్రకాశించుచున్న శ్రేష్ఠమయిన శేషాచలమందలి యోగపీఠమున నిత్యానందవిమానముపైని లక్ష్మీసహాయుఁడై కూర్చున్నవాఁడును, మునులహృదయములకానందము గలిగించువాఁడును, ఓంకారముచేతను పొందఁదగినవాఁడును, సీతతోఁ గూడినవాఁడును అగురాముని సదా హృదయమున నుతించెదను.

శ్లో. మనస్స్థం మనోంతస్థ మాద్యంతరూపం
మహాచింత్యవర్జ్యంచ మధ్యస్థ మీశమ్,
మనోబుద్ధ్యహంకారచిత్తాదిసాక్షిం
పరస్వప్రకాశం భజే రామచంద్రమ్. ౯౪

మ. అతిచింతారహితున్ బరేశుఁ బరు నాద్యంతు న్మనోంతస్థితున్
శతపత్రేక్షణు నంతరింద్రియలసత్సాక్షిన్ మనోవాసి న
చ్యుతు సర్వాత్ము నచింత్యు నవ్యయుఁ బరంజ్యోతి న్హరిన్స్వప్రకా
శితు మందస్మితు రామచంద్రు మది నే సేవింతు నశ్రాంతమున్.

తా. మనస్సున నున్నవాఁడును, మనస్సులోపలనున్నవాఁడును, ఆద్యంతస్వరూపుఁడును, ఏకొప్పచింతింపఁదగినదియు లేనివాఁడును, మధ్యనుండువాఁడును, ఐశ్వర్యముగలవాఁడును, మనస్సు-బుద్ధి-అహంకార-చిత్తములకు సాక్షియు, అన్నింటిని ప్రకాశింపఁజేయువాఁడును అగుశ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. పరానందవస్తుస్వరూపాదిసాక్షిం
పరబ్రహ్మగమ్యం పరంజ్యోతిమూర్తిమ్,
పరాశక్తిమిత్రప్రియారాధితాంఘ్రిం
పరంధామరూపం భజే రామచంద్రమ్. ౯౫

మ. పరమానందసమస్తసాక్షియుఁ బరబ్రహ్మం బగమ్యంబు భా
సుర వేదాంతు నజున్ సనాతనుఁ బరంజ్యోతిన్ బరాశక్తిమి
త్రరిపువ్రాతసమర్చితాంఘ్రికమలున్ రామున్ బరంధాము సుం
దరకామున్ గుణధాము రాఘవుని సీతాకాంతు నెంతు న్మదిన్.

తా. పరమానందవస్తుస్వరూపమునకు మొదటిసాక్షియు, పరబ్రహ్మమును పొందఁదగినవాఁడును, పరంజ్యోతి స్వరూపుఁడును, పరాశక్తికి మిత్రుఁడును,

ప్రియుఁడును అగు నీశ్వరునిచే నారాధింపఁబడు పాదపద్మములుగలవాఁడును, పరంధామస్వరూపుఁడును, అగు శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. పరం పవిత్రం పరవాసుదేవం పరాత్పరం తం పరమేశ్వరాఖ్యమ్,
గుణత్రయారాధితమూలకందమాదిత్యవర్ణం తమసః పరస్తాత్.

చ. హరిఁ బరవాసుదేవుఁ ద్రిగుణార్చితు భాస్కరవర్ణు రాఘవున్
బరమపవిత్రు సద్భువనపాలనశీలుఁ బరాత్పరున్ బరే
శ్వరుఁ బరు మూలకారణుఁ బ్రశస్తు శ్రుతిస్మృతికీర్తితాంఘ్రిపం
కరుహుఁ దమఃపరస్థు జనకప్రభుజాన్వితు రాముఁ గొల్చెదన్. ౯౬

తా. పరుఁడును, పవిత్రుఁడును, పరవాసుదేవుఁడును, పరాత్పరుఁడును, తచ్ఛబ్దవాచ్యుఁడును, పరమేశ్వరుఁ డను పేరుగలవాఁడును, సత్త్వరజస్తమో గుణములచే నారాధింపఁబడు మూలకందమును, సూర్యుని తేజస్సువంటి తేజస్సుగలవాఁడును, తమోగుణముకంటెఁ బయినుండువాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. సాకేతేఽగరుగంధధూపనిబిడే మాణిక్యదీపాన్వితే
కస్తూరీఘనసారకుంకుమరసప్రాచుర్యసర్వోజ్జ్వలే,
నానాపుష్పవితానపఙ్క్తిరుచిరే సౌవర్ణసింహాసనే
వాసం మన్మథమన్మథం మణినిభం రామం భజే తారకమ్. ౯౭

మ. తనయూరన్ సుమదామపఙ్క్తుల సుగంధద్రవ్యమాణిక్యలే
పనికాయంబుల గంధధూపనిబిడప్రఖ్యాత మైనట్టికాం
చనసింహాసనభాసమానుఁడు మణిశ్యాముండు రాముండు శో
భనసన్మన్మథమన్మథుం డెదుటఁ దాఁ బ్రత్యక్షమై ప్రోవుతన్.

తా. అగరుగంధధూపముచే సాంద్రమయినదియు, మణిదీపములతోఁ గూడినదియు, కస్తూరీకర్పూరకుంకుమరసప్రచురమై సర్వోజ్జ్వలమును, పలురకములపుష్పములవితానపఙ్క్తులచే సొగసైనదియు నగునయోధ్యలో బంగారుసింహాసనమున నుండువాఁడును, మన్మథమన్మథుఁడును, ఇంద్రనీల మణివంటివాఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. భంగోత్తుంగమయూఖమృతాబ్ధిలహరీమధ్యే విరాడ్విగ్రహం
ద్వీపే నిర్జరపాదపైః పరివృతే కర్పూరదీపోజ్జ్వలే,
ఓంకారాంతరమందిరే మణిమయే శేషాస్తరాశాయినం
లక్ష్మీయుక్తమపారచిత్సుఖపరం రామం భజే తారకమ్. ౯౮

మ. అమితోత్తుంగతరంగదుగ్ధనిధివి♦ఖ్యాతి న్వీరాబ్ధేహుఁ డై
యమలం బై నసితాంతరీపమున ది♦వ్యక్ష్మాజసంఛాదమ
ధ్యమునందున్ బ్రణవోజ్జ్వలన్మణిగృహ♦స్థానాహిపర్యంకుఁ డై
కమలం గూడి సుఖించురాముఁ గొలుతున్♦గర్పూరదీపోజ్జ్వలున్.

తా. మహోత్తరంగమయమైనయమృతసముద్రముమధ్యను, కల్పవృక్షములచేఁ జుట్టువాఱుకొనఁబడిన ద్వీపమునందు, మణిమయమై కర్పూరదీపములచేఁ బ్రకాశించు నోంకారాంతరమందిరమందు, శేషునిపైని శయనించువాఁడును, విరాట్స్వరూపుఁడును, లక్ష్మీసహితుఁడును, అపారమయినచిత్సుఖమం దాసక్తుఁడును, అగు తారక రాముని భజించెదను.

శ్లో. వైకుంఠే నగరే సురద్రుమతలే ఆనన్దవప్రాంతరే
నానారత్నవినిర్మితస్ఫుటపటుప్రాకారసంవేష్టితే,
సౌధేఽబ్జోపలశేషతల్పలలితే నీలోత్పలాచ్ఛాదితే
పర్యంకే శయనం రమాదిసహితం రామం భజే తారకమ్. ౯౯

మ. ఘనవైకుంఠమునందు రత్నమయప్రా♦కారాత్త మైనట్టిచం
దనవృక్షాంతికమందు భవ్య మగునా♦నందాఖ్యవప్రాంతరం
బున హర్మ్యాంతరరత్నవేదికపయిన్ ♦ బూఁబాన్పునన్ శేషశ
య్యను లక్ష్మీయుతుఁ డైన తారకుని రా♦మాధీశు సేవించెదన్.

తా. వైకుంఠపురములో, కల్పవృక్షములక్రిందను, ఆనందప్రాకారమధ్యను, బహువిధములయినరత్నములచే నిర్మింపఁబడి స్ఫుటమై సమగ్రమయినప్రాకారముచేఁ జుట్టఁబడినసౌధమునందు, చంద్రకాంతమణులవంటి శేషతల్పముచేఁ జక్కనై నీలోత్పలములచేఁ గప్పఁబడినశయ్యయందు శయనించువాఁడును, లక్ష్మిమొదలగువారితోఁ గూడినవాఁడును అగుతారకరాముని భజించెదను.

శ్లో. వైకుంఠే పుటభేదనే మణిమయప్రాంతేందుసింహాసనే
అష్టాంతార్ణసరోరుహే శశిగళత్పీయూషవార్యంతరే,
చంద్రార్కానలభానుమండలయుతే శేషాహితల్పాంతరే
వాసం వాసవనీలకోమలతనుం రామం భజే తారకమ్. ౧౦౦

మ. అలవైకుంఠకరిద్విడాసనమునం ♦ దష్టాంతవర్ణాంబుజో
జ్జ్వలతారాధిపమండలస్రవసుధా♦వార్యంతరార్కాగ్నిచం

ద్రలసన్మండలయుక్తభవ్యఫణిరా♦ట్తల్పస్థు నీలాంబుదో
త్పలసుత్రామమణీనిభాంగునిఁ బరం♦ధాముర్ హరిన్ గొల్చెదన్.

తా. వైకుంఠనగరమున మణిమయములయినప్రాంతములుగల చంద్రసింహాసనముపైని, చంద్రునినుండి జాఱుచున్నయమృతరూపమయిన జలముమధ్యను, అకారాదిక్షకారాంతము లయినయక్షరములస్వరూపమయినపద్మమందు, చంద్రసూర్యాగ్నిజ్వాలామండలసహితమయిన శేషనాగశయనమధ్య నుండువాఁడును, ఇంద్రనీలమువలె నల్లనై మృదువయినశరీరము గలవాఁడునగు తారకరాముని సేవించెదను.

శ్లో. క్షీరాబ్ధౌ శశిశంఖమౌక్తికలసద్ద్వీపే సుధర్మాంతరే
బిందౌ సార్ధకళాన్వితే పరిలసన్నాగాంతరే సంస్థితమ్,
కోటీరాంగదహారకుండలమణిగ్రైవేయహారోజ్జ్వలం
శ్రీవత్సాంచితమింద్రనీలసదృశం రామం భజే తారకమ్. ౧౦౧

శా. క్షీరాబ్ధిన్ శశిశంఖమౌక్తికలస♦చ్ఛ్వేతాంతరీపస్థశృం
గారాన్నత్యసుధర్మమధ్యమున వే♦డ్కన్ బిందు వస్వీధిఁ దే
జోరాజత్కళ గల్గి నాదమునఁ దా ♦ శోభిల్లి శ్రీవత్సమం
జీరాంచత్పరికల్పయుక్తుఁ డగునా♦శ్రీరాము భావించెదన్.

తా. పాలసంద్రమునందలిచంద్రశంఖమౌక్తికములచేఁ బ్రకాశించుద్వీపమునందు, సుధర్మ యనెడిసభమధ్యను, సార్ధకళాన్వితమయిన బిందువునందు, ప్రకాశించుచున్న శేషునిపయి నుండువాఁడును, కిరీటము, భుజకీర్తులు, హారములు, కుండలములు, మణులహారములు-అనువీనిచేఁ బ్రకాశించువాఁడును, శ్రీవత్స మనుపుట్టుమచ్చచే నొప్పువాఁడును, ఇంద్రనీలసమానుఁడును, అగుతారకరాముని సేవించెదను.

శ్లో. సాకేతేఽనలచంద్రభానువిలసచ్చిచ్చక్రబిందుస్థితం
బాలార్కద్యుతిభాసురం కరతలే పాశాంకుశౌ బిభ్రతమ్,
బాణం చాపయుతం విశాలనయనం స్మేరాననాంభోరుహం
స్త్రీపుంరూపధరం విలాససదనం రామం భజే తారకమ్. ౧౦౨

మ. స్థిరసాకేతమునన్ విరోచనవిభా♦చిచ్చక్రబిందుస్థితున్
దరుణార్కోజ్జ్వలు బాణచాపవిలస♦త్పాశాంకుశోద్యత్కరున్
సరసీజేక్షణు మందహాసవదనున్ ♦ సస్త్రీపుమాంసాకృతిన్
బరు శ్రీరాము విలాసరమ్యసదనున్ ♦ భ్రాజిష్ణుఁ గీర్తించెదన్.

తా. అయోధ్యలో, అగ్నిచంద్రసూర్యులవలెఁ బ్రకాశించు చిచ్చక్రమునందలి బిందువునం దుండువాఁడును, బాలసూర్యుని కాంతితోఁ బ్రకాశించువాఁడును, చేతులయందు ధనుస్సుతోడి బాణమును పాశాంకుశములను బట్టుకొనువాఁడును, పెద్దకన్నులుగలవాఁడును, వికసించినముఖపద్మముగలవాఁడును, స్త్రీపురుషరూపమును ధరించువాఁడును, విలాసస్థానమును అగుతారకరాముని భజించెదను.

శ్లో. అర్ధం రక్తపదాబ్జనీలరుచిరం చార్ధేందుచూడార్చితం
చార్ధం రత్నకిరీటకుండలధరం తాటంక మర్ధం ధనుః,
శంఖం చక్రగదాబ్జసంయుతకరం శ్రీయోమయం వైష్ణవం
పాశం చాంకుశబాణసంయుతకరం రామం భజే తారకమ్. ౧౦౩

చ. ఇరుదెసఁ దామ్రనీలరుచి ♦ నింపగు కర్ణికకుండలంబులన్
బరఁగి గదాబ్జచక్రశర ♦ పాశకశాంకుశచాపపాణి యై
సురుచిరవైష్ణవాకృతిని ♦ శోభిలి శంకరసేవ్యమాన మై
నిరుపమ మైనతారకము ♦ నిర్మలభక్తి భజింతు నెప్పుడున్.

తా. ఎఱ్ఱనిపాదపద్మములు, నీలమువంటిశరీరము గలవాఁడును, ఈశ్వరునిచేఁ బూజింపఁబడువాఁడును, రత్నములకిరీటమును, కుండలములను ధరించువాఁడును, తాటంకములను, ధనుస్సును, శంఖమును ధరించువాఁడును, చక్రగదాపద్మములతోడి చేతులుగలవాఁడును, శ్రీయోమయుఁడును, వైష్ణవతేజమును, పాశాంకుశబాణహస్తుఁడును అగుతారకరాముని భజించెదను.

శ్లో. సహస్రపత్రాంబుజకర్ణికాంతర్జ్యోతిః ప్రకాశం పరమాదిమూలమ్,
తేజోమయం జన్మజరావిహీనం శ్రీరాఘవం నిత్యమహం నమామి.

మ. అమలాత్ముల్ మదిఁ గాంచ నెంచినసహ ♦ స్రాబ్జంబునన్ గర్ణిక
స్తిమితజ్యోతివిభాసితుండు జని వా ♦ ర్ధిక్యాదిహీనుండు కాం
తిమయుండున్ బరమాదిమూలము శ్రీ తా ♦ ర్క్ష్యఘ్నుండు శ్రీజానకీ
రమణీయాననపద్మపద్మసఖుఁ డౌ ♦ రాముండు నన్ బ్రోవుతన్. ౧౦౪

తా. వేయిరేకులపద్మముకర్ణికమధ్యను జ్యోతీరూపమునఁ బ్రకాశించువాఁడును, పరుఁడును, మొదటివాఁడును, తేజఃస్వరూపుఁడును, జన్మము ముదిమి లేనివాఁడును, అగురాముని నే సదా నమస్కరించుచుందును.

శ్లో. సకలభువనరత్నం సచ్చిదానందరత్నం
సకలహృదయరత్నం సూర్యబింబాంతరత్నమ్,

విమలసుకృతరత్నం వేదవేదాంతరత్నం
పురహరజపరత్నం పాతు మాం రామరత్నమ్.
ఇక్ష్వాకువంశార్ణవజాతరత్నం
సీతాంగనాయౌవనభాగ్యరత్నమ్,
వైకుంఠరత్నం మమ భాగ్యరత్నం
శ్రీరామరత్నం శిరసా నమామి. ౧౦౫

చ. భువనపవిత్రరత్నమును ♦ భూసుతయౌవనభాగ్యరత్నముఁ
రవిఘనబింబమధ్యగత♦రత్నము సర్వహృదిస్థరత్నముఁ
భవనుతరత్నముఁ నిగమ♦భాసితరత్న మమేయరత్నముఁ
బ్రవిమలపుణ్యరత్న మిన♦వంశజరత్నము నన్నుఁ బ్రోవుతన్.

తా. సకలలోకరత్నమును, సచ్చిదానందరత్నమును, సకలహృదయరత్నమును, సూర్యబింబమధ్య సుందరరత్నమును, నిర్మలపుణ్యరత్నమును, వేదవేదాంతములయందు వెలుఁగురత్నమును, శివుఁడు జపించురత్నమును అగురామరత్నము నన్ను రక్షించుఁగాక. ఇక్ష్వాకువంశ మనుసముద్రమునఁ బుట్టినరత్నమును, సీతయనెడి స్త్రీయొక్క యౌవనభాగ్యరత్నమును, వైకుంఠమునం గుండురత్నమును, నాయదృష్టరత్నమును, అగుశ్రీరామరత్నమును శిరసుచే నమస్కరించెదను.

శ్లో. నిగమశిఖరరత్నం నిర్మలానందరత్నం
నిరుపమగుణరత్నం నాదనాదాంతరత్నమ్,
దశరథకులరత్నం ద్వాదశాంతస్థరత్నం
పశుపతిజపరత్నం పాతు మాం రామరత్నమ్.
శతమఖనుతరత్నం షోడశాంతస్థరత్నం
మునిజనజపరత్నం ముఖ్యవైకుంఠరత్నమ్,
నిరుపమగుణరత్నం నీరజాంతస్థరత్నం
పరమపదవిరత్నం పాతు మాం రామరత్నమ్. ౧౦౬

మ. విమలానందము నిస్సమానగుణముఁ ♦ వేదాంతవాసంబు స
త్కమలాంతస్థము మోక్షదంబు మునివ♦ర్గస్థానుజప్యంబు స
త్యము నాదాంతము షోడశాంతగతముఁ ♦ ద్వాదశాంతస్థర
త్నము శక్రస్తుతరామరత్నము నితాం♦తప్రేమ నన్ బ్రోవుతన్.

తా. ఉపనిషత్తులయందులరత్నమును, నిర్మలమయిన-ఆనందమే స్వరూపము గాఁగలరత్నమును, సాటిలేనిగుణములు గలరత్నమును, నాదనాదాంతములయం దుండురత్నమును, దశరథునివంశమునకు రత్నమును, ద్వాదశదళపద్మమునందులరత్నమును, ఈశ్వరుఁడు జపించురత్నమును అగురామరత్నము నన్ను రక్షించుఁగాక. ఇంద్రునిచేఁ బొగడఁబడురత్నమును, షోడశదళపద్మమునం దుండురత్నమును, మునులు జపించురత్నమును, ముఖ్యమయిన వైకుంఠమునందలిరత్నమును, సాటిలేనిగుణములుగలరత్నమును, పద్మమునడుమ నుండురత్నమును, మోక్షస్వరూపమైనరత్నమును అగురామరత్నము నన్ను రక్షించుఁగాక.

శ్లో. సకలసుకృతరత్నం సత్యవాక్యార్థరత్నం
శమదమగుణరత్నం శాశ్వతానందరత్నమ్.
ప్రణవనిలయరత్నం ప్రస్ఫుటజ్యోతిరత్నం
పరమపదవిరత్నం పాతు మాం రామరత్నమ్. ౧౦౭

మ. సుకృతస్థానము సత్యముం బరమునుం ♦ జ్యోతిస్స్వరూపంబుఁదా
రకనామం బపవర్గదంబుఁ బరమ♦బ్రహ్మంబు నోంకారనా
మకసుస్థానము సద్గుణాకరము శుం♦భచ్ఛాశ్వతానంద మ
త్యకలంకం బగురామరత్నము నితాం♦తప్రేమ నన్ బ్రోవుతన్.

తా. సమస్తపుణ్యరూపమయినరత్నమును, సత్యవాక్యమున కర్థమయినరత్నమును, శమదమాదిగుణములుగలరత్నమును, శాశ్వతమైనయానందమే స్వరూపముగాఁగలరత్నమును, ఓంకారమం దుండురత్నమును, స్ఫుటమైన ప్రకాశము గలరత్నమును, మోక్షస్వరూపమైనరత్నమును అగురామరత్నము నన్ను రక్షించుఁగాక.

శ్లో. నిఖిలనిలయమంత్రం నిత్యతత్త్వాఖ్యమంత్రం
భవభయహరమంత్రం భూమిజాప్రాణమంత్రమ్,
పవనజనుతమంత్రం పార్వతీమోక్షమంత్రం
పశుపతినిజమంత్రం పాతు మాం రామమంత్రమ్. ౧౦౮

చ. సకలనివాసముం దురిత♦సంఘవినాశము పార్వతీసతీ
ప్రకటితమోక్షదాయకము ♦ పావనిభావితముం విదేహభూ
పకతనయాసుమంత్రము క♦పర్దిశుభాస్పదముం మునీంద్రతా
రక మగురామమంత్రము ని♦రంతరముం ననుఁ బ్రోచుఁగావుతన్.

తా. అంతట నిండియుండుమంత్రమును, నిత్యతత్త్వమను పేరుగలమంత్రమును, సంసారభయమును హరించుమంత్రమును, సీతకుఁ బ్రాణమయినమంత్రమును, ఆంజనే

యునిచేఁ బొగడఁబడుమంత్రమును, పార్వతియొక్క మోక్షమంత్రమును, ఈశ్వరుని ముఖ్యమంత్రమును అగురామమంత్రము నన్ను రక్షించుఁగాక.

శ్లో. ప్రణవనిలయమంత్రం ప్రాణినిర్వాణమంత్రం
ప్రకృతిపురుషమంత్రం బ్రహ్మరుద్రేంద్రమంత్రమ్,
ప్రకటదురితరాగద్వేషనిర్నాశమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రమ్.
దశరథసుతమంత్రం దైత్యసంహారమంత్రం
విబుధవినుతమంత్రం విశ్వవిఖ్యాతమంత్రమ్,
మునిగణనుతమంత్రం ముక్తిమార్గైకమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రమ్. ౧౦౯

మ. ప్రకటోంకారనివాసముల్ ద్రుహిణజంభద్వేషిజప్యంబుఁ దా
రకముల్ మౌనినుతంబు నాజికులమంత్రం బాసురధ్వంసముల్
సకలార్యావనముల్ జగత్ప్రకటముల్ సన్ముక్తిమార్గంబు మా
మకషడ్వర్గహరంబు రామవిలసత్స్మంత్రంబు నన్ బ్రోవుతన్.

తా. ఓంకారమం దుండుమంత్రమును, ప్రాణులకు సుఖ మిచ్చుమంత్రమును, ప్రకృతిపురుషరూప మయినమంత్రమును, బ్రహ్మరుద్రేంద్రులమంత్రమును, ప్రకటము లయిన పాపము-రాగద్వేషములు అనువీనిని నశింపఁజేయుమంత్రమును, రఘుపతియొక్క నిజమంత్రమును రామరామ అనెడిమంత్రమే. దశరథకుమారరూపమయినమంత్రమును, రాక్షసులను సంహరించుమంత్రమును, దేవతలచేఁ గొనియాడఁబడుమంత్రమును, ప్రపంచమునఁ బ్రసిద్ధమయినమంత్రమును, మునిసంఘములచేఁ గొనియాడఁబడుమంత్రమును, మోక్షమార్గమునకు ముఖ్యమయినమంత్రమును, రఘుపతియొక్క నిజమంత్రమును రామరామ యనెడిమంత్రమే.

శ్లో. సంసారసాగరభయాపహవిశ్వమంత్రం
సాక్షాన్ముముక్షుజనసేవితసిద్ధమంత్రమ్,
సారంగహస్తముఖహస్తనివాసమంత్రం
కైవల్యమంత్ర మనిశం భజ రామమంత్రమ్,
జయతు జయతు మంత్రం జన్మసాఫల్యమంత్రం
జననమరణభేదక్లేశవిచ్ఛేదమంత్రమ్,

సకలనిగమమంత్రం సర్వశాస్త్రైకమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రమ్. ౧౧౦

మ. తతసంసారసముద్భవప్రబలసం♦తాపాపహారంబు సం
తతసారంగధరాద్యహస్తవిలస♦ద్ధామంబు వేదాంతస
న్నుతముల్ జన్మజరాంతదుఃఖహరముల్ ♦మోక్షాస్పదంబుల్ సమా
శ్రితసాఫల్యము రామమంత్రము మదిన్ ♦జింతింతున శ్రాంతమున్.

తా. సంసారసముద్రమువలనిభయమును తొలఁగించుమంత్రమును, సాక్షాత్తు
గా మోక్షమును గోరువారిచేతను సేవింపఁబడునిష్టమంత్రమును, శివుఁడు మొదలగు
వారిచేతులయందు నివసించుమంత్రమును, మోక్షమంత్రమును అగురామమంత్రమును
సదా భజించుము. జన్మమును సఫలముగాఁ జేయుమంత్రమును, మననము చేయువా
రిని గాపాడునదియు, పుట్టువు-చావు అను ఖేదములుగల కష్టములను బోఁగొట్టుమంత్ర
మును, సర్వవేదములయందుండుమంత్రమును, సర్వశాస్త్రములముఖ్యమంత్రమును,
రఘుపతినిజమంత్రమును అగురామ-రామ అనుమంత్రము సర్వోత్కృష్టముగా
నుండునుగాక.

శ్లో. అజ్ఞానసంభవభవాంబుధిబాడబాగ్ని
రవ్యక్తతత్త్వనికరప్రణవాధిరూఢః,
సీతాసమేతమనుజేన హృదంతరాళే
ప్రాణప్రయాణసమయే మమ సన్నిధత్తే. ౧౧౧

మ. ప్రకటాజ్ఞానభవాంబురాశిబడబ♦ప్రాయం బభివ్యక్తమ
త్యకలంకంబు సలక్ష్మణం బవనిజా♦తాయుక్త మవ్యక్తముల్
సకలవ్యాపకముల్ మహాప్రణవసు♦స్థానంబు రామాఖ్యతా
రకముల్ మామకదృష్టిగోచర మగుల్ ♦ బ్రాణప్రయాణంబునన్.

తా. అజ్ఞానమువలనఁ గలిగినసంసార మనెడిసముద్రమునకు బడబాగ్నియు,
అవ్యక్తతత్త్వసమూహమునకుఁ బైనుండెడిఓంకారమునం గుండువాఁడును, సీతా
లక్ష్మణసహితుఁడును అగురాముఁడు నాప్రాణములు శరీరమునుండి పోవునపుడు నా
హృదయముమధ్యను సాన్నిధ్యముచేయుఁగాక.

మ. శివసామ్యం బగునాదిశంకరులు ముల్ ♦ శ్రీరామకర్ణామృతం
బవనిన్ సంస్కృత మేర్పరించె నది మో♦క్షాపేక్షఁ జేకూరివం

శవరాబ్ధీందుప్రసిద్ధసిద్ధకవి నే ♦ శ్రద్ధఁ దెనింగించి రా
ఘవ! పూఁదండగ నిచ్చినాఁడఁ గొను మా ♦ కల్పంబుగా సత్కృపన్.

మాలిని. హరిపదయుగధారీ ♦ యార్యచిత్తానుసారీ
పరమపదవిహారీ ♦ భక్తలోకోపకారీ
శరధిశరధిమిత్రా ♦ శత్రుసంఘాతజైత్రా
సరసిజదళనేత్రా ♦ సన్మునిస్తోత్రపాత్రా.

మ. ఇది శ్రీరామపదారవిందమకరం ♦ దేచ్ఛాత్మసన్మత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటల ♦ ప్రాప్తోత్తమాంగోల్లస
న్మదితాంతఃకరణుండు సిద్ధకవి మా ♦ న్యుండైన రామావనీ
శదయాలోకనఁ జెప్పె రెండవదియా ♦ శ్వాసం బభీష్టాప్తికిన్.

తృతీయాశ్వాసము.

శ్లో. శ్రీరామం శివచాపభంగనిపుణం సీతాంగనావల్లభం
సుత్రామార్చితపాదపద్మయుగళం సూర్యేందునేత్రోజ్జ్వలమ్,
కర్పూరాంగవిలేపనం ఘనరుచిం కారుణ్యపాథోనిధిం
వందే కల్పతరుప్రవేశితలసత్సింహాసనాధిష్ఠితమ్. ౧

శా. శ్రీమందారమహీరుహస్థితలస ♦ త్సింహాసనాసీనుఁడై
శ్రీమద్భర్గధనుర్విభంగనిపుణుఁ ♦ డై సీతాధినాథుఁడై ఘన
శ్యాముఁడై చందనచర్చితాంగు రవిచం ♦ ద్రాక్షుఁడై కృపాబ్ధియై బరం
ధాముఁడై రాముఁ బురందరార్చితు మదిన్ ♦ ధ్యానింతు నశ్రాంతమున్.

తా. ఈశ్వరునిధనుస్సు విఱుచు నేర్పుగలవాఁడును, సీతకుఁ బ్రియుఁడును, ఇంద్రునిచేఁ బూజింపఁబడుపాదపద్మములు గలవాఁడును, సూర్యచంద్రుల నెడి నేత్రములచేఁ బ్రకాశించువాఁడును, కర్పూరము మైపూఁతగాఁగలవాఁడును, మేఘము

వంటి కాంతిగలవాఁడును, దయాసముద్రుఁడును, కల్పవృక్షముక్రింద నున్న ప్రకాశించుసింహాసనమునం దుండువాఁడును అగుశ్రీరామునిగూర్చి నమస్కరించుచున్నాను.

శ్లో. శ్రీరామ శ్శితికంధరస్య ధనుషస్సంభేదనప్రాపితాం
సీతాం కాంచనసన్నిభాం పరిణతా మాకల్పరత్నోజ్జ్వలామ్,
వామాంకోపరి లజ్జయా నతముఖీ మాలోకయ న్నాసనే
శ్రీమద్భానుశశాంకకోటిసదృశః పాయా త్స నో రాఘవః. ౨

మ. రవిచంద్రాయుతకోటికోటినిభుఁ డై రమ్యాసనాసీనుఁ డై
భవకోదండవిఖండలబ్ధవిలసత్పాణిగ్రహ న్మైథిలిన్
నవరత్నాభరణ ప్రభాన్విత సువర్ణ న్నైజవామాంకమం
దవలోకించురఘూద్వహుండు దయ నన్నశ్రాంతము న్బ్రోవుతన్.

తా. నీలకంఠునివిల్లు విఱుచుటచే లభించినదియు, బంగారువంటికాంతిగలదియు, పెండ్లియాడఁబడినదియు, నగలయందలిరత్నములచేఁ బ్రకాశించునదియు; ఎడమతొడపైని సిగ్గుచేఁ దలవంచుకొనియున్నదియునగు సీతను జూచుచు సింహాసనమునందున్నవాఁడును, శోభాయుక్తులయిన సూర్యచంద్రులకోటితో సమానుఁడును, రఘువంశీయుఁడును అగుశ్రీరాముఁడు మమ్ములను రక్షించుఁగాక.

శ్లో. శ్రీరామం భువనైకసుందరతనుం ధారాధరశ్యామలం
రాజీవాయతలోచనం రఘువరం రాకేందుబింబాననమ్,
కోదండాదినిజాయుధాశ్రితభుజైర్భ్రాంతం విదేహాత్మజా
ధీశం భక్తజనావనం రఘువరం శ్రీరామచంద్రం భజే. 3

మ. సరసీజాయతపత్త్రనేత్రు విలసత్సౌందర్యపాత్రున్ సుధా
కరబింబానను నీలతోయదలసద్గాత్రున్ ధరాపుత్త్రికా
వరుఁ గోదండముఖాయుధాశ్రితభుజున్ వందారుమందారు శ్రీ
కరు శ్రీరాముని రాఘవున్ రఘువరున్ గాంక్షించి సేవించెదన్.

తా. శోభచే మనోహరుఁడును, లోకములలో ముఖ్యసుందరమయినశరీరము గలవాఁడును, మేఘమువలె నల్లనివాఁడును, పద్మములవలె విశాలములయిన కన్నులు గలవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, పూర్ణచంద్రునివంటిముఖముగలవాఁడును, ధనుస్సు మొదలగు తన-ఆయుధములచేత నాశ్రయింపఁబడినభుజములచేఁ బ్రకాశించువాఁడును, సీతానాయకుఁడును, భక్తజనులను రక్షించువాఁడును, అగుశ్రీరామచంద్రుని సేవించుచుందును.

శ్లో. ఆరామం వైభవానా మభినవసుపథం హారకేయూరకాంతం
హాసోల్లాసాభిరామం మణిమయమకుటం మంగళానాం నివాసమ్,
మందారారామసీమాంతరమణిభవనాధిష్ఠితం శిష్టసేవ్యం
సల్లాపానందసింధుప్రణయ మభినిశం రామచంద్రం భజేఽహమ్. ౪

చ. తతవిభవాభిరాము సుప♦థప్రవిహారు దరస్మితాననాం
చితు మకుటాంగదాభరణు ♦ సేవకసేవధి మంగళాకరుఁ
సతతము కల్పభూరుహవ♦నస్థలసన్మణిగేహమధ్యరం
జితు సరసోక్తిసంతుషిత♦సింధువు రామవిభుఁ భజించెదన్.

తా. ఎల్లవైభవములకును ఉద్యానవనమును, క్రొత్తదియగు మంచిమార్గము గలవాఁడును, హారములచేతను భుజకీర్తులచేతను మనోహరుఁడును, నవ్వుతోడియుల్లాసముచే మనోహరుఁడును, మణివికారమయినకిరీటముగలవాఁడును, మంగళములకు స్థానమును, కల్పవృక్షములతోఁటమధ్య మందుమణిగృహమునం దుండువాఁడును, శిష్టులచే సేవింపఁదగువాఁడును, మంచిమాటలచే నానందముగలిగించినసముద్రునిపైఁ బ్రేమగలవాఁడును, అగురామచంద్రు నెప్పుడును నేను సేవించెదను.

శ్లో. రామం రాజశిఖామణిం రఘువరం రాకేందుబింబాననం
రాజీవాయతలోచనం రణహతానేకాసురం రాఘవమ్,
సీతాచారుపయోధరాంచితలసత్కాశ్మీరగంధాంచితం
రాజత్కుండలమండితం శుభకరం రామాభిరామం భజే. ౫

మ. ధరణీనాథశిరోమణిన్ శుభకరున్ ♦ దైత్యాభ్రిఝంఝానిలున్
ధరణీజోరుపయోధరాంకితలస♦త్కాశ్మీరగంధాంకితున్
సరసీజేక్షణు గండమండలవిరా♦జత్కుండలున్ రాము సుం
దరపూర్ణేందునిభాననున్ గొలిచెదన్ ♦ రామాభిరామున్ మదిన్.

తా. రాజశ్రేష్ఠుఁడును, రఘువరుఁడును, పున్నమచంద్రునివంటి మొగముగలవాఁడును, పద్మములవలె విశాలములయినకన్నులుగలవాఁడును, పెక్కురక్కసులను యుద్ధములలోఁ జంపినవాఁడును, రఘువంశమునఁ బుట్టినవాఁడును, సీతయొక్క చక్కనిస్తనములయందుం దోప్పచుఁ బ్రకాశించుకుంకుమతోడిచందనముచే నొప్పెడివాఁడును, ప్రకాశించుకుండలములచే నలంకరింపఁబడినవాఁడును, శుభములు గలిగించువాఁడును, స్త్రీలకు మనోహరుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రామం కోమలనీలమేఘవిలసద్గాత్రం పయోజాననం
కాకుత్స్థం దశకంఠబాహువిదళత్కోదండబాణాన్వితమ్,
పాపఘ్నం విశదాయతాక్షియుగళం సౌమిత్రిసంసేవితం
భక్తానాం పరమౌషధం మునివరైస్సంస్తూయమానం భజే. ౬

చ. కలుషవినాశకారి దశ♦కంధరకంధరబాహుఖండనో
జ్జ్వలశరధారిఁ బంకరుహ♦వక్త్రుఁ బరాత్పరు సర్వమానిమం
డలనుతుఁ గంజనేత్రు గరు♦డధ్వజు నాశ్రితలోకలోకని
ర్మలపరమౌషధం బయిన♦రాము సలక్ష్మణు నాశ్రయించెదన్.

తా. మృదువైన నీలమేఘమువలెఁ బ్రకాశించుదేహముగలవాఁడును, పద్మమువంటి మొగముగలవాఁడును, కకుత్స్థునివంశమునం బుట్టినవాఁడును, రావణునిభుజములను విదళించుధనుర్బాణములతోఁ గూడినవాఁడును, పాపములను గొట్టువాఁడును, నిర్మలమయి విశాలములయిన కన్నులుగలవాఁడును, లక్ష్మణునిచే సేవింపఁబడువాఁడును, భక్తులసంసారరోగమునకు ముఖ్యౌషధమును, మునిశ్రేష్ఠులచే స్తోత్రముచేయఁబడువాఁడును అగురాముని భజించుచుందును.

శ్లో. రామం శ్యామలమేఘకోమలరుచిం రాకేందుబింబాననం
రక్షోఘ్నం రవిజార్చితం రఘువరం రత్నోజ్జ్వలత్కుండలమ్,
రాజీవాక్ష మమానుషం రణబలోదగ్రం రమానుగ్రహం
రాజేంద్రం రమణీయరూప మసకృద్ధ్యాయే జగన్మోహనమ్. ౭

శా. రాముౝ విశ్వవిమోహనుౝ రఘువరుౝ ♦ రాజేంద్రుఁ గంజాక్షును
త్రాసూరాతివిమర్దనుౝ రణబలో♦దగ్రుౝ రమానుగ్రహుౝ
శ్యామాంగుౝ రవిజార్చితుౝ ఘనకర♦త్నాకల్పదీప్తుౝ బరం
ధాముౝ గారణమూర్తిరమ్యుని సుధా♦ధామాననుౝ గొల్చెదౝ.

తా. నల్లనిమేఘమువలె మృదువయినశరీరకాంతిగలవాఁడును, పూర్ణచంద్రబింబమువంటి మొగముగలవాఁడును, రాక్షసులను గొట్టినవాఁడును, సుగ్రీవునిచేఁ బూజింపఁబడినవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, రత్నకుండలములుఁగలవాఁడును, తామరలవంటికన్నులుగలవాఁడును మనుష్యుఁడు గానివాఁడును, యుద్ధమునందు బలముచే గొప్పవాఁడును, లక్ష్మీకనుగ్రహస్వరూపుఁడును. రాజేంద్రుఁడును, చక్కనిరూపముగలవాఁడును, లోకమోహనుఁడును అగురాముని సదా ధ్యానింతును.

శ్లో. రామం రమ్యగుణం రమాపతిసమం రాకాశశాంకాననం
రాజన్యం రమణీయరూప మమలం రామాభిరామం హరిమ్,
రాజారాధితపాదపద్మ మనిశం రాజన్యసద్భాసితం
రాకేందుప్రతిమం రమాకుచయుగే విన్యస్తహస్తం భజే. ౮

శా. రామున్ రమ్యగుణున్ రమాధిపసమున్ ♦ రామాభిరామున్ బరం
ధామున్ రాజలలాము రాఘవు సుధా♦ధామాననున్ భార్గవీ
రామారత్నపయోధరోజ్జ్వలకరున్ ♦ రాకేందుసంకాశు నా
స్వామిన్ రాజవరార్చితాంఘ్రియుగళున్ ♦ సద్భక్తి సేవించెదన్.

తా. చక్కనిగుణములుగలవాఁడును, విష్ణునితో సమానుఁడును, పున్నమచంద్రునివంటి మొగముగలవాఁడును, రాజన్యుఁడును, మనోహరమయినరూపముగలవాఁడును, నిర్మలుఁడును, స్త్రీలకు మనోహరుఁడును, పాపములను హరించువాఁడును, రాజులచే నారాధింపఁబడినపాదపద్మములుగలవాఁడును, రాజులచేఁ జక్కఁగాఁ బ్రకాశింపఁజేయఁబడినవాఁడును, రాకాచంద్రునివంటివాఁడును, లక్ష్మిరూపయగు సీతస్తనములయం దుంచఁబడినచేతులుగలవాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రామం కౌశికగౌతమప్రియకరం సీతాపతిం సానుజం
రక్షోఘ్నం వనవాసినం గుణనిధిం విఘ్నఘ్న సంస్తార్కజమ్,
సేతోర్బంధనధీరవానరబలం ధిక్కుంభకర్ణేంద్రజి
త్పఙ్క్తిగ్రీవ మవద్విభీషణ మజం శ్రీరామచంద్రం భజే. ౯

మ. సరసున్ గౌశికగౌతమప్రియకరున్ ♦ క్ష్మాజేశు విఘ్నఘ్ను సు
స్థిరసౌమిత్రిసమేతు రాము వనవా♦సిన్ భానుపుత్రాప్తు దు
స్తరవారాశినిబంధనప్లవగసం♦తానున్ దశాస్యాదిము
ఖ్యరదైత్యారి విభీషణావను రఘు♦స్వామిన్ బ్రశంసించెదన్.

తా. విశ్వామిత్రగౌతములయిష్టమును నెఱవేర్చినవాఁడును, సీతాపతియు, తమ్మునితోఁ గూడినవాఁడును, రాక్షసులను జంపినవాఁడును, వనమునం దున్నవాఁడును, గుణములకు నిధియు, విఘ్నములను గొట్టినవాఁడును, సుగ్రీవున కాప్తుఁడును, సేతువును గట్టుటయందు ధీరులగు వానరులబలముగలవాఁడును, కుంభకర్ణ-ఇంద్రజిద్రావణుల ధిక్కరించినవాఁడును, విభీషణుని రక్షించినవాఁడును, పుట్టువు లేనివాఁడును అగురాముని సేవించెదను.

శ్లో. రామం కోమలనీలనీరదనిభం నీలాలకాలంకృతం
కట్యాం శోభితకింకిణీఝణఝణధ్వానై రుపేతం శిశుమ్,
కంఠాలంబితరక్షునిర్మలనఖం కంజాక్ష మబ్జచ్ఛవిం
భాస్వంతం మకుటాంగదాదివివిధాకల్పై స్సదాహం భజే. ౯౦

మ. హరినీలాలకు నీలనీరదసమా♦నాంగుఁ గిరీటాదిసుం
దరసద్భూషణుఁ గింకిణీఝణఝణ♦ధ్వానస్ఫురన్మేఖలుఁ
వరశార్దూలనఖప్రకాశితగళుఁ ♦ బాలుఁ రఘుస్వామి సు
స్థిరరాకేందునిభాననుఁ గుణనిధిఁ ♦ శ్రీరాముఁ గీర్తించెదన్.

తా. కోమలమయిననీలమేఘమువంటివాఁడును, నల్లనిముంగురులచే నలంకరింపఁబడినవాఁడును, మొలను శోభించుచిఱుగంటలఝణఝణధ్వనితోఁ గూడినవాఁడును, బాలుఁడును, మెడను వ్రేలుచున్నపులిగోళ్ళపదకముగలవాఁడును, పద్మములవంటికన్నులుగలవాఁడును, కలువలవంటికాంతిగలవాఁడును, కిరీటము-భుజకీర్తులు మొదలగు పలునగలచేఁ బ్రకాశించువాఁడును అగుశ్రీరాముని సేవించుచుందును.

శ్లో. రామం సీతాసమేతం విమలరవిశతాభాసమానం రసార్ద్రం
శ్యామం దేదీప్యమానం స్మితరుచిరముఖంకుండలోద్భాసిగండమ్,
శ్రీవత్సశ్రీనివాసం సురతరువిలసద్రత్నసింహాసనస్థం
దివ్యాకల్పోజ్జ్వలాంగం దివిజపతినుతం సంతతం తం భజేఽహమ్.

మ. సురభూజాంతికరత్నపీఠవిలసత్♦క్షోణీసుతాయుక్తు భా
స్కరకోటిద్యుతి శ్రీనివాసుఁ గుముద♦శ్యాముఁ బరంధాము సుం
దరమందస్మితవక్త్రు శక్రనుతు నా♦నారత్నవిభ్రాజితా
భరణుఁ రాము రసార్ద్రు నాజిసుతు శ్రీ♦వత్సాంకు సేవించెదన్.

తా. సీతాసహితుఁడును, నిర్మలమయినసూర్యశతమువలెఁ బ్రకాశించువాఁడును, దయారసముచేఁ దడిసినవాఁడును, చామనచాయవాఁడును, మిగులఁ బ్రకాశించువాఁడును, చిఱునగవుచే సొగసయినమొగముగలవాఁడును, కుండలములచేఁ బ్రకాశించుచెక్కులుగలవాఁడును, శ్రీవత్సమునకును లక్ష్మికిని నివాసమును, కల్పవృక్షము క్రిందను బ్రకాశించురత్నసింహాసనమునం దుండువాఁడును, దివ్యములయిననగలచేఁ బ్రకాశించునవయవములుగలవాఁడును, ఇంద్రునిచేఁ గొనియాడఁబడువాఁడును అగు శ్రీరాముని నెల్లప్పుడును నేను భజించుచుందును.

శ్లో. జలనిధికృతసేతుం దేవతానందహేతుం
దశముఖముఖరక్షో దారవైధవ్యహేతుమ్,
మునిజననివహానాం ముక్తిసౌఖ్యాదిహేతుం
రఘువరకులకేతుం కీర్తయే ధర్మసేతుమ్. ౧౨

మ. తతపౌలస్త్యముఖాసురేంద్రసతివై ధవ్యప్రహేతుండు సం
తతవాసీశ్వర మోక్షసౌఖ్యదుఁడు మా ర్తండాన్వయాంభోధిభా
సితచంద్రుండు సురప్రమోదితుఁడు రా జీవాయతాక్షుండు బం
ధితసింధుండగు రామభూవిభుఁడు మ న్నించున్ ననున్ సత్కృపన్.

తా. సముద్రమునందు సేతువుగట్టినవాఁడును, దేవతల కానందకారణమును, రావణాదిరాక్షసుల భార్యల వైధవ్యమునకుఁ గారణమును, మునిజనసంఘముల మోక్షసుఖాదులకు హేతువును, రఘుమహారాజుయొక్క శ్రేష్ఠవంశమునకుఁ గేతుప్రాయుఁడును, ధర్మమునకు సేతువును నగురాముని కీర్తించెదను.

శ్లో. సకలగుణనిధానం యోగిభిస్స్తూయమానం
భజితసురవిమానం రక్షితేంద్రాదిమానమ్,
మహితవృషభయానం సీతయా శోభమానం
స్మరతు హృదయభానుం బ్రహ్మ రామాభిరామమ్. ౧౩

మ. వరయోగీంద్రనుతున్ సురేంద్రముఖగీ ర్వాణేశమానావనున్
హరమిత్రున్ హితపుష్పరున్ జనకజా వ్యాసక్తహృత్పంకజాం
తరసందీపితభాను సద్గుణనిధిన్ రామాభిరామున్ బరా
త్పరు శ్రీరాము నమేయు రాఘవవర బ్రహ్మంబుఁ జింతించెదన్.

తా. ఎల్లమంచిగుణములకును నిధియు, యోగులచేఁ గొనియాడఁబడినవాఁడును, దేవవిమానమును భజించినవాఁడును, ఇంద్రాదులమానమును గాపాడినవాఁడును, ఒప్పుచుండెడివృషభమువలె నడుచువాఁడును, సీతతో శోభించువాఁడును, నాహృదయపద్మమునకు సూర్యుఁడును, స్త్రీలకు మనోహరుఁడును, పరబ్రహ్మస్వరూపుఁడును అగురాముని నామనసు స్మరించుఁగాక.

శ్లో. వరగుణమణిసింధు ర్మైథిలీప్రాణబంధుః
కనకశిఖరిధైర్య స్సంశ్రితాబ్జాతసూర్యః,
దశరథనృపసూను ర్దేవవక్త్రాబ్జభాను
ర్జయతు భువనభద్ర స్సర్వదా రామభద్రః. ౧౪

మ. సరసుల్ సద్గుణరత్నసింధు వసుధాజాప్రాణసద్బంధువుల్
ధరణీతామరసప్రభాకరు జగద్భద్రానుసంధాయిఁ బ
ఙ్క్తిరథక్షోణిపరత్నముల్ రఘువరున్ దేవాగ్రగణ్యుల్ బరా
త్పరు శ్రీరాము సుమేరుధీరు మది సంభావింతు నిష్టాప్తికిన్.

తా. మంచిగుణములనురత్నములకు సముద్రుఁడును, సీతకుఁ బ్రాణబంధువును, మేరువువంటి ధైర్యముగలవాఁడును, ఆశ్రితులనెడి పద్మములకు సూర్యుఁడును, దశరథరాజకుమారుఁడును, దేవతలముఖము లనుపద్మములకు సూర్యుఁడును, లోకములకు మంగళస్వరూపుఁడును అగురామభద్రుఁడు సదా జయించుఁగాక.

శ్లో. త్రిదశకుముదచంద్రో దానవాంభోజచంద్రో
దురితతిమిరచంద్రో యోగినాం జ్ఞానచంద్రః,
ప్రణతనయనచంద్రో మైథిలీనేత్రచంద్రో
దశముఖరిపుచంద్రః పాతు మాం రామచంద్రః. ౧౫

మ. శ్రితనేత్రాబ్జుఁ డఘాంధకారకమలారి ప్రాజ్ఞసుజ్ఞానమా
నితచంద్రుండు సురాబ్జమిత్రుఁ డసురానీకాబ్జసోముండు సం
తతసీతానయనప్రకాశశశి దైత్యశ్రేష్ఠప్రాణాపహా
ద్ధతసోముం డగురామభూవిభుఁడు నిత్యంబు న్ననుం బ్రోవుతన్.

తా. దేవతలనెడికలువలకుఁ జంద్రుఁడును, రాక్షసులనెడిపద్మములకుఁ జంద్రుఁడును, పాపములనెడిచీఁకటికిఁ జంద్రుఁడును, యోగులకు జ్ఞానచంద్రుఁడును, భక్తులకన్నులకుఁ జంద్రుఁడును, సీతకన్నులకుఁ జంద్రుఁడును, రావణుఁడనుశత్రువునకుఁ జంద్రుఁడును అగురామచంద్రుఁడు నన్ను రక్షించుఁగాక.

శ్లో. స్వయువతికుచచంద్రం బంధుదుగ్ధాబ్ధిచంద్రం
సుజనకుముదచంద్రం వైరివక్త్రాబ్జచంద్రమ్,
వికసితముఖచంద్రం వ్యాప్తసత్కీర్తిచంద్రం
సకలభువనచంద్రం సంతతం రామచంద్రమ్. ౧౬

మ. తనయోషాకుచచంద్రు బంధుజనసంతానాబ్ధిచంద్రుల్ సుధా
శనవిద్వేషిముఖాబ్జచంద్రుఁ గరుణాసాంద్రుల్ మునిస్తోత్రు స
జ్జనసీలోత్పలచంద్రు దిగ్భరితరాజత్కీర్తిచంద్రుల్ సనా
తనుఁ జంద్రాననురామభూరమణు నిత్యంబుల్ బ్రశంసించెదన్.

తా. తనయువతియగు సీత స్తనములకుఁ జంద్రుఁడును, బంధువులనెడి పాలసంద్రమునకుఁ జంద్రుఁడును, సుజనులనెడికలువలకుఁ జంద్రుఁడును, శత్రువులనెడిపద్మములకుఁ జంద్రుఁడును, వికసించినముఖచంద్రుఁడుగలవాఁడును, అంతటను నిండారినకీర్తిచంద్రుఁడుగలవాఁడును, సకలలోకములకును జంద్రుఁడును అగురామచంద్రుని సదా సేవించుచుందును.

శ్లో. ఛేత్తారం దశకంఠకంఠకదళీః కందర్పదర్పాపహ
శ్రీకంఠాకృతి మాప్నువాన మమలం ఘోరాసురప్రాణదమ్,
బాణం ప్రత్యుపసంహరంత మతులం బాణాసనోద్యత్కరం
వందే౽రాతిభయావహం మునినుతం రామం ఘనశ్యామలమ్.

ఉ. లీల దశాస్యకంఠకదళీదళనక్రమవిక్రమక్రముఁ
ఫాలవిలోచనాకృతి శుభప్రదు దైత్యవిరాము మానితా
ట్పాలు విరోధిభీతికరు బాణపరంపరకార్ముకోజ్జ్వల
న్నీలఘనాఘనాంగు రమణీయచరిత్రుని రాముఁ గొల్చెదన్. ౧౭

తా. రావణునికంఠములనెడియరఁటిచెట్లను ఛేదించినవాఁడును, మన్మథుని గర్వము నణఁచిన శివుని యాకారమును పొందువాఁడును, నిర్మలుఁడును, క్రూరులగు రాక్షసులప్రాణములను ఖండించినవాఁడును, బాణము నుపసంహరించువాఁడును, సాటిలేనివాఁడును, ధనుస్సు పట్టినహస్తముగలవాఁడును, శత్రుభయంకరుఁడును, మునులచే నుతింపఁబడినవాఁడును, మేఘమువలె నల్లనివాఁడును అగు రాముని మ్రొక్కెదను.

శ్లో. ఆకర్ణాంతగుణోల్లసచ్ఛర మజం కల్పాంతకాలోపమం
నేత్రాంతారుణతాం వహంత మనిశం ప్రహ్లాదదం నాకినామ్,
పౌలస్త్యాసురదృష్టిచంచలకరం శస్త్రాస్త్రసంధాయినం
బాణానేకవిచిత్రహస్తకుశలం శ్రీవీరరామం భజే. ౧౮

శా. ఆకర్ణాంతగుణప్రయుక్తవిశిఖుం డై తామ్రనేత్రాబ్జుఁ డై
యాకల్పాంతకృతాంతుఁ డై చలితదైత్యాలోకనుం డై పరా
సీకాశ్చర్యవిచిత్రలాఘవశరాళీకుండు నా దేవతా
లోకాభీష్టదు వీరరామవిభు నాలోకింతు నశ్రాంతమున్.

తా. చెవికొనవఱకును లాగఁబడిన నారియందుఁ బ్రకాశించుబాణముగలవాఁడును, పుట్టువులేనివాఁడును, ప్రళయకాలయమునితో సమానుఁడును, కడగన్నులయం దెఱ్ఱఁదనమును వహించుచుండువాఁడును, ఎల్లప్పుడును దేవతల కానందమును

గలిగించువాఁడును, రావణాసురుని దృష్టికిఁ జాంచల్యమును గలిగించినవాఁడును, శస్త్రములను-అస్త్రములను సంధానించినవాఁడును, పలుబాణములను విచిత్రముగఁ బ్రయోగించుచేతి నేర్పుగలవాఁడును, వీరుఁడును అగు శ్రీరాముని సేవించెదను.

శ్లో. నహి మాతా నహి తాతో నహి మమతనయాశ్చ నైవసోదర్యాః,
ఇతి మమ నికటే మృత్యౌ రఘుపతిరయమేవ బంధురాసన్నః. ౧౯

ఉ. ఆరయ మిత్తి సన్నిహిత ♦ మైనతఱిఁ దనతల్లిదండ్రులుం
గూరిమిఁ గల్గినట్టికొడు♦కుల్ నిజసోదరు లింక నన్యు లె
వ్వారలు లేరులేరు హిత♦వర్తనుఁ డార్తశరణ్యగణ్యుఁ డా
శ్రీరఘురామదైవతమె ♦ చేరువబంధువుఁ డై మెలంగెడిన్.

తా. నాకు మృత్యువు సమీపించినప్పుడు తల్లి సమీపముననుండు బంధువు గాదు. తండ్రియుఁ గాఁడు, నాకొడుకులును గారు, సోదరులును గారు. కాఁబట్టి యీరాముఁడే బంధువు.

శ్లో. దేవేంద్రేణ సమర్పితే ధ్వజయుతే తత్స్యందనే సంస్థితం
సోత్కంఠం సురవైరివీర్యవిభవం జ్ఞాత్వా భుజాస్ఫాలనమ్,
కృత్వా సూతయుతం దశాననహరం తూణీరసంస్థం శరం
హృత్వా జ్యానినదా దరాతిభయదం శ్రీవీరరామం భజే. ౨౦

మ. శతయజ్ఞార్పితసూతకేతుయుతభా♦స్వత్స్యందనారూఢుఁ డై
ప్రతిరోధీశబలం బెఱింగి కృతదో♦స్స్ఫాలుండు సోత్కంఠనో
ద్ధతుఁ డై జ్యానినదంబునన్ భయముఁ డై ♦ దైత్యేశనాశాశుగా
దృతహస్తుం డగువీరరామవిభు నెం♦తున్ స్వాంతమం దెప్పుడున్.

తా. ఇంద్రునిచే నంపఁబడినదియు, జెండాతోఁ గూడినదియునగు నారథము పైని గూర్చున్నవాఁడును, ఉత్కంఠతోఁ గూడుకొన్నట్టు రావణునిపరాక్రమవైభవమును దెలిసికొని భుజముల నాస్ఫాలించి, అమ్ములపొదిలోనిబాణమును దీసి సారథితోఁ గూడరావణుని చంపినవాఁడును, ధనుష్టంకారమువలన శత్రువులకు భయమును గలిగించినవాఁడును అగు శ్రీవీరరాముని సేవించెదను.

శ్లో. రుచిరమణికిరీటం సుందరభ్రూలలాటం
కనకరుచిరచేలం కాశిసద్భోగఖేలమ్,
విమలజలదనీలం కుండలోద్భాసికర్ణం
రఘుకులఖనిరత్నం సంతతం చింతయామి. ౨౧

చ. సురుచిమణికిరీటు నతి♦సుందరభవ్యలలాటుఁ గాంచన
స్ఫురితవిశాలచేలు ఫణి♦పుంగవభోగవిభోగఖేలుఁ గం
ధరనిభదేహు సన్మణివి♦తానవిరాజితకుండలద్వయుఁ
సరసిజమిత్రవంశమణి ♦ సంతత మెంతు హృదంతరంబునన్.

తా. ప్రకాశించురత్నకిరీటముగలవాఁడును, చక్కనికనుబొమలును, నుదురు నుగలవాఁడును, బంగారముచేఁ బ్రకాశించువస్త్రముగలవాఁడును, కుండలములచేఁ బ్రకాశించుచెవులుగలవాఁడును, నిర్మలమైనవర్షకాలపుమేఘమువలె నల్లనివాఁడును, శేషుని లేక కాళియునిశరీరమునందు లేక పడగలయందు దాడెడివాఁడును, రఘువంశమనెడిగనిలోఁ బుట్టినరత్నమును అగురాముని సదా చింతించుచుందును.

శ్లో. శ్రీవత్సాంక ముదారకౌస్తుభలసత్పీతాంబరాలంకృతం
నానారత్నవిరాజమానమకుటం నీలాంబుదశ్యామలమ్,
కస్తూరీఘనసారచర్చితతనుం మందారమాలాధరం
కందర్పాయుతసుందరం రఘుపతిం సీతాసమేతం భజే. ౨౨

మ. వనదశ్యామలదివ్యవిగ్రహుని శ్రీ♦వత్సాంకుఁ బీతాంబరుఁ
ఘనసారాంతమృగీమదాంచితు లస♦త్కందర్పసౌందర్యుఁ గాం
చనరత్నోజ్జ్వలసత్కిరీటు విబుధ♦క్ష్మాజస్రజుఁ సుస్మితా
నను సీతాయుతుఁ గౌస్తుభద్యుతి జగ♦న్నాథు న్మదిఁ గొల్చెదన్.

తా. శ్రీవత్సచిహ్నముగలవాఁడును, గొప్పకౌస్తుభముచేతను, ప్రకాశించు పచ్చనివస్త్రముచేతను అలంకృతుఁడును, పలురకములరత్నములచేతను ప్రకాశించు కిరీటముగలవాఁడును, వర్షకాలమేఘమువలె నల్లనివాఁడును, కస్తూరీకర్పూరములచేఁ బూయఁబడినశరీరముగలవాఁడును, కల్పవృక్షపుష్పమాలికను ధరించినవాఁడును, పది వేలమన్మథులవలెఁ జక్కనివాఁడును, సీతాసహితుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. యన్నామైవ సహస్రనామసదృశం యన్నామ వేదైస్సమం
యన్నామాంకితవాక్య మాసురవరస్త్రీగర్భవిచ్ఛేదనమ్,
యన్నామ శ్వపచార్యభేదరహితం ముక్తిప్రదానోజ్జ్వలం
తన్నామాలఘు రామరామ రమణం శ్రీరామనామామృతమ్.

ఉ. ఏవిభుపేరు వేదసమ ♦ మెన్న సహస్రసమాఖ్యసన్నిభం
బేవిభునామకీర్తన ర♦హిఁ దనుజాంగనగర్భభేదనం
బేవిభునామ మెన్నఁగ మ♦హిఁ శ్వపచార్యవిభేదవర్జితం
బేవిభుపేరు ముక్తిద మ♦దెంతు సుధాదము రామనామమున్.

తా. ఎవని నామమే విష్ణుసహస్రనామములతో సమానమైనదో, ఎవని నామము వేదసమమో, ఎవని పేరుతో నంకితమయినవాక్యము రాక్షస స్త్రీల గర్భములను భేదించునదో, ఎవని నామము చండాలు రనియు, ఆర్యు లనియు భేదములేకయే ముక్తి నిచ్చువిషయమునఁ బ్రకాశించునో, గొప్పదియగునతని నామము, రామ-రామ యనెడి శ్రీరామనామామృతము నన్నానందింపఁజేయునది యగుఁగాక!

శ్లో. రామం రాక్షసమర్దనం రఘువరం దైతేయవిధ్వంసినం
సుగ్రీ వేప్సితరాజ్యదం సురపతే ర్భీత్యంతకం శార్ఙ్గిణమ్,
భక్తానా మభయప్రదం భయహరం పాపౌఘవిధ్వంసకం
సామీరిస్తుతపాదపద్మయుగళం సీతాసమేతం భజే. ౨౮

మ. రవిపుత్రేప్సితరాజ్యదుఁ రఘువరుఁ బ్రక్షఃకులధ్వంసకుఁ
దివిజాధీశ్వరభీతిసంహరు శ్రితాభ్రిఘ్నుఁ మహాపాపవ
ర్గవినాశుఁ ధరణీసుతాసహితు శ్రీరాముఁ బరంధామునిఁ
బవమానాత్మజసేవితాంఘ్రికమలుఁ భావింతు శార్ఙ్గిఁ హరిఁ.

తా. రాక్షసులను మర్దించినవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, దైత్యులను ధ్వంసముచేసినవాఁడును, సుగ్రీవుని కిష్టమయినరాజ్యము నిచ్చినవాఁడును, ఇంద్రుని భయమును బోఁగొట్టినవాఁడును, శార్ఙ్గమనుధనుస్సు గలవాఁడును, భక్తుల కభయము నిచ్చువాఁడును, సంసారభయమును హరించువాఁడును, పాపసమూహమును విధ్వంసముచేయువాఁడును, వాయుకుమారునిచేఁ గొనియాడఁబడుపాదపద్మములుగలవాఁడును, సీతాసమేతుఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. రామం రక్తసరోరుహాక్ష మమలం లంకాధినాథాంతకం
కౌసల్యానయనోత్సవం రఘువరం నాగేంద్రతల్పస్థితమ్,
వైదేహీకుచకుంభకుంకుమరజోలంకారహారం హరిం
మాయామానుషవిగ్రహం రఘుపతిం సీతాసమేతం భజే. ౨౯

శా. కౌసల్యానయనోత్సవుఁ విమలు లంకానాథవిధ్వంసి సీ
తాసాధ్వీకుచకుంకుమాంకితలసద్వక్షుఁ సరోజేక్షణుఁ
దాసస్తుత్యు భుజంగతల్పు నరనాథస్వామి శ్రీరామునిఁ
నాసామిఁ రఘునాయకుఁ దలఁచెద న్మాయామనుష్యాకృతిన్.

తా. ఎఱ్ఱఁదామరలవంటికన్నులుఁగలవాఁడును, నిర్మలుఁడును, రావణుని చంపినవాఁడును, కౌసల్యకన్నుల కానందమును గలిగించినవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, శేషశయ్యపై నుండువాఁడును, సీతస్తనకలశములయందలికుంకుమధూళి యలం

కారముగాఁగల ముత్యాలహారముగలవాఁడును, విష్ణుస్వరూపుఁడును, మాయతోడి మనుజశరీరముగలవాఁడును, సీతాసహితుఁడును అగురఘుపతిని రాముని సేవించెదను.

శ్లో. రామం హేమతటిత్ప్రభాంశుకధరం వీరాసనే సంస్థితం
బాలం నీలమణిప్రభం మధురిపుం దైత్యేంద్రగర్వాపహమ్,
విశ్వామిత్రవసిష్ఠవానరవరైస్సంసేవ్యమానం సదా
నిత్యం భాస్కరచంద్రకోటిసదృశం సీతాసమేతం భజే. ౨౬

మ. వరవీరాసనసంస్థితుఁ మధురిపుఁ వైదేహిసంయుక్తు సుం
దరవిద్యుత్ప్రభ కాంచనాంబరధరుఁ దైత్యేంద్రగర్వాపహుఁ
వరదుఁ భాస్కరచంద్రకోటినిభు విశ్వామిత్రవైరించవా
నరసంసేవితు బాలు నీలసదృశుఁ రామప్రభుఁ గొల్చెదన్.

తా. బంగారువలెను, మెఱుపువలెను ప్రకాశించువస్త్రమును ధరించువాఁడును, వీరాసనమునం దుండువాఁడును, బాలుఁడును, ఇంద్రనీలమణివంటి కాంతిగలవాఁడును, మధురాక్షసునికి విరోధియును, రాక్షసరాజగు రావణునిగర్వమును బోఁగొట్టినవాఁడును, విశ్వామిత్ర-వసిష్ఠ-సుగ్రీవులచేసదా సేవింపఁబడువాఁడును, శాశ్వతుఁడును, కోటిసూర్యచంద్రులతో సమానుఁడును, సీతాసహితుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. శత్రుఘ్నో వ్యజనాంచితోఽపి భరతః పార్శ్వద్వయే పశ్చిమే
ఛత్రం చామరసంయుతం కలితవాన్ యం సేవతే లక్ష్మణః,
మూలే కల్పతరోర్విమానవిలసన్మాణిక్యసింహాసనే
పద్మాస్యం మునిసేవితం రఘుపతిం సీతాసమేతం భజే. ౨౭

శా. మందారాంతికపుష్పకాంతివిలసన్మాణిక్యసింహాసనం
బందుఁ జామరపుండరీకధరులై సానందులై భ్రాతలిం
పొందంగొల్వ మునుల్ భజింపఁ జెలువింపొందఁ బ్రకాశించునా
నందబ్రహ్మము రామచంద్రుఁ గొలుతుఁ నాళీకవక్త్రుఁ హరిన్.

తా. వింజామరలచే నొప్పుశత్రుఘ్నుఁడును, భరతుఁడును రెండుప్రక్కల యందును, వెనుకవైపునఁ జామరసహితమయినగొడుగును పట్టుకొన్నవాఁడై లక్ష్మణుఁడును సేవింప,కల్పవృక్షముక్రింద నున్నవిమానమునం బ్రకాశించురత్నసింహాసనమునం దున్నవాఁడును, పద్మముఖుఁడును, మునిసేవితుఁడును, అగునేరాముని సేవించుచుందురో, సీతాసమేతుఁడయిన యారఘుపతిరాముని సేవించుచుండెదను.

శ్లో. వామాంకోపరి తప్తకాంచననిభాం సీతాం సమాలోకినం
హస్తాభ్యాం ధృతఛత్రచామరమహాసౌమిత్రిణా సేవితమ్,

నిత్యం పూజితపాదపద్మయుగళం దైవై స్సురేంద్రాదిభి
స్సేవ్యం మానుషరాక్షసైః కపివరై శ్శ్రీరామచంద్రం భజే. ౨౮

మ. సతతంబుం బ్యజనాతపత్రధరుఁడై సౌమిత్రి గొల్వంగ సం
తత మింద్రాదిసుపర్వు లంఘ్రికమలద్వంద్వంబుఁ బూజింప నా
శ్రితదైతేయకపీంద్రమర్త్యతతి సంసేవింప వామాంకసం
స్థితశృంగారధరాకుమారిఁ గను నాశ్రీరాము సేవించెదన్.

తా. ఎడమతొడపైనున్న పుటము వేసిన బంగారుతో సమానురాలయిన సీతను చూచువాఁడును, చేతులతో గొడుగును వింజామరను పట్టుకొన్నలక్ష్మణునిచే సేవింపఁబడువాఁడును, ఇంద్రాదులగు దేవతలచే నిత్యమును పూజింపఁబడుపాదపద్మములు గలవాఁడును, మనుష్యులచేతను, రాక్షసులచేతను, వానరులచేతను సేవింపఁదగువాఁడును అగు శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. కస్తూరీతిలకం కపీంద్రహరణం కారుణ్యవారాంనిధిం
క్షీరాంభోధిసుతాముఖాబ్జమధుపం కల్యాణసంపన్నిధిమ్,
కౌసల్యానయనోత్సవం కపివరత్రాణం మహాపౌరుషం
కౌమారప్రియ మర్కకోటిసదృశం సీతాసమేతం భజే. ౨౯

శా. కౌసల్యానయనోత్సవుం సరసిజాగారాననాబ్జాళిఁ గై
లాసాధీశ్వరమిత్రునిం మృగమదాలంకారఫాలస్థలుం
రాసూనుం రవికోటితుల్యుఁ గపివర్యత్రాణు భవ్యాత్ము సీ
తాసాధ్వీయుతుఁ గాలభేదిఁ గొలుతుం దాంతుం మహాపౌరుషున్.

తా. కస్తూరిబొట్టుగలవాఁడును, వాలిని సంహరించినవాఁడును, దయాసముద్రుఁడును, లక్ష్మియంశమునఁ బుట్టినసీతముఖపద్మమునఁ దుమ్మెదయును, మంగళములకును, సంపదలకును పెన్నిధియును, కౌసల్యకన్నులకు సంతోషమును గలిగించువాఁడును, సుగ్రీవుని రక్షించినవాఁడును, గొప్పపౌరుషముగలవాఁడును, కౌమారప్రియుఁడును, కోటిసూర్యసమానుఁడును, సీతాపతియు నగు రాముని సేవించెదను.

శ్లో. విద్యుత్కోటిదివాకరద్యుతినిభం శ్రీకౌస్తుభాలంకృతం
యోగీంద్రై స్సనకాదిభిః పరివృతం కైలాసనాథప్రియమ్,
ముక్తారత్నకిరీటకుండలధరం గ్రైవేయహారాన్వితం
వైదేహీకుచసన్నివాస మనిశం సీతాసమేతం భజే. 30

మ. ఇనసౌదామనికోటికోటినిభు గౌరీశప్రియుఁ రత్నకాం
చనగ్రైవేయకకిరీటకుండలవిరాజత్కౌస్తుభాలంకృతుఁ
సనకాదిప్రకటప్రభావయతిరాట్సంమాన్యు భూపుత్రికా
స్తనకుంభాంచితకుంకుమాంకితుని సీతారాముఁ బ్రార్థించెదన్.

తా. కోట్లకొలఁది మెఱుపులయు, సూర్యులయుఁ గాంతితో సమానుఁడును, కౌస్తుభమణిచే నలంకరింపఁబడినవాఁడును, సనకాదులగు యోగీంద్రులచేఁ జుట్టువాఱుకోఁబడినవాఁడును, కంటెలతోను హారములతోను గూడినవాఁడును, సీత స్తనములయందు వసించువాఁడును, సీతాసమేతుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. విద్యుత్కోటిసహస్రభానుసదృశం సింహాసనే సంస్థితం
మూలే కల్పతరోర్మహామణిమయే భాన్తం పరేశం విభుమ్,
సుగ్రీవాంగదజాంబవాదిహరిభి స్సంసేవ్యమానం హరిం
శంభుబ్రహ్మసురాదిభిః పరివృతం సీతాసమేతం భజే. ౩౧

మ. దివిజానోకహసన్నికృష్టవిలసత్సింహాసనాసీనుఁడై
రవిసౌదామనికోటికోటినిభుఁడై బ్రహ్మేశముఖ్యామల
స్తవుఁడై వాయుజభానుజాదికపిసంతానార్చితుండై నరా
ఘవు సీతాన్వితు రామచంద్రుపదసత్కంజంబు లర్చించెదన్.

తా. కోట్లకొలఁది మెఱుపులతోను, వేలకొలఁదిసూర్యులతోను సమానుఁడును, కల్పవృక్షముక్రిందను రత్నవికారముయినసింహాసనముపై నున్నవాఁడును, ప్రకాశించువాఁడును, పరమేశ్వరుఁడును, సర్వవ్యాపకుఁడును, సుగ్రీవ-అంగద-జాంబవదాదులగువానరులచే సేవింపఁబడువాఁడును, విష్ణుస్వరూపుఁడును, శివ-బ్రహ్మ-దేవతాదులచేఁ జుట్టువాఱుకోఁబడువాఁడును సీతాసహితుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. మేఘశ్యామల మంబుజాతనయనం విస్తీర్ణవక్షస్స్థలం
బాహుద్వంద్వవిరాజితం సువదనం శోణాంఘ్రిపంకేరుహమ్,
నానారత్నవిచిత్రభూషణయుతం కోదండబాణాంచితం
త్రైలోక్యాప్రతిమానసుందరతనుం సీతాసమేతం భజే. ౩౨

మ. సరసీజాయతనేత్రుఁ దోయదవిరాజద్గాత్రు శోణాంఘ్రిపం
కరుహుఁ దీర్ఘకరుఁ విశాలతరవక్షస్థాను నానామణి
స్ఫురితాకల్పవిభూషితుఁ సువదనుఁ భూపుత్రికాధీశ్వరుఁ
శరకోదండధరుఁ త్రిలోకవిలసత్సౌందర్యు సేవించెదన్.

తా. మేఘమువలె నల్లనివాఁడును, తామరలవంటికన్నులుగలవాఁడును, విశాలమైనవక్షస్థలముగలవాఁడును, రెండుబాహువులచేఁ బ్రకాశించువాఁడును, మంచిమొగముగలవాఁడును, ఎఱ్ఱనిపాదపద్మములుగలవాఁడును, పలురత్నములచే విచిత్రములయిన నగలతోఁ గూడినవాఁడును, ధనుర్బాణాంచితుఁడును, ముల్లోకములను సాటిలేనిచక్కనిశరీరముగలవాఁడును, సీతతోఁ గూడినవాఁడును అగు రాముని సేవించెదను.

శ్లో. దివ్యారణ్యయతీంద్రనామనగరే మధ్యే మహామంటపే
స్వర్ణస్తంభసహస్రషోడశయుతే మందారమూలాశ్రితే,
నానారత్నవిచిత్రనిర్మలమహాసింహాసనే సంస్థితం
సీతాలక్ష్మణసేవితం రఘుపతిం సీతాసమేతం భజే. 33

మ. విదితారణ్యయతీంద్రనామనగరిన్ ♦ వెల్గొందుకల్పస్థలిన్
బదియాఱ్వన్నెపసిండికంబములచే ♦ భాసిల్లుసౌధంబునం
దుదయార్కద్యుతిపీఠమధ్యమమునం ♦ దుర్వీతనూజాత నె
మ్మది సౌమిత్రియుఁ గొల్వఁ జెల్వలరు రా♦మస్వామిఁ బ్రార్థించెదన్.

తా. దివ్యారణ్యయతీంద్రమను పేరుగలనగరమున, వేయుంబదాఱుబంగరుకంబములతోఁ గూడినదియు, కల్పవృక్షము మొదట నున్నదియునగు గొప్పమంటపముననడుమ, పలురత్నములచేతను విచిత్రమై నిర్మలమయిన గొప్పసింహాసనమునం గన్నవాఁడును, సీతాలక్ష్మణులచే సేవింపఁబడువాఁడును, సీతాసమేతుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. యత్పాదాంబుజసంభవా త్రిపథగా భాగీరథీ ముక్తిదా
లోకానాం హతకిల్బిషా భగవతీ మందాకినీ శాంభవీ,
లోకే భాతి సరస్వతీ సురనదీ పుణ్యేందుకాంతిప్రభా
తం విష్ణుం భరతాగ్రజం రఘువరం సీతాసమేతం భజే. 34

మ. భవవిధ్వంసిని ముక్తిదన్ ద్రిపథగన్ ♦ భాగీరథిన్ శాంభవిన్
దివిజహ్రాదిని శారదన్ భగవతిన్ ♦ నీ లోత్పలా ప్తప్రభన్
భవుకాత్మన్ గనెఁ బాదపద్మమున నే♦పద్మాక్షుఁ డావిష్ణు రా
ఘవు సీతాన్వితు రామచంద్రవిభుప♦త్కంజంబు లర్చించెదన్.

తా. ఎవనిపాదపద్మమునఁ బుట్టిన-ఆకాశగంగానది, మూఁడుమార్గములను పొందినదై, భగీరథునికూఁతురై, ముక్తి నిచ్చునదియై, లోకములపాపములను బోఁగొట్టునదియై, పూజ్యురాలై, శంభుసంబంధయై, సరస్వతియై, దేవనదియై, పవిత్ర

యు, వెన్నెలవంటి కాంతిగలదియునై లోకమునఁ బ్రకాశించుచున్నదో, అవిష్ణు స్వరూపుని, భరతునియన్నను, సీతాసమేతుని, రఘురాముని సేవించెదను.

శ్లో. యత్పాదాంబుజరేణునా మునిసతీ ముక్తిం గతా యన్మహః
పుణ్యం పాతకనాశనం త్రిజగతాం భాతి స్మృతం పావనమ్,
స్మృత్వా రాఘవ మప్రమేయ మమలం పూర్ణేందుమందస్మితం
తం రామం సరసీరుహాక్ష మతులం సీతాసమేతం భజే. ౩౫

ఉ. ఏవిభుపాదరేణుకణ ♦ మించుక సోఁకి యహల్య శాపముక్
బోవిడనాడె సంస్మరణ ♦ పొందుగఁ జేసి కృతార్థ యై జగ
త్పావని యంచుఁ గీర్తిఁ గనెఁ ♦ దత్సరసీరుహపత్రనేత్రు సీ
తావిభుఁ గైరవాప్తసమ♦ధాము దరస్మితు రాముఁ గొల్చెదన్.

తా. ఎవనిపాదపద్మమునందలిధూళిచే అహల్య శాపవిముక్తిని పొందినదో, ఎవని పవిత్రమయిన తేజస్సు మూఁడులోకములపాపములను నశింపఁజేయునట్లు ప్రకాశించుచున్నదో, స్మరింపఁబడి పవిత్రముగఁ జేయునో, అట్టిరఘువంశీయుని, అప్రమేయుని, నిర్మలుని, పూర్ణచంద్రునివంటిచిఱునగవుగలవానిని, తామరలవంటికన్నులుగలవానిని, సాటిలేనివానిని, సీతాసహితుని, రాముని స్మరించి సేవించెదను.

శ్లో. వైదేహీకుచమండలాగ్రవిలసన్మాణిక్యహస్తాంబుజం
చంచత్కంకణహారనూపురలసత్కేయూరహారాన్వితమ్,
దివ్యశ్రీమణికుండలోజ్జ్వలమహాభూషాసహస్రాన్వితం
వీరశ్రీరఘుపుంగవం గుణనిధిం సీతాసమేతం భజే. ౩౬

చ. జనకసుతాకుచోపరిల♦సన్మణిపాణిసరోజు రత్నకాం
చనమకుటాంగదాద్యఖిల♦చారువిభూషణభూషితాంగు స
జ్జనసుతపాదపంకజు వి♦శాలభుజాంతరు వీరరాఘవుర్
దినమణివంశవర్ధను సతీయుతు నెంచి నమస్కరించెదన్.

తా. సీతస్తనమండలముకొరకు ప్రకాశించుమాణిక్యమువలె నుండుపద్మమువంటిహస్తముగలవాఁడును, ఒప్పైన కంకణములతోను, ముత్యాలహారములతోను, అందెలతోను, ప్రకాశించుభుజకీర్తులతోను, రత్నాలహారములతోను గూడినవాఁడును, దివ్యమయినశోభగల రత్నకుండలములతోను, ప్రకాశించు వేలకొలఁదిగొప్పనగలతోను గూడినవాఁడును, వీరలక్ష్మిగలవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, గుణములకు నిధియు, సీతాసహితుఁడును అగురాముని సేవింతును.

శ్లో. వైదేహీకుచమండలోపరిలసన్మాణిక్యహారావళీ
మధ్యస్థం నవనీతకోమలరుచిం నీలోత్పలశ్యామలమ్,
కందర్పాయుతకోటిసుందరతనుం పూర్ణేందుబింబాననం
కౌసల్యాకులభూషణం రఘుపతిం సీతాసమేతం భజే. 3౭

మ. ధరణీపుత్త్రికుచోపరిప్రవిలస♦ద్రత్నావళీమధ్యభా
సురపర్జన్యవినీలరత్నసదృశుఁ ♦ సూనాస్త్రసాహస్రసుం
దరుఁ బూర్ణేందునిభాననుఁ రఘుపతిఁ ♦ దైత్యాంతకుఁ గోసలే
శ్వరపుత్త్రీకులభూషణుఁ జనకజా♦సంయుక్తుఁ బ్రార్థించెదన్.

తా. సీతస్తనమండలముపైని ప్రకాశించురత్నహారములకు నాయకమణియు, వెన్నవలెనే మృదువయినకాంతిగలవాఁడును, నల్లఁగలువవలె నల్లనివాఁడును, పదివేలకోట్లమన్మథులవలెఁ జక్కనైనశరీరముగలవాఁడును, పూర్ణచంద్రబింబమువంటి మొగముగలవాఁడును, కౌసల్యకుఁ గులభూషణమును, సీతాసహితుఁడును అగురఘుపతిని రాముని సేవింతును.

శ్లో. వైదేహీయుతవామభాగ మతులం వందారుమందారకం
వందిప్రస్తుతకీర్తివాసితతటచ్ఛాయానుకారిప్రథమ్,
వైదేహీకుచకుంకుమాంకితమహోరస్కం మహాభూషణం
వేదాంతైరుపగీయమాన మసకృత్సీతాసమేతం భజే. 3౮

మ. ధరణీజాన్వితవామభాగు విమలుఁ ♦ దానామరానోకహుఁ
సరసుఁ బ్రస్తుతకీర్తివాసితతరు♦చ్ఛాయానుకారిఁ ధరా
వరపుత్త్రీకుచకుంకుమాంకితలస♦ద్వక్షుఁ మహాభూషణుఁ
వరవేదాంతనిరంతరస్తుతు విభుఁ ♦ వర్ణింతు సీతాయుతున్.

తా. సీతతోఁ గూడినయెడమప్రక్కగలవాఁడును, సాటిలేనివాఁడును, నమస్కరించువారికిఁ గల్పవృక్షమును, స్తుతిపాఠకులచేఁ గొనియాడఁబడినకీర్తిచేఁ బరిమళింపఁజేయఁబడినవాఁడును, చెట్టునీడ ననుకరించు కాంతిగలవాఁడును, సీతస్తనములయందలికుంకుమముచే నంకితమయినరొమ్ముగలవాఁడును, గొప్పనగలుగలవాఁడును, మాటిమాటికిని ఉపనిషత్తులచే గానముచేయఁబడువాఁడును, సీతాసహితుఁడును అగురాముని సేవించెదను.

శ్లో. వైదేహీస్తనకుంభసంభ్రమపరీరంభాద్భృతం సింధుగం
రాకాచంద్రనిభాననం రఘువరం రాజీవపత్త్రేక్షణమ్,

ప్రావృణ్మేఘనిభద్యుతిం స్మితయుతం హారావళీభూషితం
శ్రీరామం ప్రణమామి భక్తజనతాచింతామణిం సంతతమ్. ౩౯

మ. రమణీమానవనిజాపయోధరపరీరంభున్ సముద్రస్థితున్
గమలాక్షున్ హసితాననున్ వరదు రాకాచంద్రబింబాస్యు ర
త్నమయోద్ద్యోతవిభూషణున్ రఘువరున్ దాసామరానోకహున్
విమలస్తవ్యఘనాఘనాంగు మది భావింతున్ గృపాకాంక్షినై.

తా. సీతయొక్క కుంభములవంటి స్తనములయొక్క సంభ్రమాలింగనమం దాదరముగలవాఁడును, సముద్రమును పొందినవాఁడును, పున్నమచంద్రునివంటి మొగము గలవాఁడును, రఘువంశశ్రేష్ఠుఁడును, తామరఱేకులవంటికన్నులుకలవాఁడును, వర్షకాలమేఘముతో సమమయిన శరీరకాంతిగలవాఁడును, చిఱునగవుతోఁ గూడినవాఁడును, హారములచే నలంకరింపఁబడినవాఁడును, భక్తజనులకుఁ జింతామణియు నగు శ్రీరాముని సంతతము నమస్కరించుచుందును.

శ్లో. వైదేహీరమణం హిరణ్యతిలకం విశ్వంభరాపాలకం
వర్ధిష్ణుం వివిధాయుధేషునిపుణం విద్వజ్జనశ్రీకరమ్,
విద్యావాసగృహం వియచ్చరనుతం విద్యుత్ప్రకాశాంబరం
విప్రత్రాణవిధేయ మాదిపురుషం శ్రీరామచంద్రం భజే. ౪౦

మ. క్షితిపుత్రీరమణున్ హిరణ్యతిలకున్ శ్రీరాము వర్ధిష్ణు ర
క్షితవిశ్వంభరు దేవతావినుతు రాజీవాక్షు విప్రావనున్
ధృతవిద్వజ్జనశ్రీకరున్ సకలవిద్యావాసు సౌదామనీ
ద్యుతిచేలున్ వివిధాస్త్రశస్త్రనిపుణున్ దోషాపహున్ గొల్చెదన్.

తా. సీతాపతియు, బంగరుబొట్టుగలవాఁడును, భూమిని పాలించువాఁడును, వృద్ధిని పొందువాఁడును, పలువిధములయిన-ఆయుధములయందును, బాణములయందును నేర్పుగలవాఁడును, విద్వజ్జనులకు సంపత్కరుఁడును, విద్యలకు నివాసగృహమును, దేవతలచేఁ గొనియాడఁబడువాఁడును, మెఱుపువలెఁ బ్రకాశించువస్త్రముగలవాఁడును, బ్రాహ్మణరక్షణమునందు విధేయుఁడును, ఆదిపురుషుఁడును అగు శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. వైదేహీవశవర్తినం రణజితం రత్నాకరాగారిణం
పక్షిగ్రీవమదాపహం పటుభుజం పద్మాప్తకోటిప్రభమ్,

విష్ణుం జిష్ణు మవార్యశౌర్యనిలయం నీలాంబుదశ్యామలం
రత్నాలంకరణాన్వితం రఘుపతిం శ్రీరామచంద్రం భజే. ౪౧

మ. అవనీజావశవర్తి జిష్ణు రఘురామాధీశు దోస్సారునిన్
రవికోటిద్యుతి నీలనీరదనిభున్ రత్నాకరాగారు రా
ఘవు సర్వాత్ము నవార్యశౌర్యుఁ గనకాకల్పోజ్జ్వలున్ బద్ధ్వకం
ఠవినిర్భేదను విష్ణునిన్ హృదయపీఠంబందు భావించెదన్.

తా. సీతకు లొంగినవాఁడును, యుద్ధములలో జయించువాఁడును, సముద్రమునం దుండువాఁడును, రావణునిగర్వమును బోఁగొట్టినవాఁడును, సమర్థములయిన బాహువులుగలవాఁడును, కోటిసూర్యసమానకాంతిగలవాఁడును, సర్వవ్యాపకుఁడును, జయించుస్వభావముగలవాఁడును, వారింపరాని శౌర్యమునకు స్థానమును, నల్లని మేఘమువలె నల్లనివాఁడును, రత్నాలనగలతోఁ గూడినవాఁడును, రఘువంశనాయకుఁడును అగుశ్రీరాముని సేవించెదను.

శ్లో. దేవానాం హితకారణేన భువనే ధృత్వావతారం ధ్రువం
రామం కౌశికయజ్ఞవిఘ్నదళనం తత్తాటకాసంహరమ్,
నిత్యం గౌతమదారశాపదళనశ్రీపాదరేణుం శుభం
శంభోరుత్కటచాపఖండనమహాసత్త్వం భజే రాఘవమ్. ౪౨

చ. అమరహితార్థమై ధరణియం దవతారముఁ దాల్చి తాటకన్
సమయఁగఁ జేసి గాధిసుతసత్రవిఘాతుల సంహరించి ప
త్కమలపరాగరాజి మునికాంతకు శాపముఁ బాపి శంభుచా
పము నవలీలఁ ద్రుంచినశుభంకరు రాఘవు నాశ్రయించెదన్.

తా. దేవతలకు మేలుచేయుహేతువుచే భూలోకములో నవతరించినవాఁడును, శాశ్వతుఁడును, విశ్వామిత్రునియజ్ఞమున విఘ్నములను బోఁగొట్టినవాఁడును, ప్రసిద్ధురాలయినతాటకను సంహరించినవాఁడును, నిత్యుఁడును, అహల్యశాపమును బోఁగొట్టిన శ్రీపాదధూళిగలవాఁడును, శుభస్వరూపుఁడును, శివునిగొప్పవింటిని విఱుచుటకుఁ దగినగొప్పబలముగలవాఁడును, అగురాముని సేవించెదను.

శ్లో. రాజీవనేత్ర రఘుపుంగవ రామభద్ర
రాకేందుబింబసదృశానన నీలగాత్ర,
రామాభిరామ రఘువంశసముద్భవ త్వాం
శ్రీరామచంద్ర! మమ దేహి కరావలంబమ్. ౪౩

ఉ. సారసపత్త్రనేత్ర రఘు♦సత్తమ నీరదనీలగాత్ర శృం
గారనిధీ శరచ్ఛశివి♦కాసితవక్త్ర మహాత్మ రాఘవా
శ్రీరఘువంశవార్ధిమణి ♦ శ్రీరమణీముఖపద్మభాస్కరా
ధీరజనావనా రఘుప♦తీ యభయంబు నొసంగవే దయన్.

తా. పద్మములవంటికన్నులుగలవాఁడవును, రఘువంశశ్రేష్ఠుఁడవును, రామభద్రుఁడవును, పున్నమనాఁటిచంద్రబింబముతో సమానమయిన మొగముగలవాఁడవును, నల్లనిశరీరముగలవాఁడవును, స్త్రీలకు మనోహరుఁడవును, రఘువంశమునఁ బుట్టినవాఁడవును అగునోశ్రీరామచంద్రా! నాకు నీచేయూఁత నిమ్ము.

శ్లో. ముకురరుచిరగండం పుండరీకాభతుండం
కరికరభుజదండం రాక్షతేజోగ్నికుండమ్,
నమితభువనషండం భేదితోగ్రారిమండం
గుణనికరకరండం నౌమి రామం ప్రచండమ్. ౪౪

మ. ఘనరౌద్రజ్వాలదగ్నికుండనిభు ర♦క్షవ్యూహవిధ్వంసకుఁ
ధనసద్బాహుఁ హస్తిహస్తసము ద♦ర్దండుఁ బ్రచండుఁ సరో
జనిభాభుఁ ముకురాభగండయుగళుఁ ♦ సర్వాత్ము సర్వప్రపం
చనతాంఘ్రిద్వయు సద్గుణాకరు రఘు♦స్వామిఁ మదిఁ గొల్చెదన్.

తా. అద్దములవలెఁ బ్రకాశించు చెక్కులుగలవాఁడును, పద్మమువంటి మొగము గలవాఁడును, ఏనుఁగుతొండమువంటి బాహుదండములుగలవాఁడును, భయంకరమయిన తేజస్సన కగ్నికుండమును, లొంగఁదీసికొన్నలోకసమూహము గలవాఁడును, చంపఁబడినభయంకరశత్రుమండలముగలవాఁడును, గుణసమూహములకు భరణియు, శత్రుభయంకరుఁడును అగురాముని మ్రొక్కెదను.

శ్లో. కోదండదండవినివేశితబాహుదండ
మాఖండలాద్యమరవర్షితపుష్పవర్షమ్,
ఆయోధనస్థితరజఃపరిధూసరాంగ
మత్యూర్జితం రఘువరేంద్రమరిప్రభేదమ్. ౪౫

మ. దనుజాధీశవిదారియై ప్రకటయు♦ద్ధస్థాపరాగోల్లస
త్తనుఁడై వాసవముఖ్యదేవతలు మం♦దారప్రసూనప్రవృ
ష్టిని వర్షింప శరాసనాగ్రకరుఁడై ♦ చెల్వొంద సూర్యాన్వవా
యనదీశోత్పలమిత్రు రామవిభు సీ♦తాధీశుఁ బ్రార్థించెదన్.

తా. ధనుర్దండమునం దుంచఁబడినబాహుదండముగలవాఁడును, ఇంద్రాదులగు దేవతలచేతను వర్షింపఁబడినపుష్పవర్షముగలవాఁడును, యుద్ధభూమియం దున్నధూళిచేతను ధూసరవర్ణమైన శరీరముగలవాఁడును, గొప్పబలముతోఁ గూడినవాఁడును, శత్రువులను భేదించినవాఁడును, అగురఘువరేంద్రుని రాముని గొల్చెదను.

శ్లో. సేవ్యం శ్రీరామమంత్రం శ్రవణశుభకరం శ్రేష్ఠసుజ్ఞానిమంత్రం
స్తవ్యం శ్రీరామమంత్రం నరకదురితదుర్వారనిర్ఘాతమంత్రమ్,
భవ్యం శ్రీరామమంత్రం భజత భజత సంసారనిస్తారమంత్రం
దివ్యం శ్రీరామమంత్రం దివి భువి విలసన్మోక్షరత్నైకమంత్రమ్. ౭౬

చ. శ్రవణశుభంకరంబు పటుసంస్కృతితాపనివారకంబు రౌ
రవముఖహేతుదుష్కృతనిరాకరణంబు రిపుప్రహారముల్
భువి దివి సుప్రకాశితము మోక్షదముల్ సువినేకకారణం
బవు రఘురామనామకమహామనుజప్య మొనర్తు నిత్యమున్.

తా. సేవింపఁదగినదియు, శ్రవణములకు శుభమును గలిగించునదియు, శ్రేష్ఠులయినజ్ఞానులను గాపాడునదియు, స్తోత్రము చేయఁదగినదియు, నరకములకును, పాపములకును వారింపరాని పిడుగువంటి మంత్రమును, శ్రేష్ఠమయినదియు, సంసారమును నిస్తరించుటకైనమంత్రమును, ప్రకాశించునదియు, స్వర్గమందును, భూమియందును, ప్రకాశించు మోక్షరూపమయిన రత్నమునకు ముఖ్యమంత్రమును అగుశ్రీరామమంత్రమును జనులారా! భజింపుఁడు భజింపుఁడు.

శ్లో. ఆజానుబాహు మరవిందదళాక్ష మంగం
రాజాధిరాజ మఘరాజితమఃపతంగమ్,
శ్రీజానకీముఖసరోరుహమత్తభృంగం
శ్రీనాయకం హృది భజామి కృపాంతరంగమ్. ౭౭

మ. అరవిందాయతపత్రనేత్రు వరకల్యాణాంగు శ్రీజానకీ
తరుణీవక్త్రసరోజమత్తమధుపుల్ దైత్యారి నాజానుబా
హు రమేశుం గలుషాంధకారరవి నామ్యుల్ సత్కృపాంభోధిసుం
దరునిన్ రాజలలాము రామవిభు నానందంబునం గొల్చెదన్.

తా. మోఁకాళ్ళవఱకును బాహువులుగలవాఁడును, పద్మములవంటికన్నులుగలవాఁడును, శుభమయినదేహముగలవాఁడును, రాజాధిరాజును, పాపసమూహమనెడి చీఁకటికి సూర్యుఁడును, లక్ష్మీరూపిణియగు సీతముఖపద్మమునకు గండుఁదుమ్మెదయు, దయతోడిమనసుగలవాఁడును, శ్రీనాయకుఁడును అగురాముని మనసులో సేవింతును.

శ్లో. ఏకేన బాణ మపరేణ కరేణ చాపం
హర్షాద్వహంత మసమానజటాశిరస్కమ్,
సీతాసహాయ మనుజేన సమం చరంతం
శ్రీరామచంద్ర మనిశం కలయామి చిత్తే. ౪౮

చ. కరయుగళప్రదీప్తశర ♦ కార్ముకుఁ డై రిపునాశకారి యై
స్ఫురితజటాశిరస్కుఁ డయి ♦ భూమిసుతాయుతుఁ డై శ్రితార్తిసం
హరుఁ డయి తారహారధరుఁ ♦ డై సహలక్ష్మణుఁ డై చరించుసు
స్థిరు రఘురాము సంస్మరణఁ ♦ జేసి యభీష్టముఁ జెందు చిత్తమా!

తా. సంతోషమువలన నొకచేతను బాణమును, రెండవచేతను ధనుస్సును వహించువాఁడును, సాటిలేనిజడలతోడిశిరసుగలవాఁడును, సీతాసహాయుఁడును, తమ్మునితోఁగూడఁదిరుగుచుండువాఁడును, అగు శ్రీరామునిసదా నా చిత్తమునతలంచెదను.

శ్లో. ఆమీలయన్ దశశిరోవదనాంబుజాత
మున్మీలయన్ జనకజానయనోత్పలే చ,
ఆనందయన్ సకలజీవచకోరరాశిం
శ్రీరామచంద్రవిధు రస్తు మదీయచిత్తే. ౪౯

చ. ఘనబలబాహుశౌర్యదశ ♦ కంఠముఖాంబుజముల్ మొగుడ్ప భూ
తనయవిశాలనేత్రకుము ♦ దద్వయముల్ వికసింప సర్వస
జ్జనవరచాతకావళికి ♦ సంభ్రమ మొప్ప సముత్సహింపఁ జే
సినరఘురామచంద్రునుతి ♦ చే సఫలత్వము నొందు చిత్తమా!

తా. రావణునిముఖములనెడిపద్మములను ముకుళింపఁజేయువాఁడును, సీతకన్నులనెడికలువలను వికసింపఁజేయువాఁడును, సమస్తజీవులనెడిచకోరసమూహము నానందింపఁజేయువాఁడును, అగు శ్రీరామచంద్రుఁడు నామనసునం దుండెడిని.

శ్లో. రామం పురాణపురుషం రమణీయవేషం
రాజాధిరాజమకుటార్చితపాదపీఠమ్,
సీతాపతిం సునయనం జగదేకవీరం
శ్రీరామచంద్ర మనిశం కలయామి చిత్తే. ౫౦

ఉ. రాముఁ బురాణపూరుషుని ♦ రాజలలామకిరీటసన్మణి
స్తోమవిరాజమానపద ♦ తోయరుహద్వయు రమ్యవేషునిన్

దామరసాక్షు భూసతిసు♦తారమణుఁ జగదేకవీరు శ్రీ
రాము గుణాభిరాముని ని♦రంతరముఁ స్మరియింపు చిత్తమా!

తా. యోగుల నానందపఱచువాఁడును, పురాణపురుషుఁడును, చక్రనివేష
ముగలవాఁడును, రాజాధిరాజులకిరీటములచేఁ బూజింపఁబడుపాదపీఠముగలవాఁడు
ను, సీతానాయకుఁడును, మంచికన్నులుగలవాఁడును, లోకములలో నేకవీరుఁడును,
అగుశ్రీరామచంద్రుని సదా నామనస్సునందుఁ దలంచుచుందును.

శ్లో. సింహాసనస్థం సురసేవితవ్యం రత్నాంకితాలంకృతపాదపద్మమ్,
సీతాసమేతం శశిసూర్యనేత్రం రామం భజే రాఘవరామచంద్రమ్.

మ. ఘనసింహాసనసంస్థితుఁ దివిజసం♦ఘూతార్చితుఁ రత్నకాం
చనసందీపితపాదుకాంఘ్రికమలుఁ ♦ క్ష్మాపుత్రికాసంయుతుఁ
వనజతాప్తశశాంకనేత్రుఁ గరుణా♦వర్ధిష్ణు రాముఁ సదా
తను దాసాంగణకల్పకద్రుమము స♦ద్భక్తిఁ బ్రశంసించెదఁ.

తా. సింహాసనమునం దుండువాఁడును, సురలచే సేవింపఁదగువాఁడును, ర
త్నాంకితములయిన నగలచే నలంకరింపఁబడిన పాదపద్మములుగలవాఁడును, సీతా
సహితుఁడును, సూర్యచంద్రులు కన్నులుగాఁగలవాఁడును అగు రాఘవరామ చంద్రుని
రాముని సేవించెదను.

శ్లో. సుగ్రీవమిత్రం సుజనానురూపం
లంకాహరం రాక్షసవంశనాశమ్,
వేదాశ్రయాంగం విపులాయతాక్షం
రామం భజే రాఘవరామచంద్రమ్. ౫౨

మ. సుజనానందకరుఁ విశాలనయనుఁ ♦ సుగ్రీవసన్మిత్రుఁ
రజనీసంచరవంశవంశదహనుఁ ♦ రాజేంద్రు లంకాహరుఁ
విజయశ్రీలసితాంగు రామవిభుఁ బృ♦థ్వీపుత్రికానాయకుఁ
భజియింతుఁ నిరతంబు రాఘవపర♦బ్రహ్మంబు నిష్టాప్తికిన్.

తా. సుగ్రీవుని స్నేహితుండును, సుజనులకుఁ దగినవాఁడును, లంకను హరిం
చినవాఁడును, రాక్షసవంశములను నశింపఁజేసినవాఁడును, వేదముల కాధారమయిన
దేహముగలవాఁడును, విశాలములయినకన్నులుగలవాఁడును అగు రాఘవ రామచం
ద్రుని సేవించెదను.

శ్లో. అనంతకీర్తిం వరదం ప్రసన్నం పద్మాసనం సేవకపారిజాతమ్,
రాజాధిరాజం రఘువీరకేతుం రామం భజే రాఘవరామచంద్రమ్.

చ. అనుపమకీర్తిసాంద్రు నిర♦తాశ్రితస్వర్గమహీజంబు విశ్వమో
హనుని సహస్రపత్రకమ♦లాసను రాజలలాము రాఘవుం
ఘను రఘువీరకేతు నఘ♦ఘ్నకరునిం వరదుం బరాత్పరుం
జననుతు రామభూవిభుఁ బ్ర♦సన్నునిగా భజియింతు నెమ్మదిన్.

తా. అంతములేని కీర్తిగలవాఁడును, వరముల నిచ్చువాఁడును, ప్రసన్నుండును, పద్మమునఁ గూర్చుండువాఁడును, భక్తులకు కల్పవృక్షమును, రాజాధిరాజును, రఘువంశవీరులకుధ్వజప్రాయుఁడును, అగురాఘవరామచంద్రుని రాముని సేవించెదను.

శ్లో. పద్మాసనస్థం సురసేవితవ్యం పద్మాలయానందకటాక్షవీక్ష్యమ్.
గంధర్వవిద్యాధరగీయమానం రామం భజే రాఘవరామచంద్రమ్.

మ. అమరస్తోమనతాంఘ్రిపద్మయుగు సా♦హస్రారమధ్యస్థితుం
గమలానందకటాక్షవీక్షణపరుం ♦ గంధర్వగానప్రియుం
విమలుం రాఘవరామచంద్రు వరదుం ♦ విశ్వాత్ము విశ్వంభరుం
సుమకాండాయుతసుందరుం గొలిచెదం ♦ శుద్ధాంతరంగంబునన్.

తా. పద్మాసనస్థుఁడును, దేవతలచే సేవింపఁదగువాఁడును, లక్ష్మియొక్క-ఆనందముతోడికడకంటిచేఁ జూడఁదగినవాఁడును, గంధర్వులచేతను, విద్యాధరులచేతను గానముచేయఁబడువాఁడును, అగురాఘవరామచంద్రుని రాముని సేవించెదను.

శ్లో. అచింత్య మవ్యక్త మనంతరూప
మద్వైత మానంద మనాది గమ్యమ్,
పుణ్యస్వరూపం పురుషోత్తమాఖ్యం
రామం భజే రాఘవరామచంద్రమ్. ౫౫

చ. అనఘు నచింత్యు నవ్యయు న♦నంతు నమేయు ననాదిగమ్యుఁ బా
వనసుచరిత్రు నద్వయు న♦వాఙ్మయు నచ్యుతుఁ బుణ్యరూపునిం
ఘనుఁ బురుషోత్తముం బరమ♦కారుణికుం రఘురామచంద్రు స
జ్జననుతు రాఘవుం వరదు ♦ సంతత మెంతు హృదంతరంబునన్.

తా. ఆలోచింపరానివాఁడును, స్పష్టము గానివాఁడును, అంతులేనిరూపము గలవాఁడును, రెండవదిలేనివాఁడును, ఆనందస్వరూపుఁడును, ఆదిలేనివాఁడును, పాం

దఁదగినవాఁడును, పుణ్యమే స్వరూపముగాఁగలవాఁడును, పురుషోత్తముఁ డనుపేరు గలవాఁడును, అగురాఘవరామచంద్రుని రాముని సేవించెదను.

శ్లో. మందస్మితం కుండలిగండభాగం
పీతాంబరం భూషణభూషితాంగమ్,
నీలోత్పలాంగం భువనైకమిత్రం
రామం భజే రాఘవరామచంద్రమ్. ౫౬

చ. దరహసితాననాంబురుహుఁ ♦ దప్తసువర్ణవినూత్నరత్నవి
స్ఫురితకిరీటకుండలవి♦భూషణభూషితు భవ్యకాంచనాం
బరుఁ గుముదాభగాత్రు ముని♦వందితునిన్ భువనైకమిత్రు సు
స్థిరు సుచరిత్రు రామవిభుఁ ♦ జిన్మయు రాఘవు నాశ్రయించెదన్.

తా. చిఱునగవుగలవాఁడును, కుండలములతోడి చెక్కులుగలవాఁడును, పచ్చనివస్త్రముగలవాఁడును, నగలచే నలంకరింపఁబడిన శరీరముగలవాఁడును, నల్లఁగలువవంటి దేహముగలవాఁడును, లోకములకు ముఖ్యమిత్రుఁడును అగురాఘవరామచంద్రుని రాముని సేవించెదను.

శ్లో. డిండీరహాస మణికుండలచారుకర్ణ
దోర్దండశౌర్యజితభండన మేరుధీర,
కోదండకాండపరిమండిత పార్థివేంద్ర
వేదండయాన జయ రాఘవ రామచంద్ర! ౫౭

చ. ఘనమణికుండలోల్లసిత♦కర్ణ శరాసనకాండమండితున్
జనవరుఁ గుంభిరాడ్గమను ♦ శారద ఫేనపటీరహాసు దు
ర్జనమదగర్వనిర్హరణ♦చారుభుజాబలశౌర్యధుర్యు స
జ్జనసుతచర్యు రాము నని♦శంబు నుతించెద నిష్టసిద్ధికిన్.

తా. సముద్రపునురుగువంటినవ్వుగలవాఁడా, రత్నకుండలములచేఁ జక్కనైన చెవులుగలవాఁడా, బాహుదండశౌర్యముచేతను యుద్ధములలో జయమును పొందినవాఁడా, మేరువువంటి ధైర్యముగలవాఁడా, ధనుర్బాణములచేనలంకరింపఁబడినవాఁడా, రాజేంద్రా, ఏనుఁగువలె నడుచువాఁడా, రాఘవా, రామచంద్రా! అందఱికంటె హెచ్చువాఁడ వగుము.

శ్లో. లోకాన్ సప్త నినాదయన్హరిహయస్యాంతర్భయం వర్ధయన్
సప్తానాంచ భువాం ప్రకంపముదయన్ సప్తార్ణవాన్ ఘూర్ణయన్,

ఉన్మీలాని రసాతలాని జనయన్ సప్తాపి పృథ్వీధరాన్
సుశ్రీరాఘవబాహుదండవిదళత్కోదండచండధ్వనిః. ౫౮

మ. తతసప్తాంబుధులున్ ధరిత్రిధరసం♦తానంబులున్ ఘూర్ణిలెన్
శతమన్యుం డతిభీతిఁ జెందెఁ బ్రబలెన్ ♦ సప్తోర్ధ్వలోకంబు లా
యతవిభ్రాంతి నధోజగంబుజనముల్ ♦ వ్యాలోలతం జెందె భూ
పతిరామాధిపబాహుదండదళన♦ప్రధ్వంసిచాపధ్వనిన్.

తా. శ్రీరాముని బాహుదండముచే విఱువఁబడిన ధనుర్దండముతాలూకు తీవ్రమగునధ్వని ఏడులోకములను ప్రతిధ్వనింపఁజేయుచు, ఇంద్రునిమదిలో భయమును పెంచుచు, ఏడుభూములకును కంపమునుగలిగించుచు, సప్తసముద్రములను ఘూర్ణింపఁజేయుచు, సప్తపాతాళములను ముకుళింపఁజేయుచు, సప్తకులపర్వతములను కదలించుచు బయల్దేఱినది.

శ్లో. బ్రహ్మాండం దళయన్ వియ ద్ద్విదళయన్ భోగీశభోగస్థలే
సంత్రాసం జనయన్ సముద్రపటలీతోయం సముద్వేలయన్,
దిక్పాలానపి క్షోభయన్ కులగిరీన్ దీర్ణత్వ మాపాదయన్
నక్షత్రాణి చ పాతయ న్విలసిత శ్శారే ర్ధనుర్జ్యారవః. ౫౯

మ. తనకోదండగుణధ్వనిన్ బగిలె ఖ♦స్థానంబు బ్రహ్మాండమున్
వనధుల్ పొంగె దిగీశపఙ్క్తి వణఁకెన్ ♦ వ్యాళేంద్రభోగంబు లె
ల్లను సంత్రాసము నొందెఁ బర్వతము ల♦ల్లాడె న్మహిన్ డుల్లె గ్ర
క్కున నక్షత్రము లట్టిరామవిభుఁ గా♦కుత్స్థున్ బ్రశంసించెదన్.

తా. విష్ణురూపుఁడగు రామునిధనుష్టంకారము బ్రహ్మాండమును పగిలించుచు, ఆకాశమును బ్రద్దలుచేయుచు, అనంతునిపడగలయందు భయమును గలిగించుచు, సముద్రములనీటిని హద్దుమీఱఁజేయుచు, దిక్పతులను క్షోభింపఁజేయుచు, కులపర్వతములను విడిపోవునట్లు చేయుచు, నక్షత్రములను రాల్చుచు విలసిల్లుచుండెను.

శ్లో. యశ్చండగాంభీర్యధనుర్విజేతా భూమండలీపుణ్యకృతావతారః,
ఆఖండలాద్యైరమరై రుపేతః కోదండపాణిః కులదైవతం నః. ౬౦

ఉ. ఎవ్వఁడు ధాత్రిమండలియ♦హీనమహాసుకృతావతారకుం
డెవ్వఁడు విల్లు చేకొని జ♦యించు విరోధుల శుద్ధమానసుం
డెవ్వఁడు బ్రహ్మరుద్రదివి♦జేంద్రముఖామరదేవవేష్టితుం
డెవ్వఁడు చాపపాణి యతఁ♦ డెంచఁగ మత్కులదైవతం బగున.

తా. ఎవఁడు తీవ్రమైన గాంభీర్యముగలధనుస్సుచే జయించువాఁడో, ఎవఁడు భూమండలము చేసికొన్న ప్రశ్నముచేత నవతరించినవాఁడో, ఎవఁ డింద్రాదులగుదేవతలతోఁ గూడియుండువాఁడో, అట్టి కోదండపాణి యనురాముఁడు మాకులదేవత.

శ్లో. వైదేహ్యా సమ మేత్య రాజ్య మఖిలం సౌవర్ణసింహాసనే
మందారద్రుమవాటికాంతరమహాశ్రీచంద్రకాంతాలయే,
కైకేయీతనయాంజనాతనయసత్సౌమిత్రిసంసేవితం
మేఘశ్యామ ముదారహాసవదనం శ్రీరామచంద్రం భజే. ౬౧

మ. స్థిరకల్పస్థలచంద్రకాంతవసతిన్ ♦ సింహాసనాసీనుఁ డై
నిరతంబున్ ధరణీసుతాసహితుఁ డై ♦ నీలోత్పలశ్యాముఁ డై
దరహాసాననుఁ డై మహత్సుతసుమి♦త్రాపుత్ర కైకేయిస
ద్వరపుత్రాశ్రితుఁ డైన రామజననా♦థస్వామిఁ బ్రార్థించెదన్.

తా. సీతతో రాజ్యమునుగూర్చి వచ్చి సదా కల్పవృక్షముల తోఁటమధ్యనున్న గొప్ప శోభగలచంద్రకాంతమందిరమున బంగారుసింహాసనముపైని గూర్చున్నవాఁడును, భరత- ఆంజనేయ- లక్ష్మణులచే సేవింపఁబడువాఁడును, మేఘమువలె నల్లనివాఁడును, గొప్పనవ్వుతోడి మొగముగలవాఁడును, అను శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. వైదేహీపులకాంకురార్చితతనుర్వ్యాలంబిహస్తాంబుజో
హస్తే చోదితరత్నకంకణరవః కల్పద్రుమాణాం వనే,
పాదాభ్యాం మణిపాదుకాద్యుతికర ప్రేంఖన్నఖాభ్యాం చర
న్నిష్టాలాపసుధారసం దిశతు మే శ్రీరామచంద్రో హరిః. ౬౨

మ. తతమందారవనాంతరంబున లస♦ద్రత్నావళీపాదుకా
ద్యుతిఁజెలొ్వందునఖోజ్జ్వలాంఘ్రియుతుఁడై ♦ యోషాసమాశ్లేషరం
జితరోమాంచితగాత్రుఁ డై యలరు నా♦ శ్రీరామచంద్రుండు మా
కతికారుణ్యత నిచ్చుతన్ సరసవా♦క్యాఖ్యామృతం బెప్పుడున్.

తా. సీతపులకాంకురములచేఁ బూజింపఁబడు శరీరముగలవాఁడును, వ్రేలుచున్న హస్తపద్మములుగలవాఁడును, చేతియందు సంతోషింపఁజేయు రత్నకంకణములధ్వని గలవాఁడును అగుచు, కల్పవృక్షములతోఁటలో, మణిపాదుకలకుఁ గాంతి నిచ్చుచు నొప్పుచున్నగోళ్ళుగలపాదములతో నడచువాఁడును, హరిస్వరూపుఁడును అగుశ్రీరామచంద్రుఁడు నాకుఁ బ్రియవాక్యములనెడి యమృతరసమునిచ్చుఁగాక.

శ్లో. వామాంకస్థితజానకీకుచయుగే విన్యస్తహస్తాంబుజం
ప్రోజ్జృంభాననపంకజోపరిలసద్విస్పష్టబింబాధరమ్,

సత్తారేణ విశిష్టకంకణరవే ణోంకారసింహాసనే
భ్రాంతం శారదచంద్రహాసమనిశం వందే సదా రాఘవమ్. ౬౩

ఉ. దాపలిపార్శ్వమం దలసు ♦ ధాత్రిసుతాకుచకుంభయుగ్మసం
దీపితహస్తపంకజు వి♦నిర్మలశారదచంద్రహాసుఁడై
శ్రీపతి విద్రుమాధరు హ♦రిన్ బ్రణవోజ్జ్వలకంకణస్వనున్
క్ష్మాపతి విస్ఫుటాబ్జముఖు ♦ జానకిరాము భజింతు నెప్పుడున్.

తా. ఎడమతొడపై నున్న సీత స్తనములయం దుంపఁబడిన హస్తపద్మములుగల వాఁడును, వికసించిన ముఖపద్మముపైఁ బ్రకాశించు స్పష్టమయిన దొండపండువంటి పెదవిగలవాఁడును, మిగుల సొచ్చైన గొప్పరత్నకంకణములధ్వనితోఁ గూడిన వాఁడును, ఓంకారమనెడి సింహాసనమునందుఁ బ్రకాశించువాఁడును, శరచ్చంద్రుని వంటి నగవుగలవాఁడును, అగు రాఘవరాముని సదా నమస్కరించుచుండెదను.

శ్లో. వైదేహీసహితం చ లక్ష్మణయుతం కైకేయిపుత్రాన్వితం
సుగ్రీవం చ విభీషణానిలసుతౌ నీలం నలం చాంగదమ్,
విశ్వామిత్రవసిష్ఠగౌతమభరద్వాజాదికాన్ మానయన్
రామో మారుతిసేవితః స్మరతు మాం సామ్రాజ్యసింహాసనే. ౬౪

మ. జనకాత్మోద్భవలక్ష్మణాఖ్యయుతుఁడై ♦ సామ్రాజ్యపీఠస్థుఁడై
దనుజేశార్కజవాయుజాంగదభర♦ద్వాజాత్రిబ్రహ్మాత్మనం
దనగాధేయవిరోధిఘాతిభరతుల్ ♦ నానాప్రకారంబులన్
దినముల్ గొల్వఁ జెలంగురామవిభు న♦ర్థిం గొల్తు నిష్టాప్తికిన్.

తా. సీతాసహితుఁడును, లక్ష్మణునితోఁ గూడినవాఁడును, భరతునితోఁ గూడినవాఁడును, సుగ్రీవుని- విభీషణుని- ఆంజనేయుని- నీలుని- నలుని- అంగదుని విశ్వామిత్రుని- వసిష్ఠుని- గౌతముని- భరద్వాజుఁడు మొదలగువారిని గౌరవించుచున్న వాఁడై సామ్రాజ్య సింహాసనమునందు, ఆంజనేయునిచే సేవింపఁబడుచుండు రాముఁడు నన్ను స్మరించుఁగాక.

శ్లో. రామః ప్రాంజలి మగ్రతోఽనిలసుతం సౌహార్ద్ర సందర్శయన్
ప్రాంచచ్చామరయుగ్మభాసితకరాన్ పశ్చాత్ స్థలే పార్శ్వయోః,
వామాంకేఽవనిజాం విభీషణముఖాన్ సంభావయన్ బోధయన్
ధీముద్రాకరతత్త్వరూప మవతాత్సామ్రాజ్యసింహాసనే. ౬౫

మ. వరభద్రాసనుఁడై సతీసహితుఁడై ♦ భ్రాతల్ సితచ్ఛత్రచా
మరముల్ పశ్చిమపార్శ్వభాగములఁ ♦ బ్రేమన్ దాల్ప సామీరిముం

దరఁ గేల్మోడ్చ విభీషణాదులకు బో♦ధల్ దెల్పుచున్ భవ్యసు
స్థిరముద్రాకరతత్త్వరూపుఁ డగు రా♦శ్రీ రాము సేవించెదన్.

తా. ఎదుటఁ జేతులు జోడించి నిలిచిన- ఆంజనేయునిగూర్చి స్నేహమును ప్రకటించువాఁడై, వెనుకను, ప్రక్కలను ఒప్పుచుండు వింజామరలజంటచేఁ బ్రకాశించుచేతులుగల విభీషణాదులను, ఎడమతొడపైనున్న సీతను గౌరవించు వాఁడును, జ్ఞానముద్రతోడి హస్తముచేతను తత్త్వస్వరూపమును బోధించుచు సామ్రాజ్యసింహాసనముపైని వెలుఁగుచుండువాఁడును అగు శ్రీరాముఁడు నన్ను రక్షించుఁగాక.

శ్లో. పౌగండే హితబాలకైః పరివృతః పూర్ణేందుకాంతాననః
ప్రీత్యా బద్ధవిచిత్రహేమవసనే సంసక్తకాంచీగుణః,
ఆజానుప్రవిలంబిబాహుయుగళశ్శ్యామాంబుభృద్విగ్రహో
భ్రాతృస్వానుచరశ్చరాచరగురుః పాయాత్సదా రాఘవః. ౬౬

మ. పటుపౌగండవయస్కుఁ డర్భకనిజ♦భ్రాతృప్రయుక్తుండు స
త్కటిబద్ధాంచితహేమవస్త్రవిలస♦త్కాంచీగుణోల్లాసి వి
స్ఫుటనీలాంబుదవర్ణవిగ్రహుఁడు సం♦పూర్ణేందువక్త్రుండు దు
ర్ఘటశౌర్యుండు విలంబిబాహుఁ డగు శ్రీ♦రాముండు నన్ బ్రోవుతన్.

తా. పౌగండవయసున హితులయినబాలురతోఁ జుట్టువాఱుకోఁ బడినవాఁడును, పూర్ణచంద్రునివలె మనోహరమయిన మొగముగలవాఁడును, ప్రేమచేఁ గట్టుకోఁబడినవిచిత్ర పీతాంబరమందుఁ దగులుకొన్న మొలత్రాడు గలవాఁడును, మోఁకాళ్ళవఱకును వ్రేలుచున్న చేతులుగలవాఁడును, నల్లని మేఘమువంటి శరీరముగలవాఁడును, సోదరులే తన కనుచరులుగాఁ గలవాఁడును, చరాచరప్రపంచమునకు గురువును, అగురాఘవరాముఁడు సదా నన్ను రక్షించుఁగాక.

శ్లో. వైదేహీరమణీయవక్త్రవనజప్రద్యోతఖద్యోతనం
కేళీసద్మని రత్నదీపకళికాకాంతే వసంతం హరిమ్,
సౌరభ్యప్రసవప్రయుక్తవిలసచ్ఛయ్యాంతరే శాయినం
శ్రీమంతం రఘువంశదీపకమణిం శ్రీరామచంద్రం భజే. ౬౭

మ. స్థిరకేళీభవనాంతరాంతరవిత♦ర్దిప్రావృతం బైన భా
సురసౌరభ్యప్రసూనతల్పమున నా♦క్షోణీసుతావక్త్రతా
మరసాహస్కరుఁడై రహించుహరి శ్రీ♦మంతున్ గకుత్స్థాన్వయ
స్ఫురరత్నం బగురామచంద్రుఁ దలఁతున్ ♦ బూర్ణానుకంపానిధిన్.

తా. సీతయొక్క చక్కనిముఖపద్మమును వికసింపఁజేయుటకు సూర్యుఁడును, మొగ్గలవంటి రత్నదీపములచే మనోహరమయిన క్రీడాగృహమునం గుండువాఁడును, విష్ణుస్వరూపుఁడును, వాసనగల పూలుపఱవఁబడినదియై ప్రకాశించెడిశయ్యమధ్యను పరుండువాఁడును, శ్రీమంతుఁడును, రఘువంశమును వెలిఁగించుమణియు నగురామచంద్రుని సేవించెదను.

శ్లో. రామో బద్ధపయోనిధి ర్గుణనిధి ర్గత్వా సమం వానరై
ర్లంకాం ప్రాప్య సకుంభకర్ణదనుజం హత్వా రణే రావణమ్,
తత్ర స్థాప్య విభీషణం రిపుపురే సీతాపతిః పుష్పకం
చారూఢః పునరాగతస్స భృతవాన్ ధాత్రీ మజః పాతు నః. ౬౮

మ. బలముల్ గొల్వఁగ వార్ధిఁ గట్టి రిపుప్రోల్ ♦ ప్రాపించి పౌలస్త్యము
ఖ్యుల మర్దించి కృపన్ విభీషణున కా♦యూరేలఁగా నిచ్చి చె
న్నలరన్ మైథిలితోడఁ బుష్పకవిమా♦నారూఢుఁడై వచ్చి ని
ర్మలసాకేతపురాభిషిక్తుఁ డగురా♦మస్వామి నన్ బ్రోవుతన్.

తా. గుణములకు నిధియగురాముఁడు సేతువును గట్టినవాఁడై వానరులతో బయలుదేఱి లంకను చేరి, కుంభకర్ణునితోను, రాక్షసులతోను గూడ రావణుని యుద్ధమునఁ జంపి, అందు విభీషణుని నిలిపి పుష్పక మెక్కి మరల వచ్చినవాఁడై భూమిని ధరించినవాఁడయ్యెను. ఆట్టిపుట్టుకలేని యీరాముఁడు మిమ్ముఁ బాలించుఁగాక.

శ్లో. రత్నోల్లసజ్జ్వలితకుండలగండభాగం
కస్తూరికాతిలకశోభితఫాలభాగమ్,
కర్ణాంతదీర్ఘనయనం కరుణాకటాక్షం
శ్రీరామచంద్రముఖ మాత్మని సన్నిధత్తామ్. ౬౯

శా. కస్తూరీతిలకాననుండు మహితా♦కర్ణాంతనేత్రుండు దే
వస్తుత్యాంఘ్రిసరోరుహుండు కరుణా♦పాంగేక్షణుం డంచితా
భ్యస్తోదస్తకశోకలాపుఁడు మణీ♦ప్రస్ఫీతసత్కుండలుం
డస్తోకోజ్జ్వలకీర్తి రాముఁడు మదీ♦యాత్మన్ బ్రసన్నుం డగున్.

తా. రత్నములచేఁ బ్రకాశించుచున్న కుండలములతోడి గండభాగములు గలదియును, కస్తూరిబొట్టుచేఁ బ్రకాశించుఫాలస్థలముగలగియును, చెవులవఱకును వ్యాపించిన పెద్దకన్నులుగలదియును, దయతోడికడకంటిచూపులు గలదియును, అగు శ్రీరామచంద్రునిముఖము నామనస్సులో సన్నిధానముచేయుఁగాక.

శ్లో. హేలాభగ్నశశాంకశేఖరధనుర్భూమండలాఖండల
శ్రేణీమౌళిలసద్వినూత్నమణిభి ర్దీప్తాంఘ్రిపంకేరుహః,
కల్యాణం జనయ త్వఖండవిభవః కల్యాణలీలోత్సవే
మార్తండాన్వయమండనశ్చ భవతాం రామ స్సరామ స్సదా. ౭౦

మ. ధరణీపాలకిరీటరత్నవిలస♦త్పాదాంబుజాతుండు శం
కరకాండాసనఖండనుండు ధరణీ♦కన్యాసమేతుండు భా
స్కరపుణ్యాన్వయమండనుండు నిజస♦త్కల్యాణలీలోత్సవా
కరుఁడౌ రాముఁ డొసంగు మీ కతిదయ♦ స్కల్యాణ మెల్లప్పుడున్.

తా. లీలచే విఱువఁబడిన శివధనుస్సుగలవాఁడును, భూపతుల సమూహము యొక్క కిరీటములయందుఁ బ్రకాశించుచున్న సరిక్రొత్తమణులచేఁ బ్రకాశింపఁ జేయఁబడు పాదపద్మములుగలవాఁడును, అఖండమయిన వైభవము గలవాఁడును, సూర్యవంశమున కలంకారమును, సీతతోఁ గూడినవాఁడును, అగురాముఁడు సదా మీకుఁ గల్యాణలీలోత్సవమునందుఁ గల్యాణమును గలిగించుఁగాక.

శ్లో. విద్యుత్స్ఫురన్మకరకుండలదీప్తచారు
గండస్థలం మణికిరీటవిరాజమానమ్,
పీతాంబరం జలదనీల ముదారకాంతిం
శ్రీరామచంద్ర మనిశం కలయామి చిత్తే. ౭౧

మ. వరవిద్యుద్ద్యుతిరత్నకుండలవిభా♦స్వద్గండభాగుఁ బయో
ధరనీలాంగు మణీదగద్గితస♦త్కల్యాణకోటీరభా
స్వరుఁ బామీకరవిస్ఫురచ్చేలంబరు ముని♦స్తవ్యుఁ ధరాపుత్రికా
వరు శ్రీరాము నిరంతరంబు మనసా♦ వాంఛన్ విలోకింపుమా.

తా. మెఱుపులవలె మెఱయు మకరకుండలములచేఁ బ్రకాశింపఁ జేయఁబడిన చక్కని చెక్కులుగలవాఁడును, రత్నకిరీటముచే విరాజిల్లువాఁడును, పీతాంబరుఁడును, మేఘమువలె నల్లనివాఁడును, గొప్పకాంతిగలవాఁడును, అగు శ్రీరామచంద్రుని నెల్లప్పుడును నాచిత్తమునందుఁ దలంచుచుందును.

శ్లో. కరతలధృతచాపం కాలమేఘస్వరూపం
సరసిజదళనేత్రం చారుహాసం సుగాత్రమ్,
విచినుతవనవాసం విక్రమోదగ్రవేషం
ప్రణమత రఘునాథం జానకీప్రాణనాథమ్. ౭౨

మ. ఘనకాలాంబుదసన్నిభాంగునకు భూకన్యామణిప్రాణనా
థునకున్ సారసపత్రనేత్రునకు సద్గోస్సారికిన్ జారుహా
సునకున్ గార్ముకపాణికిన్ బ్రకటతేజోరాశికిన్ శౌర్యధు
ర్యునకున్ రామునకున్ వనేచరునకే నుత్కంఠతో మ్రొక్కెదన్.

తా. చేతను ధనుస్సును ధరించినవాఁడును, వర్షాకాలమేఘమువంటి స్వరూపముగలవాఁడును, తామరరేకులవంటి కన్నులుగలవాఁడును, చక్కనినవ్వుగలవాఁడును, మంచిశరీరముగలవాఁడును, వనవాసము గడపువాఁడును, విక్రమముచేతను గొప్పదగువేషము గలవాఁడును, జానకీప్రాణనాథుఁడును అగురఘునాథుని రాముని నమస్కరింపుఁడు.

శ్లో. యః పృథ్వీభరవారణాయ దివిజైస్సంప్రార్థితశ్చిన్మయ
స్సంజాతః పృథివీతలే రవికులే మాయామనుష్యోఽవ్యయః,
నిశ్చక్రం హతరాక్షసః పునరగాద్బ్రహ్మత్వమాద్యం స్థిరాం
కీర్తిం పాపహరాం విధాయ జగతాం తం జానకీశం భజే. ౨౩

మ. అవనీభారనివారణమ్మున కమర్త్యశ్రేణి ప్రార్థింపఁగా
రవివంశంబున మర్త్యరూపతనుఁడై రక్షస్సులన్ ద్రుంచి త్రి
భువనవ్యాప్తయశస్కుఁడై నిజపదంబున్ జేరి యవ్యక్తుఁడై
శివుఁడై యక్షరుఁడై యచింత్యుఁడగు నాసీతేశుఁ బ్రార్థించెదన్.

తా. జ్ఞానస్వరూపుఁడును, నాశములేనివాఁడును నగు నేదేవుఁడు దేవతలచేఁ బ్రార్థింపఁబడినవాఁడై భూభారమును హరించుటకై భూలోకమున, సూర్యవంశమునందు మాయామనుష్యశరీరుఁడై పుట్టినవాఁడై నిర్మూలముగా రాక్షసులను జంపినవాఁడగుచు, లోకములపాపములను హరించునట్టి తనకీర్తిని శాశ్వతముగా నుండుదానినిగాఁ జేసి మరల మొదటిదయిన తనబ్రహ్మత్వమును బొందెనో ఆతనిని జానకీనాయకుని రాముని సేవించెదను.

శ్లో. విశ్వోద్భవస్థితిలయాదిషు హేతుమేకం
మాయాశ్రయం విగతమాయమచింత్యమూర్తిమ్,
ఆనందసాంద్రమమలం నిజబోధరూపం
సీతాపతిం విదితతత్త్వమహం నమామి. ౨౪

మ. భువనోత్పత్తిసమృద్ధినాశనకరున్ బోధస్వరూపున్ బ్రధా
సవిహీనున్ విమలున్ బ్రధానయుతు నానందున్ ధరాపుత్రికా

ధవు నద్వంద్వ్వ నచింత్యుఁ ద త్త్వవిదు భ క్తత్రాణపారీణు మా
నవనాథార్చితు రామచంద్రుని జగన్నాథుఁ బ్రశంసించెదన్.

తా. ప్రపంచముయొక్క సృష్టిస్థితి సంహారాదులవిషయమై కారణమును, ఒక్కఁడును, మాయ కాశ్రయ మైనవాఁడును, మాయ లేనివాఁడును, ఆలోచింపరాని స్వరూపముగలవాఁడును, ఆనందఘనుఁడును, నిర్మలుఁడును, స్వజ్ఞానస్వరూపుఁడును, తెలియఁబడిన యాథార్థ్యము గలవాఁడును, సీతాపతియు నగురాముని నేను మ్రొక్కెదను.

శ్లో. శ్రీరామం నవరత్నకుండలధరం శ్రీరామరక్షామణిం
శ్రీరామం చ సహస్రభానుసదృశం శ్రీరామచంద్రోదయమ్,
శ్రీరామం శ్రుతకీర్తిమాకర మహం శ్రీరామముక్తిప్రదం
శ్రీరామం రఘునందనం భయహరం శ్రీరామచంద్రం భజే. ౭౫

శా. శ్రీరాముఁ నవరత్నకుండలధరుఁ శ్రీరాము రక్షామణిఁ
శ్రీరాముఁ శతకోటిభానుసదృశుఁ శ్రీరాముఁ జంద్రాననుఁ
శ్రీరాముఁ శ్రుతకీర్తిమాకరుఁ బరుఁ శ్రీరాము ముక్తిప్రదుఁ
శ్రీరాముఁ రఘునందనుఁ భయహరుఁ శ్రీరాము సేవించెదన్.

తా. నవరత్నములతోడి కుండలములను ధరించువాఁడును, శ్రీరామయనువారికి రక్షామణియు, వేయుసూర్యులతో సమానుఁడును, శ్రీరామయనువారికి చంద్రోదయ స్వరూపుఁడును, పాండిత్యముచేఁ గలిగినకీర్తిలక్ష్మికి స్థానమును, శ్రీరామ అనఁగానే ముక్తి నిచ్చువాఁడును, రఘువంశము నానందింపఁజేసినవాఁడును, భయమును హరించినవాఁడును అగు శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. రామచంద్ర చరణారవిందయోరంతరంగ' చర భృంగలీలయా,
తత్ర సంతిచ రసాశ్చతుర్విధా మాకరంద్రస ఏవ పంకజే. ౭౬

ఉ. శ్రీరఘురామపాదసరసీజములం దళి మాడ్కిఁ గాంక్షఁ బెం
పారఁగ భక్తియుక్తి ననయంబుఁ జరింపుచు నుండు చిత్తమా!
యారయఁగాఁ జతుర్విధఫలాప్తికరంబులు సంతతంబు పం
కేరుహపాళియందుఁ బరికింప రసం బొకటై ప్రవర్తిలున్.

తా. ఓ మనసా! శ్రీరామచంద్రుని పాదపద్మములయందుఁ దుమ్మెదవిలాసముతో సంచరింపుము. వానియందు ధర్మార్థకామమోక్ష రూపములయిన చతుర్విధ రసములును గలవు. సామాన్యపద్మమునందో ఒక్క మకరందరసమే కలదు.

శ్లో. రామః పాతు సదైవ మా మరిభయాద్రామం సదా భావయే
రామేణైవ హృతం మహత్తరతమో రామాయ నిత్యం నమః,
రామాన్నాస్తి పరం పదం సులలితౌ రామస్య పాదౌ భజే
రామే ప్రీతి రచంచలాస్తు మమ హే శ్రీరామ మాం పాలయ. ౭౭

ఉ. రాముఁడు ప్రోచు శత్రునిక♦రంబులచే భయ మందకుండ శ్రీ
రాముని సన్నుతింతు రఘు♦రామునిచే లయ మందుఁ బాపముల్
రామున కేను మ్రొక్కెదను ♦ రామునికంటెఁ బరంబు లేదు శ్రీ
రామున కేను దాసుఁడను ♦ రామునిపై గుఱినిల్పి యుండెదన్.

తా. రాముఁడు నన్నెల్లప్పుడును శత్రుభయమునుండి రక్షించునుగాక. రాముని సదా భావనచేయుచుందును. రామునిచేతనే మిక్కిలి గొప్పదియగు తమస్సు హరింపఁబడినది. రామునికొఱకు సదా నమస్కరించెదను. రామునికంటెను పరమపదములేదు. మిక్కిలి చక్కనివగు రామునియొక్క పాదములను సేవించెదను. నాకు రామునియందు స్థిరమగుప్రీతి యుండుఁగాక. ఓ శ్రీరామా! నన్ను పాలింపుము.

శ్లో. రామ మిందీవరశ్యామం రాజీవాయతలోచనమ్,
జ్యాఘోషనిర్జితారాతిం జానకీరమణం భజే. ౭౮

మ. ఘననీలోత్పలపత్త్రగాత్రు విలస♦త్కంజాతనేత్రున్ ధరా
తనయాముఖ్యకళత్రుఁ గార్ముకమహా♦ధ్వానాపహృద్వైరిఁ గాం
చనచేలున్ గరుణాలవాలు వినుత♦క్ష్మాపాలు సద్భక్తపా
వనసంశీలు యశోవిశాలుని రఘు♦స్వామిన్ బ్రశంసించెదన్.

తా. నల్లఁగలువవలె నల్లనివాఁడును, తామరలవలె విశాలములయిన కన్నులు గలవాఁడును, ధనుష్టంకారముచేతను జయింపఁబడిన శత్రువులుగలవాఁడును, జానకి భర్తయునగు శ్రీరాముని సేవించుచుండెదను.

శ్లో. నానాదివ్యాస్త్రతేజస్స్ఫురదమితభుజ శ్శత్రుసంహారధీరః
కౌటిల్యోద్ద్యోతమానభ్రుకుటియుతముఖం ధారయన్నంబుదాభః,
తూణీరప్రోత్థవేగోల్లసితశరవరైస్తాడయిత్వా దశాస్యం
హీరశ్రీబంధురాంగస్త్రిదశపతినుతః పాతు మాం వీరరామః. ౭౯

మ. కుటిలభ్రూకుటితాస్యుఁడై కరలస♦త్కోదండదివ్యాస్త్రుఁడై
చటులారిందముఁడై బిడౌజనుతుఁడై ♦ శ్యామాంగుఁడై ధీరుఁడై
పటుతూణీరవిముక్తకాండపవని♦ర్భగ్నాసురేంద్రాద్రియై
కటువృత్తిన్ జయలక్ష్మిఁ గొన్నధరణీ♦కాంతుండు నన్ బ్రోవుతన్.

తా. అనేకవిధములయిన దివ్యాస్త్రముల తేజస్సుచేతను ప్రకాశించు గొప్ప బాహువులుగలవాఁడును, శత్రువులను సంహరించుటయందుఁ బండితుఁడును, కుటిలత్వముచేతను ప్రకాశించుచున్నకనుబొమలతోఁగూడిన మొగమును ధరించువాఁడును, మేఘమువంటి కాంతిగలవాఁడును, అమ్ములపొదినుండి లేచినవేగముచేఁ బ్రకాశించు నుత్తమబాణములచేతను రావణుని జంపి వీరలక్ష్మిచే సాంద్రమయిన యవయవములుగలవాఁడును, ఇంద్రసన్నుతుండును అగువీరరాముఁడు నన్నురక్షించుఁగాక.

శ్లో. హత్వా యుద్ధే దశాస్యం త్రిభువనవిషమం వామహస్తేన చాపం
భూమావారోప్య తిష్ఠన్నితరకరధృతం భ్రామయన్ బాణమేకమ్,
ఆరక్తోపాంతనేత్ర శ్శరదళితవపుః కోటిసూర్యప్రకాశో
వీరశ్రీబంధురాంగ స్త్రిదశపతినుతః పాతు మాం వీరరామః. ౮౦

మ. అరుణాంభోరుహనేత్రుఁ డై శతసహస్రాదిత్యసంకాశుఁ డై
సురయోగీంద్రమునీంద్రకంటకు దశాస్యున్ ద్రుంచి శిత్రాంగుఁ డై
ధరణిన్ గార్ముక మూని బాణ మొకచేతన్ ద్రిప్పుచున్ సన్నుతా
మరనాథుండు జయాభిరాముఁ డగురాముస్వామి నన్ బ్రోవుతన్.

తా. ముల్లోకములకు విషముఁ డగునరావణుని యుద్ధమునందుఁ జంపి యెడమచేతితో ధనుస్సును భూమియందు నిలిపి రెండవచేతఁ బట్టఁబడినయొక బాణమును త్రిప్పుచు నిలువఁబడినవాఁడును, ఇంచుకయెఱ్ఱని ప్రాంతములుగల కన్నులుగలవాఁడును, రావణునిబాణములచే గాయపడినశరీరముగలవాఁడును, కోటిసూర్యుల వెలుఁగు గలవాఁడును, వీరలక్ష్మిచే సాంద్రమయినయవయవములు గలవాఁడును, ఇంద్రసన్నుతుఁడును అగువీరరాముఁడు నన్నుఁ బాలించుఁగాక.

శ్లో. యుద్ధే సన్నద్ధశస్త్రం కపివరభయదం కుంభకర్ణం సురారిం
బాణైస్తైక్ష్ణైకేన సద్యః ప్రకటితహుతభుగ్వ్యాప్తరోషారుణాక్షమ్,
హత్వా కృత్వా ప్రమోదం సురగణవినుత తేజ్యాబృందైకసేవ్యో
వీరశ్రీబంధురాంగ స్త్రిదశపతినుతః పాతు మాం వీరరామః. ౮౧

చ. హరివరు లెల్ల భీతిల లయాంతకురీతి ధృతాస్త్రహస్తము
ష్కరుఁ డరుణాక్షుఁ డైన ఘటకర్ణు వధించి జయాభిరాముఁ డై
సురపతి వానరుల్ ముదముసొంపు వహింప మునుల్ భజింపఁగా
సురపతి సన్నుతింప రణశూరుఁడు రాముఁడు నన్నుఁ బ్రోవుతన్.

తా. శస్త్రసన్నద్ధుఁడును, వానరవీరులకు భయంకరుఁడును ప్రకటింపఁబడిన కోపాగ్నిచే నెల్లరియందలిరోషముచే నెఱ్ఱనయినకన్నులు గలవాఁడును అగు కుంభక

ష్టుఁడనెడి రాక్షసుని యుద్ధమునందుఁ దత్కాలమున, ఒక్కబాణముచేఁ జంపి, దేవతలకును వానరులకును సంతోషమును గలిగించి మునిసంఘములచేతను సేవింపఁదగినవాఁడై వీరలక్ష్మిచే సాంద్రములయిన యావయావములుగలవాఁడై యింద్రసన్నుతుఁడై యుండువీరరాముఁడు నన్నుఁ బాలించుఁగాక.

శ్లో. దైతేయోదగ్రసేవ్యం పటుతరవిశిఖం రావణం ఘోరనాదం
దేవేంద్రస్తూయమానస్ఫురదరినికరా నంధకారాంశ్చహత్వా,
దిక్పాలాన్ స్వప్రభోగాన్ మణిరుచిసుభగాన్ దిక్షుతాన్ స్థాపయిత్వా
వీరశ్రీబంధురాంగ స్త్రిదశపతినుతః పాతు మాం వీరరామః ౮౨

మ. భయదం బైనమహార్భటిన్ ధృతధనుర్బాణాస్త్రుఁడై గర్వము
ర్ణయదైత్యావళి వంచకాదిచటులాస్త్రప్రక్రియన్ ద్రుంచి తా
జయలక్ష్మిన్ గొని జంభవైరినుతుఁడై స్థానంబులన్ భోగముల్
దయ దిక్పాలుర కిచ్చినట్టిరఘునాథస్వామి నన్ బ్రోవుతన్.

తా. గొప్పరాక్షసులచే సేవింపఁదగువాఁడును, మిగుల సమర్థములయిన బాణములుగలవాఁడును, భయంకరమయిన ధ్వనిగలవాఁడును అగురావణుని, ప్రకాశించుశత్రుసమూహముల నెడి యంధకారములను గొట్టి దేవేంద్రునిచేఁ గొనియాడఁబడువాఁడును, పొందఁబడినభోగములుగలవారును, మణికాంతులచేఁ జక్కనివారును అగునాదిక్పాలురను వారివారిదిక్కులయందు స్థాపించి వీరలక్ష్మీబంధురాంగుఁడును అయినవీరరాముఁడు నన్నుఁ బాలించుఁగాక.

శ్లో. కౌసల్యావీరగర్భాంబుధిఘనవిలసత్పూర్ణచంద్రప్రకాశో
మౌనీంద్రస్వాంతపద్మప్రవిమలతరణిర్ధన్వనైపుణ్యఘోషః,
మారీచం రాక్షసేంద్రం నిజశరదహనాయాహుతిం కల్పయిత్వా
వీరశ్రీబంధురాంగ స్త్రిదశపతినుతః పాతు మాం వీరరామః. ౮౩

శా. కౌసల్యాజఠరాబ్ధిచంద్రు మునిహృత్కంజాతకంజాప్తు వి
ద్యాసంపన్నునిఁ దాటకేయవనదావాగ్న్యాంబకున్ వీరల
క్ష్మీసంప్రాప్తశరీరు ధర్మయుతసంశీలున్ బలారిస్తుతున్
రాట్సూనున్ రఘువీరు దాశరథి శ్రీరామున్ బ్రశంసించెదన్.

తా. కౌసల్యయొక్క వీరగర్భ మనుసముద్రమునకు గొప్పగాఁ బ్రకాశించుపూర్ణచంద్రునివంటివాఁడును, మునివరులమనఃపద్మములకు మేఘావరణములేని సూర్యుఁడును, ధనుర్విద్యానైపుణ్యముచేఁ బ్రసిద్ధుఁడును, రాక్షసశ్రేష్ఠుఁ డయినమారీచుని తనబాణాగ్నికి నాహుతిగాఁ గల్పించి వీరలక్ష్మీబంధురాంగుఁడై యింద్రసన్నుతుఁడును అయిన వీరరాముఁడు నన్ను రక్షించుఁగాక.

శ్లో. యోదండకారణ్యనిశాచరేంద్రాన్ కోదండలీలావిషయాంశ్చకార,
వేదండశుండాయితబాహుదండః కోదండపాణిః కులదైవతం నః.

మ. తతజంభద్విషహస్తిహస్తనిభదోర్దండాత్తకోదండుడై
దితుఁడై ఘోరతదండకాటవిని దానిన్ జేయుచున్ ధూర్తసం
గతి వర్తించునిశాటులన్ దునిమి వేడ్కన్ బాణబాణాసనాం
చితుఁడౌరాముఁడుమాకుదైవమగుచున్ జెన్నొందునశ్రాంతమున్.

తా. ఏనుఁగుతొండమువంటిబాహుదండములుగల యేమహాత్ముఁడు దండకారణ్యమునందలి రాక్షసశ్రేష్ఠులను తనధనుర్విలాసమునకు విషయములనుగాఁ జేసెనో అట్టి కోదండపాణి యగురాముఁడు మాకులదైవము.

శ్లో. తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ,
పుండరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ
ఫలమూలాశినౌ దాంతౌ తాపసౌ ధర్మచారిణౌ,
రక్షఃకులనిహంతారౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౫౨

చ. అనుపమరూపయౌవనబలాఢ్యుల సజ్జనమిత్రులన్ లస
ద్వనరుహపత్రనేత్రులను దాంతులఁ దాపసధర్మచర్యులన్
వనఫలమూలభోజనుల వల్కలధారుల దైత్యబృందమ
ర్దను లగురామలక్ష్మణుల దాసజనావనులన్ భజించెదన్.

తా. యువావస్థలో నున్నవారును, రూపసంపన్నులును, సుకుమారులును, గొప్పబలముగలవారును, తామరరేకులవలె విశాలములయిన కన్నులుగలవారును, నారచీరెలు, కృష్ణాజినములు వస్త్రములుగాఁ గలవారును, పండ్లు దుంపలు తినువారును, మనోనిగ్రహము గలవారును, తాపసులును, ధర్మచారులును, రాక్షసులసమూహమును గొట్టినవారును, అన్నదమ్ములును అగురామలక్ష్మణులు నన్ను రక్షించెదరుగాక.

శ్లో. కల్యాణానాం నిధానం కలిమలమథనం పావనం పావనానాం
పాథేయం యన్ముముక్షోః స్సపది పరపదప్రాప్తయే ప్రస్థితస్య,
విశ్రామస్థాన మేకం కవివరవచసాం జీవనం సజ్జనానాం
బీజం ధర్మద్రుమస్య ప్రభవతు భవతాం భూతయే రామనామ ౧౫౩

చ. పరమపవిత్రమున్ గుశలపద్ధతి కాదిమకారణంబు ని
ద్ధరఁ గలికల్మషాపహము ధర్మకుజంబున కాదిబీజమున్
బరమపదానువర్తి యగుపాంథున కిమ్మగునట్టివిశ్వాసు

స్థిరతరమౌనివేషమున ♦ జీవితజీవన మైతనర్చు శ్రీ
కర మగురామనామము జ♦గంబుఁ బవిత్రముఁ జేయుఁగావుతన్.

తా. మంగళములకు నిధియు, కలిమలమును గొట్టునదియు, పవిత్రము లయిన వానిలోఁ బవిత్ర మయినదియు, పరమపదమును బొందుటకై బయలుదేరినముముక్షు జనమునకు దారిబత్తెమును, వాల్మీక్యాదికవీంద్రులవాక్యములకు ముఖ్యమైన విశ్రాంతి స్థానమును, సజ్జనులకు జీవనమును, ధర్మవృక్షమునకు బీజమును, అగురామనామము మీకు భూతికొఱ కగుఁగాక.

శ్లో. కౌసల్యానయనేందుం దశరథవదనారవిందమార్తండమ్,
సీతామానసహంసం రామం రాజీవలోచనం వందే.
దీర్ఘబాహు మరవిందలోచనం దీనవత్సల మనాథరక్షణమ్,
దీక్షితం సకలలోకరక్షణే దైవతం దశరథాత్మజం భజే. ౮౭

శా. కౌసల్యానయనేందు నాజిముఖస♦త్కంజాప్తకంజాప్తు సీ
తాసాధ్వీమణిమానసాంబురుహకా♦దంబంబు యోగీంద్రహృ
ద్వాసున్ దీర్ఘకరున్ జగద్గురు లస♦త్పంకేజపత్రాక్షునిన్
దాసత్రవ్య ననాథరక్షణుఁ బరం♦ధాముల్ మదిన్ గొల్చెదన్.

తా. కౌసల్యకన్నులకుఁ జంద్రుఁడును, దశరథునిముఖపద్మమునకు సూర్యుఁడును, సీతమనస్సనెడిమానససరోవరమునకు హంసయు, పద్మమువంటికన్నులుగలవాఁడును అగురాముని నమస్కరించెదను. ఆజానుబాహుఁడును, పద్మమువంటికన్నులుగల వాఁడును, దీనులయందు వాత్సల్యముగలవాఁడును, అనాథులను రక్షించువాఁడును, సకలలోకములను రక్షించువిషయమున దీక్షపూనినవాఁడును, దశరథునికుమారుఁడును అగురాముఁ డనుదైవమును సేవించెదను.

శ్లో. సత్యేన లోకాన్ జయతి దీనాన్ దానేన రాఘవః,
గురూన్ శుశ్రూషయా వీరో ధనుషా యుద్ధశాత్రవాన్.
భర్జనం భవబీజానాం మార్జనం సుఖసంపదామ్,
తర్జనం యమదూతానాం రామరామేతి కీర్తనమ్. ౮౮

చ. అరయఁగ సత్యవాక్యమున ♦ నన్నిజగంబుల దానవైఖరిన్
గురువుల బాణకోటి రిపు♦కోటుల దీనుల దానవైఖరిన్
సరవి జయించినట్టిరఘు♦సత్తము నిర్మలరామనామముల్
వరసుఖదంబు యామ్యభట♦వర్జితముల్ గలుషాపహం బగున్.

తా. వీరుఁ డయినరాముఁడు సత్యముచే లోకములను, దానముచే దీనులను, శుశ్రూషచేతను గురువులను, ధనుస్సుచేతను యుద్ధరంగమునందలిశత్రువులను వశము చేసికొనుచుండెను. రామ రామ యనెడికీర్తనము సంసారబీజములను వేఁచునది. సుఖ సంపదలను తుడుచునది. యమదూతలను భయపెట్టునది.

శ్లో. సకృత్ప్రణతరక్షాయాం సాక్షీ యస్య విభీషణః,
సాపరాధప్రతీకార స్స శ్రీరామో గతి ర్మమ.
న జానే జానకీజానే రామ త్వన్నామవైభవమ్,
సర్వజ్ఞో భగవాన్ శంభు ర్వాల్మీకి ర్వేత్తి వా న వా. ౮౯

మ. అపరాధం బొనరించి యైన శరణం ♦ బన్నన్ గృపన్ బ్రోతు వీ
కృపకున్ సాక్షి విభీషణుం డగుట రి♦త్తే నీవు నీనామ మె
ల్లపుడున్ భర్గుఁడు వామలూరుభవుఁ డు♦ల్లంబందుఁ జింతించి త
ద్విపులార్థంబు నెఱింగిరో యెఱుఁగరో ♦ వేద్యంబె నాబోటికిన్.

తా. ఒక్కసారిగాని నమస్కరించినవారిని రక్షించువిషయమున నెవ్వనికి విభీషణుఁడు సాక్షియో, అపరాధులకుఁ బ్రత్యుపకారము చేయు నా శ్రీరాముఁడు నాకు దిక్కు.. సీతాపతీ! రామా! నీనామవైభవము నే నెఱుఁగను. సర్వజ్ఞుఁడయినశివభగవానుఁడును, వాల్మీకియు నెఱుఁగుదురో యెఱుఁగరో.

శ్లో. కృత్యాకృత్యవివేకహీనమనసాం హత్యాదిభిర్జీవినా
మత్యంతం లఘు తారకం తనుభృతా మత్యంతశోకాపహమ్,
సత్యానందమయం సమ స్తనిగమస్తుత్యం పదం సంపదాం
స్థానం శ్రీరఘురామనామ విమలం నిత్యం స్మరన్ ముచ్యతే. ౯౦

శా. కృత్యాకృత్యవివేకవర్జితులకున్ ♦ కించిద్జ్ఞులై నట్టిగో
హత్యాప్రాప్తులకున్ సమస్తులకు మో♦క్షార్హంబు వేదాంతసం
స్తుత్యం బీప్సితసంపదాస్పదము ని♦శ్శోకంబు నైర్మల్యమున్
సత్యానందము రామసంస్మృతిమహా♦సౌఖ్యంబు మోక్షంబగున్.

తా. ఇది చేయఁదగినది-ఇది చేయరానిది యనువివేకము లేనిమనసులుగల వారును, హత్య మొదలగువానిచే జీవించువారును అగుమనుజులకును మిక్కిలి వేగముగఁ దారకమును, అత్యంతము శోకమును బోఁగొట్టునదియు, సత్యము-ఆనందము స్వరూపముగాఁగలదియు, ఎల్ల వేదముల స్తోత్రములకును స్థానమును, సంపదలకు నివాసస్థానమును, నిర్మలమును అగు శ్రీరఘురాముని నామమును సదా స్మరించువాఁడు ముక్తుఁ డగును.

శ్లో. సాకేతే స్వనికేతనే సురతరోర్మూలే లసద్వేదికే
పద్మం రత్నమయం దధాన మపరం హస్తాంబుజం జానుని,
సీతాం పార్శ్వగతాం సరోరుహకరాం విద్యున్నిభాం రాఘవం
పశ్యంతం పరిపూర్ణచంద్రవదనం భాస్వత్కిరీటం భజే. ౯౧

మ. ప్రకటాయోధ్యను జందనాంతికమునన్ ♦ రత్నోజ్జ్వలద్గేహమం
దకలంకం బగు వేదికన్ మణికిరీ♦టాలంకృతుం డై సము
త్సుకతన్ జానువుమీఁద హస్త మిడి వి♦ద్యుద్భాతిఁ బంకేరుహో
త్తకరన్ మైథిలిఁ బార్శ్వమందుఁ గనుసీ♦తారాము భావించెదన్.

తా. అయోధ్యాపురములోఁ దనయింటను, ప్రకాశించు వేదికగల కల్ప వృక్షముక్రిందను, రత్నమయమయినపద్మమును ధరించినవాఁడును, రెండవ హస్త పద్మమును మోఁకాలియం దుంచుకొన్నవాఁడును, ప్రక్కనున్నదియు, పద్మము హస్తమునఁ గలదియు, మెఱపుకాంతిగలదియు నగుసీతను చూచుచున్నవాఁడును, పూర్ణచంద్రునివంటి మొగముగలవాఁడును, ప్రకాశించుచున్న కిరీటముగలవాఁడును అగు రాఘవరాముని సేవించెదను.

శ్లో. విద్యుద్వర్ణోపమాంగీం వికచవరముఖీం విద్రుమాభాధరోష్ఠీం
వేదండోద్ధత్యకుంభప్రతికుచయుగళాం వేదిమధ్యావలగ్నామ్,
శ్యామాం సంఫుల్లపద్మచ్ఛదనిభనయనాం చారుహాసాం సునాసాం
సీతాం శ్రీరామదేవీం శ్రితజనవరదాం చింతయేఽనంతమూర్తిమ్.

మ. తతసంఫుల్లసరోజలోచనను వే♦దండాభకుంభస్తనిన్
శ్రితచింతామణి విద్రుమోష్ఠి నవరా♦జీవాననన్ జంచలా
ద్యుతిగాత్రిన్ హరిరాజమధ్య నిగమ♦స్తోత్రాద్భుతాకారభా
సిత సుశ్యామ సునాసికన్ గొలిచెదన్ ♦ శ్రీరామదేవిన్ మదిన్.

తా. మెఱపులరంగునకు సాటియగునవయవములుగలదియు, వికసించిన మంచి మొగముగలదియు, పగడపుఁగాంతివంటి పెదవిగలదియు, ఏనుఁగుయొక్క పొగ రెక్కిన కుంభస్థలమునకు ప్రతియయిన స్తనయుగముగలదియు, వేదిమధ్యమువంటి నడుముగలదియు, యౌవనమధ్యస్థురాలును, వికసించిన తామరరేకులవంటి కన్నులు గలదియు, చక్కని నవ్వుగలదియు, మంచి ముక్కుగలదియు, సేవించువారికి వర ముల నిచ్చునదియు, అనంతమూర్తియు, శ్రీరాముని దేవియు నగుసీతను చింతించెదను.

శ్లో. మాణిక్యమంజీరపదారవిందాం
రామార్కసంఫుల్లముఖారవిందామ్,

భక్తాభయప్రాపికరారవిందాం,
దేవీం భజే రాఘవవల్లభాం తామ్. ౯౩

చ. అనుపమరామభానువిక♦చాననపంకజ నూత్నరత్నకాం
చనవనూపురాంఘ్రినవ♦సారసయుగ్మ నిజాశ్రితేష్టదా
యినవకరాంబుజాత మిథి♦లేశ్వరపుత్త్రిని రాముదేవి నె
మ్మనమున నిష్టసిద్ధికి స♦మాహితబుద్ధిఁ దలంతు నెప్పుడున్.

తా. రత్నములయందెలతోఁడి పాదపద్మములుగలదియు, రాముఁడనెడిసూర్యుని వలన వికసించిన ముఖపద్మముగలదియు, భక్తుల కభయమును గలిగించు కరపద్మము గలదియు, రాముని ప్రియురాలును, అగునాసీతను సేవించెదను.

శ్లో. జయతు విజయకారీ జానకీమోదకారీ
తపనకులవిహారీ దండకారణ్యచారీ,
దశవదనకుఠారీ దైత్యవిచ్ఛేదకారీ
మణిమకుటకధారీ చండకోదండధారీ. ౯౪

ఉ. ధారుణిజాసుతోషకరుఁ ♦ దామరసాప్తకులప్రదీపకున్
ఘోరనిశాచరాంబురుహ♦కుంజరు నచ్యుతు దండకాటవీ
చారుతరప్రచారు ధృత♦చాపు దశాననమర్దనున్ మణి
స్ఫారకిరీటధారి రఘు♦సత్తము నుర్వి జయంబు పొందెడున్.

తా. విజయమును గలిగించువాఁడును, సీతకు సంతసమును గలిగించువాఁడును, సూర్యవంశమున విహరించినవాఁడును, దండకారణ్యములో సంచరించినవాఁడును, రావణుని భేదించుకుఠారమును, రాక్షసులను భేదించినవాఁడును, రత్నకిరీటమును ధరించువాఁడును, భయంకరమయినధనుస్సును ధరించువాఁడును, అగురాముఁడు జయించుఁగాక.

శ్లో. చేతఃస్థితం చింతకచింతనీయం చింతాహరం చింతితపారిజాతమ్,
అచింతనీయంబహుచింతయేఽహం తమేవ రామంభువనాభిరామమ్.

మ. సకలాత్మస్థితు సర్వచింతితుని దా♦సప్రాంగణప్రాంతక
ల్పకమున్ శౌరి నచింత్యు నచ్యుతుఁ బర♦బ్రహ్మంబుఁ జింతాహరున్
బ్రకటానందకరున్ బరాత్పరుఁ బరున్ ♦ రామున్ ఘనశ్యాముఁ దా
రకనామున్ రవికోటిధాము మది న♦శ్రాంతంబుఁ జింతించెదన్.

తా. నాచిత్తమునం దున్నవాఁడును, చింతించువారిచేఁ జింతింపఁదగువాఁ

డును, చింతలను హరించువాఁడును, కోరికలకుఁ గల్పవృక్షమును, ఆలోచింపరాని వాఁడును, లోకములకుమనోహరుఁడును, అగునారాము నే నెంతయుఁ జింతించెదను.

శ్లో. సాకేతే శరదిందుకుందధవళే సౌధే మహామంటపే
పర్యస్తాగరుధూపధూమపటలే కర్పూరదీపోజ్జ్వలే,
సుగ్రీవాంగదవాయుపుత్రసహితం సౌమిత్రిణా సేవితం
లీలామానుషవిగ్రహం రఘుపతిం రామం భజే శ్యామలమ్. ౯౬

మ. ఘనసాకేతమునందుఁ గుందసుమరా కాచంద్రదీప్తంబు వా
సనలన్ జెన్నగుధూపధూమనిబిడా చ్ఛాదంబు కర్పూరదీ
పనిరూఢం బగుసౌధమంటపమునన్ భ్రాతల్ కపుల్ గొల్వ మిం
చినలీలామనుజాకృతిం బరఁగు నా శ్రీరాముఁ జింతించెదన్.

తా. అయోధ్యలో, శరచ్చంద్రునివలెను మల్లెపూవులవలెను తెల్లనైనమేడయందు, అంతటను వ్యాపించిన- అగురుధూపపుఁ బొగగలదియు, కర్పూరదీపములచేఁ బ్రకాశించునదియునగు గొప్పమండపముపైని సుగ్రీవ- అంగద- ఆంజనేయసహితుఁడై, లక్ష్మణునిచే సేవింపఁబడువాఁడును, లీలామానుషశరీరుఁడును, రఘువంశపాలకుండును, నల్లనివాఁడును అగురాముని సేవించుచుందును.

శ్లో. రామో మే పితా రాఘవ ఏవ మాతా
రామో సుబంధుశ్చ సఖా హితశ్చ,
రామో గురుర్మే పరమం చ దైవం
రామం వినా నాన్య మహం స్మరామి. ౯౭

ఉ. రాముఁడు తండ్రి మజ్జనని రాముఁడె బంధుఁడు రామచంద్రుఁడే
రాముఁడు మిత్రుఁడున్ గురుఁడు రాఘవుఁడే పరదైవతం బగున్
రాముఁడె మాకు దిక్కుపుడు రామునిఁ గొల్చెద సంతతంబు శ్రీ
రామునిఁ దప్ప నన్యుల నిరంతర మెంచి తలంచ నెమ్మదిన్.

తా. రాముఁడు నాకుఁ దండ్రి. రాముఁడే నాకుఁ దల్లి. రాముఁడే నాకుఁ మంచిబంధుఁడును, స్నేహితుండును, హితుఁడును. రాముఁడే నాకు గురువు, పరదేవతయును. రాముని విడిచి నే నితరదేవతలను స్మరింపను.

శ్లో. యా కృపా మునిసంత్రాణే యా కృపా కపినాయకే,
యా విభీషణరక్షాయాం సా రామ మయి ధీయతామ్. ౯౮

ఉ. ఏదయచేతఁ దాపసుల నేలితొ వానరశేఖరాళిపై
నేదయ గల్గి యుండెనొ రహిన్ దశకంధరసోదరావనం

వేదయచేత నయ్యె నను ♦ నెప్పుడు నాదయఁ బ్రోవుమయ్య దా
మోదర రామ రాఘవ స♦ముజ్జ్వలభూషణ భక్తపోషణా.

తా. రామా! మునులను రక్షించువిషయమున నీకేదయగలదో, సుగ్రీవునియం దేదయగలదో, విభీషణుని రక్షణయం దేదయగలదో, ఆదయ నాయందుంచుము.

శ్లో. దయానిధే రాఘవ రామచంద్ర
నిరస్య పాపాని మమాఖిలాని,
త్వయ్యేవ భక్తిం సుదృఢాం ప్రయచ్ఛ
సైవ ప్రసూతే హ్యఖిలా నభీష్టాన్. ౯౯

చ. ప్రకటదయానిధీ వరద ♦ రాఘవ రామ మదీయకల్మష
ప్రకరము లెల్లఁ బాపి తమ♦పాదసరోజములందు భక్తి మా
మకహృదయంబునందు నను♦మానము లేక యొసంగుమయ్య సే
వకుల కభీష్టసంపద ల♦వారిగ సంభవ మందు దాననే.

తా. దయానిధీ! రాఘవా! రామచంద్రా! నాపాపముల నన్నిటిని తొలఁ గించి నీయందే స్థిరమైనభక్తిని గలిగించుము. అదియే యెల్లకోరికలను ప్రసవించును. (తీర్చును.)

శ్లో. అక్షీణబాణతూణీరస్సమారోపితకార్ముకః,
దశగ్రీవశిరోహంతా శ్రీరామ శ్శరణం మమ.
శ్రీరామ మే త్వం హి పితా చ మాతా
శ్రీరామ మే త్వం హి సుహృచ్చ బంధుః,
శ్రీరామ మే త్వం హి గురుశ్చ గోష్ఠీ
శ్రీరామ మే త్వం హి సమస్తమేవ. ౧౦౦

ఉ. అక్షయబాణతూణధరుఁ ♦ డై గుణరావము పిక్కటిల్లఁగా
రాక్షసరాడ్గళంబులఁ గ♦ఱుక్కునఁ ద్రుంచిన నీవె దిక్కు సం
రక్షకుఁడు న్గురుండును వ♦రప్రదుఁ డంబయుఁ దండ్రి తాతయుం
బక్షము భ్రాతయున్ సఖుఁడు ♦ బంధుఁడు సర్వము నీవె రాఘవా.

తా తఱుఁగనిబాణములతోడియమ్ములపొదులుఁగలవాఁడును, ఎక్కిడినధనుస్సు గలవాఁడును, రావణునిశిరస్సులను గొట్టినవాఁడును అగురాముఁడే నాకుదిక్కు. ఓరామా! నీవే నాకుఁ దండ్రివి, తల్లివి, ఓరామా! నాకు స్నేహితుండవు, బంధుఁడవు రామా! నీవే నాకు గురుండవును, గోష్ఠియు. రామా! నాసర్వస్వమును నీవేసుమా.

శ్లో. పటుతరజలవాహధ్వాన మాదాయ చాపం
పవనజవన మేకం బాణ మాకృష్య తూణాత్,
అభయవచనదాయీ సానుజ స్సర్వతో మే
రణహతదనుజేంద్రో రామచంద్ర స్సహాయః. ౧౦౧

మ. జలధిధ్వానసమానఘోరనినద♦జ్యాయుక్తచాపంబునన్
జ్వలనాప్తోజ్జ్వలవేగబాణము వడిన్ ♦ సంధించి దృష్టించి దో
ర్బలుఁ బౌలస్త్యు వధించి నిర్భయులఁగా ♦ భక్తాళిఁ గావించి దా
పల సౌమిత్రి చెలంగఁ జెన్నగురఘు♦స్వామీ సహాయుం డగున్.

తా. మిక్కిలిసమర్థమయిన మేఘముయొక్క ధ్వనివంటిధ్వనిగల ధనుస్సును పట్టుకొని, వాయువేగముగల-ఒకబాణమును తూణీరమునుండి తీసి, యుద్ధములో రావణుని జంపిన రామచంద్రుఁడు తమ్మునితోఁ గూడినవాఁడై, అభయవాక్యము నిచ్చుచు నా కంతటను సాయపడును.

శ్లో. కౌసల్యాలసదాలవాలజనిత స్సీతాలతాలింగిత
స్సిక్తః పఙ్క్తిరథేన సోదరమహాశాఖాభి రత్యున్నతః,
రక్షస్తీక్ష్ణనిదాఘపాటనపటుచ్ఛాయాభి రానందయ
న్నస్మద్వాంఛితసత్ఫలాని ఫలతు శ్రీరామకల్పద్రుమః. ౧౦౨

శా. కౌసల్యాలసదాలవాలము ధరా♦కన్యాలతాయుక్తమున్
దాసాసక్తము నాజిపోషితము సో♦దర్యప్రశాఖంబు ర
క్షస్సుత్రామనిదాఘతప్తజనర♦క్షాదక్షసాక్షాచ్ఛా
యాసంపన్నము రామకల్పతరు వి♦ష్టార్థంబు మా కీవుతన్.

తా. కౌసల్యయనెడి ప్రకాశించుపాదులోఁ బుట్టినదియు, సీతయనెడిలతచే నాలింగింపఁబడినదియు, దశరథునిచేఁ దడుపఁబడినదియు, సోదరులనెడి గొప్పశాఖలచే మిగుల నున్నతమయినదియు, రాక్షసులనెడి భయంకరమయినవేసవిని పోఁగొట్టఁజాలిననీడలచే లోకముల నానందింపఁజేసినదియు, నగు శ్రీరాముఁడనెడికల్పవృక్షము మాకోరిన మంచిఫలములను ఫలించు చుండును గాక.

శ్లో. నిగమశిఖరరత్నం నిత్యమాశాస్యరత్నం
జనసుతనృపరత్నం జానకీరూపరత్నమ్,
భువనవలయరత్నం భూభుజా మేకరత్నం
రఘుకులవరరత్నం పాతు మాం రామరత్నమ్. ౧౦౩

మ. నిగమాంతోజ్జ్వలరత్న మార్యనుతమాణిక్యంబు సీతాసతీ
సగుణప్రాంచితరత్న మర్కకులభాస్వద్దివ్యసద్రత్నమున్
జగదత్యద్భుతరత్నమున్ సకలరాజస్థానరత్నంబు స
ర్వగతం బౌరఘురామరత్నము నను న్ రక్షించు నశ్రాంతమున్.

తా. ఉపనిషత్తులయందలి రత్నమును, నిత్యమును గోరఁదగిన రత్నమును, జనులచేఁ బొగడఁబడు రాజరత్నమును, జానకీరూపరత్నమును, లోకములనెడి కడియమునందలిరత్నమును, రాజులలో ముఖ్యరత్నమును, రఘువంశములో మంచిరత్నమును అగురామరత్నము నన్నుఁ బాలించునుగాక.

శ్లో. విశాలనేత్రం పరిపూర్ణగాత్రం సీతాకళత్రం సురవైరిశత్రుమ్,
కారుణ్యపాత్రం జగతః పవిత్రం శ్రీరామరత్నం ప్రణతోఽస్మి నిత్యమ్.

చ. వికసితపుండరీకదళవిస్తృతనేత్రు సుచారిత్రు సీ
తకనుతిపాత్రు నీలఘనవాసవరత్ననిరూఢగాత్రుఁ దా
రకుఁ గమలాకళత్రుఁ ద్రిపురప్రకటాసురశత్రు మిత్రునిన్
సకలజగత్పవిత్రు రఘుసత్తమరత్నము నాశ్రయించెదన్. ౧౦౪

తా. పెద్దకన్నులు గలవాఁడును, నిండారిన శరీరముగలవాఁడును, సీతభార్యగాఁగలవాఁడును, రాక్షసులను జయించినవాఁడును, దయకు స్థానమును, లోకపావనుఁడును, అగు శ్రీరాముఁ డనెడిరత్నమును నిత్యము నమస్కరించుచుండెదను.

శ్లో. శ్రీరామచంద్రశ్శ్రితపారిజాతః సమస్తకల్యాణగుణాభిరామః,
సీతాముఖాంభోరుహచంచరీకో నిరంతరం మంగళ మాతనోతు.
ఇందీవరదళశ్యామః పుండరీకనిభేక్షణః,
ధృతకోదండతూణీరో రామ ఏవ గతిర్మమ. ౧౦౫

మ. శ్రితమందారము సర్వశోభనగుణ శ్రీరాముఁ డానందుఁ డం
చితసీతావదనాబ్జషట్పదము రాజీవాయతాక్షుండు సం
నుతతూణీరధనుర్ఘనుండు బలుఁడున్ నీలోత్పలాంభోదశో
భితుఁ డారాముఁడు మాకు దిక్కయి శుభంబే నిచ్చలిచ్చుం గృపన్.

తా. ఆశ్రితులకుఁ గల్పవృక్షమును, సకలమైన మంచిగుణములచేతను మనోహరుఁడును, సీతముఖమనెడి పద్మమునందలి తుమ్మెదయును, అగు శ్రీరామచంద్రుఁడు మాకెల్లప్పుడును శుభములను వృద్ధినొందించుఁగాక. నల్లఁగలువ రేకులవలె నల్లనివాఁడును, పుండరీకములవంటి కన్నులుగలవాఁడును, ధనుస్సును- అమ్ములపొదులను ధరించువాఁడును అగురాముఁడే నాకు దిక్కు.

శ్లో. ఇచ్ఛామో హి మహాబాహుం రఘువీరం మహాబలమ్,
గజేన మహతాయాంతం రామం ఛత్త్రావృతాననమ్. ౧౦౬

మ. అనయంబున్ గతి నీవె యంచు మతిమోహభ్రాంతి నొందించు నా
ఘనబాహాబలుఁ బుండరీకదళ మేఘశ్యాము నాజానుబా
హు నగాత్మ్యున్నతనాగరాడ్గమను సర్వోత్కృష్టు రాముఁ గనం
దనగమ్యుం రఘువీరు నీ నెదుట సందర్శింతు హర్షంబునన్.

తా. ఆజానుబాహుఁడును, రఘువీరుఁడును, మహాబలుఁడును, గొప్పదియగు నేనుఁగుచేతను (ఏనుఁగునెక్కి) వచ్చుచుండువాఁడును, గొడుగుచే నావరింపఁబడిన మొగము గలవాఁడును అగు రాఘవుని జూడఁగోరుచున్నాము.

శ్లో. రామో నామ బభూవ హుం తదబలా సీతేతి హుం తౌ పితు
ర్వాచా పంచవటీవనే విహరత స్తా మాహర ద్రావణః,
నిద్రార్థం జననీకథామితి హరే ర్హుంకారత శ్శృణ్వత
స్సౌమిత్రే! క్వ ధనుర్ధనుర్ధనురితి వ్యగ్రా గిరః పాంతు నః. ౧౦౭

మ. తనయున్ నిద్దురఁబుచ్చి తల్లి వలికెన్ ధాత్రీస్థలిన్ రాఘవుం
డనఁ జెన్నొందె సభాగ్యఁగా దశరథుం డంపన్ వనిం జేర సీ
తను గొంపోయె దశాస్యుఁ డన్న వినినంతన్ వ్యగ్రుఁడై లక్ష్మణా
ధనువుం దెమ్మను బాలరాముని పటువాక్యంబుల్ ననుం బ్రోవుతన్.

తా. రాముఁడనువాఁ డుండెడివాఁడు. హుఁ. ఆతనిభార్య సీత- ఆదంపతులు దశరథునిమాటచేతను పంచవటీవనమున విహరించుచుండిరి. రావణుఁడా సీతనపహరించెను. అని యిట్లు నిద్రపోవుటకై తల్లి చెప్పుచున్నకథను హుంకారముతో వినుచు "లక్ష్మణా! ధనుస్సెక్కడ ధనుస్సెక్కడ?" అనువిష్ణుస్వరూపుఁ డగురాముని తొందరతోఁ గూడినమాటలు మమ్ములను రక్షించుఁగాక.

శ్లో. శ్రీరాఘవేతి వరదేతి దయాపరేతి
భక్తప్రియేతి భవబంధనమోచనేతి,
నాథేతి నాగశయనేతి సదా స్తువంతం
మాం పాహి భీతి మనిశం కృపణం కృపాళో. ౧౦౮

చ. హరి రఘురామచంద్రుఁడు దయాపరుఁ డాశ్రితవత్సలుండు దు
స్తరభవబంధమోచనుఁడు సర్వశయానుఁడు విశ్వనాథుఁ డం

చరసి నిరంతరంబు హృద♦యంబున నెంచఁగ నెంతవాఁడ ము
ష్కరుఁడను లుబ్ధుఁడన్ దురిత♦కర్ముఁడఁ బ్రోవుము రామరాఘవా.

తా. శ్రీరాఘవా! అనియు, వరదా! అనియు, భక్తప్రియా! అనియు, సంసారబంధమును విడిపించువాఁడా! అనియు, నాథా! అనియు, శేషశయనా! అనియు, ఎల్లప్పుడును, నిన్ను స్తుతిచేయువాఁడను, భయంపడినవాఁడను, దీనుఁడను అగు నన్ను దయాళుఁడా! శ్రీరామా! రక్షించుము.

శ్లో. రామచంద్రచరితామృతపానం సోమపానశతకోటిసమానమ్,
సోమపానశతకోటిభిరీయా జ్జన్మనైతి రఘునాయకనామ్నా. ౧౦౯

చ. అరయఁగ రామచంద్రచరి♦తామృతపానసమాన మై తగున్
గురుతరసోమపానశత♦కోటులు తద్విధసోమపానని
ర్భరులకు జన్మముల్ గలవు ♦ రామసమాఖ్య నిరంతరంబు సు
స్థిరత జపించువారలకుఁ ♦ జేకుఱనేరవు జన్మకర్మముల్.

తా. శ్రీరామచంద్రుని చరిత్ర మనెడి యమృతమును త్రాగుట నూఱుకోట్లపర్యాయములు సోమపానముచేయుటతో సమానము. ఎన్నిసార్లు సోమపానము చేసినవాఁడును పుట్టును. రఘురాముని నామమును పానముచేసినవాఁడు మరలఁ బుట్టఁడు.

శ్లో. రామ రామ దయాసింధో రావణారే జగత్పతే,
త్వత్పాదకమలాసక్తిర్భవే జ్జన్మని జన్మని. ౧౧౦

చ. హరిహరి రామరామ కరు♦ణాంబునిధీ జగదేకనాథ దా
శరథి దశాననాద్రికులి♦శాయుధ నా దగువిన్నపంబు సా
దరమునఁ జిత్తగించి క్రమ♦తన్ భువి జన్మము లెన్ని గల్గినన్
సరసభవత్పదాంబుజర♦జఃకణసేవ లభింపఁ జేయుమా.

తా. రామా! రామా! దయాసముద్రా! రావణశత్రూ! లోకపాలకా! నాకుఁ బ్రతిజన్మమునందును నీపాదపద్మములయందు దాసభక్తి కలుగుఁగాక.

శ్లో. శ్రీరాఘవం రామచంద్రం రావణారిం రమాపతిమ్,
రాజీవలోచనం రామం తం వందే రఘునాయకమ్. ౧౧౧

ఉ. శ్రీరఘురామచంద్రునకు ♦ శ్రీకరమూర్తికి రావణారికిన్
శ్రీరమణీమణీపతికి ♦ సేవితయోగిహృదబ్జవాసికిన్
సారసపత్రనేత్రునకు ♦ సన్నుతమానిసుపర్వకోటికిన్
శౌరికి రాఘవేంద్రునకు ♦ సంతత మేను నమస్కరించెదన్.

తా. శ్రీరాఘవుఁడును, రావణవిరోధియు, లక్ష్మీపతియు, తామరలవంటి కన్నులుగలవాఁడును, రఘునాయకుఁడును, అగు నారాముని మ్రొక్కెదను.

శ్లో. యత్పాదపంకజరజశ్శ్రుతిభి ర్విమృగ్యం
యన్నాభిపంకజభవః కమలాసనశ్చ,
యన్నామసారరసికో భగవాన్ పురారి
స్తం రామచంద్ర మనిశం హృది భావయామి. ౧౧౨

ఉ. ఎవ్వనిపాదపద్మరజ మెల్ల శ్రుతుల్ వెదకంగఁ జాల విం
కెవ్వని నాభికంజమున నేర్పడ సంభవమొందె గీర్వణుం
డెవ్వనినామసారము భజించి బుధాగ్రణి యయ్యె శంకరుం
డవ్విభు రామభూధవు సదాహర్నిశమున్ మది సంస్మరించెదన్.

తా. ఎవనిపాదపద్మములపరాగము వేదములచే వెదకఁబడినదో, బ్రహ్మ యెవని నాభిపద్మమునందుఁ బుట్టినవాఁడో, భగవంతుఁడగు శంకరుఁ డెవ్వని నామమునందలి సారము నెక్కుడుగ నెఱింగినవాఁడో వానిని రామచంద్రుని ఎల్లప్పుడును హృదయమున భావించుచుందును.

శ్లో. యస్యావతారచరితాని విరించిలోకే
గాయంతి నారదముఖా భవపద్మజాద్యాః,
ఆనందజాశ్రుపరిషిక్తకుచాగ్రసీమా
వాగీశ్వరీ చ తమహం శరణం ప్రపద్యే. ౧౧౩

మ. ప్రకటం బైనవిరించిలోకమున నేభవ్యాత్ముదివ్యావతా
రకథల్ కీర్తనఁ జేతు రబ్జభవశర్వాదీశముఖ్యామర
ప్రకరం బార్యులు నారదాదులును గీర్వాణాక్షి యానందశా
ష్పకణార్ద్రస్తన యై స్మరించు నెపు డాశ్రీశ్రీజేశు సేవించెదన్.

తా. ఎవనియవతారచరిత్రములను బ్రహ్మలోకమునందు నారదాదులును, శివబ్రహ్మాదులును, ఆనందబాష్పములచేఁ దడిసిన స్తనాగ్రములుగల సరస్వతియును పాడుచుందురో ఆ రామునిఁ బూజించుచున్నాను.

శ్లో. జాతిభ్రష్టోఽపి పాపః పరధనపరదారేషు సక్తో రతో వా
స్తేయీ బ్రహ్మఘ్నమాతాపితృవధనిరతో యోగివృందాపకారీ,
ధ్యేయం కర్ణామృతం యః పఠతి హి సతతం రామచంద్రస్య భక్త్యా
యోగీంద్రై రప్యలభ్యం పదమపి లభతే సర్వదేవైశ్చ సేవ్యమ్. ౧౧౪

మ. పరభామాపరవిత్తసంగ్రహుఁడు వి♦ప్రఘ్నుండు చోరుండు దు
స్తరపాపాత్ముఁడు మాతృపితృహుఁడు వం♦శభ్రష్టుఁ డార్యోత్తమో
త్కరనిందాస్పదుఁ డైనఁబో నియతుఁడై ♦ కర్ణామృతంబుం బఠిం
పరహిఁ యోగుల కందరానిపదముం ♦ బ్రాపించు గాఢంబుగాన్.

తా. జాతినుండి బహిష్కరింపఁబడినవాఁ డయినను, మిక్కిలి పాపాత్ముఁడై నను, పరులధనమునందును పరస్త్రీలయందును నిత్యాసక్తుఁడైనను, దొంగయైనను, బ్రహ్మహత్యచేసినవాఁడైనను, తలిదండ్రులను చంపుటయం దాసక్తుఁడైనను, యోగుల సమూహమున కపకారము చేయువాఁడైనను, శ్రీరామచంద్రునకు భక్తుఁడై యెవఁడు ధ్యానము చేయఁదగిన రామకర్ణామృతమును సదా పఠించుచుండునో, వాఁడు యోగీంద్రులచే సయితము పొందరానిదియు, ఎల్లదేవతలచేతను సేవింపఁదగినదియునగు స్థాన (మోక్ష) మును పొందును.

మ. శివసామ్యం డగునాదిశంకరగురు మున్ ♦ శ్రీరామకర్ణామృతం
బవనిన్ సంస్కృత మేర్పరించె నది మో♦క్షాపేక్షఁ జేకూరివం
శవరాబ్ధీందుప్రసిద్ధసిద్ధకవి నే ♦ శ్రద్ధం దెనిఁగించి రా
ఘవ పూదండగ నిచ్చినాఁడఁ గొను మా♦కల్పంబుగా సత్కృపన్.

మాలిని. వనదనిభశరీరా ♦ వర్ణితామర్త్యవారా
కనకశిఖరిధీరా ♦ కంధిగర్వాపహారా
దనుజఘనసమీరా ♦ ధాత్రిజాచిత్తచోరా
మునిజనసువిచారా ♦ మోక్షలక్ష్మీవిహారా.

మ. ఇది శ్రీరామపదారవిందమకరం♦దేచ్ఛాతిసన్నత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటల♦ప్రాప్తోత్తమాంగోల్లస
న్మదితాంతఃకరణుండు సిద్ధకవి మా♦న్యుం డైనరామావనీ
శదయాలోకనఁ జెప్పె మూఁడవది యా♦శ్వాసం బభీష్టాప్తికిన్.

చతుర్థాశ్వాసము.

శ్లో. శ్రీరామం జనకాత్మజాకుచతటీశ్రీగంధపంకోల్లస
ద్వక్షోవీథి ముదార మాశ్రితమునిప్రాదుర్భవత్కల్పకమ్,
బ్రహ్మేశానముఖామరస్తుత మజం బ్రహ్మాండభాండాధిపం
వందే కోసలకన్యకాసుత మహం వారాశిగర్వాపహమ్. ౧

శా. శ్రీసీతాకుచకుంభచర్చితలసచ్ఛ్రీచందనాలంకృతుఁ
గౌసల్యాత్మజు మౌనికల్పకము శ్రీకంఠాబ్జభూముఖ్యగో
దాసస్తోత్రు సముద్రగర్వహననుఁ బ్రహ్మాండభాండాధిపుఁ
రాసూనుఁ బరమాత్ము జన్మరహితుఁ రామప్రభుఁ గొల్చెదన్.

తా. సీతస్తనమండలమునయుండలిచందనపంకముచేఁ బ్రకాశించువక్షఃప్రదేశము గలవాఁడును, గొప్పవాఁడును, ఆశ్రితులయినమునులకు సాక్షాత్కరించు కల్పవృక్షమును, బ్రహ్మ-ఈశ్వరుఁడు మొదలయినదేవతలచే స్తోత్రముచేయఁబడువాఁడును, పుట్టుకలేనివాఁడును, కుండలవంటి అనంతకోట్లుసంఖ్యగల బ్రహ్మాండములకుఁ బ్రభువును, కౌసల్యకొడుకును, సముద్రునిగర్వము నణఁచినవాఁడును అగుశ్రీరాముని నమస్కరించుచుండెదను.

శ్లో. సాకేతే మణినిర్మితే ప్రవిలసత్సౌధాయుతైరావృతే
అంతర్గేహ మతీతభానునిలయే చంచత్పతాకోజ్జ్వలే,
హార్మ్యే భర్మమయే ఘనాఘనరవైర్ఘంటాశతైర్నాదితే
డోలాతల్పవిహారిణం రఘుపతిం సీతాసమేతం భజే. ౨

మ. తతప్రత్యగ్రమణీశతాయుతలసత్సౌధప్రతానోపశో
భితసాకేతమునఁ బతాకయుతమై పెంపొందునంతర్గృహ
స్థితచామీకరఘంటికారవయుతశ్రీడోలికాశయ్యపై
క్షితిపుత్రీయుతకేళిఁ జెన్నలరు నా శ్రీరాము సేవించెదన్.

తా. అయోధ్యలో, రత్నములచే నిర్మింపఁబడినదియు, ప్రకాశించుచున్న వేలకొలఁది మేడలచే నావరింపఁబడినదియు, సూర్యమండలము నతిక్రమించినదియు, ఒప్పుచుండెడి జెండాలచేఁ బ్రకాశించునదియు, మేఘధ్వనులచేతను, వందలకొలఁది

ఘంటలచేతను ధ్వని చేయఁబడినదియు, బంగారుమయమును అగు మేడయందలిలోపలి యింట సీతాసమేతుఁడై ఉయ్యాలపాన్పున విహరించు రఘురాముని సేవించెదను.

శ్లో. సాకేతే సౌధబద్ధధ్వజశతమహితే రాజమార్గే విశాలే
ఘంటారావైరుపేతే కనకకుధయుతే గంధనాగే వసంతమ్,
దివ్యాకల్పోజ్జ్వలాంగం రథగజతురగై రావృతం సుప్రసన్నం
రామం శ్వేతాతపత్రావృతిముఖకమలం చింతయామ్యంతరంగే.

మ. సరసంబై శతకోటికేతనలసత్సౌధాళిసాకేతస
త్పురఘంటాపథమార్గమందున మణీభూషాంచితుండై యలం
కరణీభేంద్రము నెక్కి నైజచతురంగంబుల్ ప్రవేష్టింప వి
స్ఫురితచ్ఛత్రసముజ్జ్వలుండగుచు రామున్ గొల్తు నాత్మస్థితున్.

తా. అయోధ్యలో మేడలయందుఁ గట్టఁబడిన పెక్కుజెండాలతో నొప్పుచుండెడిదియు, విశాలమును అగు రాజమార్గమునందు, ఘంటాధ్వనులతోఁ గూడినదియు, బంగారుపుపరదాతోఁ గూడినదియు, అగు మదపుటేనుఁగునందుఁ గూర్చున్నవాఁడును, దివ్యములయిన నగలచేఁ బ్రకాశించు నవయవములు గలవాఁడును, రథములచేతను, ఏనుఁగులచేతను, గుఱ్ఱములచేతను ఆవరింపఁబడినవాఁడును, మిగులఁ బ్రసన్నుఁడును, తెల్లనిగొడుగుచే నావరింపఁబడిన ముఖపద్మముగలవాఁడును, అగు రాముని నామనసులోఁ జింతనచేయుచుందును.

శ్లో. సాకేతే మణికోటిభిస్సుఖచితే దివ్యాంబరాలంకృతే
హేమస్తంభసహస్రకోటిఘటితే తారాపథాత్యున్నతే,
రమ్యే స్వర్ణమయే విచిత్రభవనే దీవ్యంత మత్యుత్సుకం సదా
రామం స్మేరముఖాంబుజం రఘుపతిం సీతాసమేతం భజే. ౪

మ. ప్రకటాయోధ్యను నూత్నరత్నమయమై రమ్యాంబునై తారకా
నికరాత్యున్నతమై సువర్ణమణిసంపత్ప్రాయుతస్తంభస
త్ప్రకరంబై విమలాంబరోజ్జ్వలితమౌ చోద్యాలయావాసుఁడై
సకళత్రుండు దరస్మితాస్యుఁడగు నాస్వామీశు సేవించెదన్.

తా. అయోధ్యలో, కోట్లకొలఁది రత్నములచే లెస్సగాఁ జెక్కఁబడినదియు, దివ్యములయిన వస్త్రములచే నలంకరింపఁబడినదియు, అనంతములయిన బంగారుస్తంభములచేఁ గూర్పఁబడినదియు, ఆకాశమంత పొడవుగలదియు, సొగసయినదియు, బంగారుమయమైనదియు నగు విచిత్రరంగమున, సీతాసమేతుఁడై సంతోషముచేతను

పాచికలతో నాడుచుండువాఁడును, చిఱునగవుతోడి ముఖపద్మముగలవాఁడును అగు శ్రీరాముని సేవించెదను.

శ్లో. సాకేతే మణితోరణాంచితలసద్వీథీశతే ప్రాంగణే
సానందం భరతాదిభి స్సహచరై రత్యంతమోదాకరైః,
క్రీడంతం మణికందుకైః కరగతై రన్యోన్య మత్యుజ్జ్వలైః
పౌరస్త్రీనయనోత్సవైః ప్రతిదినం పూజ్యం భజే రాఘవమ్ ౫

మ. తతసాకేతపురంబునందు మణిసంతానస్ఫురత్తోరణాం
చితవీథీశతచత్వరంబున మణిశ్రేష్ఠోజ్జ్వలత్కందుక
స్థితహస్తుం డయి సోదరాదియుతుఁడై స్త్రీలోలనేత్రోత్సవా
ర్పితుఁడై నిత్యముఁ గ్రీడల న్వెలఁగునా శ్రీరాము సేవించెదన్.

తా. రత్నాలతోరణాలతో నొప్పుచుఁ బ్రకాశించు పలువీథులుగల అయోధ్య లో, ప్రాంగణమునందు, మిగుల సంతసమును గలిగించు భరతాదులను సహచరులతో సానందముగా, హస్తగతములును, మిగులఁ బ్రకాశించునవియు, పురస్త్రీల కన్నుల కానందమును గలిగించునవియు నగు రత్నాలబంతులతోఁ బ్రతిదినము నాడుచుండెడివాఁడును పూజ్యుఁడును నగు రాముని సేవించుచుందును.

శ్లో. సాకేతే కనకాద్రిశృంగసదృశే కల్పద్రుమై రావృతే
వైడూర్యాదిమణీంద్రకాంతిఘటితే దేవేంద్రనీలోజ్జ్వలే,
కుర్వంతం మణిభూషణౌ మణిగృహే మాణిక్యపీఠే భజే
పుత్రౌ మన్మథసుందరౌ కుశలవౌ సంసేవ్యపాదౌ జనైః. ౬

మ. ప్రకటాయోధ్యను మేరుశృంగనిభమై భవ్యామరానోకహ
ప్రకరప్రావృతమై మణిస్థగితమై రంజిల్లుసద్మంబునం
దకలంకం బగురత్నపీఠి సుమణిస్తోమోజ్జ్వలద్భూషణుల్
స్ఫుటకాంతిఁ దనయుల్ శ్రీరాముఁడు గాంచెదన్.

తా. అయోధ్యయందు మేరుపర్వత శిఖరముతో సమానమైనదియు, కల్పవృక్షములచే నావరింపఁబడినదియు, వైడూర్యము మొదలైన మణిశ్రేష్ఠముల కాంతులచేఁ గూర్పఁబడినదియు, ఇంద్రనీలములచేఁ బ్రకాశించునదియు నగు రత్నగృహమందలి రత్నాసనమునందున్నవాఁడును, మన్మథునివలెఁ జక్కనివారును, జనులచే సేవింపఁదగు పాదములుగలవారును, పుత్రులును, అగు కుశలవులను మణులతోడి భూషణములుగలవారినిగాఁ జేయుచుండువాఁడును అగు రాముని సేవించెదను.

శ్లో. సాకేతే జననీకరార్పితలసత్కస్తూరికాసుందరే
ఫాలే మౌక్తికజాలకం శశినిభం స్వర్ణాంకితం వర్తులమ్,
చూడాలంబిమనోజ్ఞహారకలితం బిభ్రాణ మత్యుజ్జ్వలం
రామం కోసలపుత్రికావరసుతం సీతాసమేతం భజే. ౭

మ. నుదుటన్ గస్తురిబొట్టు తల్లి యునుపన్ ♦ ముక్తాలలామంబు ప
ర్వదినేందూజ్జ్వల మై సువర్ణమయ మై ♦ రంజిల్ల సాకేతస
త్సదనుం డై రమణీయహారధరుఁ డై ♦ స్వస్థానుఁ డై భక్తలో
లదయాళుం డగుకౌసలేయుఁ గొలుతున్ ♦ లక్ష్మీశురామప్రభున్.

తా. అయోధ్యయందు, తల్లిచేతిచే నుంచఁబడి ప్రకాశించు కస్తూరితిలకముచేఁ జక్కనైన నుదుటను చంద్రునితో సమానమైనదియు, బంగారుచేఁ జిహ్నితమైనదియు, గుండ్రనైనదియు, జుట్టునందు వ్రేలుచుఁ జక్కనైనదియు నగు హారముతోఁ గూడినదియు, మిక్కిలి ప్రకాశించునదియు నగుముత్యాలజాలకమును భరించుచున్నవాఁడును, కౌసల్యకుమారుఁడును, సీతాసహితుఁడును అగు రాముని సేవించెదను.

శ్లో. సాకేతే సరయూజలేఽతివిమలే ప్రోత్ఫుల్లపద్మాంచితే
దివ్యస్త్రీశతకోటినృత్యరుచిరే స్వర్గాపగాసుందరే,
పశ్యంతీషు సురాంగనాసు శపథం క్రీడంత ముర్వీసుతా
బాహుభ్యాం విమలోదకేన రుచిరం సీతాసమేతం భజే. ౮

మ. అమలం బై వికచాబ్జ మై దివిజక♦న్యాజాలలీలార్హ మై
యమరద్వీపవతీసమానసరయూ♦ప్రాదిన్ సురస్త్రీసమూ
హములన్ గాంచ సభార్యుఁ డై కరములం♦ దంభోవిహారంబుచి
త్తము రంజిల్లఁగఁ జేయురాఘవు నయో♦ధ్యానాథు సేవించెదన్,

తా. అయోధ్యలో, మిక్కిలి స్వచ్ఛమైనదియు, వికసించినపద్మములతో ఒప్పునదియు, లెక్కకు మిక్కిలియగు దేవతాస్త్రీల నాట్యముచే సొగసయినదియు, మందాకినివలె సుందరమైనదియు నగుసరయూనదీజలములో, దేవతాస్త్రీలు చూచుచుండఁగా, పంతముతోఁగూడుకొన్నట్టుగా, సీతచేతులచేతను జల్లఁబడుచుండెడి నిర్మలోదకముచేఁ గ్రీడించువాఁడును, అనఁగా సీతతో జలక్రీడలాడువాఁడును, చక్కనివాఁడును, సీతాసహితుఁడును అగు రాముని సేవింతును.

శ్లో. కదా సురతరుస్థలే కనకమంటపే పుష్పకే
వరాసన ముపేయుషీ వసుదళారవిందోజ్జ్వలే,

కరేణ హృదయస్పృశా కలితముద్రచిన్ముద్రికా
మమ స్ఫురతు వాసనా మనసి బద్ధవీరాసనా.　　　౯

మ. ఒకకాలంబునఁ గల్పశాఖికడఁ జెన్నొప్పారుసౌవర్ణర
త్నకసన్మందిరమధ్యహేమదళపద్మభ్రాజితం బైన పు
ష్పకమధ్యంబున రత్నపీఠి నిజవత్సన్యస్తహస్తుండు తా
రకచిన్ముద్రకరాంబుజుండు విబుధారాధ్యుండు వీరాసనుం
డకలంకుం డగురామచంద్రుఁడు మదీయాత్మస్థలిన్ భాసిలున్.

తా. కల్పవృక్షముక్రిందను, బంగారుమండపముపైని, ఎనిమిది రేకులఁగల పద్మముచేఁ బ్రకాశించు పుష్పకమందలి శ్రేష్ఠమయిన సింహాసనమును పొందినదియు, హృదయస్థానమును స్పృశించు హస్తముచేతను కూర్పఁబడిన జ్ఞానముద్రగలదియు, కూర్పఁబడిన వీరాసనముగలదియు నగు శ్రీరామరూపమయిన వాసన నామనసునం దెప్పుడు స్ఫురించునోకదా?

శ్లో. నదీరమణబంధనం మతిమతా ముదారం ధనం
జగత్సతతనందనం సకలకామనిష్యందనమ్,
విలిప్తహరిచందనం వినుతయాతుసంక్రందనం
భజామి రఘునందనం పవననందనస్యందనమ్.　　　౧౦

ఉ. చందనచర్చితుండు రఘుసత్తముఁ డంబుధిబంధనుండు సం
క్రందనవందితుండు శ్రితరాజియుదారధనుండు సంతతా
నందుఁడు గంధవాహప్రియనందనవాహనుఁ డిష్టదాయి పౌ
రందరనీలవర్ణుఁ డగురాముపదాబ్జము లాశ్రయించెదన్.

తా. సముద్రుని బంధించినవాఁడును, పండితులకు గొప్పధనమయినవాఁడును, లోకముల నెల్లప్పుడును ఆనందింపఁజేయువాఁడును, ఎల్లవారికోరికలను ప్రవహింపఁజేయువాఁడును, పూయఁబడినహరిచందనముగలవాఁడును, స్తోత్రముచేయు విభీషణదేవేంద్రులు గలవాఁడును, ఆంజనేయుఁడు రథము గాఁగలవాఁడును అగు రఘునందనుని రాముని సేవించెదను.

శ్లో. రక్తాంభోరుహలోచనం కువలయశ్యామం కపోలే ధనుః
కోటిన్యస్తకరాంబుజం ధృతతనుత్రాణం జటామండితమ్,
జేతారం ఖరదూషణత్రిశిరసా మాబద్ధగోధాంగుళి
త్రాణం మార్గణపూర్ణతూణయుగళం కోదండరామం భజే.　　　౧౧

మ. శరసంపూర్ణనిషంగి యై కవచి యై ♦ శ్యామాంగుఁ డై విశ్వసృ
డ్గురుఁ డై శోణసరోజనేత్రయుగుఁ డై ♦ గోధాంగుళిత్రాణుఁ డై
ఖరముఖ్యాసురయూథసంహరణుఁ డై ♦ కాండాసనాగ్రస్ఫుర
ద్గురుహస్తుం డగునాజటిన్ గొలిచెదన్ ♦ కోదండరామప్రభున్.

తా. ఎఱ్ఱఁదామరలవంటికన్నులుగలవాఁడును, కలువవలె నల్లనివాఁడును, చెక్కిలియందలి ధనుష్కోటియందుంచఁబడిన హస్తపద్మముగలవాఁడును, ధరింపఁబడిన కవచము గలవాఁడును, జటలచే నలంకరింపఁబడిన వాఁడును, ఖర-దూషణ-త్రిశిరస్కులను జయించినవాఁడును, కట్టఁబడినగోధాంగుళిత్రాణముగలవాఁడును, బాణములతో నిండిన - అమ్ములపొదులుగలవాఁడును, అగు కోదండరాముని సేవించెదను.

శ్లో. శ్రీమత్కల్పద్రుమూలే సకలమణిమయే మండపే పుష్పకాఖ్యే
తన్మధ్యే సూర్యబింబద్యుతి సరసిరుహే శోభమానాష్టపత్రే,
పశ్యన్నిష్టాంగదీప్త్యా జనకతనయయా వామభాగోపసేవ్య
స్సౌమిత్రిం భానుపుత్రం పవనసుతయుతం పాతుమాం రామచన్ద్రః.

చ. సురతరుమూలనూత్నమణి♦శోభితమండపమధ్య పుష్పకాం
తరరవిదీపితాష్టదళ♦తామరసాంతరవాసి యై ధరా
వరసుత వామభాగమున ♦ భాసిల లక్ష్మణవాయుజాదిస
త్పురుష సమర్చితుం డగుచు ♦ భూపతిరాముఁడు నన్నుఁ బ్రోవుతన్.

తా. శ్రీమంతమయిన కల్పవృక్షముక్రిందను, సర్వరత్నమయమును పుష్పకమను పేరు గల మండపమున, దాని నడుమను, సూర్యబింబమువంటి కాంతి గలదియు, శోభించుచున్న యెనిమిదిరేకులుగలదియునగు పద్మమునందుఁ గూర్చున్నవాఁడై, ఇష్టమయిన దేహకాంతిగల సీతచేతను ఎడమవైపున సేవింపఁబడినవాఁడై, హనుమంతుని లక్ష్మణుని, సుగ్రీవుని చూచుచున్న రామచంద్రుఁడు నన్ను రక్షించునుగాక.

శ్లో. వినీలజలదోపమం విమలచంద్రబింబాననం
విచిత్రమణికుండలం వికచపుండరీకేక్షణమ్,
విభిన్నదనుజాధిపం విధృతబాణబాణాసనం
విభీషణవరప్రదం విజయరామ మీడే నిశమ్. ౧౩

మ. హరినీలాంబుదగాత్రుఁ దామరసప♦త్త్రాక్షున్ శరచ్చంద్రభా
సురవక్త్రున్ మణికుండలాంచితు ధను♦స్తూణీరబాణోజ్జ్వలున్

సురవిద్వేషణపోషణాంతకు మునిస్తుత్యుఁ దశగ్రీవసో
దరసమ్మోదవిధాయకుఁ వరదు సీతారాముఁ జింతించెదన్.

తా. నీలమేఘముతో సమానుఁడును, నిర్మలమయినచంద్రబింబమువంటి మొగముగలవాఁడును, ప్రకాశించు మరత్నకుండలములుగలవాఁడును, వికసించిన పుండరీకములవంటికన్నులుగలవాఁడును, రావణుని జయించినవాఁడును, బాణమును, ధనుస్సును ధరించినవాఁడును, విభీషణునికి వరముల నిచ్చినవాఁడును, అగువిజయరాముని నుతించెదను.

శ్లో. రాజద్రాజీవనేత్రం రఘుకులతిలకం రంజితాశేషలోకం
వామాంకారూఢసీతం వరశరధనుషం కుండలోద్దీప్రగండమ్,
శ్యామం శాంతం ప్రసన్నం దరహసితముఖం వజ్రసింహాసనస్థం
రామం రాజత్కిరీటం రవిశతవిశదం రాజరాజేశమీడే. ౧౪

చ. సరసిజనేత్రుఁ జాపధరు శాంతుఁ బ్రసన్ను దరస్మితాస్య భా
స్కరకులు లోకరంజితుఁ బ్రకాశకిరీటు సువర్ణకుండలున్
ధరణిసుతావలోకనుఁ బతంగశతోజ్జ్వలు వజ్రపీఠుఁ గం
ధరనిభనీలు రాజవరు దాశరథిన్ శరణంబు వేఁడెదన్.

తా. ప్రకాశించు పద్మములవంటికన్నులుగలవాఁడును, రఘువంశమునకుఁ దిలకప్రాయుఁడును, ఎల్లలోకములను రంజింపఁజేయువాఁడును, ఎడమతొడపైని గూర్చున్న సీతగలవాఁడును, శ్రేష్ఠమయిన బాణములు, ధనుస్సుగలవాఁడును, కుండలములచేతను ప్రకాశించుచెక్కులు గలవాఁడును, చామనచాయవాఁడును, శాంతుఁడును, ప్రసన్నుఁడును, చిఱునగవుతోడిమొగముగలవాఁడును, వజ్రాల సింహాసనముపైని గూర్చున్నవాఁడును, ప్రకాశించు కిరీటముగలవాఁడును, నూఱుసూర్యులవలెఁ బ్రకాశించువాఁడును, రాజాధిరాజులకుఁ బ్రభువును అగురాముని స్తుతించెదను.

శ్లో. భద్రవ్యాఖ్యానముద్రాం కరసరసిరుహే దక్షిణే ధారయంతం
సవ్యే జానున్యుదారం కరమపిచ ముదా ధారయంతం స్ఫురంతమ్,
పశ్యంతం వామభాగే కరధృతకమలాం చిత్రభూషావిశేషాం
వైదేహీం కాంచనాభాం స్తనభరనమితాం భావయే రామచంద్రమ్.

మ. ఒకహస్తాబ్జము జానుసంధి నిచి వేఱొక్కంట వ్యాఖ్యానము
ద్ర కరం బూని సువర్ణవర్ణధృతిపక్ష్మన్ జిత్రభూషాన్వితన్
బ్రకటోరఃస్థలజాతనమ్ర యగుభార్యన్ దాపలం గాంచుతా
రకనామున్ రవికోటిధాముఁ దగు శ్రీరామున్ బ్రశంసించెదన్.

తా. కుడిదియగు హస్తపద్మమందు మంగళకరమయిన వ్యాఖ్యానముద్రను ధరించుచున్నవాఁడును, ఎడమ మోఁకాలిపయిని గొప్పదియగు హస్తమును ధరించుచున్నవాఁడును, సంతోషముచేతను ప్రకాశించుచున్నవాఁడును, ఎడమభాగమునందున్నదియు, చేతఁ బట్టుకోఁబడిన పద్మముగలదియు, చిత్రములయిన భూషావిశేషములు గలదియు, బంగారువలె నొప్పుచుండునదియు, స్తనభారముచేతను వంగినదియు నగు సీతను చూచుచుండువాఁడును, అగు శ్రీరామచంద్రుని భావించెదను.

శ్లో. విబుధవిటపిమూలే జానకీలక్ష్మణాభ్యాం
సహిత మనిలవేగం బాణ మాదాయ చాపమ్,
బహుశరపటుతూణం రమ్యపుష్పోపహారం
విబుధభరణచిత్తం చింతయే రామచంద్రమ్. ౧౬

మ. అమరాగస్థలి ధారుణీతనయతోఁ హర్షంబునన్ గూడి స
త్సుమదామాంచితుఁడై యనేకశరసంశోభానిషంగాస్త్రుఁడై
యమరత్రాణధురీణుఁడై పవనవేగాజిహ్మగోగ్రాస్త్రుఁడై
కమనీయాకృతి యైనరామధరణీకాంతున్ మదిన్ గొల్చెదన్.

తా. కల్పవృక్షముక్రిందను సీతాలక్ష్మణులతోఁ గూడి యుండువాఁడును, వాయువేగముగల బాణమును, ధనుస్సును, అనేకములయిన బాణములచేతను సమగ్రమయిన అమ్ములపొదిని స్వీకరించియుండువాఁడును, చక్కనిపుష్పముల కానికలుగలవాఁడును, విబుధులను భరించుటయందు మనస్సుగలవాఁడును అగు శ్రీరామచంద్రుని చింతనచేయుదును.

శ్లో. జానాతి రామ తవ తత్త్వగతిం హనూమాన్
జానాతి రామ తవ సఖ్యగతిం కపీశః,
జానాతి రామ తవ యుద్ధగతిం దశాస్యో
జానాతి రామ ధనదానుజ ఏవ సత్యమ్. ౧౭

ఉ. తావకమిత్రభావమును తామరసాప్తసుతుం డెఱుంగు మీ
పావనతత్త్వలక్షణము పావకమిత్రసుతుం డెఱుంగు ధా
త్రీవర నీదుసంగరగతిన్ దశకంఠుఁ డెఱుంగు భక్తలో
కావన నీదుసత్యము దశాస్యునితమ్ముఁ డెఱుంగు రాఘవా.

తా. రామా! నీయథార్థమయినగతిని హనుమంతుఁ డెఱుఁగును. రామా! నీయొక్క స్నేహముసంగతిని సుగ్రీవుఁ డెఱుఁగును. రామా! నీయుద్ధముసంగతి రావణుఁ డెఱుఁగును. రామా! నీసత్యమును కుబేరునితమ్ముఁడు విభీషణుఁడే యెఱుఁగును.

శ్లో. హే రామ హే రమణ హే జగదేకవీర
హే నాథ హే రఘుపతే కరుణాలవాల,
హే జానకీరమణ హే జగదేకబంధో
మాం పాహి దీన మనిశం కృపణం కృతఘ్నమ్. ౧౮

శా. ఓరామా జగదేకవీర రమణా యోజానకీనాయకా
యోరాజేంద్ర కృపాలవాల వరదా యోవిశ్వవిశ్వావనా
యోరాజీవదళాక్ష యోరఘుపతీ యోనాథ మన్నింపు నా
నేరం బేను గృతఘ్నుఁడన్ గృపణుఁడన్ నిన్నే మది న్నమ్మితిన్.

తా. ఓరామా! ఓరమణా! ఓ జగదేకవీరా! ఓనాథా! ఓరఘుపతీ! ఓ దయాధారమా! ఓ సీతారమణా! ఓ జగదేకబాంధవా! దీనుఁడను, కృపణుఁడను, కృతఘ్నుఁడను, అగు నన్ను నెల్లప్పుడును రక్షించుము.

శ్లో. అయోధ్యానాథ రాజేంద్ర సీతాకాంత జగత్పతే!
శ్రీరామ పుండరీకాక్ష రామచంద్ర నమోఽస్తు తే. ౧౯

మ. స్థిరసాకేతపురాధినాధునకు ధాత్రీపుత్రికాథర్తకున్
ధరణీజేంద్రునకున్ జగత్పతికి దైత్యధ్వంసికిన్ నవ్యవి
స్ఫురితాంభోరుహపత్రనేత్రునకుఁ దేజోరాశికిన్ బాపని
స్తరికిన్ శ్రీరఘురామచంద్రునకు నశ్రాంతంబు నే మ్రొక్కెదన్.

తా. అయోధ్యానాథా! రాజేంద్రా! సీతాకాంతా! జగత్పతీ! శ్రీరామా! పుండరీకాక్షా! రామచంద్రా! నీకు నమస్కారమగుఁగాక.

శ్లో. దక్షిణే లక్ష్మణో ధన్వీ వామతో జానకీ శుభా,
పురతో మారుతి ర్యస్య తం నమామి రఘూత్తమమ్. ౨౦

ఉ. దాపట జానకీసతి ముదంబున నుండఁగ దక్షిణంబునన్
జాపముఁ దాల్చి లక్ష్మణుఁడు సన్నుతిఁ జేయఁ బురోపకంఠమం
దాపవనాత్మజుండు వినయంబునఁ గొల్వఁ జెలంగునట్టిధా
త్రీపరిపాలశీలునకు శ్రీరఘురామున కేను మ్రొక్కెదన్.

తా. ఎవనియొక్క కుడివైపున ధనుర్ధరుఁడయినలక్ష్మణుఁడును, ఎడమవయిపున శుభస్వరూపురాలగు సీతయు, ఎదుటను ఆంజనేయుఁడును ఉందురో వానిని రఘువంశశ్రేష్ఠుఁడగురాముని నమస్కరించుచుందును.

శ్లో. రామం రాక్షసమర్దనం రఘుపతిం శక్రారివిధ్వంసినం
సుగ్రీవేప్సితరాజ్యదం సురపతేః పుత్రాంతకం శార్ఙ్గిణమ్,
భక్తానా మభయప్రదం భయహరం పాపౌఘవిధ్వంసినం
సీతాసేవితపాదపద్మయుగళం రామం భజే శ్యామలమ్. ౨౧

శా. రాముఁ రాక్షసమర్దనున్ రఘుపతిన్ రాజేంద్రుఁ బాపాపహున్
శ్యామాంగున్ రవిజేప్సితున్ వరదు భక్తార్తిఘ్ను శార్ఙ్గిన్ బరం
ధాముఁ వాలివిమర్దనున్ ధరణిజాతాసేవితాంఘ్రిద్వయున్
శ్రీమంతున్ భయసంహరున్ గొలిచెదన్ శ్రీరామచంద్రప్రభున్.

తా. రాక్షసులను మర్దించువాఁడును, రఘువంశప్రభువును, ఇంద్రశత్రువగు రావణుని చంపినవాఁడును, సుగ్రీవుని కిష్టమయినరాజ్యము నిచ్చినవాఁడును, ఇంద్రుని కొడుకగువాలిని చంపినవాఁడును, శార్ఙ్గమను ధనుస్సుగలవాఁడును, భక్తులకభయ మిచ్చువాఁడును, భయమును హరించువాఁడును, పాపసమూహమును ధ్వంసముచేయు వాఁడును, సీతచేతను సేవింపఁబడుపాదపద్మముల జంటగలవాఁడును, నల్లనివాఁడునగు రాముని సేవించెదను.

శ్లో. భవభయహర మేకం భానుకోటిప్రకాశం
కరధృతశరచాపం కాలమేఘావభాసమ్,
కనకరుచిరవస్త్రం రత్నవత్కుండలాఢ్యం
కమలవిశదనేత్రం సానుజం రామ మీడే. ౨౨

చ. భవభయమోచనున్ వికచపంకజలోచనుఁ గాంచనాంబరున్
రవిశతకోటితుల్యు మణిరంజితకుండలకర్ణయుగ్ము రా
జవరలలాము హస్తధృతచాపశిలీముఖుఁ గాలమేఘభా
సి విమలు సానుజున్వరదు శ్రీరఘురాము సమాశ్రయించెదన్.

తా. సంసారభయమును పోఁగొట్టువాఁడును, అద్వితీయుఁడును, కోటిసూర్యులకాంతి గలవాఁడును, చేతులయందుఁ బట్టుకోఁబడినబాణములు ధనుస్సుగల వాఁడును, వర్ష కాలమేఘమువలెఁ బ్రకాశించువాఁడును, బంగారుచేఁ బ్రకాశించు వస్త్రముగలవాఁడును, రత్నములుగలకుండలములచే నొప్పుచుండువాఁడును, పద్మములవలె నిర్మలములైన కన్నులుగలవాఁడును, తమ్మునితోఁ గూడియుండువాఁడును అగురాముని నుతించెదను.

శ్లో. రామం శ్యామపయోదనీల మమలం రాజీవనేత్రం సదా
హల్యాశాపనివారణ ప్రణయిపాదాంభోజ మూర్వీశ్వరమ్,

విద్యుత్కోటిసహస్రదీధితిలసత్కోటీర మత్యుజ్జ్వలం
ధ్యాయే తారకనామ మీశ్వరసఖం దైతేయవంశాపహమ్. ౧౩

మ. మునికాంతాగతశాపమోక్షణపదాం♦భోజాతుఁ బ్రావృడ్ఘనా
ఘనగాత్రుఁ బ్రవికచాబ్జనేత్రు గిరిజా♦కాంతాప్తు దైత్యారిఁ బా
వనవిద్యుచ్ఛతకోటిదీప్తమకుట♦భ్రాజోత్తమాంగుం జనా
ర్దనునిం దారకనాము రాము నియతిన్♦ధ్యానింతు నశ్రాంతమున్

తా. నీలమేఘమువలెనే నల్లనివాఁడును, నిర్మలుఁడును, పద్మములవంటికన్నులుగలవాఁడును, అహల్యశాపమును నివారించుటయందుఁ బరిచయముగల పాదపద్మముగలవాఁడును, భూమికిఁ బ్రభువును, లెక్కకుమిక్కిలియగు మెఱపులకాంతులతోఁ బ్రకాశించుకిరీటము గలవాఁడును, దివ్యాస్త్రములచేఁ బ్రకాశించువాఁడును, తరింపఁజేయు పేరుగలవాఁడును, శివునికి స్నేహితుఁడును, రాక్షసవంశమును గొట్టినవాఁడు నగురాముని ధ్యానించెదను.

శ్లో. దశరథసుత మీశం దండకారణ్యవాసం
శతమఖమణినీలం జానకీప్రాణలోలమ్,
సకలభువనమోహం సన్నుతాంభోదదేహం
బహుళనుతసముద్రం భావయే రామభద్రమ్. ౧౪

చ శతమఖరత్ననీలఘన♦సన్నిభగాత్రుని దండకాటవీ
స్థితు జనకాత్మజాధిపు న♦దీపతిసన్నుతు విశ్వమోహనున్
క్షితిపతి నీశ్వరేశ్వరునిఁ♦ జిన్మయు దాశరథిన్ దయానిధిన్
వితతచరిత్రు సత్యు రఘు♦వీరుని సంతత మాశ్రయించెదన్.

తా. దశరథునికుమారుఁడును, ప్రభువును, దండకారణ్యమునందున్న వాఁడును, ఇంద్రనీలమణివలె నల్లనివాఁడును, సీతప్రాణములయందు దాసగలవాఁడును, ఎల్లలోకములను మోహింపఁజేయువాఁడును, మంచి మేఘమువంటి శరీరము గలవాఁడును, పలువిధముల నుతించినసముద్రముగలవాఁడును, అగురామభద్రుని భావించుచుందును.

శ్లో. సరయూతీరవనే లతానివసనే సద్రత్నవేదీతలే
సుమపర్యంకతలే విదేహసుతయా సార్ధం పరిక్రీడతః,
కస్తూరీఘనసారచందనమిళద్గంధోల్లసత్పావనీ
పాయన్మార్తి రనామయా రఘుపతేర్భద్రాత్మికా నోఽనిశమ్. ౧౫

మ. సరయూతీరవనిన్ లతాగృహమునన్ ♦ సద్రత్నవేదీస్థలిన్
విరిశయ్యన్ జనకాత్మజాసహితుఁడై ♦ వేడ్కన్ లసచ్చంద్రక

స్తురిసంయుక్తసుగంధలేపనమునన్ ♦ శోభిల్లి క్రీడించు సుం
దరసన్మూర్తి యనామయుండు రఘునా♦థస్వామి నన్ బ్రోవుతన్.

తా. సరయూనదిగట్టునిఁది వనమునందలి పొదరింటిలో మంచిరత్నముల యరుగుపైని పూఁబాన్పున సీతతోఁగూడఁ గ్రీడించుచున్నవాఁడగు రఘుపతిరాముని యొక్క, కస్తూరి- కర్పూరము- హరిచందనము మేళవింపఁ బడినగంధముచేఁ బ్రకాశించునదియు, పవిత్రమయినదియు, నిరామయమును, మంగళస్వరూపమును ఐనశరీరము రక్షించుఁగాక.

శ్లో. వైదేహీప్రియవల్లభం విజయినం వాతాత్మజాధీశ్వరం
వాణీవారిధివానరాదివినుతం వందారుమందారకమ్,
విశ్వామిత్ర వసిష్ఠ వాసవ శివా వాణీశశశ్వన్నుతం
దేవేశం వినతాత్మజాభివినుతం వందే సదా రాఘవమ్. ౨౬

మ. ధరణీజాప్రియవల్లభుఁ జయకరున్ ♦ దాసామరానోకహున్
గరుడాంభోధి సరస్వతీ ప్లవగ సం♦ఘస్తోత్రు బ్రహ్మేశ ని
ర్జరనాథాత్రి వసిష్ఠ గార్గ్యముని వి♦శ్వామిత్ర సంసేవితున్
వరదున్ రాఘవు వాయుపుత్రవిభు గీ♦ర్వాణేశ్వరున్ గొల్చెదన్.

తా. సీతకుఁ బ్రియవల్లభుఁడును, జయముగలవాఁడును, ఆంజనేయప్రభువును, సరస్వతి- సముద్రుఁడు- వానరులు మొదలగువారిచేఁ గొనియాడఁ బడినవాఁడును, నమస్కరించువారికిఁ గల్పవృక్షమును, విశ్వామిత్రుఁడు, వసిష్ఠుఁడు, ఇంద్రుఁడు, పార్వతి, బ్రహ్మ అనువీరిచే నెల్లప్పుడును గొనియాడఁబడువాఁడును, దేవతలకుఁ బ్రభువు, గరుత్మంతునిచే నుతింపఁబడువాఁడును, అగురాముని సదా నమస్కరించెదను.

శ్లో. విశాలనేత్రం పరిపూర్ణగాత్రం సీతాకళత్రం సురవైరిజైత్రమ్,
జగత్పవిత్రంపరమాత్మతంత్రం శ్రీరామచంద్రంప్రణమామిచిత్తే.

చ. వికసితపుండరీకదళ♦విస్తృతనేత్రు జగత్పవిత్రు సే
వకనుతిపాత్రు నీలఘన♦వర్ణసుగాత్రు సురారిజైత్రుఁ దా
రకుఁ బరమాత్మతంత్రు రఘు♦రాము ధరాధిపతిన్ విదేహభూ
పకతనయాకళత్రు రహి♦స్వాంతమునందు నమస్కరించెదన్. ౨౭

తా. విశాలములయిన కన్నులుగలవాఁడును, పరిపూర్ణమయిన శరీరముగలవాఁడును, సీత భార్యగాఁగలవాఁడును, రావణుని జయించినవాఁడును, లోకములను పవిత్రముగఁ జేయువాఁడును, పరమాత్మతంత్రుఁడును అగుశ్రీరామచంద్రుని మనసున మ్రొక్కెదను.

శ్లో. సౌమిత్రిమానార్ణవపూర్ణచంద్ర సీతాలసల్లోచనపూర్ణచంద్ర!
సురారివక్త్రాంబుజపూర్ణచంద్ర సంరక్ష మాంరాఘవరామచంద్ర!

చ. ధరణికుమారికాక్షికుముదప్రమదప్రదపూర్ణచంద్రుఁ డా
సురవిసరాననాంబురుహసోముఁడు లక్ష్మణభవ్యమానసా
గరపరిపూర్ణచంద్రుఁడు జగత్పరిపూరితకీర్తిసాంద్రుఁ డం
బరమణివంశచంద్రుఁ డసమానుఁడు రాముఁడునన్నుఁబ్రోవుతన్.

తా. లక్ష్మణుని మానసమనెడి సముద్రమునకుఁ బున్నమచంద్రుఁడవును, సీత యొక్క ప్రకాశించుకన్నులకుఁ బున్నమచంద్రుఁడవును, రాక్షసులముఖములనెడిపద్మములకుఁ బూర్ణచంద్రుఁడవును, అగురాఘవా! రామచంద్రా! నన్ను సంరక్షించుము.

శ్లో. యస్య కించిదపి నో హరణీయం కర్మ కించిదపి నాచరణీయమ్,
రామనామచ సదా స్మరణీయం లీలయా భవజలంతరణీయమ్. ౨౯

ఉ. ధారుణి నేమహాత్మునవతారసుకర్మలు పోవిడంగరా
దేరికి నన్యకర్మముల నించుక సేయుట పాడి గాదు దు
ర్వారదురంతపాపజలరాశిఁ దరింపఁగ హేతువైనయా
శ్రీరఘురామనామము స్మరింపఁదగుఁ బరమాత్మసిద్ధికిన్.

తా. ఎవనికిఁ గొంచెమయినను హరింపఁదగినది లేదో, ఎవనికిఁ గొంచెమైనను ఆచరింపఁదగినది లేదో వానిచేతను సదా రాముని నామము స్మరింపఁదగినది. విలాసముగా సంసారసముద్రము దాటఁదగినది. అనఁగా, రామనామస్మరణము చేయువారి కేమిచేయకున్నను మోక్షము గలుగుననుట.

శ్లో. రంగమాణ మభితో గృహాంగణే భృంగనీలమలకావృతాననమ్,
మంగళప్రదమమంగళాపహం సంగృణే దశరథాత్మజం హృది. ౩౦

చ. అళిసముదాయనీలచికురావృతవక్త్రసరోజుఁడై సము
జ్జ్వలభవనాంగణప్రకటసంతతసంచరణాఢ్యుఁడై యమం
గళపరిహారుఁడై లలితకాంచనభూషణభూషితాంగుఁడై
యలరినరాఘవుఁ దశరథాత్మజుఁ జిత్తమునందు నిల్పెదన్.

తా. గృహాంగణమందంతటను బ్రాఁకుచుండువాఁడును, తుమ్మెదవలె నల్లని వాఁడును, ముంగురులచేనావరింపఁబడిన మొగముగలవాఁడును, మంగళములను గలిగించువాఁడును, అమంగళములను తొలఁగించువాఁడును అగుదశరథుని కుమారుని రాముని మనస్సునందు స్మరించెదను.

శ్లో. దనుజతిమిరభానుం తాపసైశ్చింత్యమానం
శమితకలుషవారం సేవకే దుష్టదూరమ్,

దళితవిషమసాలం దండితారాతిజాలం
ప్రణతశిఖరిశత్రుం భవ్యపాథోధగాత్రమ్. 3౧

మ. దనుజధ్వాంతసరోజమిత్రు సురనా♦థస్తోత్రు యోగీంద్రస
న్మునిసంభావితు సప్తతాళతరుని♦ర్మోకాస్త్రు విద్వేషిత
ర్జను నీలాంబుదగాత్రుఁ గల్మషగిరీం♦ద్రచ్ఛేదదంభోళి దు
ర్జనసంహారుఁ గృపాసముద్రుఁ డగు శ్రీ♦రామప్రభుఁ గొల్చెదన్.

తా. రాక్షసులనెడిచీఁకటికి సూర్యుఁడును, తాపసులచేతను చింతింపఁబడుచుండువాఁడును, భక్తులయందలిపాపముల సమూహమును శాంతినిపొందించువాఁడును, దుష్టులకు దూరమం దుండువాఁడును, ఏడుచెట్లను విఱుగఁగొట్టినవాఁడును, శత్రుసమూహమును శిక్షించినవాఁడును, నమ్రుఁడయిన యింద్రుఁడుగలవాఁడును, చక్కని మేఘమువంటి శరీరముగలవాఁడును అగురాముని స్మరించెదను.

శ్లో. హే గోపాలక హే దయాజలనిధే హే సద్గుణాంభోనిధే
హే దైత్యాంతక హే విభీషణదయాపారీణ హే భూపతే,
హే వైదేహసుతామనోజ్ఞవిహృతే హే కోటిమారాకృతే
హే నవ్యాంబుజనేత్ర పాలయ పరం జానామి న త్వాం వినా. 3౨

శా. ఓ దైత్యాంతక యో దయాజలనిధీ ♦ యో ధారుణీపాల యో
వైదేహీపతి యో విభీషణకృపా♦పారీణ గోపాలకా
యో దాసస్తుత శంభుచాపదళనా ♦ యో మన్మథాకార యో
శ్రీదైతా నినుఁ దక్క నన్యులను నేఁ ♦ జింతింపఁ బ్రోవంగదే.

తా. ఓ గోపాలకా! ఓ దయాసముద్రుఁడా! ఓ సద్గుణసముద్రుఁడా! ఓ రాక్షసాంతకా! ఓ విభీషణవిషయమునఁ బూర్ణమయిన దయగలవాఁడా! ఓ భూనాథా! ఓ సీతమనఃపద్మమునందు విహారముగలవాఁడా! ఓ కోటిమన్మథులవంటి యాకారముగలవాఁడా! ఓ వికసించినపద్మములవంటి నేత్రములుగలవాఁడా! నన్నుఁ బాలింపుము. నిన్ను విడిచి యితరుల నెఱుఁగను.

శ్లో. సాకేతే ప్రణవాఖ్యరత్నఖచితే సింహాసనే సంస్థితం
విశ్వామిత్రవసిష్ఠగాలవముఖై రాశీర్భి రంచజ్జనైః,
పూజ్యం పార్శ్వగతాబ్జచారునయనా విద్యుచ్చలచ్చామరం
వందే కోమలసుస్మితాననసమిలాగతావతీర్ణం హరిమ్ 33

మ. తనప్రోలన్ బ్రణవాఖ్యపీఠిఁ జెలువొం♦దన్ నవ్యపంకేరుహా
నన లిర్వంకలఁ జామరద్వయము మం♦దప్రౌఢి వీవన్ జటీ

జను లాశీర్వచనంబు లియ్య ధరణీచక్రావనాసక్తుఁ డై
యనిశంబుఁ దరహాసవక్త్రుఁ డగురామాధీశు సేవించెదన్.

తా. అయోధ్యయందు, ప్రణవమను పేరుగలదై రత్నఖచితమయిన సింహాసనమునఁ గూర్చున్నవాఁడును, విశ్వామిత్రుఁడు- వసిష్ఠుఁడు- గాలవుఁడు మొదలయిన జటాధరులచేతను ఆశీర్వాదములచేఁ బూజ్యుఁడును, ప్రక్కలను నిలువఁబడినవారును, పద్మములవలెఁ జక్కనయినకన్నులుగలవారును అగు స్త్రీలయొక్క మెఱపులవలెఁ జంచలములయిన చామరములు గలవాఁడును, శోభలయిన మంచిచిఱునగవుతోడి మొగముగలవాఁడును, భూమిని రక్షించుట కవతరించినవాఁడును, విష్ణుస్వరూపుఁడును అగురాముని మ్రొక్కెదను.

శ్లో. నిత్యం నిర్జితపంకసంభవమహానేత్రశ్రియం రాఘవం
రామం పార్వణచంద్రచారువదనం దిక్పాలకై స్సేవితమ్,
కర్పూరాగరుచందనార్ద్రహృదయం మందారమాలాంచితం
విద్యుత్పుంజనిభాంబరావృతతనుం రామం భజే శ్యామలమ్. ౩౮

చ. విమలనవాంబుజాతదళవిస్తృతనేత్రు దిగీశవందితున్
సుమహితపూర్ణచంద్రనిభసుందరవక్త్రు లసత్తటిల్లతా
సమవసనున్ హృదార్ద్రసితవాసితచందనచంద్రకర్దమున్
రమణ సుపర్వభూజసుమరాజితధాముని రాము నెన్నెదన్.

తా. శాశ్వతుఁడును, పద్మములను జయించిన పెద్దకన్నుల శోభగలవాఁడును, రఘువంశమునఁ బుట్టినవాఁడును, పున్నమనాఁటి చంద్రునివలెఁ జక్కనయిన ముగముగలవాఁడును, దిక్పాలురచేతను సేవింపఁబడువాఁడును, కర్పూరము- అగరు చందనములచేఁ దడిసినహృదయము గలవాఁడును, కల్పవృక్షముల పుష్పమాలచే నొప్పుచుండువాఁడును, మెఱపులగుంపుతో సమానమయినవస్త్రముచే నావరింపఁబడిన శరీరముగలవాఁడును, నల్లనివాఁడును, అగురాముని సేవించెదను.

శ్లో. శ్రీరామః కుశికాత్మజస్య వచనే నాకృష్య బాణాసనం
మారీచం చ సుబాహుకిం శరయుగేనైవాహవే లీలయా,
క్రామన్ సుందరకాకపక్షరుచిర స్సౌమిత్రిణా సంయుతః
పాయాన్నః కమలాసన స్సకరుణః కాలాంబుదశ్యామలః. ౩౯

మ. కడఁకన్ గాధితనూజవాక్యమున నాక్రాంతకోదండుఁ డై
వడి మారీచసుబాహులం దెగడి భవ్యంబందు రంజిల్లు ర

మ్యుఁడు కాలాంబుదగాత్రుఁ డంబుజనిభాస్యుం డుజ్జ్వలత్కాకప
క్షుఁడు సౌమిత్రియుతుండు రాఘవుఁడు కాకుత్స్థుండునన్ బ్రోవుతన్.

తా. విశ్వామిత్రుని మాటచేతను ధనుస్సు నెక్కుపెట్టి యుద్ధమునందు రెండే బాణములచేతను మారీచుని, సుబాహుని, ఆక్రమించినవాఁడును, ఎక్కునిజునపాలచే సొగసైనవాఁడును, లక్ష్మణునితోఁ గూడినవాఁడును, పద్మమువంటి ముఖముగల వాఁడును, దయతోఁ గూడినవాఁడును, వర్షకాలమేఘమువలె నల్లనివాఁడును అగు శ్రీరాముఁడు మమ్ములను రక్షించుఁగాక.

శ్లో. ఆనందరూపం వరదం ప్రసన్నం
సింహేక్షణం సేవకపారిజాతమ్,
నీలోత్పలాంగం భువనైకమిత్రం
రామం భజే రాఘవరామచంద్రమ్. ౩౬

మ. శ్రితమందారము నూత్నరత్నవిలసత్సింహాసనాసీను భా
సితనీలోత్పలమేఘవర్ణుఁ గరుణాసింధున్ ప్రసన్నాననున్
నతపక్షున్ భువనైకమిత్రు నిరతానందస్వరూపున్ సురా
ర్చితు శ్రీరామధరాధినాథు మది నే సేవింతు నిష్ఠాప్తికిన్.

తా. ఆనందమే స్వరూపము గాఁ గలవాఁడును, వరములనిచ్చువాఁడును, ప్రస న్నుఁడును, సింహముకన్నులవంటి కన్నులుగలవాఁడును, సేవచేయువారికిఁ గల్ప వృక్షమును, నల్లగలువవంటి శరీరముగలవాఁడును, లోకములకు ముఖ్యమిత్రుఁడును, రమింపఁజేయువాఁడును, అగురాఘవరామచంద్రుని సేవించెదను.

శ్లో. యుద్ధే వస న్నద్భుత బాణవర్షై
రామః ప్రహారసమయో రజనీచరాణామ్,
రక్షోనుకూలసమయాయ విభీషణాయ
లంకాధిపత్య మదిశ ద్రఘురామచంద్రః. ౩౭

చ. అసురకదంబజన్యమున నద్భుతవిద్యఁ గలంబవృష్టిఁ బెం
పెసఁగఁగ నించి రాక్షసుల నెల్లను గూలిచి రక్షణార్థుఁడై
వెస శరణాగతుం డగువిభీషణు లంకకు రాజుఁ జేసి వో
ల్పెసఁగిన రామచంద్రునకు పేశలగణ్యుని కేను మ్రొక్కెదన్.

తా. రాముఁడు యుద్ధమునందు గన్నవాఁడై కొట్టునప్పుడు రాక్షసులకు, ఆశ్చ ర్యకరమయిన బాణవర్షములచేతను, హానికలిగించెను. రఘువంశీయుండైన రామ

చంద్రుఁడు రక్షించుట కనుకూలమయిన సమయముగల విభీషణునికొఱకు లంకాప్రభుత్వము నిచ్చెను.

శ్లో. వేదాంతగానం స్వకృతైకదానం
హతాభిమానం త్రిదశప్రధానమ్,
గజేంద్రయానం విగతావసానం
శ్రీరామచంద్రం సతతం నమామి. ౩౮

చ. ప్రకటగజాధిరూఢునకు భవ్యునకున్ సకలాగమాంతభ
ర్తకుఁ బరిమాణహీనునకు దానధురీణునకున్ సురాగ్రనే
తకు నభిమానహారికిఁ బతంగకులాంబుధికైరవాధినా
యకునకు రామభూభుజున కాజితనూజున కేను మ్రొక్కెదన్.

తా. వేదాంతములచేతనైన గానముగలవాఁడును, తనచేఁ జేయఁబడిన ముఖ్యగానములు గలవాఁడును, హత- నేను, అను-అభిమానములేనివాఁడును, దేవతలలో ముఖ్యుఁడును, మదగజమువంటి నడకగలవాఁడును, తుదలేనివాఁడును, అగు శ్రీరామచంద్రుని సదా మ్రొక్కుచుందును.

శ్లో. శ్రీరామచన్ద్రం ధృతచాపసాయకం
నీలోత్పలాభం నలినాయతేక్షణమ్,
సౌమిత్రిణా సేవితపాదపంకజం
సీతాసమేతం శరణం భజేఽనిశమ్. ౩౯

ఉ. శ్రీరఘురామచంద్రు సరసీరుహపత్రవిశాలనేత్రు సీ
తారమణీసమేతు జలదప్రవిభాసితనీలగాత్రు శృం
గారవిభూషు దివ్యశరకార్ముకదీప్తకరాబ్జు నూర్మిళా
చారుముఖీపతిప్రణతసత్పదపద్ము సమాశ్రయించెదన్.

తా. ధనుర్బాణములను ధరించినవాఁడును, నల్లకలువవంటి కాంతి గలవాఁడును, పద్మములవలె విశాలములయిన కన్నులుగలవాఁడును, లక్ష్మణునిచేతను సేవింపఁబడు పాదపద్మములు గలవాఁడును, సీతాసమేతుఁడును, అగు శ్రీరామచంద్రుని ఎల్లప్పుడును శరణముగా సేవించెదను.

శ్లో. శ్రీరామచంద్ర కరుణాకర దీనబంధో
సీతాసమేత భరతాగ్రజ రాఘవేశ,
పాపార్తిభంజన భయాతురదీనబంధో
పాపాంబుధౌ పతిత ముద్ధర మా మనాథమ్. ౪౦

చ. హరి రఘురామచంద్ర భర♦తాగ్రజ సత్కరుణాపయోనిధీ
ధరణితనూభవాసహిత ♦ ధార్మిక పాతకిదీనబాంధవా
దురితమహాంధకారహర♦తోయజబాంధవ రాఘువేశ్వరా
తరణికులావతంస దురి♦తాబ్ధినిమగ్నుని నన్నుఁ బ్రోవవే.

తా. దయకు స్థానమయినవాఁడవును, ఓనులకు బంధువవును, సీతతోఁ గూడిన వాఁడవును, భరతున కన్నవును, రఘువంశపురాజులకుఁ బ్రభువవును, పాపముల వలనఁ గలుగు బాధలను గొట్టువాఁడవును, భయాతురులయిన దీనులకు బంధుఁడవును, అగు నో శ్రీరామచంద్రా! పాపసముద్రములోఁ బడియున్నవాఁడను, దిక్కులేని వాఁడను అగునన్నును ఉద్ధరింపుము.

శ్లో. ఇదం శరీరం శ్లథసంధి జర్ఝరం
పతత్యవశ్యం పరిణామపేశలమ్,
కిమౌషధం పృచ్ఛసి మూఢ దుర్మతే
నిరామయం రామకథామృతం పిబ ౪౧

చ. కడు శతసంధిజర్ఝరిత♦గాత్ర మనిత్యము నాయు వల్ప మె
య్యెడఁ బడిపోవునో తెలియ♦ దందుకు దివ్యమహౌషధంబు లే
ర్పడియె నిరామయం బయిన ♦ రామకథామృత మెల్లకాలమున్
జెడక విమూఢతం బడక ♦ శ్రీప్రభు గ్రోలుచు నుండు చిత్తమా!

తా. ఓమూఢుఁడా! ఓరినుర్బుద్ధి! ఈ శరీరము విడిపోయినసంధులుగలది, గనుక నే శిథిలమయినది పరిణామమునందు మృదువయినగితప్పక పడిపోవును. కావున దీనికౌఁ షధ కేమిమందు నడిగెదవు? నిరామయమగు రామకథయనెడి యమృతమును త్రాగుము.

శ్లో. దశముఖగజసింహం దైత్యగర్వాతిరంహం
కదనభయదహస్తం తారకబ్రహ్మశస్త్రమ్,
మణిఖచితకిరీటం మంజులాలాపవాటం
దశరథకులచంద్రం రామచంద్రం భజేఽహమ్. ౪౨

చ. దశరథవంశసాగరసు♦ధాకరు దానవగర్వభంజనున్
దశముఖదంతిసింహమును ♦ తారకబ్రహ్మ మరీంద్రభీతిదున్
శశిసరసీజమిత్రవిల♦సన్మణిసోమకిరీటు మంజుభా
షి శరధితల్పు దాశరథి ♦ శ్రీరఘురాము సమాశ్రయించెదన్.

తా. రావణుఁ డనెడియేనుఁగునకు సింహమును, దైత్యులగర్వమువిషయమున మిక్కిలి వేగముగలవాఁడును, యుద్ధములయందు భయమును గలిగించుహస్తము గలవాఁడును, తారకబ్రహ్మ మనికొనియాడఁబడినవాఁడును, మణులచే ఖచితమయిన కిరీటముగలవాఁడును, మృదువయిన మాటలకుఁ గోఁటయు, దశరథుని కులమున కాహ్లాదము గలిగించినవాఁడును అగు శ్రీరామచంద్రుని నేను సేవించెదను.

శ్లో. లంకావిరామం రణరంగభీమం
రాజీవనేత్రం రఘువంశమిత్రమ్,
కారుణ్యమూర్తిం కరుణాప్రపూర్తిం
శ్రీరామచంద్రం శరణం ప్రపద్యే. ౪౩

మ. అరవిందాయతపత్రనేత్రు రఘువం♦శాంభోధిపూర్ణేందు సం
గరరంగోజ్జ్వలభీము భీమవినుతుం♦ గారుణ్యసన్మూర్తి భా
సురలంకాప్రవిరాము రామధరణీ♦శుం సర్వసర్వంసహా
వరపుత్రీహృదయాంబుజాతతరణిం ♦ వాంఛించి సేవించెదన్.

తా. లంకను విరమింపఁజేసినవాఁడును, అనఁగా నశింపఁజేసినవాఁడును యుద్ధరంగములందు భయంకరుఁడును, పద్మములవంటి కన్నులుఁగలవాఁడును, రఘువంశమునకుమిత్రుఁడును, దయాస్వరూపుఁడును, కరుణయొక్కపూర్తిగలవాఁడును, అనఁగా, దయతో నిండినవాఁడును, అగు రామచంద్రుని శరణుపొందెదను.

శ్లో. రామచంద్ర మనిశం హృదయస్థం
రామ మిందువదనం ప్రవిభాసమ్,
భావయామి నిగమాంతనివాసం
భారతీపతినుతం భవవంద్యమ్. ౪౪

ఉ. శారదపూర్ణచంద్రవిల♦సద్వదనుం రవికోటిభాసితుం
సారసగర్భసన్నుతుఁ బ్ర♦శస్తచరిత్రుని నాగమాంతసం
చారు ధరాధరాధిపతి♦సన్నమితాంఘ్రిని మామకీనహృ
త్సారససంస్థితుం వరదు ♦ దాశరథిం శరణంబు వేఁడెదన్.

తా. నా హృదయమునం దుండువాఁడును, రమింపఁజేయువాఁడును, చంద్రునివంటి మొగముగలవాఁడును, మిగులఁ బ్రకాశించువాఁడును, ఉపనిషత్తులయం దుండువాఁడును, బ్రహ్మచేఁ గొనియాడఁబడువాఁడును, శివునికి నమస్కరింపఁదగువాఁడును, అగు శ్రీరామచంద్రుని ఎల్లప్పుడును భావనఁజేసికొనుచుందును.

శ్లో. కౌమారో రామచంద్రః కమలమృదుపదా శోభయన్భూమిభాగం
మాతుశ్చానందకారీ మరకతనికరాకార ఇందీవరాక్షః,
ఉత్సఙ్గే సన్నివిష్టః పితు రమరవరైః స్తూయమానోపకారో
నానాలంకారభూషస్స్ఫురతు మమసదా మాయయా రామఈశః.

మ. జనకాంకస్థితుఁడై సురాళినుతుఁడై సర్వేశుఁడై మాయియై
జనయిత్రీపరితోషకృన్మరకతచ్ఛాయాంగుఁడై పద్మలో
చనుఁడై కంజమృదుత్వపాదవిలసత్ క్ష్మాభాగుఁడై భవ్యయౌ
వనపూర్వుం డగు రాఘవుం డెపుడు మత్స్వాంతంబునన్ భాసిలున్.

తా. పద్మములవలె మృదువులయిన పాదములచేతను భూభాగమును శోభింపఁజేసినవాఁడును, తల్లి కానందమును కలిగించినవాఁడును, మరకతమణుల కుప్పవంటి యాకారముఁగలవాఁడును, కలువలవంటి కన్నులుఁగలవాఁడును, తండ్రితొడపైని కూర్చున్నవాఁడును, దేవతాశ్రేష్ఠులచేతను కొనియాడఁబడుచున్న ఉపకారములు గలవాఁడును, అనేకములయిన నగలచేత నలంకరింపఁబడినవాఁడును, మాయచేతను రాముఁ డయినవాఁడును, ప్రభువును, కుమారావస్థగలవాఁడును అగు శ్రీరామచంద్రుఁడు నా కెల్లప్పుడును ప్రత్యక్షముగుచుండును గాక.

శ్లో. సన్నద్ధః కవచీ ఖడ్గీ చాపబాణధరో యువా,
గచ్ఛన్మమాగ్రతో నిత్యం రామః పాతు సలక్ష్మణః. ౪౬

చ. నిరతము త్రోవ నేఁగుతఱి నెయ్యముతోడ మదగ్రచారి వై
కర మనురక్తి సుద్ధతను గౌశల మొప్ప సలక్ష్మణుండ వై
శరము శరాసనంబుఁ గవచంబును ఖడ్గముఁ దాల్చి కావవే
తరణికులాబ్ధిసోమ వర తారకనామ శ్రితావనాచ్యుతా !

తా. యుద్ధసన్నద్ధుఁడును, కవచముగలవాఁడును, ఖడ్గముగలవాఁడును, ధనుర్బాణములను ధరించువాఁడును, యువావస్థగలవాఁడును, లక్ష్మణునితోఁ గూడినవాఁడును అగు రాముఁడు ప్రతిదినమును నాముందర నడుచుచున్నవాఁడై నన్ను రక్షించుఁగాక.

శ్లో. సుగ్రీవమిత్రం పరమం పవిత్రం సీతాకళత్రంనవహేమసూత్రమ్,
కారుణ్యపాత్రం శతపత్రనేత్రం శ్రీరామచంద్రం శిరసా నమామి.

చ. పరమపవిత్రుఁ దామరసపత్రవిభాసితనేత్రు ధారుణీ
వరతనయాకళత్రుని విభాకరసంభవమిత్రు నవ్యక

స్ఫురకటిసూత్రునిఁ భువన♦మోహనగాత్రుఁ బలిత్రిపత్రును
స్థిరకిరణాసముద్రు ముని♦సేవితు శ్రీరఘురాముఁ గొల్చెదన్. ౪౭

తా. సుగ్రీవునకు మిత్రుఁడును, పరముఁడును, పవిత్రుఁడును, సీత భార్యగాఁగలవాఁడును, క్రొత్తదియగు బంగరుసూత్రముగలవాఁడును, దయకుఁ బాత్రమయినవాఁడును, పద్మములవంటి కన్నులుగలవాఁడును, అగు శ్రీరామచంద్రుని శిరస్సుచేతను మ్రొక్కుచుందును.

శ్లో. శ్రీరాఘవేతి రమణేతి రఘూద్వహేతి
రామేతి రావణహరేతి రమాధవేతి,
సాకేతనాథ సుముఖేతి చ సువ్రతేతి
వాణీ సదా వదతు రామ హరే హరేతి. ౪౮

చ. హరిహరి రామరామ పర♦మాత్మ రఘూద్వహ దివ్యవిగ్రహా
శరనిధికన్యకారమణ ♦ శౌరి యయోధ్యపురాధినాయకా
వరద దశాననారి శ్రిత♦వత్సల రాఘవ సువ్రతా ప్రభా
కిరశతకోటితేజ సుము♦ఖా యనుచున్ రసనా! స్మరింపుమా.

తా. శ్రీరాఘవా! అనియు, రమణా! అనియు, రఘూద్వహా! అనియు, రామా! అనియు, రావణుని సంహరించినవాఁడా! అనియు, లక్ష్మీనాయకా! అనియు, అయోధ్యాప్రభూ! అనియు మంచి మొగముగలవాఁడా! అనియు, మంచి వ్రతములుగలవాఁడా! అనియు, రామా! హరీ! హరా! అనియు, సదా నావాక్కు పలుకుచుండును గాక.

శ్లో. జయతు జయతు రామో జానకీవల్లభోఽయం
జయతు జయతు రామ శ్చన్ద్రచూడార్చితాంఘ్రిః,
జయతు జయతు వాణీనాథనాథః పరాత్మా
జయతు జయతు రామోఽనాథనాథః కృపాళుః. ౪౯

చ. జయ జయ రామచంద్ర గుణ♦సాంద్ర ధరాతనయాధినాయకా
జయ జయ రామభద్ర పుర♦శాసనవందితపాదపంకజా
జయ జయ రాఘవేంద్ర జల♦జాసననాథ చరాచరాత్మకా
జయ జయ సత్కృపాభరణ ♦ శాశ్వత దీనజనావనాచ్యుతా.

తా. సీతావల్లభుఁ డయినయీరాముఁడు సర్వదా జయించుఁగాక. శివునిచేఁ బూజింపఁబడు పాదములుగల రాముఁడు జయించుఁగాక. బ్రహ్మకు నాథుఁడును,

పరమాత్మస్వరూపుఁడును, అగురాముఁడు జయించును గాక. అనాథులకు నాథుఁడును, దయాళుఁడును, అగురాముఁడు జయించుఁ గాక.

శ్లో. వరం నయాచే రఘునాథ యుష్మత్పాదాబ్జభక్తిస్సతతం మమాస్తు,
ఇదం ప్రియంనాథ వరంప్రయచ్ఛ పునఃపున స్త్వామిద మేవ యాచే.

ఉ. శ్రీరఘునాథ మీపదసు♦సేవయు భక్తి నిరంతరంబు నా
కారయ నిష్ట మైనవర ♦ మంతియె చాలును మాటిమాటికిన్
గోరెద నీవరంబు నినుఁ♦గూరిచి యన్యవరంబు లెవ్వియుం
గోరను నాయభీష్ట మొన♦గూర్పఁగదే కరుణించి మక్కువన్.

తా. ఓరఘునాయకా! నేను వరమును యాచింపను. ఎల్లప్పుడును నాకు మీ పాదపద్మములయందు భక్తి యుండును గాక. నాథా! నా కిష్టమయిన యీవరము నిమ్ము. మాటిమాటికిని నిన్ను నే నిదే యాచించెదను.

శ్లో. అంభోధిరోషాదరుణాయమానే నాథస్యదృష్ట్వానయనే రఘూణామ్,
మరుద్గణై స్తత్క్షణమాశశంకే మందాకినీమంగళసూత్రభంగమ్.

మ ఘనరోషప్రకటప్రతాపయుతుఁడై ♦ కంటోయిఁ గెంజాయఁ బెం
ప నదీనాథునిఁ గాంచినప్పుడు సుప♦ర్వశ్రేణి శంకించె నీ
ఘనుచే భంగమునొందు నిశ్చయము గం♦గామంగళసూత్రంబు నేఁ
డనుచుం దద్విధవిక్రమంబు గలరా♦మాధీశుఁ బ్రార్థించెదన్. ౫౧

తా. సముద్రునియందలి కోపమువలన నెఱ్ఱఁబాఱిన, రఘువంశనాథుఁ డగు రాముని కన్నులు చూచి యపుడే "సముద్రుని భార్యయగు మన మందాకినినదిమంగళసూత్రము తెగిపోవును" అని దేవత లందఱిచేతను ఊహింపఁబడినది.

శ్లో. అంభోధి స్తయబంధనేన జగదానందేన భూపుత్రికా
స్వాంతాబ్జాంబుజబాంధవేన నతరక్షాయత్తచిత్తేనచ,
కర్ణాలంబితకుండలేన దివిషత్త్రాణోద్యమేనాశ్రిత
శ్రేయఃకల్పకగేన మే మతి రియం రామేణ సంవర్ధతామ్. ౫౨

మ. శ్రితకల్పద్రుమ మైనతా ర్తిహరుఁడై ♦ సీతాహృదంభోజరం
జితపంకేరుహమిత్రుఁడై దివిజరా♦జిత్రాణుఁడై వాహినీ
పతిరాడ్బంధనశౌర్యుఁడై త్రిభువన♦ప్రహ్లాదుఁడై కుండలాం
చితుఁడౌ రాముఁడుమాకొసంగుఁగరుణన్ ♦ శ్రేయంబమేయంబుగన్

తా. సముద్రుని గర్వమును గట్టినవాఁడును, లోకముల నానందింపఁజేయు వాఁడును, భూమి కూఁతురైన సీతయొక్క హృదయమనెడి పద్మమునకు సూర్యుఁడును, తనకు నమ్రులయినవారిని రక్షించుటయందు ఉద్యుక్తమయిన మనస్సుగల వాఁడును, చెవులయందు వ్రేలాడుచున్న కుండలములు గలవాఁడును, దేవతలను రక్షించుటయందు వ్యాపారముగలవాఁడును తన్నాశ్రయించినవారికి మేలు గలిగించు విషయమునఁ గల్పవృక్ష మయినవాఁడును, అగు శ్రీరామునిచేతను నా యీ బుద్ధి వృద్ధిని పొందింపఁబడుఁగాక.

శ్లో. ఆదౌ రామజనిః కుమారగమనం యజ్ఞప్రతీపాలనం
శాపా దుద్ధరణం ధనుర్విదళనం సీతాంగనోద్వాహనమ్,
లంకాయా దహనం సముద్రతరణం సౌమిత్రిసమ్మోహనం
రక్షస్సంహరణం స్వరాజ్యగమనం చైతద్ధి రామాయణమ్. ౪౩

మ. మొదటన్ రామసముద్భవంబు సవనం♦బున్ గాచుటల్ మౌనిప
త్నిదయం బ్రోచుట చాపభంగము ధరి♦త్రీపుత్రియుద్వాహమున్
బిదపన్ లంకదహించుటల్ జలనిధిన్ ♦ వేదాఁటుటల్ భ్రాతృమూ
ర్ఛదశాస్యాదిమృతుల్ ధరావహనమే ♦ రామాయణంబై తగున్.

తా. మొదటను శ్రీరాముని జన్మము, కుమారులగు రామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట వెళ్ళుట, ఆయనయొక్క యజ్ఞమును గాపాడుట, అహల్యను శాపమునుండి యుద్ధరించుట, శివునివిల్లు విఱుచుట, సీతాదేవిని వివాహమాడుట, ఆంజనేయుఁడు లంకాపట్టణమును గాల్చుట, రాముఁడు వానరులతోఁగూడి సముద్రమును దాఁటుట, యుద్ధములో లక్ష్మణుఁడు మూర్ఛపోవుట, రావణాది రాక్షసులను జంపుట, తమ రాజ్యమయిన-అయోధ్యకు మరలివచ్చుట, అనునివియే కదా! రామాయణము.

శ్లో. జన్మాదౌ క్రతురక్షణం మునిపతేః స్థానాద్ధనుర్భంజనం
వైదేహీగ్రహణం పితుశ్చ వచనా ద్ఘోరాటవీగాహనమ్,
కోదండగ్రహణం ఖరాదిమథనం మాయామృగచ్ఛేదనం
బద్ధాబ్ధిక్రమణం దశాస్యనిధనం చైతద్ధి రామాయణమ్. ౪౪

మ. ధర జన్మించి సవంబుఁ గాచి శిలఁ గాం♦తం జేసి విల్ ద్రుంచి భూ
వరపుత్రిన్ గొని తండ్రి పంప నటవీ♦వాసంబు గావించి విల్
శరముల్ గ్రాల్చి ఖరాదులన్ దునిమి వే ♦ సారంగమున్ గూల్చి వా
ర్ధి రహిన్ గట్టి దశాస్యుఁ ద్రుంచినదియౌ ♦ శ్రీరామచారిత్రమౌన్

తా. మొదటను రాముని జననము, మునీశ్వరుఁడయిన విశ్వామిత్రుని యజ్ఞమును సంరక్షించుట, ఈశ్వరుని ధనుస్సును విఱుచుట, జనకరాజు కూఁతురయిన సీతను వివాహమగుట, తండ్రియగు దశరథుని మాటవలన భయంకరమయిన దండకారణ్యమునందుఁ బ్రవేశించుట, ఇంద్రుఁ డగస్త్యునిద్వారమున నిచ్చిన ధనుస్సును పరిగ్రహించుట, ఖరుఁడు మొదలగు రాక్షసులను చంపుట, మాయలేడిని చంపుట, సముద్రమును కట్టి దాఁటుట, రావణుని చంపుట-యనునిదియే కదా! రామాయణము.

శ్లో. పూర్వం రామతపోవనానుగమనం హత్వా మృగం కాంచనం
వైదేహీహరణం జటాయుమరణం సుగ్రీవసంభాషణమ్,
వాలేర్నిగ్రహణం సముద్రతరణం లంకాపురీదాహనం
పశ్చాద్రావణకుంభకర్ణనిధనం హ్యేతద్ధి రామాయణమ్. ౫౫

మ. మును రాముండువనిం జరించి హరిణం♦బుర్ద్రుంచి భూపుత్రిపోఁ
గినమార్గంబు జటాయుచావుఁ గని సు♦గ్రీవాప్తుఁ డై వాలిమ
ర్దనుఁ డై వారిధి దాఁటి లంకను వెసన్ ♦ దగ్ధంబుగావించి పో
ర నిశాటాధిపులన్ వధించినదియే ♦ రామాయణంబై తగున్.

తా. మొదటను శ్రీరాముఁడు తపోవనమునుగూర్చి పోవుట, బంగారులేడిని చంపుట, సీతను రావణుఁడు హరించుట, వానిచే జటాయువు మృతినొందుట, సుగ్రీవునితో మాటలాడుట, వాలినిచంపుట, సముద్రమును దాఁటుట, లంకాపట్టణమును కాల్చుట, తరువాతను రావణకుంభకర్ణులను చంపుట అనునిదియేకదా! రామాయణము.

శ్లో. శాంతం శారదచంద్రకోటిసదృశం చంద్రాభిరామాననం
చంద్రార్కాగ్నివికాసికుండలధరం చంద్రావతంసస్తుతమ్,
వీణాపుస్తకసాక్షసూత్రవిలసద్వ్యాఖ్యానముద్రాకరం
దేవేశం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్ ౫౬

మ. శరదబ్జారిసహస్రకోటిసదృశున్ ♦ జంద్రాభిరామాననున్
హరసంస్తుత్యు సరోజబాంధవశశాం♦కాగ్నిప్రభాకుండలున్
వరదున్ గోశవిపంచికాక్షవిలస♦ద్వ్యాఖ్యానముద్రాకరున్
భరతాద్యావృతు శాంతు మేఘనిభు సం♦భావింతు రామప్రభున్.

తా. శాంతుఁడును, కోటి శరత్కాలచంద్రులతో సమానుఁడును, చంద్రునివలెనే మనోహరమయిన మొగముగలవాఁడును, చంద్ర- సూర్యాగ్నులవలెఁ బ్రకాశించు కుండలములను ధరించువాఁడును, చంద్రుఁడు శిరోభూషణముగాఁగల శివునిచే స్తుతింపఁబడువాఁడును, వీణా-పుస్తక జపమాలలతోను, ప్రకాశించు వ్యాఖ్యానము

ద్రతోను గూడినచేతులుగలవాఁడును, దేవతలకుఁ బ్రభువును, భరతుఁడు మొదలగు వారితోఁగూడినవాఁడును, నల్లనివాఁడును, అగుశ్రీరాముని సేవించుచుందును.

శ్లో. కృష్టం భీమధనుః కఠోరనినదం బ్రహ్మాదిసంవిస్మయం
భాస్వద్వాజిగతే రమార్గ మనిశం శంభో శ్శిరఃకంపనమ్,
దిగ్దంతిస్ఖలనం కులాద్రిచలనం సప్తార్ణవోన్మీలనం
వైదేహీమదనం మదాంధదమనం త్రైలోక్యసమ్మోహనమ్. ౫౭

మ. హరచాపధ్వని కబ్జజాదులును జోద్యం బంది రంభోనిధుల్
మొరసెన్ సీత ముదంబునొందెజగముల్ మోహంబుఁ జెందెన్ ధరా
ధరముల్ దిక్కరులుం జలించెను మదాంధవ్రాతముల్ గూలె భా
స్కరవాజుల్ గతి దప్పె శంభుఁడు శిరఃకంపంబుఁ జేసెన్ వెసన్.

తా. శివునిధనుస్సు, ఆకర్షింపఁబడినదై భయంకరమయినధ్వనిని గలిగించినది. బ్రహ్మాదులకు మిక్కిలి యాశ్చర్యమును గలిగించినది. సూర్యునిరథముగుఱ్ఱములను దారితప్పించినది. పలుమాఱు శివునిశిరస్సును కంపింపఁజేసినది. దిగ్గజములను ఒరగఁ జేసినది. సప్తకులపర్వతములను చలింపఁజేసినది. సప్తసముద్రములనుక్షోభింపఁజేసినది. సీతను మదింపఁజేసినది. గర్వముచేతను కన్నులు కాననివారిని అణఁచివైచినది. మూఁడులోకములను మోహింపఁజేసినది.

శ్లో. కంజాతపత్రాయతలోచనాయ
కర్ణావతంసోజ్జ్వలకుండలాయ,
కారుణ్యపాత్రాయ సువంశజాయ
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ. ౫౮

ఉ. శ్రీరమణీయసూర్యకులసింధుసుధాంశుసమానమూర్తికిన్
సారసపత్రనేత్రునకు సన్మణికుండలభాసమానశ్శ్రీం
గారకపోలయుగ్మునకుఁ గారుణికాగ్రణి కాశ్రితార్తిసం
హారికి లక్ష్మణాన్వితున కారఘురామున కేను మ్రొక్కెదన్.

తా. తామరరేకులవలె విశాలములయిన కన్నులు గలవాఁడును, చెవుల కలంకారములయి ప్రకాశించు కుండలములుగలవాఁడును, దయకుఁ బాత్రమయిన వాఁడును, మంచివంశమునందుఁ బుట్టినవాఁడును, లక్ష్మణునితోఁ గూడియుండువాఁడును అగుశ్రీరామునికొఱకు నమస్కార మగుఁగాక.

శ్లో. విద్యున్నిభాంభోదసువిగ్రహాయ
విద్యాధరై స్సంస్తుతసద్గుణాయ,

వీరావతారాయ విరోధిహంత్రే
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ. ౫౯

మ. ఘనవిద్యుత్ప్రవిభాసితాంగునకు వి♦ఖ్యాతోగ్రవీరావతా
రునకున్ శ్రీరఘురామచంద్రునకు ని♦ర్ధూతారికిన్ సిద్ధదే
వనికాయస్తుతసద్గుణాకరునకున్ ♦ భక్తామరానోకహం
బునకున్ శ్రీపతికిన్ సలక్ష్మణునకున్ ♦మోదంబునన్ మ్రొక్కెదన్.

తా. మెఱపుతో సమానముగఁ బ్రకాశించునదియు, మేఘమువలె నల్లనిదియు నగుమంచిశరీరము గలవాఁడును, విద్యాధరులచేతను లెస్సగాఁ గొనియాడఁబడు మంచిగుణములు గలవాఁడును, వీరావతార మెత్తినవాఁడును, విరోధులను చంపిన వాఁడును, లక్ష్మణునితోఁ గూడి యుండువాఁడును అగు శ్రీరామునికొఱకు నమస్కార మగుఁగాక.

శ్లో. సంసక్తదివ్యాయుధకార్ముకాయ
సముద్రగర్వాపహరాయుధాయ,
సుగ్రీవమిత్రాయ సురారిహంత్రే
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ. ౬౦

మ. పరదివ్యాస్త్రశరాసనోజ్జ్వలునకున్ ♦ వారాశిముర్వారదు
స్తరగర్వాపహదీప్తకాండునకు దై♦త్యధ్వంసికిన్ వాలిసో
దరసన్మిత్రునకున్ సలక్ష్మణునకున్ ♦ దాసార్తినిస్తారికిన్
హరికిన్ శ్రీరఘురామచంద్రునకు నే ♦ నశ్రాంతమున్ మ్రొక్కెదన్.

తా. దివ్యబాణములతోఁ గూడియున్న ధనుస్సుగలవాఁడును, సముద్రుని గర్వము నపహరించిన బాణముగలవాఁడును, సుగ్రీవునికి స్నేహితుఁడును, దేవతలకు విరోధులయిన రాక్షసులను చంపినవాఁడును, లక్ష్మణునితోఁ గూడి యుండువాఁడును అగు శ్రీరామునికొఱకు నమస్కార మగుఁగాక.

శ్లో. పీతాంబరాలంకృతమధ్యకాయ పితామహేంద్రామరవందితాయ,
పిత్రే స్వభక్తస్య జనస్య మాత్రే నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ.

మ. అరవిందాసనశైలనిర్దళనము♦ఖ్యాదిత్యపూజ్యాంఘ్రిపం
కరుహద్వంద్వునకున్ సలక్ష్మణునకున్ ♦ స్వాభర్తకున్ గాంచనాం
బరసందీప్తకటిప్రదేశునకు రా♦మస్వామికిన్ సేవకో
త్కరమాతాపితృసన్నిభాత్మునకు స♦ద్భక్తిన్ వెసన్ మ్రొక్కెదన్.

తా. పచ్చని వస్త్రముచేత నలంకరింపఁబడిన నడుముగలవాఁడును, బ్రహ్మ-ఇంద్రుఁడు మొదలగు దేవతలచేతను స్తోత్రముచేయఁబడినవాఁడును, తనయందు భక్తిగల జనమునకుఁ దండ్రియు, తల్లియు నగువాఁడును, లక్ష్మణునితోఁ గూడి యుండువాఁడును అగు రామునికొఱకు నమస్కార మగుఁగాక.

శ్లో. నమోనమస్తేఽఖిలపూజితాయ నమోనమశ్చంద్రనిభాననాయ,
నమోనమస్తే రఘువంశజాయ నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ.

చ. సకలజగజ్జనార్చితల♦సత్పదపద్మునకున్ బయోముహో
త్తమకులసముద్రచంద్రునకుఁ ♦ బంకజనేత్రునకున్ ధరాధినా
యకునకు లక్ష్మణాన్వితున ♦ కాస్యతిరస్కృతపద్మవైరికిన్
బ్రకటయశోవిశాలునకు ♦ రామున కేను నమస్కరించెదన్. ౬౨

తా. ఎల్లవారిచేతను వందనము చేయఁబడువాఁడ వగు నీకొఱకు నమస్కారము. చందమామతో సమానమయిన మొగముగలవాఁడవగు నీకొఱకు నమస్కారము రఘువంశమునందుఁ బుట్టినవాఁడవగు నీకొఱకు నమస్కారము. లక్ష్మణునితోఁ గూడినవాఁడవగు నోరామా! నీకొఱకు నమస్కార మగుఁగాక.

శ్లో. ఇమాని పంచరత్నాని త్రిసంధ్యం యః పఠేన్నరః,
సర్వపాపవినిర్ముక్తస్స యాతి పరమాం గతిమ్. ౬౩

చ. అనుదినమున్ద్రికాలముల♦యందతిభక్తిని బంచరత్నముల్
జనులు పఠించినన్ దురిత♦జాలవిమోచనులై యిహంబునం
దనయము సౌఖ్యసంపదల ♦ నంది ముదంబును జెంది యంతమం
దనపమమోక్షమున్ గరత♦లామలకంబుగఁ గాంతు రెంతయున్.

తా. ఈ పంచరత్నములను మూఁడుసంధ్యలయందును ఏనరుఁడు పఠించునో అతఁడు సర్వపాపములచేతను విడువఁబడినవాఁడై ఉత్తమగతిని పొందును.

శ్లో. శ్రీరామః కల్పవృక్షో మే విరామస్సకలాపదామ్,
అభిరామస్త్రిలోకానాం రామః క్షేమం కరోతు నః. ౬౪

చ. సరసిజమిత్రధాముఁడు ని♦శాచరభీముఁడు రాఘవుండు స
ద్వరభువనాభిరాముఁడు సు♦పర్వమహీరుహమై మదీయదు
స్తరవిపదుత్కరంబును హ♦తం బొనరించి నిరంతరంబు సు
స్థిరతరసౌఖ్యసంపదలు ♦ క్షేమ మొనర్చి కృతార్థుఁ జేయుతన్.

తా. శ్రీరాముఁడు నాకుఁ గల్పవృక్షము. నాయాపదల నన్నింటిని విరమింపఁ జేయువాఁడు. మూఁడు లోకములను సంతోషింపఁ జేయువాఁడు. అట్టి రాముఁడు మాకు క్షేమమును గలిగించునుగాక.

శ్లో. హృదయ! సదయచిత్తం చిత్తనాథం గుణానా
ముదధి మురుగుణాఢ్యం నిమ్నగాలంకృతాంఘ్రిమ్,
జనకపతితనూజాస్వాంతకాంతోత్పలస్య
స్ఫురణకిరణచంద్రం రామచన్ద్రం భజస్వ. ౬౫

ఉ. క్ష్మారమణీసుతాహృదయ కైరవకైరవమిత్రు భవ్యబ్రం
దారకవాహినీజనన నవ్యపదాంబుజుఁ జిత్తనాథు గం
భీరగుణామృతోదధి న మేయగుణాకరు భక్తవత్సలుర్
శ్రీరఘురామభూభుజు భ జింతు నిరంతర మిష్టసిద్ధికిన్.

తా. ఓ నామనసా! దయతోఁ గూడిన మనస్సుగలవాఁడును, చిత్తమునకు నాథుఁడును, గుణములకు సముద్రుఁడును, గొప్పగుణములచే నొప్పువాఁడును, గంగానదిచేతను అలంకరింపఁబడిన పాదముగలవాఁడును, జనకరాజు కూఁతురయిన సీతయొక్క హృదయమనెడి చక్కని కలువకుఁ బ్రకాశించు కిరణములుగల చంద్రుని వంటివాఁడును అగు రామచంద్రుని భజింపుము.

శ్లో. వదతు వదతు వాణీ రామరామేతి నిత్యం
భజతు భజతు చిత్తం రామపాదారవిందమ్,
నమతు నమతు దేహం సంతతం రామచంద్రం
న భవతు మమ పాపం జన్మజన్మాంతరేషు. ౬౬

చ. సతతము రామరామ యని సంస్మరియింపుచు నుండుఁగాక సం
తతమును రామపాదనలి నద్వయముర్ భజియించుఁగాక స
మ్మతి రఘురామచింతనము మాన కొనర్చునుగాక మద్వచః
ప్రతతి యిఁకైన జన్మకృత పాపసమాజము నన్నుఁ బొందునే.

తా. నావా క్కెల్లకాలమును రామరామా! అని పలుకుచుండుఁగాక. నా చిత్త మెప్పుడును రాముని పాదపద్మములను భజించుచుండుఁగాక. నాదేహము సదా రామచంద్రుని గుఱించి మ్రొక్కుచుండునుగాక. నాకు జన్మజన్మాంతరములయందును పాపము లేకుండునుగాక.

శ్లో. చాపబాణధర స్సీతాకామదః కాంతిమా న్నరః,
సీతాలక్ష్మణసంయుక్తః పాతు మాం రాఘవేశ్వరః. ౬౭

మ. జనకాపత్యమనోరథప్రదుఁడు భా స్వన్మర్త్యసద్విగ్రహుం
డనఘుం డస్త్రిశరాసనాంచితమహా హస్తుండు సౌమిత్రిభూ

తనయాంశోభితపార్శ్వభాగుఁడు సమస్తక్షోణిపారాధ్యప
ద్వనజద్వంద్వుఁడు రామభూధవుఁడు నిత్యంబుఁ నన్నుంబ్రోవుతన్.

తా. ధనుర్బాణములను ధరించినవాఁడును, సీతకోరికల నిచ్చినవాఁడును, కాంతి గలవాఁడును, మనుష్యాకారము గలవాఁడును, సీతాలక్ష్మణులతోఁ గూడి యుండువాఁడును, రాఘవేశ్వరుఁడును అగురాముఁడు నన్ను రక్షించుఁగాక.

శ్లో. ప్రాతః స్మరామి రఘునాథముఖారవిందం
మందస్మితం మధురభాషి విశాలఫాలమ్,
కర్ణావలంబిచలకుండలగండభాగం
కర్ణాంతదీర్ఘనయనం నయనాభిరామమ్. ౬౪

ఉ. సుందరమందహాసపరిశోభిత మై మధురోక్తియుక్త మై
కుందనసన్మణీఘటిత కుండలమండిత మై విశాలకా
ర్ధేందునిభాళికం బయి రహిం దతనేత్రయుగాభిరామ మై
యందము గుల్కు రాముపదనాబ్జము కల్యమునన్ స్మరించెదన్.

తా. చిఱునగవు గలదియు, తియ్యఁగా మాట లాడునదియు, వెడల్పయిన నుదురుగలదియు, చెవులయందు వ్రేలుచు-ఊఁగుచుండెడి కుండలములు గల గండస్థలములు గలదియు, చెవులవఱకును వ్యాపించిన పెద్దకన్నులు గలదియును, కన్నులకిష్టమయినదియును అగు రాముని ముఖపద్మమును ప్రాతఃకాలమున స్మరించుచుందును.

శ్లో. ప్రాత ర్భజామి రఘునాథకరారవిందం
రక్షోగణాయ భయదం వరదం నిజేభ్యః,
యద్రాజసంసది విభిద్య మహేశచాపం
సీతాకరగ్రహణమంగళ మాప సద్యః. ౬౫

చ. జనకసభాస్థలిన్ భవునిచాపము ఖండన మాచరించి యా
జనకసుతాకరగ్రహణసౌఖ్యము తత్క్షణ మొందినట్టిస
జ్జనవరదంబు దైత్యగణసాధ్వసదం బగురామచంద్రపా
వనసుకరారవిందమును భక్తి భజింతు నహర్ముఖంబునన్.

తా. ఏది జనకరాజసభయందు శివునిదైన ధనుస్సును విఱిచి వెంటనే సీతయొక్క పాణిగ్రహణ మనెడి మంగళమును పొందినదో, ఏది రాక్షస గణమునకు భయమును గలిగించినదో, ఏది తనవారికి వరముల నిచ్చినదియో, అట్టి రాముని హస్తపద్మమును ప్రాతఃకాలమునందు సేవించుచుందును.

శ్లో. ప్రాతర్నమామి రఘునాథపదారవిందం
పద్మాంకుశాదిశుభరేఖశుభావహం చ,
యోగీంద్రమానసమధువ్రతసేవ్యమానం
శాపాపహం సపది గౌతమధర్మపత్న్యాః. ౭౦

మ. అరవిందాంకుశశంఖముఖ్యశుభరేఖాలంకృతంబున్ మనో
హరమున్ యోగిమనోమధువ్రతనిషేవ్యం బై యహల్యాసతీ
దురితాంతోపలరూపశాపఫలనిర్ధూతప్రభావప్రభా
కర మా రామపదాంబుజద్వయము నుషఃకాలంబునన్ మ్రొక్కెదన్.

తా. పద్మము-అంకుశము మొదలయిన శుభప్రదములయిన రేఖలుగలదియై శుభములను గలిగించుచుండునదియు, యోగీంద్రుల మనస్సులనెడి తుమ్మెదలచేతను సేవింపఁబడునదియు, గౌతముని భార్యయగు-అహల్యయొక్క శాపమును వెంటనే తొలఁగించినదియునగు రాముని పాదపద్మమును ప్రొద్దున మ్రొక్కెదను.

శ్లో. ప్రాతర్వదామి వచసా రఘునాథనామ
వాగ్దోషహారి సకలం కలుషం నిహంతృ,
యత్పార్వతీ స్వపతినా సహ భోక్తుకామా
ప్రీత్యా సహస్రహరినామసమం జజాప. ౭౧

మ. దురితస్తోమవినాశకంబు ప్రబలవాగ్దోషాపహం బై రమే
శ్వరసాహస్రసమాఖ్యతుల్యమగు నే సంజ్ఞన్ జపించున్ మహే
శ్వరి మోదంబున భర్తృయుక్తముగఁ గాంక్షల్ గల్గియా రాఘవే
శ్వరునామంబు వచింతుఁ గల్యమున నే సద్భక్తియుక్తుండనై.

తా. వాచాదోషములను హరించునదియు, ఎల్లపాపముల నిర్మూలించునదియు నగు నేనామమును తనభర్తయగు శివునితోఁగూడఁ బార్వతి, యనుభవింపఁ గోరికగలదియై ప్రీతిచేతను విష్ణునామములతో సమానముగ జపము చేయుచుండునో అట్టి రాముని నామమును వాక్కుచేఁ బ్రొద్దున పల్కుదును.

శ్లో. ప్రాతశ్శ్రయే శ్రుతినుతాం రఘునాథమూర్తిం
నీలాంబుజోత్పలసితేతరరత్ననీలామ్,
ఆముక్తమౌక్తికవిశేషవిభూషణాఢ్యాం
ధ్యేయాం సమస్తమునిభిర్నిజభృత్యముఖ్యైః. ౭౨

ఉ. నీలమణీపయోధరవి♦నీలము తాపసముఖ్యసేవ్య మై
పాలితభృత్యవార మయి ♦ భవ్యశ్రుతిస్తుత మై సుమౌక్తికా
జాలవిభూషణాఢ్య మగు♦జానకివల్లభుమూర్తిఁ బ్రత్యుషః
కాలమునందు నాశ్రయతఁ ♦ గాంచఁ దలంచెద నిష్టసిద్ధికిన్.

తా. వేదములచేఁ గొనియాడఁబడునదియు, నల్లని మేఘమువలెను, కలువవలెను, ఇంద్రనీలమణివలెను నల్లనైనదియు, కూర్పఁబడిన మౌక్తిక విశేషములుగల నగలతో నొప్పునదియు, సకలమునులచేతను తనముఖ్యభృత్యులచేతను ధ్యానింపఁ దగినదియు నగు రామునిమూర్తిని ప్రొద్దున ఆశ్రయించెదను.

శ్లో. యశ్శ్లోకపంచక మిదం నియతః పఠేత
నిత్యం ప్రభాతసమయే పురుషః ప్రబుద్ధః,
శ్రీరామకింకరజనేషు స ఏవ ముఖ్యో
భూత్వా ప్రయాతి హరిలోక మనన్యలభ్యమ్. ౨౩

మ. అనిశం బేనరుఁ డైన నీయయిదుపద్యంబుల్ ప్రభాతంబునం
దున మేల్కాంచి పఠించెనేని యతఁ డెంతో పుణ్యుఁడై రామపా
వనపాదాశ్రితుఁ డై యనన్యజనలభ్యం బై మహానంద మై
ఘన తేజోమయ మై చెలంగుహరిలోకప్రాప్తి కర్హుం డగున్.

తా. ఏపురుషుఁడు ప్రతిరోజునను ప్రాత కాలమున మేలుకొన్న వాఁడై, శుచియై యీయైదు శ్లోకములను పఠించుచుండునో, అతఁడే శ్రీరాముని భక్తులయందు ముఖ్యుఁడై యితరులకు దొరకని విష్ణులోకమును పొందును.

శ్లో. కిం మంత్రై ర్బహుభిశ్చ దుష్కరఫలై రాయాసదై స్తద్విదాం
కించిల్లోపవిధానమాత్రవిఫలై స్సంసారదుఃఖావహైః,
ఏక స్సన్నపి సర్వమంత్రఫలదో దోషోజ్ఝిత స్సర్వథా
'శ్రీరామ శ్శరణం మమే'తి పరమో మంత్రో౽యమష్టాక్షరః ౨౪

శా. ఆరూఢంబుగ సర్వమంత్రఫలదం ♦ బై మోక్షదం బైనయీ
"శ్రీరామ శ్శరణం మమే"తి యనఁగాఁ ♦ జెల్లైనయష్టాక్షరిం
గోరంగాఁ దగు మంత్రలోపమునఁ గో♦ర్కుల్ హీన మై దుష్కర
ప్రారంభంబు లసాధ్య మై ప్రబలము♦ద్భ్రాంత ప్రవిస్తారసం
సారార్త్యావహ మైన మంత్రతతి కాం♦క్షల్ సేయఁగా నేటికిన్.

తా. దుష్కరము లయిన ఫలములు గలవియు, వాని నెఱింగినవారి కాయాసము నిచ్చునవియు, కొంచెము లోపము గలిగినంతమాత్రమున విఫలము లగునవియు,

సంసారదుఃఖమును గలిగించునవియు నగు పెక్కుమంత్రములచే నేమి ప్రయోజనము? ఒకటియే యయి యుండినప్పటికిని సర్వమంత్రములను ఇచ్చుఫలముల నిచ్చునదియు, సర్వవిధములచేతను దోషము లేనిదియు, అగు "శ్రీరామశ్శరణం మమ" అను గొప్ప మంత్రము, ఎనిమి దక్షరములుగలది కలదుగదా.

శ్లో. రామభద్రాశ్రయ స్సాక్షా ద్రామభద్రో న సంశయః,
తత్ర కోదండతూణీరా వత్ర దండకమండలూ. ౭౫

ఉ. శ్రీరఘురామసత్పదకుశేశయయుగ్మము నాశ్రయించువాఁ
డారఘురామచంద్రసముఁ డై చెలువొందును సందియంబు లే
దారఘువీరుఁ డెప్పుడు శరాసనబాణధరుం డితండు సా
ధారణరీతిఁ బాణిధృతదండకమండలుఁ డై ప్రవర్తిలున్.

తా. రామభద్రుని నాశ్రయించినవాఁడు సాక్షాత్తుగా రామభద్రుఁడే అగును. సందేహము లేదు. అక్కడ ధనుస్సు-అమ్ములపొదులు ఉన్నవి. ఇక్కడ దండము-కమండలువు ఉన్నవి.

శ్లో. రఘునాథపదారవిందయోస్తే భ్రమరీభూత మఘాంధకారసూర్య,
అపరాధశతాలయం కలౌ మా మనుగృహ్ణాసి హి మంగళైః కటాక్షైః.

మ. నలినాప్తాన్వయసింధుచంద్ర ధరణీనాథా రఘుగ్రామణీ
కలుషధ్వాంతపతంగ రామ తమపత్కంజాతసారంగ మై
కలికాలం బపరాధకోటులకు నిక్కం బాలయం బైనన
న్నలమిన్ భద్రము లౌ కటాక్షములతో వీక్షించు టెంతెన్నఁడో.

తా. పాపములనెడి చిమ్మ-చీఁకటికి సూర్యుఁడ వగునో రఘునాథా రామా! నీపాదపద్మములయందుఁ దుమ్మెదవలె నున్నవాఁడను, వందలకొలఁది-అపరాధములకు స్థానమును, అగునన్ను మంగళప్రదములయిన నీకటాక్షములచే నీకలిలో అనుగ్రహించుచున్నావుగదా!

శ్లో. రామరామ తవ నామ జపంతః పామరా అపి తరంతి భవాబ్ధిమ్,
అంగసంగి భవదంగుళిముద్రః కిం విచిత్ర ముత తత్కపి రబ్ధిమ్. ౭౭

ఉ. పామరు లైనఁగాని తమపావననామజపం బొనర్చినన్
ప్రేమ భవాంబురాశిని దరింతురు తావక మంగుళీయకం
బామికఁ జేతఁ బూనినమహత్త్వమునన్ బ్రకటోర్మిమాలికా
భీమపయోధిఁ గ్రోఁతి యతివేగ తరించుట చిత్ర మెట్లగున్?

తా. రామా రామా! నీనామమును జపించువారు పామరులయినను సంసార సముద్రమును తరించుచున్నారు. శరీరమునకుఁ దగిలియున్న నీయుంగరముగలవాఁడగు క్రోఁతి (హనుమంతుఁడు) సముద్రమును దాఁటె నన్న నిం దేమివింత యున్నది?

శ్లో. శ్రీరామనామామృతమంత్రబీజం సంజీవనం చేన్మనసి ప్రతిష్ఠమ్,
హాలాహలంవాప్రళయానలంవామృత్యోర్ముఖంవావిశతీకరోతి. ౭౮

శా. శ్రీరామాక్షరమంత్రనిర్గలసుధాసిక్తాత్ముఁ డైనట్టియా
ధీరాగ్రేసరచక్రవర్తిని సముద్దీప్తోగ్రకల్పాగ్నిదు
ర్వారోదగ్రహాలాహలం బమితసర్వగ్రాసి యై సాధ్వసా
కారం బై తగుమృత్యువక్త్రములు నేకాలంబునన్ జెందునే.

తా. శ్రీరామనామామృతమంత్రబీజము, సంజీవింపఁజేయునది. అది మనస్సులోఁ బ్రతిష్ఠింపఁబడియుండినపక్షమున, హాలాహలమును గాని, ప్రళయాగ్నిని గాని, మృత్యుముఖమును గాని వ్యర్థముగాఁ జేయుచుండును.

శ్లో. హా కృష్ణాచ్యుత హా కృపాలయ హరే హా పాండవానాం సఖే
క్వాసి క్వాసి సుయోధనాద్యపకృతాం హా రక్ష మాం ద్రౌపదీమ్,
ఇత్యుక్తోఽక్షయవస్త్రరక్షితతనుం యోఽరక్ష దాపద్గతా
మార్తత్రాణపరాయణ స్స భగవాన్నారాయణో మే గతిః. ౭౯

ఉ. కౌరవనాథుఁ డాద్రుపదకన్యకవస్త్రము లూడ్చుచుండ నో
కారుణికాగ్రగణ్య రిపుఘస్మర పాండవపక్ష యార్తనై
యారడిఁ బొందుచున్నఁ గృప నారయు మంచనఁ దత్క్షణంబునం
దారసి ప్రోచినట్టిహరి యార్తశరణ్యుఁడు మాకు దిక్కగున్.

తా. "హా! కృష్ణా! అచ్యుతా! హా! కృపాలయా! హరీ! హా! పాండవమిత్రుఁడా! ఎక్కడ నున్నా వెక్కడనున్నావు? దుర్యోధనాదులచే నవమానింపఁబడుచున్నదానను, హా! నన్నును రక్షింపుము—ద్రౌపదిని", అని పలుకఁబడినవాఁడై అక్షయమయిన వస్త్రములచేతను రక్షింపఁబడిన శరీరముగలదానిని, ఆపదను పొందినదానిని ద్రౌపది నెవఁడు రక్షించెనో ఆర్తులను రక్షించుటయం దాసక్తుఁడును, భగవంతుఁడును అగు-ఆనారాయణుఁడే నాకు దిక్కు.

శ్లో. ఇందీవరదళశ్యామ మిందుకోటినిభాననమ్,
కందర్పకోటిలావణ్యం వందేఽహం రఘునందనమ్. ౮౦

చ. అమలసుధాకరాయుతసహస్రనిభాస్యునకున్ హృతారికిన్
గమలసమాననేత్రునకుఁ గాంచనచేలవిభాసిమూర్తికిన్

సుమశరకోటికోటినిభ♦సుందరమూర్తికి భవ్యకీర్తికిన్
శమదమవర్తికిన్ సుగుణ♦శాలికి రామున కేను మ్రొక్కెదన్.

తా. నల్లఁగలువ రేకులవలె నల్లనివాఁడును, కోటిచంద్రులతో సమానమ యినముఖముగలవాఁడును, కోటిమన్మథులశరీర నైగనిగ్యముగలవాఁడును, అగురఘు నందనుని రాముని నేను మ్రొక్కుచున్నాను.

శ్లో. కింయోగశాస్త్రైః కిమశేషవిద్యయా కింయాగగంగాదివిశేషతీర్థైః,
కింబ్రహ్మచర్యాశ్రమసంచరేణ భక్తిర్న చేత్తే రఘువంశకీర్త్యాన్.

మ. వరగంగాదివిశేషతీర్థములసే♦వల్ సేయఁగా నేల సు
స్థిరయోగంబులు సర్వవిద్యలు మఖా♦దిప్రక్రియాయుక్తదు
ష్కరశాస్త్రంబులు నాలుగాశ్రమములుం ♦ గాంక్షింపఁగా నేలభా
స్కరవంశుండగు రామచంద్రవిభునిన్ ♦సద్భక్తిఁ గీర్తించినన్ ౮౧

తా. ఓరఘువంశసంభవా! రామా! నీకీర్తియందు భక్తి లేకపోయిన పక్ష మున, యోగశాస్త్రములచే నేమిప్రయోజనము? ఎల్లవిద్యలచే నేమిప్రయోజనము? యాగములచేతను, గంగ మొదలగు విశేషతీర్థములచేతను నేమిప్రయోజనము? బ్రహ్మచర్యాశ్రమసంచారముచేత నేమిప్రయోజనము?

శ్లో. హేరామభద్రాశ్రయ హేకృపాళో హేభక్తలోకైకశరణ్యమూర్తే,
పునీహి మాం త్వచ్చరణారవిందం జగత్పవిత్రం శరణం మమాస్తు.

ఉ. ఓరఘురామభద్ర హరి ♦ యోకరుణాంబుధి యోధరిత్రిపు
త్రీరమణాబ్జలోచన సు♦ధీజనజాలశరణ్యమూర్తి యో
సారసగర్భచంద్రధర♦సన్నుత లోకపవిత్రమైననీ
చారుపదాబ్జము ల్గొలుతు ♦ సమ్మతి నన్నుఁ బవిత్రుఁ జేయవే. ౮౨

తా. ఓరామభద్రా! ఆశ్రయా! దయాళుఁడా! భక్తులకు ముఖ్యరక్షక మూర్తీ! నన్నుఁ బవిత్రునిగఁ జేయుము. లోకములను పవిత్రముగఁ జేయునీపాద పద్మములు నాకు శరణ మగుఁగాక.

శ్లో. శ్రీరామచంద్రే శ్రితయోగిచంద్రే
ప్రసన్నమూర్తౌ పరిదృశ్యమానే,
తాపత్రయం నాశ ముపైతి పుంసాం
మమాంధకాగం వినిహంతు సద్యః. ౮౩

మ. స్థిరయోగీంద్రసమాశ్రితాంఘ్రి యగునా♦శ్రీరామచంద్రాకృతిన్
బరికింపం దగునట్టిపూరుషులకున్ ♦ దాపత్రయం బప్పుడే
పరిహార్యం బగు నేను నే ననెడిదు♦ర్వారాంధకారంబు ని
ర్వారణం బౌ నని సత్య మీజగతి నా♦రాముఁ బ్రశంసించెదన్.

తా. తన్నాశ్రయించినయోగుల కాహ్లాదమును గలిగించువాఁడును, ప్రసన్నమయిన మూర్తిగలవాఁడును అగు శ్రీరామచంద్రుఁడు కనుపడుచుండఁగాఁ బురుషులకుఁ గాధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము అనుతాపత్రయము నాశమును బొందును. అట్టిరాముఁడు వెంటనే నాయజ్ఞానాంధకారమును పోఁగొట్టును గాక.

శ్లో. నీలాభ్రదేహ నిఖిలేశ జగన్నివాస
రాజీవనేత్ర రమణీయగుణాభిరామ,
శ్రీరామ దైత్యకులమర్దన రామచంద్ర
త్వత్పాదపద్మ మనిశం కలయామి చిత్తే. ౮౮

ఉ. నీలఘనాఘనాంగరమ♦ణీయ గుణాకర రామ సర్వలో
కాలయ దైత్యవంశగహ♦నానల కంజదళాయతాక్ష భూ
పాలలలామ రాఘవ శు♦భప్రద సర్వవిభూ ధరాసుతా
లోలస నీపదాంబుజము♦లన్ హృదయంబునఁ గాంచ నెంచెదన్.

తా. నీలమేఘమువంటి శరీరముగలవాఁడవును, సమస్తమునకును ప్రభువవును, లోకముల కాధారమవును, పద్మములవంటి నేత్రములుగలవాఁడవును, చక్కని గుణములచే మనోహరుఁడవును, రాక్షసకులమును మర్దించినవాఁడవును, అగురామా! రామచంద్రా! నీపాదపద్మములు సదా చిత్తమునందు స్మరించుచుందును.

శ్లో. కువలయదళనీలః పీతవాసాః స్మితాస్యో
వివిధరుచిరభూషాభూషితో దివ్యమూర్తిః,
దశరథకులనాథో జానకీప్రాణనాథో
నివసతు మమ చిత్తే సర్వదా రామచంద్రః. ౮౯

చ. కువలయపత్రనీలఘన♦కోమలవర్ణుఁడు దివ్యమూర్తి భూ
ధవుఁడు వినూత్నసన్మణివి♦తానవిభూషణభూషితుండు రా
ఘవకులవర్ధనుండు నవ♦కాంచనచేలుఁడు భూమిపుత్రికా
ధవుఁడు దరస్మితాస్యుఁడు ము♦దంబున వర్తిలు మన్మనంబునన్.

తా. కలువరేకువలె నల్లనివాఁడును, పచ్చనివస్త్రముగలవాఁడును, చిఱునగవుతోడిమొగముగలవాఁడును, అనేకవిధములయిన చక్కనినగలచే నలంకరింపఁబడిన

వాఁడును, దివ్యమయిన మూర్తిగలవాఁడును, దశరథుని వంశమునకు నాథుఁడును, జానకీప్రాణములకుఁ బ్రభువును అగు శ్రీరామచంద్రుఁడు సర్వకాలములయందును నామనసులో నివసించుఁగాక.

శ్లో. సజలజలదనీలం సన్మునిస్తుత్యలీలం
సుగమనిగమమూలం యాతుధానాంతకాలమ్,
దశరథనృపబాలం సత్కృపాపూర్ణలోలం
భజతు భువనఖేలం భక్తసంస్తుత్యశీలమ్. ౮౬

చ. సకమలమేఘనీలు ముని♦సన్నుతశీలుఁ గృపాలవాలు సే
వకజనపాలు దేవరిపు♦వర్గవినాశనహేతుకాలునిన్
బ్రకటసరోజజాండపరి♦పాలనఖేలనశీలు నాజిభూ
పకవరపాలు సర్వశ్రుతి♦పాళికమూలుని రాముఁ గొల్చెదన్.

తా. నీటితో నిండిన మేఘమువలె నల్లనివాఁడును, సన్మునులచేఁ గొనియాడఁ దగినలీలలుగలవాఁడును, సుగములయిన వేదముల కాదికారణమును, రాక్షసులకు మృత్యుకాలస్వరూపుఁడును, దశరథరాజుబాలుఁడును, మంచిదయతో నిండినవాఁడును, భక్తులయం దాశ గలవాఁడును, లోకములయందు నటించువాఁడును, భక్తులచే సన్నుతింపఁదగిన స్వభావముగలవాఁడును అగు రాముని నామనసు సేవించుఁగాక.

శ్లో. దశరథవరపుత్రం జానకీసత్కళత్రం
దశముఖహరదక్షం పద్మపత్రాయతాక్షమ్,
కరధృతశరచాపం చారుముక్తాకలాపం
రఘుకులజవరేణ్యం రామ మీడే శరణ్యమ్. ౮౭

చ. దశరథరాజపుత్రు వసు♦ధాతనయాసుకళత్రు శాంతునిన్
దశముఖదైత్యజైత్రు నవ♦తామరసాయతపత్రనేత్రునిన్
పశుపతిమిత్రుఁ జాపవర♦బాణకరున్ రఘువంశదీపకున్
శశిముఖు మౌక్తికాభరణు♦ సర్వగు రాముసమాశ్రయించెదన్.

తా. దశరథుని పెద్దకొడుకును, జానకియే మంచిభార్యగాఁగలవాఁడును, రావణుని సంహరించుటలో నేర్పుగలవాఁడును, తామర రేకులవలె విశాలములయిన కన్నులుగలవాఁడును, చేతితో ధనుర్బాణములను ధరించినవాఁడును, చక్కనిముత్యాలవగలు గలవాఁడును, రఘువంశపురాజులలో శ్రేష్ఠుఁడును, రక్షకుఁడును అగు రాముని స్తుతించెదను.

శ్లో. రామం వీరాసనస్థం విమలరవినిభం భాసమానస్వరూపం
శ్యామం సీతాసమేతం స్మితరుచిరముఖం కుండలోద్దీప్తగండమ్,
శ్రీవత్సశ్రీనివాసం సురవిటపితటన్యస్తసింహాసనస్థం
దివ్యాకల్పోజ్జ్వలాంగం దివిజపతినుతం ధ్యానయజ్ఞేన యక్ష్యే. ౮౮

మ. సురభూజాంతికసింహపీఠనిలయుఁ సూర్యప్రకాశుఁ ధరా
వరపుత్రీయుతు భాసమానతను శ్రీవత్సాంకు వీరాసన
స్థితు శక్రస్తుతు శ్రీనివాసు మణిరాజిభ్రాజితాకల్పు సుం
దరమందస్మితవక్త్రు నీలనిభు ధ్యానాధ్వర్యతఁ జెందెదన్.

తా. వీరాసనమునం దున్నవాఁడును, నిర్మలుఁ డయినసూర్యునితో సమానుఁడును, ప్రకాశించుచున్న స్వరూపముగలవాఁడును, నల్లనివాఁడును, సీతాసహితుఁడును, చిఱునగవుచేతను చక్కనైనమొగముకలవాఁడును, కుండలములచేఁ బ్రకాశింపఁజేయఁబడినచెక్కులు గలవాఁడును, శ్రీవత్సమునకును—లక్ష్మికిని నివాసస్థానమును, కల్పవృక్షముక్రిందను ఉంచఁబడిన సింహాసనమునం దున్నవాఁడును, దివ్యములయిన నగలచేఁ బ్రకాశించునవయవములుగలవాఁడును, దేవేంద్రునిచే స్తుతింపఁబడినవాఁడును, అగు రాముని ధ్యానమనెడి యజ్ఞముచేతను యజించెదను.

శ్లో. శ్రీరామభద్రాశ్రితసద్గురూణాం పాదారవిందం భజతాం నరాణామ్,
ఆరోగ్య మైశ్వర్య మనంతకీర్తి రంతే చ విష్ణోః పద మస్తి సత్యమ్.

ఉ. శ్రీరఘురామపాదసరసీజసమాశ్రితసజ్జనాంఘ్రిపం
కేరుహసేవకాళికి సుకీర్తి విభూతి నిరామయంబు వి
స్తారతరాయువున్ గలిగి ధన్యత నొంది యనంతరంబునన్
సారసనేత్రుఁడైనహరిసన్నిధి గల్గును సత్య మింతయున్. ౮౯

తా. శ్రీరామభద్రుని ఆశ్రయించినట్టి సద్గురువులయొక్క పాదపద్మములను సేవించునరులకు, ఆరోగ్యము, ఐశ్వర్యము, అంతములేనికీర్తి, అంతమందు విష్ణునిపదము ఉన్నది. ఇది నిజము. (రామభక్తులభక్తులకే ఆరోగ్యాదులు గలుగుచుండఁగా నింక రామభక్తులసంగతి వేఱుగాఁ జెప్పవలయునా? అనుట)

శ్లో. రణహతదనుజేంద్రో రాజరాజాత్మచంద్ర
స్సమదరిపుమృగేంద్ర స్సజ్జనాంభోధిచంద్రః,
లలితఘననరేంద్రో లక్ష్మణానందసాంద్రో
మహితసుజనచంద్రో మైథిలీప్రాణచంద్రః. ౯౦

ఉ. మానిహృదబ్ధిచంద్రు రణ♦మర్దితరాత్రిచరేంద్రు జానకీ
జాని నరేంద్రచంద్రు రిపు♦జాలమృగేంద్రుని లక్ష్మణప్రమో
దానయు రాజరాజహృద♦యప్రవిభాసితచంద్రు భక్తసం
తానసురద్రుమంబు రఘు♦నందను రాము సమాశ్రయించెదన్.

తా. యుద్ధములో రావణుని చంపినవాఁడును, రాజాధిరాజులమనస్సుల కాహ్లాదమును గలిగించువాఁడును, మదించినశత్రువులకు సింహమువంటివాఁడును, సుజనుల మనస్సులనెడి సముద్రమునకుఁ జంద్రుఁడును, చక్కనివాఁడును, గొప్పవాఁడును, రాజును, లక్ష్మణునియానందముచేతను ఘనుఁడైనను, పూజ్యుఁడును, సుజనులను సంతోషింపఁజేయువాఁడును, సీతప్రాణముల నానందింపఁజేయువాఁడును అగురాముఁడు నా కాశ్రయింపఁదగువాఁడు.

శ్లో. నమః కోదండహస్తాయ సందీపితశరాయ చ,
దండితాఖిలదైత్యాయ రామాయాపన్నివారిణే. ౯౧

ఉ. మానితహస్తమందు నస♦మానశరాసముఁ బూని బాణసం
ధానముఁ జేసి దానవవి♦తానము నెల్ల వధించినట్టి సీ
తానయనోత్పలాంచితసు♦ధాకరదీప్తికి రామమూర్తికిన్
దీనిధి కార్తిహారి కతి♦నిర్మలభక్తి నమస్కరించెదన్.

తా. ధనుస్సుహస్తమునఁ గలవాఁడును, ప్రకాశింపఁజేయఁబడిన బాణములుగలవాఁడును, సర్వరాక్షసులను దండించినవాఁడును, ఆపదలను నివారించువాఁడును అగు శ్రీరామునకు నమస్కారము.

శ్లో. న జానకీ జానకీజానిం రామం తత్త్వమపి ప్రభుమ్,
ధిక్కార్య న్యమదూతాన్ యో నరస్తత్త్వ మీహతే. ౯౨

చ. ధరణిసుతాధినాథుఁ డగు♦దాశరథిన్ రఘురాముఁ జిత్తమం
దెఱుఁగక యున్న నయ్యెనకు♦లేశ్వరుతత్త్వమునందుఁ గాంక్ష సు
స్థిరమతిఁ గల్గువారలు ప్ర♦సిద్ధముగా యమదూతలన్ దిర
స్కరణముఁ జేతు రట్టిత్రిజ♦గత్ప్రభు నెంచి భజింతు నిత్యమున్.

తా. జానకి భార్యగాఁగలవాఁడును, బ్రహ్మస్వరూపుఁడును, ప్రభువును అగు శ్రీరాముని నెఱుఁగనివాఁ డయినను, ఏనరుఁ డాయన తత్త్వమును తెలియఁగోరునో అతఁడు యమదూతలను ధిక్కరించును. (రామభక్తులసరికి యమదూతలు రారు.)

శ్లో. రామో మే హృది సన్నిధిం రచయతాం రామం భజే దుష్కృతం
రామేణాపహృతం నమో భగవతే రామాయ రామాచ్ఛుభమ్,

లక్ష్మే శ్రీరఘునందనస్య సుకృతే ద్దాసోఽస్మ్యహం సర్వదా
నిత్యం కోసలకన్యకాప్రియసుతే రామే మనో వర్తతామ్. ౯౩

ఉ. రాముఁడు నిల్చు హృత్స్థలిని రాము నహర్నిశముం భజింతు శ్రీ
రామునిచే నఘం బణఁగు రామునికై నతు లేనొనర్తు శ్రీ
రామునివల్ల భద్ర మగు రామునకుం బరిచర్యఁ జేసెదం
రామునియందు నామది నిరంతర మేమరకే ప్రవర్తిలున్.

తా. రాముఁడు నాహృదయమునందు సన్నిధిని జేయుఁగాక. (అనఁగా, నామనస్సులో నుండుఁగాక) నేను రాముని సేవించుచుందును. రాముని చేతను నా పాపము హరింపఁబడినది. భగవానుఁడయిన శ్రీరామునికొఱకు నమస్కారము. రామునివలన శుభము నూహించుచున్నాను. నామన సెల్లప్పుడును పుణ్యాత్ముఁడును, కౌసల్య ముద్దుఁగొడుకునైన శ్రీరామునియందు నిత్యము ప్రవర్తించుచుండుఁగాక.

శ్లో. కోదండనిర్ముక్తశరాగ్రఖండనం ప్రచండశశ్వద్భుజదండమండనమ్,
అఖండచండాంశుసమానచండనం భజామి రామం రణరంగమండనమ్.

చ. సమదభుజాబలాఢ్యు లగుశత్రుల నైజధనుర్విముక్తభా
ణముల వధించి తీక్ష్ణకిరణప్రవిభాసితచండమూర్తియై
సమరధరాభిరాముఁ డయి సజ్జనబృందసుపర్వభూజ మై
యమరినరామభూధవు నహర్నిశముం భజియించుచుండెదన్. ౯౪

తా. ధనుస్సునుండి బయలుదేఱిన బాణముల-అగ్రములచేతను ఖండించువాఁడును, శత్రువులవిషయమున మిగులఁ దీక్ష్ణమును, శాశ్వతమును అగు బాహుదండము చేతను ప్రకాశించువాఁడును, అఖండుఁ డయినసూర్యునితో సమానమయిన తైక్ష్ణ్యము గలవాఁడును, యుద్ధరంగమున కలంకారమును అగురాముని సేవించెదను.

శ్లో. సింహాసనస్థం మునిసిద్ధసేవ్యం రక్తోత్పలాలంకృతపాదపద్మమ్,
సీతాసమేతం శశిసూర్యనేత్రం రామంభజే రాఘవరామచంద్రమ్.

మ. రవిజైవాతృకనేత్రుఁ డై మునిసుపర్వశ్రేణిసంసేవ్యుఁ డై
నవరక్తోజ్జ్వలపీఠికోల్లసితుఁ డై నవ్యస్ఫుటాంభోజకై
రవసంపూజితపాదపద్ముఁ డయి భూరామాసుతాయుక్తుఁ డై
భువనేశుం డగురామభూభుజు హృదంభోజంబునం గొల్చెదన్.

తా. సింహాసనమునందున్నవాఁడును, మునులచేతను, సిద్ధులచేతను సేవింపఁదగు వాఁడును, ఎఱ్ఱఁగలువలచేత నలంకరింపఁబడిన పాదపద్మములు గలవాఁడును, సీతతోఁ

గూడియుండువాఁడును, చంద్రుఁడును సూర్యుఁడును నేత్రములుగాఁ గలవాఁడు అగు రాఘవరామచంద్రుని రాముని సేవించెదను.

శ్లో. దయారూపే భూపే రఘుకులకలాపే సుహృదయే
భుజాస్తంభే దంభేతరవిజయగుంభే విహరతామ్,
మహావీరే ధీరే దశరథకుమారే పరిసర
ద్గుణారామే రామే దశముఖవిరామే మమ మనః. ౯౬

మ. సదయుండై ధరణీశుఁడై సుహృదుఁడై సర్వాత్ముఁడై ధీరుఁడై
మదమత్తారివిఖండచండభుజుఁడై మార్తాండవంశాబ్ధిప్రా
గుదితాబ్జుండయి యాజిసూనుఁడయి యామ్యుండై దశాస్యాద్రిభి
ద్భిదురంబౌ రఘురామునం దెపుడు నావేశించు మత్స్వాంతమౌన్.

తా. నామనస్సు, దయాస్వరూపుఁడును, భూమిని పాలించినవాఁడును, రఘువంశమున కలంకారమును, మంచిహృదయముగలవాఁడును, స్తంభములవంటి బాహువులుగలవాఁడును, దాంభికతలేని విజయముయొక్క గుంభనగలవాఁడును, మహావీరుఁడును, పండితుఁడును, ధైర్యముగలవాఁడును, దశరథునికుమారుఁడును, అంతటను ప్రసరించుచున్న మంచిగుణముల కుద్యానవనమయినవాఁడును, రావణాసురుని చంపినవాఁడును అగు శ్రీరామునియందు విహరించుచుండును గాక.

శ్లో. గతేష్వనేకేషు భవేషు పాపవ్రతేష్వపూర్ణేషు చ యోగతీర్థైః,
విత్రస్తసర్వాఘనృణాం కులేశే నజాయతే భక్తిరనంతమీడే. ౯౭

మ. అలయోగవ్రతతీర్థయాత్రరహితంబై కల్మషాసక్తమై
యిల జన్మంబు లనేకముల్ జరిగె నేనేకాలముం రాఘవుం
దలఁపం నేరకపోతి నిష్ఠయునఁ దద్దాసానుదాసుండనై
కొలుతుం శ్రీరఘురామచంద్రుని మదిం గోర్కుల్ ఫలింపన్వెసన్.

తా. యోగాభ్యాసములచేతను, తీర్థక్షేత్రయాత్రలచేతను పూర్ణములు గానివియు, పాపములయిన వ్రతములు గలవియు నగు పెక్కుజన్మములు గతించినవగుచుండినఁ గాని, భయపడినసర్వపాపములును గలమనుజులకుఁ గులదైవమగు నేరాముని యందు భక్తి గలుగదో, అనంతుఁడయిన అట్టిరాముని స్తుతించెదను.

శ్లో. శ్రీరామభద్రాశ్రితయోగివర్యపాదాబ్జయుగ్మం సతతం భజేహమ్,
యచ్ఛత్రుషీధామఘునప్రవేశే తచ్ఛత్రుషీ పశ్యతి యస్యచేతః. ౯౮

ఉ. శ్రీరఘురామపాదసరసీజము లెప్పుడు నాశ్రయించు స
త్పూరుషులైనయోగిజనపుంజపదంబులు గొల్చి యాశ్రితా

ధారుని దీప్తిధామము స♦దా పరికింపుదు రెట్టిచూపుచే
నారయుచుందు నాహృదయ♦మందు నిరంతర మట్టిచూపునన్.

తా. ఎవరినేత్రములు తేజస్సుచేతను సాంద్రుఁడయిన రామునియందుఁ బ్రవేశముగలవి యగునో, వారినేత్రముల నెవనిమనస్సు చూచుచుండునో, అట్టి శ్రీరామభద్రున కాశ్రితులయిన యోగిశ్రేష్ఠులయొక్క పాదపద్మములజంటను నేను సదా భజించెదను.

శ్లో. నగ్రస్త స్తమసా న చాహ్ని మలినో దర్శేన నో కర్శితో
నైవా స్తంగతవాన్ న చాంకితతను ర్నో పాక్షికశ్రీరపి,
లోకాలోకనగేంద్రలంఘనవిధౌ నో పంగుభావం గతో
నిర్దోషో గుణసాగరాద్రఘుపతే ర్జాతో యశశ్చంద్రమాః. ౯౯

మ. ఒకపక్షంబుననే ప్రకాశిలఁడు రా♦హుగ్రస్తుఁడుం గాఁడు ద
ర్శ కృశింపఁడు కళంకముల్ గనఁ డెటుల్ ♦ రాణన్ బగల్ దీప్తిపో
వకయుండున్ వరచక్రవాళ మెగురన్ ♦ బంగుండు గాఁ డస్తమిం
పకయుండున్ గుణవార్ధి రామభవశుం♦భత్కీర్తిచంద్రుం డగున్.

తా. రఘువంశప్రభువయిన శ్రీరామునియొక్క గుణములనెడి సముద్రమునుండి పుట్టినవాఁ డగు కీర్తిచంద్రుఁడు, రాహువుచేతను మ్రింగఁబడఁడు. పగటిపూట, మాలిన్యమును పొందఁడు. అమావాస్యచేతను కృశింపఁజేయఁబడఁడు. అస్తమయమును పొందువాఁడు గాఁడు. కళంకితమయిన శరీరముగలవాఁడు కాఁడు. ఒక పక్షమునందే కలుగుశోభగలవాఁడును గాఁడు. చక్రవాళపర్వతములను, దాఁటువిషయమున సొట్టతనమును పొందఁడు. ఏవిధమయిన దోషమును లేనివాఁడు. (సామాన్యసముద్రమునుండి పుట్టినచంద్రుఁడో—రాహుగ్రస్తుఁ డగుచుండును, దివామలినుఁడు, దర్శకర్శితుఁడు, అస్తమయమును పొందువాఁడు, కళంకితశరీరుఁడు, ఏకపక్షశ్రీకుఁడు, చక్రవాళలంఘనపంగుఁడు, సదోషుఁడును అనుట.)

శ్లో. నాగానా మయుతం తురంగనియుతం సార్ధం రథానాం శతం
పాదాతా శ్శతకోటి యుద్ధదళితా నృత్యత్కబంధే రణే,
ఏవం కోటిసహస్రనర్తనవిధౌ చంచచ్ఛలద్ఘంటికో
యామార్ధం పరమాత్మనో రఘుపతేః కోదండఘంటారవః. ౧౦౦

మ. అలరన్ వేయుగజంబులున్ దశసహ♦స్రాశ్వంబులున్ స్యందనం
బులు నూ టేఁబదినూఱుకోట్లసుభటుల్ ♦ భూమిం బడన్ దట్టమై
నలి నక్తంచరకోటివేలు వరుసన్ ♦ నర్తింప శ్రీరాముచే
విలుఘంటారవ మొప్పునట్లు మొరసెన్ ♦ విఖ్యాతియామార్ధమున్.

తా. పదివేలు-ఏనుఁగులును, నియుతసంఖ్యగల గుఱ్ఱములును, నూఁటయేఁబది రథములును, నూఱుకోట్లు కాలిబంట్లును యుద్ధమునందు హతము కాఁగా, ఒక మొండె మాడును. ఈప్రకారముగా కోటివేలు మొండెములు నాట్యమాడినప్పుడు ధనుస్సునందుఁ గట్టఁబడినగంట ఒక్కమాఱు మ్రోఁగును. లంకాయుద్ధములో పరమాత్మస్వరూపుఁడైన రాముని ధనుస్సునకుఁ గట్టఁబడిన ఘంటచప్పుడు ఒక్క-అఱజాము జరిగినది.

శ్లో. భజేఽహం సదా రామ మిందీవరాభం
భవారణ్యదావానలాభాభిధేయమ్,
భవానీహృదా భావితానందరూపం
భవాభావహేతుం భవానీప్రసన్నమ్. ౧౦౧

మ. కలుషారణ్యదవానలాహ్వయు నుమాకాంతాత్మసంభావితో
జ్జ్వలసాక్షాత్కరు నుత్పలాభుని భవాభావాదిహేతున్ విని
ర్మలు నానందమయున్ శ్రితార్తిహరు సన్మాణిక్యభూషున్ దినే
ట్కులవార్ధీందుని రామచంద్రు మదిఁ గోర్కుల్దీర భావించెదన్.

తా. నల్లఁగలువవంటి కాంతిగలవాఁడును, సంసారమనెడి యరణ్యమునకు దావాగ్నితో సమానమయిన నామముగలవాఁడును, పార్వతిహృదయముచేతను భావింపఁబడు-ఆనందమే స్వరూపముగాఁ గలవాఁడును, సృష్టికిని నాశమునకును కారణమును, పార్వతికిఁ బ్రసన్నమయినవాఁడును అగురాముని నే నెప్పుడును భజించుచుందును.

శ్లో. సురానీకదుఃఖౌఘనాశైకహేతుం
నరాకారదేహం నిరాకార మీడ్యమ్,
పరేశం పరానందరూపం వరేణ్యం
హరిం రామ మీశం భజే భారనాశమ్. ౧౦౨

మ. ధరణీభారనివారణున్ దివిజసంతానార్తివిచ్ఛేదనున్
హరి మాయామనుజాకృతిన్ బరుఁ బరానందస్వరూపున్ బరా
త్పరు రూపాహ్వయశూన్యుఁ గేవలపరంధాము న్వరేణ్యున్ బరే
శ్వరునిన్ శ్రీరఘురామభద్రు మది సంభావించి సేవించెదన్.

తా. దేవసమూహముయొక్క దుఃఖసమూహమును నశింపఁజేయుటకు ముఖ్యకారణమును, నరునియాకారమువంటియాకారముగలదేహము గలవాఁడును, ఆకారము లేనివాఁడును, స్తుతిచేయఁదగినవాఁడును, పరమేశ్వరుఁడును, పరమానందస్వరూపుఁడును, శ్రేష్ఠుఁడును, విష్ణుస్వరూపుఁడును, ప్రభువును, భూభారమును నశింపఁజేసినవాఁడును అగురాముని భజించుచుందును.

శ్లో. ప్రపన్నాఖిలానందదోహ ప్రసన్నం
ప్రపన్నార్తినిశ్శేషనాశాభిధానమ్,
తపోయోగయోగీశభావాభిభావ్యం
కపీశాదిమిత్రం భజే రామచంద్రమ్. ౧౦౩

మ. సుజనార్తిఘ్నసమాహ్వయుఁ డ్మునిజన♦స్తోమార్చితుఁ డ్యోగిరా
డ్వ్రజహృద్భావితు సుప్రసన్ను శ్రితవ♦ర్యశ్రేణికానందు నం
బుజమిత్రాత్మజముఖ్య వానరసఖుం ♦ భూపుత్రికాధీశ్వరుం
భజియింతుం నిరతంబు రాఘవపర♦బ్రహ్మంబు నిష్టాప్తికిన్.

తా. తనయందుఁ బ్రపత్తిని చేసినవారి కండపెకిని, ఆనందమును ఇచ్చువిషమునఁ బ్రసన్నుఁడును, ప్రపన్ను లయినవారిపీడలను నిశ్శేషముగా నశింపఁజేయు పేరుగలవాఁడును, తపోయోగముగల యోగీశ్వరులభావములయందు భావనచేయఁదగినవాఁడును, సుగ్రీవాదులకు స్నేహితుఁడును, అగురామచంద్రుని సేవింతును.

శ్లో. స్ఫురద్రత్నకేయూరహారాభిరామం
ధరాభారభూతాసురానీకదావమ్,
శరచ్చంద్రవక్త్రం లసత్పద్మనేత్రం
దురాసాద్యపాదం భజే రామచంద్రమ్. ౧౦౪

మ. వనజాతాయతనేత్రుఁ జంద్రవిలస♦ద్వక్త్రుఁ దురాసాద్యపా
దుని ధాత్రీతలభారదైత్యగణని♦ర్దగ్ధాగ్నిసాదృశ్యుఁ గాం
చనమాణిక్యకిరీటకంకణవిరా♦జత్కుండలాలంకృతుం
ఘనవర్ణుం రఘురామభూభుజునిఁ గాం♦క్షుంగొల్తు నశ్రాంతమున్.

తా. ప్రకాశించురత్నములుగల భుజకీర్తులచేతను, హారములచేతను మనోహరుఁడును, భూభారభూతులయినరాక్షసులకు దవాగ్నివంటివాఁడును, శరత్కాలచంద్రునివంటి మొగముగలవాఁడును, ప్రకాశించుపద్మములవంటి కన్నులుగలవాఁడును, పొందుటకు శక్యము గానిపాదములు గలవాఁడును, అగురామచంద్రుని సేవించెదను.

శ్లో. సురాధీశనీలాభ్రనీలాంగకాంతిం విరాధాదిరక్షోగణానీకనాశమ్,
కిరీటాదిశోభం పురారాతిలాభం భజే రామచన్ద్రం రఘూణామధీశమ్,

చ. సురవరనీలరత్నపరి♦శోభితగాత్రు విరాధముఖ్యము
ష్కరదనుజాంధకారహృతి♦సారసమిత్రుఁ బురారిసఖ్యుఁ గ
ర్బురమకుటాద్యలంకరణుఁ ♦ బుష్కరరత్నకులాబ్ధిచంద్రు శ్రీ
కరు రఘురామభద్రు మదిఁ ♦ గాంక్షలు దీర భజింతు నిత్యమున్.

తా. ఇంద్రనీలములవంటి మేఘమువంటి నల్లనిశరీరకాంతి గలవాఁడును, విరాధుఁడు మొదలయినరాక్షసుల సంఘములసమూహమును నశింపఁజేసినవాఁడును, కిరీటాదులశోభ గలవాఁడును, ఈశ్వరునకు లాభస్వరూపుఁడును, రఘువంశపురాజులకుఁ బ్రభువును అగు శ్రీరామచంద్రుని సేవించెదను.

శ్లో. లసచ్చంద్రకోటిప్రకాశాదిపీఠేసమాసీనమంకేసమాధాయసీతామ్,
స్ఫురద్ధేమవర్ణాంతటిత్పుంజభాసాంభజేరామచన్ద్రంనివృత్తార్తితన్ద్రిమ్

మ. ఘనజాంబూనదపద్మశోభితుని రా♦కాచంద్రకోటిప్రభా
సనసందీపితు వామభాగధరణీ♦జాతాసమాయుక్తు రా
ముని నీలోత్పలనీలనీరదలస♦త్స్వార్తిన్ నివృత్తార్తితం
ద్రుని గాకుత్స్థకులాబ్ధిచంద్రు భజియిం♦తున్ నామనస్సిద్ధికిన్. ౧౦౬

తా. ప్రకాశించుచున్న కోటిచంద్రులవెలుఁగుగల-ఆదిపీఠమునందు, పుటము వేసినబంగారమువంటి శరీరకాంతిగలదియు, మెఱుపులసమూహముయొక్క కాంతి వంటికాంతిగలదియు నగుసీతను తొడపై నుంచుకొని కూర్చున్నవాఁడును, నివర్తించినపీడలు, ఆలస్యము గలవాఁడును అగురామచంద్రుని సేవించెదను.

శ్లో. సదా భోగభాజాం సుదూరే వసంతం
సదా యోగభాజా మదూరే విభాన్తమ్,
చిదానందకందం సదా రాఘవేశం
విదేహాత్మజానందకందం ప్రపద్యే. ౧౦౭

మ. తతభోగానువిహారచిత్తులకుఁ బొం♦దన్ దూరమై భక్తిసం
యుతయోగీంద్రుల కెల్లఁ దాపగుచు వే♦ద్యుండై చిదానందుఁడై
క్షితిపుత్రీహృదయప్రమోదకరుఁడై ♦ చెల్వొందు శ్రీరామునిన్
సతతంబున్ శరణంబు వేఁడెదను మో♦క్షశ్రీసమాకాంక్షినై.

తా. ఎల్లప్పుడును భోగముల ననుభవించువారికి మిక్కిలి దూరమునం గుండువాఁడును, ఎల్లప్పుడును యోగ మనఁగాఁ జిత్తవృత్తులను నిరోధించి స్వాధీనమునం దుంచుకొన్నవారికి సమీపములోఁ బ్రకాశించువాఁడును, చిదానందములకుఁ గందమును, జనకరాజపుత్రుఁడైన సీతయొక్క-ఆనందమునకు బీజమును, రఘువంశరాజులకుఁ బ్రభువును అగు శ్రీరామునిగూర్చి సదా ప్రపత్తిని చేయుచుందును.

శ్లో. మహాయోగమాయావిశేషానుయుక్తోవిభాసీశలీలానరాకారవృత్తిః
త్వదానందలీలాకథాపూర్ణకర్ణా స్సదానందరూపాభవంతీహలోకే.

మ. లలితంబై సభవత్కథామృతము చా♦లం గ్రోలుచున్నట్టిని
శ్చలు లానందమనస్కు లౌట కరయన్ ♦ సందేహమా భక్తవ

త్సల లీలామనుజాకృతిప్రకృతియోగాయుక్త కాకుత్స్థవం
శలసద్వార్ధిశశాంక రామధరణీశా దేవదేవోత్తమా. ౧౦౮

తా. ప్రభూ! రామా! నీవు గొప్పదియగు యోగమాయాసంబంధములయిన విశేషములతోఁ గూడుకొన్నవాఁడవు గనుక నీ లీలచేతనైన మనుష్యాకారముచేతను ప్రవర్తించినవాఁడవగుచుఁ బ్రకాశించుచున్నావు. ఆనందకరములయిన నీలీలలను గురించినకథలచేతను నిండింపఁబడిన చెవులుగలవారు — అనఁగా సదా నీకథలు వినువారు, ఎల్లప్పుడును, ఈలోకమునందు, ఆనందస్వరూపు లగుచుందురు.

శ్లో. యస్య ప్రాణనివారణావనకృతే స్యాతాం నిదానే విభో
రైంద్రేర్ధ్వాంక్షపతేః కృపాజలనిధేః కోపప్రసాదౌ ముదే,
భూయాద్వాసవనీలసన్నిభతను ర్వామాంకసీతద్వయ
స్సోఽయం దుష్టనిశాటపాటనపటుః శ్రీరాఘవో వస్సదా. ౧౦౯

మ. పతిప్రాణావనశిక్షహేతు వయి కోపధ్వంసిసంబంధగ
ర్వితకాకాసురునందుఁ గ్రోధి యయి యర్థింపన్ బ్రసాదాత్ముఁడై
శతమన్యూపలవర్ణుఁడై సదయుఁడై క్ష్మాపుత్రికాయుక్తుఁడై
హతదుష్టాసురుఁడైన రాఘవుఁడు నన్నశ్రాంతమున్ బ్రోవుతన్.

తా. దయాసముద్రుఁడయిన యేప్రభువుయొక్క కోపము, అనుగ్రహము, వాలియొక్కయు, కాకాసురునియొక్కయు, ప్రాణములను హరించుటకొఱకును, రక్షించుటకొఱకును కారణముగ నయినవో, యాప్రభువు, ఇంద్రనీలముతో సమానమయిన శరీరముగలవాఁడు- ఎడమతొడపైని కూర్చున్నసీతాభామగలవాఁడు, దుష్టులయిన రాక్షసులను చంపుటయందు సమర్థుఁడు, శ్రీరఘువంశోద్భవుఁడు, శ్రీరాముఁడు సదా మీకు సంతోషముకొఱకు నగుఁగాక.

శ్లో. దుష్టో వా కలుషాత్మకోఽపి పిశునో దుర్మార్గసంచారవాన్
మాతృఘ్నోఽపి పితృఘ్నవర్త్మనిరత స్సన్మానినిందాపరః,
యోఽదశ్శ్రీత్యమృతం హితం మధురసం వక్త్రాచ్ఛ్రోత్రా లిఖన్
స ప్రాప్నోతి నిరంతరైహికసుఖం నిర్వాణసౌఖ్యం తతః. ౧౧౦

మ. కలుషాత్ముండును మాతృతాతహరుఁడు దుష్కృత్యుఁడున్ మానివ
ర్యుల నిందించునతండు దుష్టుఁడు మహాక్రోధాంధుఁడైనన్ దినే
కులకర్ణామృతమున్ లిఖింప శ్రుతులన్ గ్రోలన్ బఠింపన్ మహిన్
గలకాలంబు సుఖంబులం గని మహానందంబు నొందున్ దుదిన్.

తా. దుష్టుఁడయినప్పటికిని, కలుషమయిన చిత్తముగలవాఁడయినప్పటికిని, కొండెములు చెప్పి కొంపలు కొల్చువాఁడయినప్పటికిని, చెడుమార్గములయందు

సంచరించువాఁడయినప్పటికిని, తల్లిని చంపినవాఁడయినప్పటికిని, తండ్రిని చంపు వారిమార్గమునం దాసక్తుఁడయినప్పటికిని, పండితులను మునీశ్వరులను నిందించుట యం దాసక్తుఁడయినప్పటికిని, ఎవఁడు తిర్యగ్నిరుచిగలదియు, మేలుచేయునదియు అగునీ శ్రీరామకర్ణామృతమును పఠించునో, వినునో, వ్రాయునో అతఁడు, ఎడతెరపి లేనియిహలోకసుఖములను పొందుటయేకాక, దేహాంతమున మోక్షసుఖమును గూడఁ బొందుచున్నాఁడు.

మాలినీ. రఘుకులవరనాథో జానకీప్రాణనాథః
పితృవచనవిధాతా కీశరాజ్యప్రదాతా,
నిశిచరపతినాశః ప్రాప్తరాజ్యప్రవేశో
విహితభువనరక్షః పాతు పద్మాయతాక్షః. ౧౧౧

*చ. రవికులవార్ధిచంద్రుఁడు, ధ♦రాతనయాహ్వారపేశ్వరుండు, తా
తవచనకారి, సౌరికి ము♦దంబుగ రాజ్య మొసంగినాతఁడుక్
దివిజవిరోధిరాఘుని వ♦ధించి యయోధ్యఁ గృతాభిషేకుఁడై
యవనిని బ్రోచినట్టి కమ♦లాక్షుఁడు రాముఁడు మమ్ము నోముతన్.

తా. రఘుమహారాజువంశమునందు శ్రేష్ఠుఁడయిన ప్రభువును, సీతప్రాణ నాథుఁడును, తండ్రియగు దశరథమహారాజుయొక్కమాటను నెఱవేర్చినవాఁడును, సుగ్రీవునికి వానరరాజ్యము నిచ్చినవాఁడును, రాక్షసులకుఁ బ్రభువైన రావణుని నశింపఁజేసినవాఁడును, పొందఁబడిన రాజ్యప్రవేశము గలవాఁడును, అనఁగా రాజ్య మునఁ బ్రవేశించినవాఁడును, చేయఁబడిన లోకరక్షణ గలవాఁడును, అనఁగా లోక ములను రక్షించినవాఁడును, తామరరేకులవలెనే విశాలములయిన కన్నులుగలవాఁ డును అగుశ్రీరాముఁడు మమ్మును రక్షించుఁగాక.

మ. శివసాయుజ్యం డగు నాదిశంకరులు మున్ ♦ శ్రీరామకర్ణామృతం
బవనిన్ సంస్కృత మేర్పరించె నది మో♦క్షాపేక్షఁ జేకూరి వం
శవరాబ్ధీందు ప్రసిద్ధసిద్ధకవి నే ♦ శ్రద్ధన్ దెలింగించి రా
ఘవ! పూదండగ నిచ్చినాఁడఁ గొను మా♦కల్పంబుగా సత్కృపన్.

మ. ఇది శ్రీరామపదారవిందమకరం♦దేచ్ఛాత్తసన్మత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటలీ♦ప్రాప్తోత్తమాంగోల్లస
న్ముదితాంతఃకరణుండు సిద్ధకవిమా♦న్యుం డిట్లు రామావనీ
శదయాలోకనఁ జెప్పె నాలుగవయా♦శ్వాసం బభీష్టాప్తికిన్.

శ్రీరామకర్ణామృతము సమాప్తము.

---

* ఈ పద్యము పురాణం - సూర్యనారాయణతీర్థులు వ్రాసినది.